www.Padasalai.Net www.Trb Tnpsc.com

GOVERNMENT OF TAMIL NADU

# పన్నెండవ తరగతి

## STANDARD XII

# తెలుగు వాచకం

## TELUGU READER

www.Padasalai.Net

A publication under Free Textbook Programme of Government of Tamil Nadu

Department of School Education

Untouchability is Inhuman and a Crime

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.com

**Government of Tamil Nadu**

First Edition - 2019

(Published under New Syllabus)

NOT FOR SALE

**Content Creation**

State Council of Educational
Research and Training

© SCERT 2019

**Printing & Publishing**

TamilNaduTextbook and Educational
Services Corporation

www.textbooksonline.tn.nic.in

www.Padasalai.Net

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

XII Std Telugu FM.indd 2 13-05-2019 13:07:20

# జాతీయ గీతం

జన గణ మన అధినాయక జయహే
భారత భాగ్య విధాతా
పంజాబ సింధు గుజరాత మరాఠా
ద్రావిడ ఉత్కళ వంగ
వింధ్య హిమాచల యమునా గంగా
ఉచ్ఛల జలధి తరంగ.
తవ శుభ నామే జాగే
తవ శుభ ఆశిష మాగే
గాహే తవ జయ గాథా
జనగణ మంగళ దాయక జయహే
భారత భాగ్య విధాతా
జయహే జయహే జయహే
జయ జయ జయ జయహే !

**– రవీంద్రనాథ్ ఠాగూర్.**

---

## జాతీయ గీతం – భావం

ప్రజల హృదయాలను పరిపాలించే భారతదేశ భాగ్యవిధాత అయిన నీకు జయం కలుగుతుంది. నీ శుభనామం పంజాబు, సింధు, గుజరాత్, మహారాష్ట్ర, ద్రావిడ, ఉత్కళ, బెంగాలు మొదలైన దేశప్రజల మనస్సులను ఉప్పొంగ చేస్తుంది.

వింధ్య, హిమాలయ పర్వతాలలో ప్రతిధ్వనిస్తోంది. యమునా, గంగా నదుల ప్రవాహంలో లీనమైంది.

నీ ఆశీర్వాదం కోసం నిన్ను కీర్తిస్తూ గానం చేస్తున్నారు. భారతదేశ భాగ్య విధాత అయిన నీకు జయం కలుగుతుంది.

నీకు జయం కలుగుగాక! జయం కలుగుగాక! జయం కలుగుగాక!




www.Padasalai.Net

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

# తమిళ్ తాయ్ వాళ్తు

నీరారుం కడలుడుత్త నిలమడంద్దై కెళిలొళుగుం
సీరారుం వదనమెన త్తిగళ్ భరత ఖండమిదిల్
తెక్కణముమ్ అదిర్‌సిరంద ద్రావిడనల్ తిరునాడుమ్
తక్కసిరు పిరైనుదలమ్ దరిత్తనరుమ్ తిలగముమే
అత్తిలగ వాసనైపోల్ అనైత్తులగమ్ ఇన్బముర
ఎత్తిసైయుమ్ పుగళ్మనక్క ఇరుంద పెరుం
తమిళణంగే! తమిళణంగే!
ఉన్ సీరిళమై త్తిరం వియందు
సెయల్ మరందు వాళ్త్తుదుమే
వాళ్త్తుదుమే! వాళ్త్తుదుమే!

– మనోన్మణియం. పె.సుందరం పిళ్ళై.



## తమిళ్ తాయ్ వాళ్తు భావం

నీలాల కడలి మధ్య భరత ఖండమనే మహిళ ఉంది. ఆమె అతి సుందర వదన.
ఆ తల్లినొసట తీర్చిదిద్దిన కస్తూరి తిలకంలా ఉంది ద్రావిడనాడు.
ఆమె కమ్మని వలపు, తియ్యదనం, లేప్రాయం, ధీరత్వం తమిళ భాష.
అది సర్వదిశలావ్యాపించి ఉంది. అది నిత్యనూతనం, ప్రఖ్యాతం. ఆమెకు సర్వదా
విజయోస్తు! విజయోస్తు! విజయోస్తు!

కీ॥శే॥ ఆచార్య దేవెళ్ళ చిన్నికృష్ణయ్య



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

XII Std Telugu FM.indd 4 13-05-2019 13:07:21

# మా తెలుగు తల్లి

మా తెలుగు తల్లికి మల్లెపూదండ
మా కన్న తల్లికి మంగళారతులు
కడుపులో బంగారు కనుచూపులో కరుణ
చిరునవ్వులో సిరులు దొరలించు మా తల్లి ॥ మా తెలుగు తల్లికి ॥

గలగల గోదారి కదలిపోతుంటేను
బిరబిర కృష్ణమ్మ పరుగులిడుతుంటేను
బంగారు పంటలే పండుతాయి
మురిపాల ముత్యాలు దొరలుతాయి ॥ మా తెలుగు తల్లికి ॥

అమరావతీ గుహల అపురూప శిల్పాలు
త్యాగయ్య గొంతులో తారాడు నాదాలు
తిక్కయ్య కలములో తియ్యందనాలు
నిత్యమై, నిఖిలమై నిలిచి ఉండేదాక ॥ మా తెలుగు తల్లికి ॥

రుద్రమ్మ భుజశక్తి, మల్లమ్మ పతిభక్తి
తిమ్మరుసు ధీయుక్తి, కృష్ణరాయుని కీర్తి
మా చెవుల రింగుమని మారుమ్రోగేదాక
నీ ఆటలే ఆడుతాం – నీ పాటలే పాడుతాం
జై తెలుగు తల్లీ! జై తెలుగు తల్లీ!

– శంకరంబాడి సుందరాచారి

www.Padasalai.Net



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

# జాతీయ సమైక్యత

నా జాతి స్వాతంత్ర్యాన్ని, ఏకత్వాన్ని సంరక్షించడానికి, దృఢతరం చేయడానికి నన్ను నేను సమర్పించుకొంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. హింసా మార్గాన్ని ఎప్పుడూ నేను అవలంభించను.

మత, భాష, ప్రాంత సంబంధమైన ఇతర రాజకీయార్థిక అన్యాయాలకు సంబంధించిన అన్ని విభేదాలను, వివాదాలను శాంతియుతంగా, చట్ట సమ్మతమయిన పద్ధతుల ద్వారానే పరిష్కరించుకొంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను.

# ప్రతిజ్ఞ

భారతదేశం నా మాతృభూమి. భారతీయులందరు నా సహోదరులు. నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను. సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణం. దీనికి అర్హత పొందుటకై సర్వదా నేను కృషిచేస్తాను.

నా తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను, పెద్దలందరిని గౌరవిస్తాను. ప్రతివారితోను మర్యాదగా నడుచుకొంటాను. నా దేశంపట్ల, నా ప్రజలపట్ల సేవానిరతిని కలిగి ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను.

వారి శ్రేయోభివృద్ధిలే నా ఆనందానికి మూలం.

**అంటరానితనం అమానుషం. మహా నేరం.**



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

XII Std Telugu FM.indd 6 13-05-2019 13:07:22

# ముందుమాట

విద్య జ్ఞాన సముపార్జన మార్గం మాత్రమే కాదు, భవిష్యత్ జీవితానికి పునాదిని ఏర్పరచే కలల సౌధం కూడా. అలాగే పాఠ్యపుస్తకం అనేది విద్యార్థుల చేతులలో ఉండే దారి చూపే కరదీపిక మాత్రమే కాదు, తరువాతి తరాల విద్యార్థుల ఆలోచనా విధానాన్ని రూపొందించే సామర్థ్యం కలిగినది. తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల, విద్యార్థుల రంగుల కలలను రంగరించి ఒక చిత్రలేఖనంగా చిత్రించి ఉన్నాం. దాంతో పాటు కింద ఇవ్వబడిన ఉద్దేశాలను సాధించడానికి ఎంతో ప్రయత్నం చేశాం.

- అభ్యసనాన్ని కంఠస్థ దిశ నుండి మరల్చి ఉత్పాదన బాటలో పయనింపజేయడం.
- తెలుగువారి సంస్కృతీసంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, చారిత్రక పునాదులు, సాహిత్యం, కళలు మొదలైన అంశాల మీద విద్యార్థులకు అవగాహన కల్పించి, అభివృద్ధిని పెంపొందించటం.
- ఆత్మవిశ్వాసంతో సాంకేతిక నైపుణ్యాల సాయంతో విద్యార్థులు నవీన ప్రపంచంలో విజయవంతంగా అభ్యసించడాన్ని నిర్ధారణచేయడం.
- జ్ఞాన సముపార్జన కేవలం పుస్తక జ్ఞానంగా మాత్రమే కాక, నిజమైన జ్ఞానాన్ని పొందే సాధనంగా పుస్తకాలు ఉపయోగపడాలి.
- ఓటమి భయాన్ని, మానసిక ఒత్తిడిని కలిగించే పరీక్షలను రూపుమాపి, అభ్యసన తియ్యదనాన్ని విద్యార్థులకు అందించడం.

పాఠ్యపుస్తకపు నూతన రూపురేఖలు, అందమైన భావాలు మరియు పిల్లల మనస్తత్వానికి అనుగుణంగా పలు నూతన పద్ధతులను అవలంభించిన ఈ నూతన పాఠ్యపుస్తకం మీ చేతులలో కదులాడుతున్నప్పుడు, గర్వం ఉప్పొంగి ఒక నవీన ప్రపంచంలో మీరు ప్రవేశిస్తారని నమ్ముతున్నాం.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

# తెలుగు వాచకం

## పన్నెండవ తరగతి

www.Padasalai.Net



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.com

# విషయ సూచిక


| విభాగం | పాఠ్యాంశం | ప్రక్రియ | కవి/రచయిత | పుట |
|---|---|---|---|---|
| 1 | | | | |
| 1.1 | తెలుగు తల్లి | పద్యభాగం | ఆచార్య గంధం అప్పారావు | 1 |
| 1.2 | మద్రాసు గ్రామనామాల చరిత్ర | గద్యభాగం | ఆచార్య ఎస్.అక్కిరెడ్డి | 6 |
| 1.3 | తెలుగు – తమిళ పరస్పర సంబంధాలు | ఉపవాచకం | ఆచార్య జి.వి.ఎస్.ఆర్.కృష్ణమూర్తి | 15 |
| 2 | | | | |
| 2.1 | కురుపాండవ విద్యాభ్యాసం | పద్యభాగం | నన్నయ | 19 |
| 2.2 | కందుకూరి స్త్రీవిద్య | గద్యభాగం | | 27 |
| 2.3 | చైతన్య | ఉపవాచకం | డా॥ వై.వి.యస్.యస్.యన్.మూర్తి | 32 |
| 3 | | | | |
| 3.1 | వివేకం | పద్యభాగం | తిక్కన సోమయాజి | 37 |
| 3.2 | మిత్రలాభం | గద్యభాగం | పరవస్తు చిన్నయసూరి | 45 |
| 3.3 | మానవ సేవ | ఉపవాచకం | ధనికొండ హనుమంతరావు | 50 |
| 4 | | | | |
| 4.1 | అంబరీషోపాఖ్యానం | పద్యభాగం | బమ్మెర పోతనామాత్యుడు | 57 |
| 4.2 | భూదానం | గద్యభాగం | వేమూరి రాధాకృష్ణమూర్తి | 69 |
| 4.3 | చిరుతొండనంబి కథ | ఉపవాచకం | | 74 |
| 5 | | | | |
| 5.1 | స్వాతంత్ర్యం | పద్యభాగం | కాళోజీ నారాయణరావు | 78 |
| 5.2 | అమరజీవి పొట్టిశ్రీరాములు | గద్యభాగం | | 84 |
| 5.3 | కీర్తి వడ్డీ | ఉపవాచకం | సదానంద శారద | 90 |
| 6 | | | | |
| 6.1 | చాటువులు | పద్యభాగం | | 95 |
| 6.2 | హరికథా గానం | గద్యభాగం | మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి | 101 |
| 6.3 | తంజావూరు | ఉపవాచకం | | 106 |




kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

XII Std Telugu FM.indd 9 13-05-2019 13:07:22

| విభాగం | పాఠ్యాంశం | ప్రక్రియ | కవి/రచయిత | పుట |
|---|---|---|---|---|
| 7 | | | | |
| 7.1 | సముద్ర వర్ణన | పద్యభాగం | అయ్యలరాజు రామభద్రుడు | 110 |
| 7.2 | ప్రకృతిని కాపాడుకుందాం – భవిష్యత్తును రక్షించుకుందాం | గద్యభాగం | పోరుపోలు లీలారెడ్డి | 116 |
| 7.3 | తెలుగు సామెతల్లో – హాస్యం | ఉపవాచకం | ఆచార్య వి.రామచంద్ర చౌదరి | 121 |
| 8 | | | | |
| 8.1 | తెలుగు సీమ | పద్యభాగం | దుగ్గిరాల బలరామకృష్ణయ్య | 125 |
| 8.2 | జాతీయాలు – ప్రయోగాలు | గద్యభాగం | డా॥ బూదరాజు రాధాకృష్ణ | 130 |
| 8.3 | మనునీతి చోళుడు | ఉపవాచకం | డా॥ చల్లా రాధాకృష్ణశర్మ | 135 |
| | వ్యాకరణం | | | 138 |


( * ) గుర్తించిన పద్యాలు కంఠస్థం చేయవలసినవి

www.Padasalai.Net



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.com

1 పద్యభాగం

# 1.1. తెలుగు తల్లి

– ఆచార్య గంధం అప్పారావు



## కవి పరిచయం

ఆచార్య గంధం అప్పారావు 1926 ఆగస్టు 7వ తేదీన శ్రీకాకుళం జిల్లాలోని తిర్లంగిలో జన్మించారు. టెక్కలిలో పాఠశాల విద్యాభ్యాసం ముగించి మద్రాసు, హైదరాబాదులలో ఉన్నత విద్యాభ్యాసం చేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎం.ఎ.పట్టా పొందారు. బెంగళూరు విశ్వవిద్యాలయంలో పిహెచ్.డి.డిగ్రీ పొందారు. A comparative study of Vemana and Sarvajna అన్న విషయంపై సిద్ధాంత గ్రంథం రాశారు. కన్నడ భాషలో డిప్లొమా చేశారు. తులనాత్మక సాహిత్యంలో ఎంతో కృషి చేశారు. అనేక పరిశోధనా వ్యాసాలు రాయడంతో పాటు పరిశోధనా విధానంపై ఒక గ్రంథాన్ని కూడా రాశారు. 12 మంది పిహెచ్.డి. పరిశోధకులకు 17 మంది ఎం.ఫిల్. పరిశోధకులకు పర్యవేక్షకులుగా ఉన్నారు. 80కి పైగా ఎం.ఫిల్., పిహెచ్.డి. డిగ్రీలకు పరీక్షకులుగా వ్యవహరించారు.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

XII Std Tamil Chap_01.indd 1 13-05-2019 17:45:32

www.Padasalai.Net www.Trb Tnpsc.com

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ సభ్యుడిగాను, యు.జి.సి.సభ్యుడిగాను పనిచేశారు. అనేక విశ్వవిద్యాలయాల్లో బోర్డు ఆఫ్ స్టడీస్ సభ్యుడిగా పనిచేశారు. “ది హిందూ” పత్రికలో అనేక పుస్తకాలను సమీక్షించారు. అనేక ఉద్యోగాలు చేసి మద్రాసు పచ్చయప్పా కళాశాలో 1966 నుంచి 1970 వరకు పనిచేశారు. 1970లో మద్రాసు విశ్వవిద్యాలయం తెలుగు శాఖలో చేరారు. 1976లో ఆచార్యులయ్యారు. మద్రాసు విశ్వవిద్యాలయం తెలుగుశాఖలో మొట్టమొదటి ఆచార్యులు-అధ్యక్షులు వీరే. ఈయన పేరుతో ఒక ధర్మనిధి ఉపన్యాస పరంపరను కూడా ఆయన శిష్యులు ఏర్పాటు చేశారు. 1988లో సోవియట్ లేండ్ నెహ్రూ అవార్డును పొందారు. Great Poets of the People, పిన్నలు తెలుసుకోవలసిన పెద్దల చరితం, ప్రగతిశీల మానవత, ఆశావాదం, అరుణకమలం, మహోన్నత మానవతావాదులు మొదలైన అనేక గ్రంథాలను రచించారు. తెలుగులోనే కాకుండా ఇంగ్లీషులో కూడా ఈయన అనేక రచనలు చేశారు. తన రచనల ద్వారా మానవత్వాన్ని ప్రచారం చేశారు. ఈయన 3.3.2014న మరణించారు.

### పాఠ్యభాగ నేపథ్యం

తెలుగు వారిలో ఆచార్య నాగార్జునుడు, కవిబ్రహ్మ తిక్కన, ప్రజాకవి వేమన, నాదబ్రహ్మ త్యాగయ్య, గురజాడ అప్పారావు మొదలైన మహనీయులు ఎందరో ఉన్నారు. వారు చేసిన సాహితీ సేవను తెలుసుకోవడం, వారిని స్మరించుకోవడం తెలుగువారి కర్తవ్యం తెలుగు భాషా సాహిత్యాలపై అవగాహన కల్పించడం, తెలుగు భాషా పరిరక్షణ ప్రస్తుత పాఠ్యభాగ నేపథ్యం.

వందనాల్ తెలుగమ్మా!
మందార నవపుష్పమాలలూ నీకమ్మా!
మా కన్నతల్లివీ, మా భాగ్యరాశివీ
మహనీయ మూర్తివీ మంజువాణివి నీవు
వందనాల్ తెలుగమ్మా!..............

మానవత్వపు దివ్యమార్గములు చూపినా
బహుశాస్త్రపారీణు ప్రజ్ఞాధురంధరుని
నాగార్జునుని గన్న నారీమతల్లివీ
వందనాల్ తెలుగమ్మా!.........

భావతీక్ష్ణత నిచ్చు పదబంధములు కూర్చి
తెల్గు పల్కులలోని వెల్గులు వెలార్చియు
కవిత లల్లినయట్టి కవిబ్రహ్మ నీ కొడుకు
వందనాల్ తెలుగమ్మా!..........



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

XII Std Tamil Chap_01.indd 2 13-05-2019 17:45:32

హేతువాదముతోడ వెలసినా సూక్తులూ
భావలోకములందు భానోదయంబులై
అజ్ఞాన తిమిరంబు నంతమొందింపగా
ప్రగతిమార్గము చూపు ప్రత్యక్ష వేదాంతి
వందనాల్ తెలుగమ్మా!.............

సంగీత సాహిత్య సచ్చరిత్రమ్ములూ
నాదస్రవంతిలో నాట్యమాడుచు నుండ
వైరాగ్యరూపుడౌ వాగ్గేయకారునీ
త్యాగయ్య గన్నట్టి ధన్యురాలవు తల్లీ
వందనాల్ తెలుగమ్మా!..............

దేశమును ప్రేమించు మంచితనమును పెంచు
దేశమంటే ప్రజలు మట్టికాదని చెప్పు
అభ్యుదయ కవిరాజు
అప్పరాయని తల్లీ!
వందనాల్ తెలుగమ్మా!.............

కన్నబిడ్డలపైనీ కరుణజూపుము తల్లీ!
ఆశీర్వదింపుమా అమృత స్వరూపిణీ!
సంఘభావము నిచ్చి, శాస్త్ర దృష్టినొసంగి
మానవత్వము తోడ
మనునట్లు చేయుమా

వందనాల్ తెలుగమ్మా!..........
మందార నవపుష్ప మాలలూ నీకమ్మా!

## భావాలు

తెలుగు తల్లీ! నీకు వందనాలు! మందార కొత్త పుష్పమాలలను నీకు సమర్పిస్తాం. నీవు మాకు కన్న తల్లివి. భాగ్యప్రదాతవు. మహనీయురాలవు. సరస్వతీ మాతవు. తెలుగు తల్లీ! నీకు వందనాలు!

దివ్యమైన మానవత్వపు మార్గాన్ని చూపినవాడు, అనేక శాస్త్రాలలో ప్రావీణ్యం కలవాడు, అపారమైన ప్రజ్ఞా పాఠవాలు కలవాడు అయిన ఆచార్య నాగార్జునుని కన్న మాతృమూర్తివి నీవు. తెలుగు తల్లీ! నీకు వందనాలు!



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

తీక్షణమైన భావాలను ఇచ్చు పదబంధాలను కూర్చి తెలుగు మాటలలోని వెలుగును వెదజల్లు కవితలను అల్లిన కవిబ్రహ్మ తిక్కన నీ కుమారుడు. తెలుగు తల్లీ! నీకు వందనాలు!

హేతువాదంతో తాను రాసిన సూక్తులు జనుల భావనా ప్రపంచంలో వెలుగు రేఖలై, అజ్ఞానం అనే చీకటిని అంతం చేయగా, ప్రగతి మార్గం చూపిన ప్రత్యక్ష వేదాంతి వేమనను కన్న తెలుగు తల్లీ! నీకు వందనాలు!

వైరాగ్య మూర్తి, వాగ్గేయకారుడు అయిన త్యాగయ్య గానంలో సంగీతం, సాహిత్యం, ఉత్తమ చరిత్ర అన్నీ కలగలసి నాట్యం చేస్తాయి. అటువంటి త్యాగయ్యను కన్న ధన్యురాలవు. తెలుగు తల్లీ! నీకు వందనాలు!

దేశాన్ని ప్రేమించమనీ, మంచిని పెంచమనీ, దేశమంటే మట్టికాదనీ, ప్రజలు అనీ చెప్పిన అభ్యుదయ వాది గొప్పకవి గురజాడ అప్పారావును కన్న తెలుగు తల్లీ! నీకు వందనాలు!

తెలుగు తల్లీ! నీ కన్న బిడ్డలపై దయచూపించు, అమృతమూర్తీ నీ బిడ్డలలో ఐకమత్యాన్ని, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించి మానవత్వంతో జీవించునట్లు ఆశీర్వదించు. తెలుగు తల్లీ! నీకు వందనాలు! మందార కొత్త పుష్పమాలలు నీకు సమర్పిస్తాం.

## అభ్యాస వేదిక

### అర్థాలు

| | | |
|---|---|---|
| నవ | = | కొత్త |
| భాగ్యరాశి | = | సంపదలను ఇచ్చునది, లక్ష్మి |
| మంజువాణి | = | మధురంగా మాట్లాడునది, సరస్వతి |
| బహు | = | అనేక, చాలా |
| ప్రజ్ఞ | = | తెలివి |
| నారి | = | స్త్రీ |
| తిమిరం | = | చీకటి |
| ప్రగతి | = | అభివృద్ధి |
| సచ్చరిత్ర | = | (సత్ + చరిత్ర ) మంచి చరిత్ర |
| వాగ్గేయకారుడు | = | పాడేవాడు, పదకర్త |

### సంధులు

1. నాట్యమాడు
2. కవితలల్లిన
3. ప్రత్యక్షము
4. దృష్టినొసంగి



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net

### సమాసాలు

1. దివ్యమార్గములు
2. భావతీక్ష్ణత
3. అజ్ఞానతిమిరం
4. కవిరాజు
5. అజ్ఞానం
6. నీ కొడుకు

### ప్రశ్నలు

1. తెలుగుతల్లి పాఠ్యభాగ నేపథ్యాన్ని తెలపండి.
2. ఆచార్య నాగార్జునుని గురించి రాయండి.
3. తెలుగుతల్లి పాఠ్యభాగం ఆధారంగా తిక్కన, వేమనలను గురించి రాయండి.
4. త్యాగయ్య, గురజాడలను గురించి ఆచార్య గంధం అప్పారావు ఏమని తెలిపారు?
5. తెలుగు తల్లి పాఠ్యభాగ సారాంశాన్ని రాయండి.

### ఉపాధ్యాయులకు సూచనలు

1. సుప్రసిద్ధులైన మరికొంతమంది తెలుగు సాహితీ వేత్తలను గురించి తెలియజేయాలి.
2. తెలుగు వారందరూ ఐకమత్యంతో, శాస్త్రీయ దృక్పథంతో మానవత్వంతో మెలగాలి అనే కవి ఆకాంక్షను విద్యార్థులకు గ్రహింపజేయాలి.
3. ఈ గేయాన్ని విద్యార్థులచే కంఠస్థం చేయించి, ప్రతిరోజు తరగతి గదిలో పాడించండి.

### విద్యార్థులకు సూచనలు

1. మా తెలుగు తల్లికి మల్లెపూదండ, తెలుగు జాతిమనది వంటి గేయాలను సేకరించాలి.
2. నాగార్జునుడు, తిక్కన, వేమన, త్యాగయ్య, గురజాడ గురించి మరిన్ని విషయాలను తెలుసుకోవాలి.

www.Padasalai.Net



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

1 గద్యభాగం

# 1.2. మద్రాసు గ్రామనామాల చరిత్ర

– ఆచార్య ఎస్.అక్కిరెడ్డి



## రచయిత పరిచయం

ఆచార్య సానికొమ్ము అక్కిరెడ్డి గారు 1940లో నాగమ్మ, బుచ్చిరెడ్డి దంపతులకు ప్రకాశం జిల్లా, పొదిలి తాలుకాలో జన్మించారు. నెల్లూరు వి.ఆర్. కళాశాలలో బి.ఏ., శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఎం.ఏ. చేశారు. తరువాత ఆచార్య జి.ఎన్.రెడ్డి గారి పర్యవేక్షణలో "ఇంగ్లీష్ లోన్ వర్డ్స్ ఇన్ తెలుగు" అనే అంశంపై పరిశోధన చేశారు. అక్కడే కొంతకాలం ట్యూటర్‌గా పనిచేసిన అక్కిరెడ్డిగారు మద్రాసు పచ్చయప్ప కళాశాలలో తెలుగు ఉపన్యాసకులుగా చేరారు. 1975లో మద్రాసు విశ్వవిద్యాలయంలో ఉపన్యాసకులుగా చేరి రీడర్‌గా, ప్రొఫెసర్‌గా, శాఖాధ్యక్షులుగా ఉన్నత పదవులను పొందారు. మద్రాసు విశ్వవిద్యాలయంలో చేరిన తరువాత వారి పరిశోధన మూడుపూవులు ఆరుకాయలుగా పరిఢవిల్లింది. పచ్చయప్ప కళాశాలలో పనిచేస్తున్నప్పుడే వారు తమ పరిశోధనా వ్యాసాలను ఒక పుస్తకంగా ప్రకటించారు.

వీరు అనువాదాలపై ప్రత్యేకంగా కృషి చేశారు. అనువాద సిద్ధాంతాలపై ఒక చక్కటి పుస్తకం రాయడమే కాకుండా తెలుగు అకాడమీ ప్రచురించిన Glossories పైన, బైబిలు తెలుగు అనువాదాలపై, భారతంలో address terms, మద్రాసు తెలుగు Kinship terms, Women in Language మొదలైన కొత్త అంశాలపై విద్యార్థులచే పరిశోధనలు చేయించారు.

వీరు భాషావిజ్ఞానానికి సంబంధించిన పరిశోధనలకు అధిక ప్రాధాన్యం ఇచ్చినప్పటికీ వీరి పర్యవేక్షణలో



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

ప్రామాణికమైన సాహిత్య పరిశోధనలు కూడా వచ్చాయి. వీరి పర్యవేక్షణలో 20 మంది పిహెచ్.డి.లు, 44 మంది ఎం.ఫిల్ డిగ్రీలు అందుకున్నారు.

వీరి రచనలలో ముఖ్యమైనవి " ఇంగీష్ లోన్‌వర్డ్స్ ఇన్ తెలుగు", పర్‌స్పెక్టివ్స్ ఇన్ ద్రవిడియన్ లింగ్విస్టిక్స్, అనువాద సిద్ధాంతాలు, నా రేడియో ప్రసంగాలు ముఖ్యమైనవి. వీరు ఎన్నో జాతీయ, అంతర్జాతీయ సదస్సులలో పాల్గొని పరిశోధనా వ్యాసాలను సమర్పించారు. వీరు రచించిన 'అనువాద సిద్ధాంతాలు' అనే పుస్తకం చాలా విశ్వవిద్యాలయాల్లో పాఠ్యగ్రంథంగా ఉంది.

ప్రతి మానవుడు ఏదో ఒక స్థలంలో నివాసమేర్పర్చుకోక తప్పదు. ప్రతివ్యక్తికి సంఘంలో గుర్తింపుకై పేరు పెట్టడం పరిపాటి. అలాగే మానవుడు నివసించే స్థలాలకు పేరుపెట్టడం పరిపాటి. పూర్వం మానవ నివాస స్థలాలు గ్రామాలుగా వ్యవహరింపబడేవి. పూర్వం గ్రామాలుగా వ్యవహరింపబడ్డ ప్రాంతాలు కొన్ని ఒకటిగా చేరి మహా పట్టణాలుగా వ్యవహరింపబడుతున్నాయి. అలా ఏర్పడ్డ మహానగరాల్లో చెన్నపట్నం (మద్రాసు) ఒకటి. నేడు మద్రాసులో జననివాసయోగ్యంగా వున్న ప్రాంతాలు ఒకప్పుడు అరణ్యాలుగానో, తోటలుగానో ఉండి ఉన్నాయి అని అనడానికి ఆయా స్థలనామాలే సాక్ష్యాధారాలు.

స్థలనామాలు కాలపరిస్థితుల్ని బట్టి, శీతోష్ణస్థితుల్ని బట్టి ప్రజల జీవనసరళిని బట్టి, ఆచార వ్యవహారాలను బట్టి అనేక విధాలుగా మారవచ్చు. అలా మార్పులు చెందిన కొన్ని స్థలనామాల్ని గూర్చి తెలుసుకోవడానికి జరిగిన కృషి ఫలితమే ఈ వ్యాసం.

పూర్వం చెన్నపట్నంగా పిలువబడ్డ మద్రాసు నేడు మహా నగరంగా విస్తరించింది. ప్రారంభంలో ఎనిమిది భాగాలుగా వున్న మద్రాసు నగరం 1904 నాటికి ఇరవై భాగాలుగాను, 1919 నాటికి ముప్పై విభాగాలుగాను, 1936 నాటికి నలభై విభాగాలుగాను, 1959 నాటికి నూరు విభాగాలుగాను, 1968 నాటికి నూట ఇరవై విభాగాలుగాను, 1979 నాటికి నూట యాభై విభాగాలుగాను విస్తరించింది.

మద్రాసు నగరంలో ఎనిమిది వందలకు పైగా గ్రామాలున్నట్లు అంచనా వేయబడింది. పద వ్యుత్పత్తి చరిత్ర దృష్ట్యా అత్యంత ముఖ్యమనుకున్న కొన్ని స్థలనామాల్ని ఇక్కడ పరిశీలించడం జరిగింది.

స్థలనామాల వ్యుత్పత్తికి చరిత్ర ఆధారం అయినా, వీటి వ్యుత్పత్తికి ఎక్కువగా ఉపకరించేది జనశ్రుతి. మద్రాసు స్థలనామాల్ని, చరిత్రను గూర్చి చిత్రవిచిత్రమైన కథలు వినవస్తున్నాయి. మద్రాసు నగర స్థలనామాల చరిత్రను చెప్పడానికి అటు చారిత్రక శాసనాధారాల్ని, ఇటు భాషాపరమైన ఆధారాల్ని చూపడంతోపాటు జన వ్యవహారంలో వున్న కథల్ని కూడా ఆధారంగా తీసుకోవడం జరిగింది. ఈ స్థలనామాల చరిత్ర వల్ల మద్రాసు నగర సంబంధమైన చరిత్ర, నాగరికత, ప్రజల జీవన విధానం, భాషా సంబంధమైన వివిధ విశేషాల్ని తెలుసుకోవడానికి వీలవుతుంది.

మద్రాసు మహా నగరం వివిధ గ్రామాల కలయిక వల్ల ఏర్పడింది. ఆ నగరంలోని ప్రధాన స్థల నామాల చరిత్రను తెలుసుకోవడానికి ముందు మద్రాసు నామ చరిత్రను తెలుసుకోవడం అవసరం. మద్రాసు స్థలనామ పుట్టుపూర్వోత్తరాల్ని గురించి చరిత్రకారుల్లో భిన్నాభిప్రాయాలున్నాయి. వారి అభిప్రాయాల్ని పరిశీలించడానికి ముందు ఈ ప్రదేశానికి మొదటి పేరు మద్రాసా? లేక చెన్నపట్టణమా? అనే విషయం, ఇవి రెండు భిన్న ప్రాంతాలా? లేక ఒకే ప్రాంతానికి రెండు పేర్లు వచ్చాయా? అనే విషయం, ఒకే ప్రాంతమై వుంటే ఆ ప్రాంతానికి భిన్న నామాలెందుకేర్పడ్డాయి అన్న విషయం తెలుసుకోవడం అవసరం.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

మద్రాసు నగర నామానికి సంబంధించి చరిత్రకారుల్లో రెండు వాదాలు విన్పిస్తున్నాయి. మద్రాసు అనేది ఈ ప్రదేశం యొక్క నామమని, ఇది పోర్చుగీసు వారివల్ల గానీ, లేక ఆంగ్లేయుల వల్ల గానీ, లేక క్రైస్తవుల వల్ల గానీ కలిగి ఉండవచ్చు అని కొందరు భావించి తమ అభిప్రాయాలకు చారిత్రక భాషాధారాల్ని చూపిస్తున్నారు. ప్రాచీన శాసనాల్లో 'మద్ర', చారిత్రకంగా మందరాజ్ పట్నంగాను, రికార్డుల్లో మద్రాస్ పట్టణం మద్ర పట్టణం, మద్‌రాస్, మదిరాస్ గాను కనిపిస్తున్నాయి. మద్రాసులో వున్న సెయింట్ లాజర్స్ అనే చర్చిని 1972లో పునరుద్ధరించడం జరిగింది. అక్కడ లభించిన శిలాశాసనం వల్ల మద్ర అనేది ఒక ప్రసిద్ధ పోర్చుగీసు కుటుంబం యొక్క నామమని వెల్లడయింది. మద్ర కుటుంబం వారు తమ స్వంత వ్యయంతో ఈ చర్చిని నిర్మించారు. ఆ చర్చిలో ఒక సమాధి వుంది. ఆ సమాధి విన్సెంట్ మద్ర తల్లిది. శాసనాన్ని బట్టి మద్ర కుటుంబంవారు స్వయంగా చర్చిని నిర్మించగల ధనవంతులని స్పష్టమవుతుంది. కాబట్టి ఈ ప్రదేశానికి వారే తమ కుటుంబ నామం పెట్టి వుండవచ్చు లేదా అక్కడి ప్రజలు వీరిపై గల అభిమానంతో ఆ ప్రదేశాన్ని వారి నామంతో వ్యవహరించి వుండవచ్చు. మొత్తం మీద మద్రాస్ అనే స్థలనామం క్రీ.శ.1637 నాటికే ప్రచారంలో వుందని, ఆ ప్రాంతం మైలాపూరని, ఆ ప్రాంతాన్నే ప్రజలు మద్రాసుగా వ్యవహరించి వుంటారని చెప్పవచ్చు.

'మదరాసెన్' అనే విదేశీ బెస్తవాడు ఈ పట్టణంలో స్థిరపడి తన పేరిట ఆ ప్రాంతాన్ని వ్యవహరింపచేశాడని, అది కాలక్రమంగా మదరాసుగా మారిందని కొందరు చరిత్రకారులు భావిస్తున్నారు. కాని, మదరాసెన్ ఆంగ్లేయుల కాలంలోనివాడు. ఇతనికి ముందే ఆ ప్రాంతం మద్రాస్ అనే పేరుతో వ్యవహరింపబడ్డట్లు చారిత్రక ఆధారాలు కన్పిస్తున్నాయి.

నేడు మద్రాసుగా వ్యవహరింపబడుతున్న ప్రాంతం బ్రిటీషువారు భారత దేశానికి రాకపూర్వమే మాదరాజు అనే రాజుచే పరిపాలింపబడిందని, ఆయన పేరు మీదుగానే ఆ ప్రాంతం వ్యవహరింపబడి అది కాలక్రమంగా మద్రాస్‌గా మారిందని రామచంద్రుని వెంకటప్పగారి అభిప్రాయం. ఈ అభిప్రాయం కూడా సమంజసంగా తోచడంలేదు. ఎందుకంటే మాదరాజు శ్రీరంగరాయుల కాలంవాడు. రంగరాయులకి పూర్వమే ఈ ప్రాంతానికి మద్రాసు అన్నపేరు వ్యవహారంలో ఉన్నట్లు శాసనాధారాలు ఉన్నాయి.

మద్రాసు పూర్వం మద్రస అనే పేరుతో వ్యవహరింపబడిందని, మద్రసే కాలక్రమంగా మద్రాసు అయిందని మరికొందరి అభిప్రాయం. మద్రస అన్న పదానికి హిందూస్థానీ భాషలో 'కలేజ్' అని అర్థం. సెయింట్ జార్జికోటలో మద్రస ఉన్నట్లు చెప్పడానికి చారిత్రకాధారాలు కనబడుతున్నాయి. సెయింట్‌జార్జి కోటలోని వాస్తుకళ ముస్లిం పద్ధతిలో ఉండటం చేత ఒకప్పుడు ఉన్నత పాఠశాల భవనమై ఉండి వుండటంచేత పర్షియన్స్ వారి భాషలో ఆ భవనాన్ని మద్రస అని పిలిచి వుంటారని ఆ పేరుతోనే ఆ ప్రాంతాన్ని వ్యవహరించి వుంటారని మద్రస పదమే కాలక్రమంగా మద్రాసుగా పరిణమించి వుండవచ్చని కొందరి అభిప్రాయం. కాని 16వ శతాబ్దినాటికే మద్రాస్ అనే నామం స్థిరపడింది గనుక ఈ వాదం కూడా సమంజసంగా తోచడంలేదు.

ఈ ప్రాంతానికి 'మదిల్' అనే పేరు ఉండేదని, అదే క్రమంగా మద్రాసుగా మారిందని కొందరి అభిప్రాయం. 'మదిల్' అనే పదానికి తమిళ భాషలో కోట అని అర్థం. ఆంగ్లేయులు సెయింట్ జార్జికోటను నిర్మించినప్పుడు ఆ కోటను మదిల్ అని తమిళులు వ్యవహరించేవారు. అదే కాలక్రమంగా మద్రాసుగా మారిందని వీరి అభిప్రాయం. సెయింట్ జార్జికోట నిర్మింపబడటానికి పూర్వమే ఆ కోటకు ఉత్తర దిక్కున వున్న ప్రాంతాన్ని చెన్నపట్టణమని, దక్షిణ దిక్కున వున్న ప్రాంతాన్ని మద్రాసని వ్యవహరిస్తుండేవారు. అందువలన ఈ వాదం కూడా సమంజసంగా లేదు.

సి.లాసెన్ అనే జర్మన్ ఇండాలజిస్ట్ మద్రాసు అనే రూపం మంద – రాజ్యం (Realm of the stupid) అనే పదం యొక్క అపభ్రంశ రూపమని చెప్పాడు. ఇలా చెప్పడానికి కారణం మద్రాసులో వున్న ప్రజలు బుద్ధి తక్కువ



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

వారని బెంగాలీ సిపాయిలకు ఒక దురభిప్రాయం ఉండటమే. అందువల్ల వారు దక్షిణ ప్రాంతపు ముఖ్యపట్టణాన్ని మందరాజ్ అని పిలిచి వుండవచ్చునని, అదే కాలక్రమంగా మద్రాసుగా మారిందని యులె గారి అభిప్రాయం.

మద్రాస్ అంటే ఫ్రెంచ్ భాషలో రంగులు కలిగిన కాంతివంతమైన చేరుమాల అని అర్థముంది. మద్రాసు నుండి ఎగుమతి అయిన చేరుమాళ్లను వెస్ట్ ఇండీసుకు చెందిన నీగ్రోలు మద్రాస్ అని వ్యవహరించేవారు. మద్రాస్ మద్రాసు పేరు పుట్టుకకు మూలమైంది.

Glossary of the Mannual of Administration of Madras Presidency లో 'మన్దరాజ్ పట్టణ్' రూపం మదరాసు (కన్నడ), మదిరాసి (మళయాళం) అని, మద్రాసు నాడు మందరాజు అనే తెలుగు రాజు పేరనే చలామణి అవుతున్న ఆ ప్రాంతం కాలక్రమంగా మద్రాసుగా మారి ఉంటుందని భావింపబడుతోందని వివరించబడింది.

'చెన్నపట్టణం' అనే పేరు రావడానికి కారణం చెన్నప్పనాయకన్ అనే తెలుగు రాజు పేరే అని భావింపబడుతుంది. నేడు మద్రాసుగా వ్యవహరింపబడుతున్న నగరం నాడు రెండు కుప్పాలుగా అంటే మందరాజకుప్పం చెన్నప్ప కుప్పంగా వ్యవహరింపబడి ఉంటాయి. నాడు ఈ రెండు పేర్లు రెండు భిన్న ప్రాంతాలకు వాడబడుతూ వచ్చి రెండు కుప్పాలు ఒకటిగా కలిసిపోయి ఒకే పట్నంగా మారిన తరువాత ఒకే పట్టణానికి రెండుపేర్లు వచ్చి ఉంటాయని గ్లోసరీలో పేర్కొనబడింది.

దామెర్ల వెంకటపతి అనే నాయకుడు సెంజిని జయించి తన తండ్రి పేర సముద్ర తీర ప్రాంతంలో ఒక నగరాన్ని నిర్మించాడని అదే చెన్నపట్టణమని కొందరి అభిప్రాయం.

చెన్నప్పనాయకుని కుమారుడైన వెంకటప్ప నాయకుడు వందవాసిని పరిపాలిస్తుండగా, అతని తమ్ముడు అయ్యప్ప పూనమల్లిని రాజధానిగా చేసికొని మద్రాసు ప్రాంతానికి నాయకుడిగా వుండేవాడు. డచ్, పోర్చుగీసు వారు వ్యాపారరీత్యా నిరంతరం తగవులాడుకొంటుండగా వారి తగవులాటను అణచడానికి అయ్యపు నాయకుడు తన తండ్రిపేర ఆ సముద్రతీరంలో ఒక పట్టణాన్ని నిర్మించాడని, అదే నేడు చెన్నపట్టణంగా వ్యవహరింపబడుతుందని కొందరి అభిప్రాయం. కానీ నాయక రాజులకు పూర్వమే ఈ ప్రాంతం చెన్నపట్టణంగా వ్యవహరింపబడినట్లు చారిత్రక ఆధారాలు కన్పిస్తున్నాయి. తిరుమప్ప నాయకుడు 1646లో దేశీయుల అవసరార్థమై మల్లికేశ్వరాలయాన్ని, చెన్నకేశవ పెరుమాళ్ ఆలయాన్ని సెయింట్ జార్జి కోటకు ఉత్తరాన నిర్మించాడు. ఈ ప్రాంతానికి చెన్నకేశవ ఆలయ ప్రాబల్యం వల్ల చెన్నపట్టణమని పేరు కలిగిందని చెప్పవచ్చు.

16వ శతాబ్దం తరువాత వెలసిన సంస్కృత కావ్యాల్లోను, ఉషా పరిణయంలోను, చెన్నపట్టణాన్ని గూర్చిన ప్రస్తావన కలదు. సాహిత్యం సమాజానికి దర్పణం వంటిది. కావుననే 16వ శతాబ్దంలోనే నాయక రాజుల కాలమున వెలసిన ఉషాపరిణయములో 'చెన్నపట్టణ మయ్యనృపతి' అని చెన్నపట్టణాన్ని గూర్చి వుంది.

(Dr.V.Raghavam Tercentenary volume, Notice of Madras in two sanskrit works.)

మద్రాసు పట్టణం చెన్నపట్టణం ఈ రెండింటిలోని పట్టణం అనే ప్రత్యయం మద్రాసు సముద్రతీర ప్రాంతంలో వెలసిన నగరమని సూచిస్తుంది. (విశాఖ పట్నం, మచిలీ పట్నం) ఇదీ మద్రాసు చరిత్ర.

నేడు మద్రాసుగా వ్యవహరింపబడుతున్న ప్రాంతమంతా పూర్వం అంటే బ్రిటిషు వారు భారత దేశానికి రాక ముందు చిన్న చిన్న గ్రామాలుగా వుండేవని, ఆంగ్లేయుల పరిపాలన ప్రారంభమైన తరువాత ఆ చిన్న గ్రామాలు ఒకటిగా చేరి మద్రాసు పట్టణం ఏర్పడిందని తెలుస్తుంది. మద్రాసులో కలసిపోయిన ప్రధానమైన కొన్ని గ్రామాల చరిత్రను తెలుసుకుందాం.

మద్రాసు నగరంలోని గ్రామనామాల్లో చరిత్ర దృష్ట్యా పేర్కొనదగ్గ గ్రామనామాలు.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

**1. తిరువల్లిక్కేణి** (D.No.96)

శాసనరూపం తిరుఅల్లికేణి (In No. 1967/210)

తిరువల్లికేణికి అల్లి + కేణి = అల్లికేణి; తిరు + అల్లికేణి = తిరువల్లికేణి

అల్లి అంటే కలువ అని, కేణి అంటే కొలను అని, తిరు అంటే శ్రీ అని విడదీసి అర్థం చెప్పవచ్చు.

నేడు తిరువల్లికేణిగా వ్యవహరింపబడుతున్న ప్రదేశం ఒకప్పుడు సముద్రతీరానికి దగ్గరగా వున్న ఒక ప్రత్యేకమైన చిన్న గ్రామం. ఆ వూరి పేరు మొదట అల్లికేణి. తరువాత అది తిరుఅల్లికేణి అయి ప్రకృతి భావనివారణార్థమై 'వ్' విసర్పం (glide) గా వచ్చి తిరు + వ్ + అల్లికేణి = తిరువల్లికేణి అయింది.

వికసించిన కలువలతో అందముగా వున్న కొలనుకు దగ్గరగా నున్న వూరు అయినందున ఆ వూరిని అల్లికేణిగా వ్యవహరించి వుంటారు. ఆ కొలనుకు దగ్గర పెరుమాళ్ కోయిల్ వుండడం వల్ల అల్లికేణికి తిరు అనే ఉపసర్గచేరి తిరు + అల్లికేణి అయి తరువాత తిరువల్లికేణిగా వ్యవహరింపబడింది. ఆంగ్లేయులు భారతదేశానికి వచ్చాక వారి భాషా ప్రభావంచే తిరువల్లి కేణి ట్రిప్లికేనుగా మారి వుంటుంది.

తిరువల్లిక్కేణి = ట్రువల్లికేన్ = ట్రుప్లికేన్ = ట్రిప్లికేన్ గా మారింది.

ఆధునిక కాలంలో తమిళ పదాలనే వాడాలన్న దృష్టితో తమిళ సోదరులు ఆధునిక రూపమయిన ట్రిప్లికేన్ కాక ప్రాచీన రూపమయిన తిరువల్లికేణినే వాడుతున్నారు. అంటే ఒకప్పుడు ఈ ప్రాంతం తిరువల్లికేణిగా వ్యవహరింపబడి తరువాత ట్రిప్లికేనుగా చలామణి అయి నేడు మరలా తిరువల్లికేణిగా వ్యవహరింపబడుతున్నదన్నమాట.

**2. చేప్పాకం** (D.No.89)

ఈ స్థలనామానికి గ్లోసరీలో చే = అందమైన, పాక్కం = గ్రామం అని అర్థం చెప్పబడింది. ఈ గ్రామానికి వెనుక ఒక పెద్దతోట ఉండేదని, మహమ్మదీయులు నివాసమేర్పరచుకొన్న ఇండ్లు తప్ప మరేమి ఆ గ్రామంలో లేవని చెప్పారు.

ఈ స్థలనామ వ్యుత్పత్తిని గూర్చి గ్లోసరీలో ఇచ్చిన వివరణ సరిగా లేదేమో ననిపిస్తుంది. ఎందుకంటే తమిళంలో చే అనేదానికి అందమైన అనే అర్థం లేదు. ఎరుపు అనే అర్థం వుంది. ఎరుపు రంగు అందముగా వుంటుంది కనుక ఎరుపుకే అందం అనే అర్థాన్ని చెప్పి వుంటాడు.

ఆ నాటికే ఉర్దూభాష ప్రభావం తమిళ భాషపై ఉందని గ్లోసరీలో పేర్కొనబడింది. నేటికీ ఆ ప్రాంతంలో అవశేషాలుగా నిలచివున్న ఇండ్లు మహ్మదీయులవే అని చెప్పబడింది. ఒకప్పుడు ఈ ప్రాంతమంతా అందమైన తోటలతో నిండివుండేదని చారిత్రకాధారాల వల్ల తెలుస్తోంది. అందువల్ల చేప్పాకం అనే రూపం చే + బాగ్ నుండి వచ్చి వుంటుందని చెప్పడం సమంజసమేమోననిపిస్తుంది.

చే= ఆరు, బాగ్ = తోట, ఆరు తోటలున్న ప్రాంతం అని అర్థం చెప్పితే, చేబాగ్ చేప్పాక్‌గా రాయబడి అలాగే ఉచ్చరింపబడుతూ వచ్చి వుంటుంది. పరసర్గ 'కం' చేరి చేప్పాక్కం అయి వుంటుంది. ఆంగ్లభాషా ప్రభావం వల్ల చేప్పాక్‌గా వ్యవహరింపబడి వుంటుంది. నేడు చేపాక్‌గా వ్యవహరింపబడుతున్న ప్రాంతమంతా ఒకప్పుడు తోటలతో నిండివుండేదనడం వాస్తవం.

**3. తిరువాన్మియూర్** (D.No.149)

శాసనరూపం తిరువాన్మియూర్ (In No. 1967/24) దీనికి మూలరూపం తిరువాల్మీకియూర్ అని జనవ్యవహారంలో వున్న ఒక కథ వల్ల తెలియవస్తోంది.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

వాల్మీకి మహర్షి మార్కండేయ మహర్షి శివపూజా ఫలాన్ని చెప్పగా వాల్మీకి మహర్షి ఈ స్థలంలో శివుని పూజించి అనుగ్రహాన్ని పొందాడు. వాల్మీకి ఈ స్థలంలో అనుగ్రహాన్ని పొందినందున ఈ స్థలానికి తిరువాల్మీకియూర్ అని పేరు వచ్చినట్లు చెప్పబడుతోంది.

తిరువాల్మీకియూర్ = తిరువాన్మియూర్

వాల్మీకి + ఊర్ = వాల్మీకియూర్

తిరు + వాల్మీకి + ఊర్ = తిరువాన్మియూర్

వాల్మీకిలో కి లోపించి మకార ప్రభావం వల్ల లకారం నకారమయింది. య్ విసర్గం (glide) గా వచ్చి తిరువాన్మియూర్ అయింది.

**4. మైలాపూర్** (D.No.132)

క్రీ.పూర్వమే మైలాపూర్ స్థలనామం ప్రసిద్ధి చెందినట్లు చారిత్రకాధారాలు కనిపిస్తున్నాయి. శాసనరూపం తిరుమయలాపూర్ (1967/63) ఈ నామవ్యుత్పత్తికి తిరు + మైల్ + పూర్. తిరు = శ్రీ, మయిల్ = నెమలి, పూర్ = పురం అని చెప్పారు. ఈ పద విభజన ప్రకారం మయిల్పూరు కావాలి గాని మైలాపూరు కాదు. అందువల్ల దీన్ని తిరు + మయిల్ + ఆర్పు + ఊరుగా విడదీసి, తిరు = శ్రీ, మయిల్=నెమలి, ఆర్పు=అరుపు, కూత, ఊరు=స్థల నామప్రత్యయం అని అర్థం చెప్పుకుంటే సరిపోతుంది.

తిరు+మయిల్+ఆర్పు=తిరుమయిలార్పూరు అవుతుంది. కాని ఆర్పులోని ర్పు సంయుక్తమయినందున ర్ లోపించి తిరు + మయిల్ + ఆపు + ఊర్ అవుతుంది. సంధివల్ల మయిలాపూర్ అయింది. తరువాత మయి, మైగా ఉచ్చరింపబడి మైలాపూర్ అయింది. కొంతకాలానికి ఆరు ఉపసర్గ లోపించి ఉంటుంది.

పార్వతీదేవి నెమలి రూపంలో ఈ స్థలంలో శివుని పూజించిందని అందువల్లనే ఈ ప్రాంతం మైలాపూర్‌గా వ్యవహరింపబడుతుందని జనవ్యవహారంలో ఒక కథ వుంది. కపాలీశ్వరర్ దేవాలయంలో పార్వతీ దేవి నెమలి రూపంలో కన్పించే శిల్పం, శైవసంబందర్ మాహాత్మ్యాన్ని తెలిపే శిల్పాలు, ఆ కథ నిజమేమో ననిపిస్తున్నాయి.

**5. శాంథోమ్** (D.No.131) **(చాన్తోమ్)**

సెయింట్ థామస్ అనే క్రైస్తవ మతప్రవక్త మత ప్రచారానికి ఈ స్థలానికి వచ్చి ఈ ప్రదేశంలో ఉన్న ప్రజల్ని క్రైస్తవ మతస్తులుగా మారుస్తున్నందున కొందరు ఈతనిని మద్రాసుకు ఎనిమిది కిలోమీటర్ల దూరంలో ఉన్న ఒక కొండపై (సెయింట్ థామస్ మౌంట్) చంపి వేశారని నేడు శాంథోమ్‌గా వ్యవహరింపబడుతున్న ప్రదేశంలో అతనికి సమాధి కట్టినట్లు చారిత్రకాధారాలు కనిపిస్తున్నాయి. అతను సంహరింపబడ్డ ప్రదేశం నేడు సెయింట్ థామస్ మౌంట్‌గా వ్యవహరింపబడుతోంది.

సెయింట్ థామస్ శరీరాన్ని పాతిపెట్టిన ప్రాంతమయినందున ఆ ప్రాంతం శాంథోమ్‌గా వ్యవహరింపబడుతుందని కొందరి అభిప్రాయం. సెయింట్ టోంబ్ గా వ్యవహరించి వుంటారని కాలక్రమంగా సెయింట్ టోంబ్ శాంథోమ్‌గా మారిందని కొందరి అభిప్రాయం.

ప్రాచీన కాలంలో శాంథోమ్ ప్రత్యేకమైన ప్రాంతంగా వ్యవహరింపబడలేదు. క్రీస్తు పూర్వమే ఏర్పడ్డ మైలాపూర్‌లో కలసి ఉండేది. అందుకే దానికి నేటికినీ శాంథోమ్ డి మైలాపూర్ అనే వ్యవహారనామం కూడా ఉన్నట్లు తెలుస్తుంది. ఈ ప్రాంతాన్ని శాంథోమ్ అని ప్రత్యేకమైన నామంతో వ్యవహరించడం 15వ శతాబ్దంలో పోర్చుగీసు వారికి అది వాణిజ్య కేంద్రమైన తరువాతనే.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

**6. తిరువొ్రటియూర్** (D.No.71)

వ్రటి=వట

వొ్రటి+ఈశ్వరర్ = వొ్రటీశ్వరర్

తిరు + వొ్రటీశ్వరర్ + ఊరు = తిరువొ్రటీశ్వరర్యూర్

వొ్రటి + మ్రఱీ = ఈశ్వరర్ = ఈశ్వరర్

తిరు = శ్రీ, ఊరు = స్థలనామ ప్రత్యయం.

మఱ్ఱి చెట్టుతో కూడియున్న ఈశ్వరుడు వున్న దేవాలయంవున్న ఊరు అయినందున దీన్ని తిరువొ్రటియూర్‌గా వ్యవహరించి వుంటారు.

కాని ఈ వూరి పేరు మొదట పు్రటీశ్వరర్ ఊరని తరువాత అది తిరువొ్రటియూర్‌గా మారిందని జన వ్యవహారం.

పు్రటి = పుట్ట, ఈశ్వరర్ = ఈశ్వరుడు

తిరు = శ్రీ, ఊరు = స్థలనామ ప్రత్యయం

పు్రటి + ఈశ్వరర్ = పు్రటీశ్వరర్

పు్రటీశ్వరర్ + ఊరు = పు్రటీశ్వరర్ ఊరు

తిరు + పు్రటీశ్వరర్ ఊరు = తిరుపు్రటీశ్వరర్ ఊరు.

రెండచ్చుల మధ్యలో ప ఉన్నందున వ గా ఉచ్చరింపబడి ఉ ఒ అయి వొ అయింది. ఊరుకు ముందు విసర్గం (glide) 'య్' వచ్చి తిరువొ్రటియూర్ అయింది. తిరువొ్రటియూర్‌లోని ఈశ్వరుని దేవాలయంలో వున్న పుట్టను ఆధారంగా తీసుకుని జనులు ఈ వూరిని అలా వ్యవహరిస్తున్నారు. తిరువొ్రటియూర్‌ను తరువాత తిరువత్తియూర్‌గా వ్యవహరించి వుంటారు.

**7. అయ్యనావరం (అయినావరం)** (D.No.37)

శాసనరూపం అయినపుర అయనపురం తరువాత అయనావరంగా ఉంటుంది.

అయన్ + పురం = అయ్యనాపురం

పురం = వురం = వరం

అయన్ + వరం = అయ్యనావరం

ఈ అయ్యనావరం అనే రూపం బ్రహ్మపురి అనే దానికి తమిళానువాదం అని అంటున్నారు. ఇది ఒకప్పుడు బ్రహ్మపురిగా వ్యవహరింపబడి నేడు అయ్యనావరంగా పిలువబడుతూంది.

**8. వేళచ్చేరి** (D.No.148)

వేళచ్చేరి శాసనరూపం (In No.1967/64)

వెళిచ్చేరి = వేళచ్చేరి

నేడు వేళచ్చేరిగా వ్యవహరింపబడుతున్న ప్రాంతం ఒకప్పుడు ఊరి చివర వుండేది. ఊరికి వెలుపల వున్న ఊరు అయినందున దానికి వెళిచ్చేరి అని పేరు వచ్చి వుంటుందని చెప్పవచ్చు. వెళిచ్చేరియే కాలక్రమంగా వేళచ్చేరిగా మారి వుంటుంది.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

కాని జనపదులు మాత్రం ఈ ప్రాంతం మొదట వేదశ్రేణిగా వ్యవహరింపబడి తరువాత వేలచ్చేరిగా పరిణమించిందని భావిస్తున్నారు. వేదాలన్నీ కూడా ఈశ్వరుని పూజించిన స్థలమైనందున దీనికి వేదశ్రేణి అని పేరు వచ్చిందని వేదశ్రేణియే కాలక్రమంగా వేళచ్చేరిగా మారిందని జనపదులు భావిస్తున్నారు.

**9. ఎళుమ్పూర్ (ఎళుంబూర్)**

శాసనరూపం – ఎళుమ్పూర్ = ఎళుమూర్

(చెన్నై మానగర కల్ వెట్టుకళ్ D.no. 1967/79)

ఎళుంపు + ఊరు = ఎళుంపూర్

ఎళుంపు =(ఎన్పు) ఎళుంపు.త. ఎముక.తె. ఎళుంపు.

మ.(DED 714)

ఊరు = స్థలనామ ప్రత్యయం.

ఎళుంబూర్ ఆంగ్లేయుల రికార్డుల్లో ఈ క్రింది రూపాల్లో కన్పిస్తుంది. ఎళుమూర్, ఎలమ్బోర్, ఎగమూర్, ఎలంబూర్, యగమూర్, ఎగ్మూర్, ఎళుమ్బోర్. శాసనాల్లో ఎళుమ్పూర్ = ఎళుమూర్ రాయడాన్ని బట్టి ఈ ప్రాంతంలో ఒకప్పుడు ఎముకలు గుట్టలుగా వుండేవని, వాటిని శుభ్రపరచి కంపెనీలకు పంపేవారని, అందుచేతనే ఈ ప్రాంతానికి ఎళుమ్పూర్ అని పేరు వచ్చిందని చెప్పవచ్చు. కాని తమిళులు ఏళు+ఊరు = ఎళుమ్బూర్ గా మారిందని చెపుతున్నారు.

పై పేరు 16వ శతాబ్ది నాటికే శాసనంలో ఉండటమే కాక ఆంగ్లేయుల రికార్డుల్లో ఇది ఒక ప్రత్యేకమైన గ్రామంగా పేర్కొనబడింది. ఆంగ్ల కంపెనీవారు ఈ ప్రాంతంలో రైల్వేస్టేషన్ కట్టాక ఈ ప్రాంతం "The Gateway of the South elumuture" గా వ్యవహరింపబడేది. ఆంగ్లేయుల ఉచ్చారణలో ఎగ్మూర్‌గా మారి ఉండవచ్చు. ఏళుకణరు (Seven Wells) కి ఇది అనుబంధము.

ఏళ్ = ఏడు, ఊట్రు అంటే బావి అని తమిళార్థం. కాని ఈ సెవన్ వెల్స్ ఆంగ్లేయులు వచ్చాక త్రవ్వించబడ్డాయి. కనుక ఎళుంపూరే ఎగ్మూర్‌గా మారి ఉండవచ్చు.

**10. కోటంపాక్కం (కోడంబాకం)**

కోటకం = ఘోటకం = గుఱ్ఱం పాక్కం = స్థ.ప్ర.

త.కొట్టమ్ = ఏటవాలుగా వేయబడిన కొట్టం, ఆవుల శాల

తె.కొట్టాము =అశ్వశాల, గోశాల (డి.ఇ.డి. 1713)

మ.కొట్టిల్ = గొడ్లు ఉండు స్థలం

క.కొట్టిగె = దొడ్లో ఇల్లు

ఈ స్థలనామాన్ని గూర్చి భిన్నాభిప్రాయాలున్నాయి.

ఆర్కాటు నవాబు పరిపాలనా కాలంలో ఈ స్థలంలో గుఱ్ఱపు శాల ఉండేది హిందీలో గుఱ్ఱపుశాలను ఘోడాబాగ్ అని అంటారు. ఈ ఘోడాబాగ్ తమిళుల ఉచ్చారణలో కోడంపాక్కంగా మారి వుంటుంది.

కొట్టము అంటే పాక అని అర్థము. మొత్తము మీద ఈ ప్రాంతంలో పాక ఉండేదని వ్యక్తమవుతుంది. ఆర్కాటురోడ్డు అని నేటికిని వ్యవహరింపబడడం చేత ఆ ప్రాంతంలో ఆర్కాటు నవాబుల ప్రాబల్యం ఉండేదని చెప్పవచ్చు. ఆ నవాబులకు ఆ ప్రాంతంలో ఒక ఘోడాబాగ్ ఉండేదని లోక నిరుక్తి వల్ల తెలుస్తోంది.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

వ్యాఘ్రముని శిష్యుడైన కోట్‌పులి నాయనార్ ఈ స్థలంలో ఉండే వాడని అతని పేరనే ఈ స్థలం వ్యవహరింపబడి కాలక్రమంగా కోడంబాక్కంగా మారిందని ఒక అభిప్రాయం. పులియూర్ కోటత్తిర్ 'కోడలంబాగై' అని వ్యవహారం ఉంది.

కోడలం = కుండ, పాగై = తలపాగ

ఈ ప్రాంతంలో స్త్రీలు కుండల్లో పాలు పెరుగు తెచ్చి అమ్ముతుండే వారని, ప్రజల వ్యవహారంలో పులియూర్‌కోట్ట పోయి కోడలంబాగై మిగిలి తరువాత కోడంబాక్కంగా వ్యవహరింపబడుతుందని జనవ్యవహారం.

ఇది మద్రాసు గ్రామనామాల చరిత్ర. ఈ పది గ్రామనామాల పరిశీలన వల్ల ఇన్ని చారిత్రక, సాంఘిక, సాంస్కృతిక విశేషాలు తెలియవస్తే మద్రాసు గ్రామనామాలను అన్నింటినీ పరిశీలిస్తే ఇంకెన్ని విశేషాలు తెలియవస్తాయో!

నోట్: D.No : అంటే Dravidian Etymological dictionary.

## అభ్యాస వేదిక

### అర్థాలు

ఘోటకం = గుఱ్ఱం
పాక్కం = గ్రామం
అల్లి = కలువ
శీతోష్ణస్థితి = చలి, వేసవి వాతావరణ స్థితి

### ప్రశ్నలు

1. మహానగరాలు ఎలా ఏర్పడ్డాయి?
2. తిరువళ్ళిక్కేణి – పేరు ఎలా ఏర్పడింది?
3. తిరువాల్మీకియూర్ – తిరవాన్మియూర్‌గా ఎలా మార్పు చెందింది?
4. మైలాపూర్ – గురించి తెలపండి.
5. కోటంపాక్కం గూర్చి వివరించండి.

### ఉపాధ్యాయులకు సూచనలు

1. మరికొన్ని ఊర్ల పేర్లను గురించి వివరించండి.
2. మనుషుల పేర్లను గురించి కూడా చెప్పండి.

### విద్యార్థులకు సూచనలు

1. మీ ఊరికి ఆ పేరు ఎలా వచ్చిందో తెలుసుకోండి.
2. ఇకమీదట ఆయా ఊర్లకు ఆ పేర్లు ఎలా వచ్చాయో గమనించండి.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

1 ఉపవాచకం

# 1.3. తెలుగు - తమిళ పరస్పర సంబంధాలు

- ఆచార్య జి.వి.ఎస్.ఆర్.కృష్ణమూర్తి



## రచయిత పరిచయం

ఆచార్య జి.వి.ఎస్.ఆర్.కృష్ణమూర్తి 1942 జూలై 1వ తేదిన గుంటూరు జిల్లా ఈపూరు మండలంలోని ముప్పాడ గ్రామంలో జన్మించారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం నుంచి 1977లో పిహెచ్.డి. పట్టా పొందారు. తమిళం, మలయాళం, సంస్కృతం భాషల్లో డిప్లొమాలు పొందారు. 1978 నుండి 2002 వరకు మద్రాసు విశ్వవిద్యాలయం తెలుగుశాఖలో లెక్చరర్, రీడర్, ప్రొఫెసర్‌గా పనిచేశారు. 1971-78 మధ్య కాలంలో ఆంధ్ర విశ్వకళా పరిషత్తు వారు ప్రచురించిన "తెలుగు వ్యుత్పత్తి కోశం" అనే ప్రాజెక్టులో పనిచేశారు. మధురై కామరాజ్ విశ్వవిద్యాలయం అకడమిక్ కౌన్సిల్ సభ్యుడిగాను, మద్రాసు విశ్వవిద్యాలయం అకడమిక్ కౌన్సిల్ సభ్యుడిగాను, సెనేట్ మెంబరుగాను పనిచేశారు. సోవియట్ లేండ్ నెహ్రూ అవార్డ్స్ కమిటీ, కేంద్ర సాహిత్య అకాడమీ సెలక్షన్ కమిటీ సభ్యుడిగా పనిచేశారు. వివిధ విశ్వవిద్యాలయాలకు పరీక్షకులుగా ఉన్నారు. ద్రవిడియన్ లింగ్విస్టిక్స్ అసోసియేషన్‌లో జీవిత సభ్యుడిగా ఉంటూ, కార్యదర్శి కూడా పనిచేశారు. అభ్యుదయ రచయితల సంఘం (మద్రాసు) అధ్యక్షుడిగా ఉన్నారు. Place name Society of India, Lexicographers Society of India, Folklore Society of India లో సభ్యులు. ఈయన పర్యవేక్షణలో 33 మంది ఎం.ఫిల్ డిగ్రీలు, 16 మంది పిహెచ్.డి. డిగ్రీలు పొందారు. అనేక జాతీయ, అంతర్జాతీయ సదస్సులలో పత్ర సమర్పణ చేశారు. అనేక పరిశోధనా పత్రాలను ప్రచురించారు. 50కి పైగా ఆలిండియా రేడియోలో ప్రసంగాలు చేశారు. అనేక సన్మానాలు అందుకున్నారు. అనేక సదస్సులు నిర్వహించారు. 2002లో మద్రాసు విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షులుగా పనిచేసి పదవీ విరమణ పొందిన వీరు ప్రస్తుతం చెన్నైలో ఉంటున్నారు.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

తెలుగు తమిళ భాషలు రెండూ ద్రావిడ భాషా కుటుంబానికి చెందుతాయనే విషయం నిర్వివాదాంశం. ద్రావిడుల పుట్టుపూర్వోత్తరాల విషయమై, అనేక వాదోపవాదాలున్నప్పటికి వారు మొట్టమొదట భారతదేశోత్తర భాగాన స్థిరపడి, తదనంతరం ఆర్యుల దండయాత్రల ఫలితంగా దేశంలోని వివిధ ప్రాంతాలకు వ్యాపించారన్న విషయం కూడా అనేకులకు అంగీకారయోగ్యం. అయితే ఈనాడు గల ద్రావిడ భాషలు ఆనాడు లేవనీ, వీటి మూలభాషైన ప్రాచీన ద్రావిడ భాష భిన్న మాండలికాలను కలిగి ఉండేదని ఊహించడానికి తగిన ఆధారాలున్నాయి. సంస్కృత భాషపై మూలద్రావిడ భాష నెరపిన ప్రభావం, ప్రాకృతాలు ఏర్పడడంలో ద్రావిడ భాషలకు గల పాత్ర ఇందుకు ప్రబల సాక్ష్యాలు. భారతదేశంలో అతి ప్రాచీనమని భావింపబడుతున్న ఋగ్వేదమే ద్రావిడ భాషా ప్రభావానికి లోనైంది.

ఈ విషయాలను బట్టి తెలుగు తమిళ భాషలు ఆనాడు ప్రత్యేక భాషలు కావని మూలద్రావిడ భాషాంతర్భాగాలేనని విదితమౌతున్నది. కాబట్టి ఈ రెండు భాషలు పరస్పరం విడిపోయి ప్రత్యేక ప్రతిపత్తులను పొందిన తర్వాత పరస్పర ప్రభావాలు ఎలా ఏర్పడ్డాయన్నదే పరిశీలనార్హం.

మూల ద్రావిడభాష భిన్న భాషలుగా విడిపోవడాన్ని గురించి భిన్న అభిప్రాయాలున్నాయి. అయినప్పటికి మూల భాష ప్రథమ దశలో ఉత్తర ద్రావిడ భాషోపకుటుంబం, మధ్య ద్రావిడ భాషోపకుటుంబం, దక్షిణ ద్రావిడ భాషోపకుటుంబం అని మూడు భాగాలుగా విడిపోయి వుండవచ్చునన్న విషయం చాలామంది భాషాశాస్త్రవేత్తలకు సమ్మతం. ఇందులో తమిళం దక్షిణ ద్రావిడ భాషోపకుటుంబానికీ, తెలుగు మధ్య ద్రావిడ భాషోపకుటుంబానికీ చెందినవని పండితులు నిరూపించారు. అనగా మూల ద్రావిడ భాష, దక్షిణ మధ్య ద్రావిడ భాషోపకుటుంబంగా విడిపోయిన కాలంలోనే తెలుగు తమిళ భాషలు రెండూ విడిపోయాయని నిర్ధారించవచ్చు. ప్రత్యేక భాషలుగా విడిపోయినప్పటికి అనంతర కాలంలో, భౌగోళిక పరమైన సంబంధాన్ని పొందడం మూలాన రెండు భాషలూ, వాటి సంస్కృతులూ, పరస్పర ప్రభావాలకు లోనయ్యాయి.

ద్రావిడ భాషలు ఎప్పుడు విడివడిపోయి ప్రత్యేక భాషలుగా రూపొందాయన్న విషయంపై ఇంతవరకు సమగ్ర పరిశోధన జరగలేదు. కాగా, ద్రావిడ భాషల పౌర్వాపర్యాలను నిర్ణయించడానికై గణనాంక శాస్త్రాన్ని (glot to-chronology) ఉపయోగించి భాషాశాస్త్రవేత్తలు కొందరు తెలుగు తమిళ భాషలు (క్రీ.పూ. 726 – క్రీ.పూ. 581) మధ్యకాలంలో ప్రత్యేక భాషా ప్రతిపత్తులను పొందివుండవచ్చునని భావించారు. అంటే దక్షిణ, మధ్య ద్రావిడ భాషోపకుటుంబాలుగా ఆకాలంలో విడిపోయాయన్నమాట. ఈ సంవత్సరాలతో పూర్తిగా ఏకీభవించినా లేకపోయినా కొంచెం అటో ఇటో ఉన్న కాలంలో ఈ భాషలు స్పష్టమైన ప్రత్యేక లక్షణాలను రూపొందించుకొని వుంటాయన్న విషయంతో మనం అంగీకరించవచ్చు.

పైన పేర్కొన్న విషయాలే కాకుండ గ్రంథస్థ విషయాలను పురస్కరించుకొని ఈ భాషల పరస్పర సంబంధాల ప్రాచీనతను నిరూపించవచ్చు.

కౌటిల్యుని అర్థశాస్త్రాన్ని బట్టి క్రీ.పూ. 4వ శతాబ్దంలోనే మగధకూ దక్షిణాపథానికీ మధ్య వ్యాపార సంబంధాలుండేవని వ్యక్తమౌతున్నది. అంటే ఆనాటికి తెలుగు తమిళ దేశాల మధ్య పరస్పర సంబంధాలు ఏర్పడి ఉంటాయన్న విషయాన్ని నిస్సందేహంగా చెప్పవచ్చు.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

శాతవాహనులు క్రీ.పూ.225 – క్రీ.శ.225 వరకు అంటే 450 సంవత్సరాల పాటు దక్షిణాపథాన్ని పరిపాలించారనడానికి తగిన లిఖిత సాక్ష్యాధారాలున్నాయి. వీరి పరిపాలన మొట్టమొదట ఈనాటి మహారాష్ట్ర దక్షిణప్రాంతంలో మొదలై తెలుగుభాషా వ్యవహర్తల ప్రాంతానికి విస్తరించి, స్థిరత్వాన్ని పొంది ఆ తర్వాత వారి ప్రభావం కన్యాకుమారి వరకు వ్యాపించిందని చెప్పడానికి తగిన చారిత్రకాధారాలనేకం ఈనాడు లభ్యమవుతున్నాయి. కాబట్టి శాతవాహనుల కాలంలోనే తెలుగు తమిళుల మధ్య తప్పకుండా పరస్పర సంబంధాలు ఏర్పడి ఉండాలి.

క్రీ.శ.50 – క్రీ.శ.95 మధ్యకాలంలో కరికాలచోళుడు నిర్వహించిన పరిపాలనా విధానంలో రాజ్యవిస్తరణలో ఆయన కావించిన యుద్ధాలు తెలుగు తమిళుల మధ్య సంబంధాలు మరింత బలపడటానికి కారణభూతాలయ్యాయి. ముఖ్యంగా ఏకధాటిలో పాండ్య, చోళ రాజులను ఓడించి వారి రాజ్యాలను తన ఏకచ్ఛత్రాధిపత్యం కిందకు తీసుకురావడం ఇందుకు దోహదకారి అయింది. చోళ చక్రవర్తుల పరిపాలనా కాలంలో తెలుగు తమిళుల సంబంధాలు మరింత బలపడ్డాయి. క్రీ.శ.915 ప్రాంతంలో చోళరాజైన మొదటి పరాంతకుడు తెలుగు దేశాన్ని పరిపాలిస్తున్న వైదుంబులను ఓడించి, తన వశం చేసుకున్నాడు. పల్లవచోళ చక్రవర్తుల పరిపాలనా కాలంలో తమిళులు దక్షిణాపథంపై పూర్తిగా తమ ప్రాబల్యాన్ని నిలబెట్టుకున్నారు. వీరి సామ్రాజ్యం ఉత్తరం వైపు తెలుగుదేశంలో ఒక భాగమైన వేంగడం (తిరుపతి) వరకు వ్యాపించింది. చేర, చోళ, పాండ్యుల పరిపాలనా కాలంలో తెలుగుదేశం తోటి, తెలుగు ప్రజలతోటి అనేక విధాలైన సంబంధాలు ఏర్పడ్డాయనడానికి అనేక ఆధారాలున్నాయి. ముఖ్యంగా రాజరాజనరేంద్రుని (క్రీ.శ.1019–క్రీ.శ.1060) కాలంలో తెలుగు తమిళుల మధ్య రాజకీయ సాంస్కృతిక పరమైన సత్సంబంధాలు ఏర్పడ్డాయి. విజయనగర రాజుల పరిపాలనా కాలంలో మరింతగా వీరి మధ్య సంబంధాలు బలపడ్డాయి.

చోళ చక్రవర్తుల పరిపాలనా కాలంలో అనేక తమిళ భాషా వ్యవహర్తలు తెలుగు దేశానికి తరలి వెళ్ళారు. ముఖ్యంగా రాజరాజనరేంద్రుని కాలంలో తమిళ కుటుంబాలనేకం తెలుగు దేశానికి వెళ్ళి స్థిరత్వాన్ని పొందాయి. ఈనాడు తెలుగుదేశంలో కన్పిస్తున్న పేరూరు, ఆరాను, తుమ్మగుంట, ఇప్పగుంట, దిమిలి, పుదూరు మొదలైన ఇంటి పేరు ఉన్నవారు మొట్టమొదట తమిళదేశానికి సంబంధించినవారని పలువురి అభిప్రాయం.

తెలుగు తమిళుల మధ్యగల వైవాహిక సంబంధాలు అతి ప్రాచీనాలు. చోళ చక్రవర్తులకు, తూర్పు చాళుక్య, వైదుంబులకు మధ్య వైవాహిక సంబంధాలు ఉన్నాయని చెప్పడానికి ఆధారాలున్నాయి. మొదటి పరాంతకుని కుమారుడైన అరింజయుడు వైదుంబ కన్యయైన కల్యాణిని, దానార్ణవ రెండవ కుమారుడు రాజేంద్ర చోళుని కుమార్తెయైన కుందవను, రాజరాజనరేంద్రుడు మేనమామ రాజేంద్రచోళుని కుమార్తెయైన అమ్మంగదేవిని వివాహం చేసుకున్నారు. ఈ వైవాహిక సంబంధాలు తెలుగు తమిళ ప్రజల మధ్య సదవగాహనకు దోహదాలయ్యాయని చెప్పవచ్చు.

శైవ, వైష్ణవ మతాలు రెండూ తెలుగు, తమిళుల మధ్య సద్భావనకు అనుకూలాలయ్యాయని చెప్పడానికి గల ఆధారాలు చోళ, చాళుక్య పల్లవుల కాలం నుండి కనిపిస్తున్నాయి. ఈనాటికీ తెలుగుదేశంలో గల వైష్ణవాలయాలన్నింటిలోను అర్చకులు చాలా వరకు తమిళదేశం నుండి వలస వచ్చినవారే.

ఈ విధంగా ఏర్పడ్డ ప్రాచీన సంబంధాలే తెలుగు తమిళుల మధ్య సంస్కృతీ పరమైన ఏకత్వానికి దారితీశాయి. సమైక్యతకు బాటలు వేశాయి.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

## అభ్యాస వేదిక

### ప్రశ్నలు

1. మూలద్రావిడ భాషోప కుటుంబాన్ని గురించి వివరించండి.
2. శాతవాహనుల కాలంలో తెలుగు తమిళుల మధ్య పరస్పర సంబంధాలు ఎందుకు ఏర్పడ్డాయి?
3. కరికాల చోళుడు కాలంలో తెలుగు తమిళుల పరస్పర సంబంధాలు ఎలా ఏర్పడ్డాయి?
4. తమిళనాడు నుంచి వచ్చినవారి ఇంటి పేర్లు ఏవి?

www.Padasalai.Net



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.com

2 పద్యభాగం

# 2.1. కురుపాండవ విద్యాభ్యాసం

– నన్నయ

## కవి పరిచయం



సంస్కృతంలో వేదవ్యాసుడు రాసిన మహాభారతాన్ని తెలుగులో కవిత్రయం (నన్నయ, తిక్కన, ఎఱ్ఱన) పద్దెనిమిది పర్వాల మహాభారతంగా ఆంధ్రీకరించారు. ఇందులో నన్నయ ఆదిపర్వం, సభాపర్వం, అరణ్యపర్వంలో నాల్గవ ఆశ్వాసం (142వ పద్యం) వరకు ఆంధ్రీకరించారు.

తెలుగులో ఆదికవి, వాగనుశాసనుడిగా ప్రసిద్ధిచెందిన నన్నయ కాలం క్రీ.శ. 11వ శతాబ్దం. రాజరాజనరేంద్రుని ఆస్థానకవి. రాజరాజనరేంద్రుని కోరిక మేరకు భారతాన్ని ఆంధ్రీకరించి రాజరాజనరేంద్రునికి అంకితమిచ్చారు. నన్నయ తన కవిత్వంలో, ప్రసన్నా కథా కలితార్థయుక్తి, అక్షర రమ్యత, నానారుచిరార్థసూక్తి నిధిత్వం అను కవితా రీతులు ఉన్నాయని చెప్పారు. ఇవి కాక నన్నయ కవిత్వంలో శైలి, పాత్ర పోషణ, రస పోషణ మొదలగు లక్షణాలు ఉన్నాయి. నన్నయ చాముండికా విలాసం, ఇంద్ర విజయం, ఆంధ్రశబ్దచింతామణి మున్నగు గ్రంథాలు రాశారని ప్రసిద్ధి.

"కురుపాండవ విద్యాభ్యాసం" అను ప్రస్తుత పాఠ్యభాగం నన్నయ రచించిన ఆంధ్రమహాభారతం ఆదిపర్వం, పంచమాశ్వాసంలోనిది.

ధృతరాష్ట్రుని కుమారులు కౌరవులు. వీరు వందమంది. పాండురాజు కుమారులు పాండవులు. వీరు ఐదుగురు. కురుపాండవులకు తాత భీష్ముడు.

భీష్ముడు కురుపాండవులకు మొదట కృపాచార్యుని వద్ద విద్య నేర్పించారు. తరువాత ద్రోణుణ్ణి గురువుగా నియమించారు. ఈ పాఠ్యభాగంలో భీష్ముడు ద్రోణుని గురువుగా నియమించుట, ద్రోణుడు విద్యార్థులకు విద్యను నేర్పించుట, విద్యార్థుల పట్ల చూపిన వాత్సల్యం. విద్యార్థులు విద్య పట్ల చూపిన శ్రద్ధాభక్తులు, ఏకాగ్రత, గురువైన ద్రోణుని పట్ల చూపిన భక్తి, గౌరవం మొదలయిన అంశాలు చక్కగా వివరింపబడినవి.

1.చ. మనుమల నెల్ల జూపి మతిమంతుఁడు శాంతనవుండు 'వీరిఁజే
కొని గురువృత్తిమైఁ గఱపు ఘోరశరాసనవిద్యలెల్లఁ బెం
పున జమదగ్నిసూనుఁడును బోలఁడు' ని న్నని విందు విల్లునే
ర్పున నయనైపుణంబునను భూరిపరాక్రమగర్వసంపదన్.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

XII Std Tamil Chap_02.indd 19 13-05-2019 17:47:28



2.వ. అని కుమారుల నెల్లం జూపి ద్రోణునకు శిష్యులంగా సమర్పించిన, ద్రోణుండును వారలం జేకొని యందఱకిట్లనియె.

3.తే.*
'అస్త్రవిద్యలు గఱచి నా దైన యిష్ట
మొగిన తీర్పంగ నిం దెవ్వఁ డోవు'నవినఁ
బాయ మొగమిడి కౌరవుల్ పలుకకుండి;
'రేను దీర్చెద'నని పూనె నింద్రసుతుఁడు,

4.వ. ఇట్లు దన యిష్టంబు దీర్పం బూనిన యర్జును నాచార్యుం డతి స్నేహంబునఁ గౌఁగిలించుకొని కరంబు సంతసిల్లి కుమారుల కెల్ల విలువిద్యఁగఱపుచున్న, నానాదేశంబులం గల రాజపుత్త్రులెల్ల వచ్చి వారితోడఁగలసి కఱచుచుండిరి; మఱియు, సూతపుత్త్రుం డయిన రాధేయుండును ధనుర్విద్యాకౌశలంబున నర్జునునితోడమచ్చరించుచు దుర్యోధనపక్షపాతి యై యుండె; నంత.

5.క.
నరఁ డస్త్ర శస్త్ర విద్యా
పరిణతి నధికుఁ డయి వినయపరుఁడయి శశ్వ
ద్గురుపూజాయత్నంబునఁ
బరఁగుచు సంప్రీతుఁ జేసె భారద్వాజున్.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

6.వ. అయ్యర్జునుతోడి విద్యా మత్సరంబునఁ జీఁకటి నాతం డేయ నేరకుండ వలయు నని తలంచి యశ్వత్థామరహస్యంబున నన్నసాధకుం బిలిచి 'యెన్నండును నరునకు నంధకారంబునఁ గుడువం బెట్టకుమీ।' యని పంచిన వాఁడును దద్వచనానురూపంబు సేయుచున్న నొక్కనాఁటి రాత్రియందు.

7.ఉ.* వాసవనందనుండు గుడువం గుడువం బటుమారుతాహతిం
జేసి చలించి దీప శిఖ చెచ్చెరఁ బాయుడు భోజనక్రియా
భ్యాసవశంబునం గుడిచి 'పన్నుగ నిట్టుల విద్య లెల్ల న
భ్యాసవశంబునం బడయ భారము లే' దని నిశ్చితాత్ముఁడై.

8.క. పాయక చీఁకటియందును
నేయంగా నభ్యసించు నిట్టియెడం గౌం
తేయ ధనుర్జ్యా ధ్వని విని
ధీయుక్తుఁడు ద్రోణుఁ డరుగుదెంచి ముదమునన్.

9.సీ. ఆతని యస్త్రవిద్యాభియోగమునకుఁ
బ్రియ శిష్య వృత్తికిఁ బెద్ద మెచ్చి
'యన్న! ధనుర్ధరు లన్యులు నీకంటె
నధికులు గాకుండునట్లు గాఁగఁ
గ నపుడు విలువిద్య ఘనముగా'నని పల్కి
ద్వంద్వ సంకీర్ణ యుద్ధముల తెఱఁగు
రథ మహీ వాజి వారణములపై నుండి
దృఢచిత్ర సౌష్ఠవస్థితుల నేయ



తే. బహువిధ వ్యూహ భేదనోపాయములను
సంప్రయోగ రహస్యాతిశయము గాఁగఁ
గఱపె నర్జునుఁ దొంటి భార్గవుఁడు వింట
నిట్టిఁ డే! యని పొగడంగ నెల్ల జనులు,

### ద్రోణుఁ డస్త్రవిద్యం దనశిష్యులఁ బరీక్షించుట

10.వ. అక్కుమారుల ధను ర్విద్యా కౌశలం బెఱుంగ వేఁడి యొక్కనాఁడు ద్రోణుండు కృత్రిమం బయిన భాసం బనుపక్షి నొక్క వృక్ష శాఖాగ్రంబున లక్ష్యంబుగా రచియించి, దాని నందఱకుఁజూపి 'మీమీ ధనువులు బాణంబులు సంధించి నా పంచిన యప్పుడ యిప్పక్షి తలఁ దెగ నేయుం; డే నొకళ్లొకళ్లన పంచెద'నని ముందఱ ధర్మనందనుం బిలిచి 'యీ వృక్షశాఖాగ్రంబున నున్న పక్షి నిమ్ముగా నీక్షించి మద్వచనానంతరంబున శరమోక్షణంబు సేయు' మనిన నతండును వల్లె యని గురువచనంబు సేసి యున్న నయ్యుధిష్ఠిరునకు ద్రోణుండి ట్లనియె.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

11.తే. 'వృక్షశాఖాగ్రమున నున్న పక్షిశిరము
దెల్లముగఁ జూచితే మహీవల్లభుండ!'
యనిన నిమ్ముగఁ జూచితి ననిన, వెండి
యును గురుఁడు ధర్మజున కిట్టు లనియెఁ బ్రీతి.

12.క. 'జననుత! యా మ్రానిని న
న్నును మఱి నీ భ్రాతృవరులనుం జూచితె నీ?'
వనవుడుఁ జూచితి నన్నిటి
ననఘా! వృక్షమున నున్న యవ్విహగముతోన్.

13.వ. అనిన విని ద్రోణుండు ధర్మజుం బదరి 'నీ దృష్టి చెదరె; నీవు దీని నేయనోపవు పాయు' మని యివ్విధంబున దుర్యోధనాదు లైన ధార్తరాష్ట్రులను భీమసేన నకుల సహదేవులను నానాదేశాగతు లైన రాజపుత్త్రులను గ్రమంబున నడిగిన వారలు ధర్మనందను చెప్పినట్ల చెప్పిన, నందఱ నిందించి, పురందరనందనుం బిలిచి వారి నడిగిన యట్ల యడిగిన నాచార్యునకు నర్జునుం డిట్లనియె.

14.క. 'పక్షిశిరంబు దిరంబుగ
నీక్షించితి; నొండు గాన నెద్దియు' ననినన్
లక్షించి యేయు మని సూ
క్ష్మేక్షణు ద్రోణుండు పనిచె నింద్రతనూజున్

15.క. గురువచనానంతరమున
నరుఁ డప్పుడు శరవిమోక్షణము సేయుఁడుఁ జె
చ్చెరఁ బక్షిశిరము దెగి త
ద్ధరణీరుహశాఖనుండి ధారుణిఁ బడియెన్.

16.వ. ఇ ట్లశ్రమంబునఁ గృత్రిమ పక్షి తలఁ దెగనేసిన యర్జును నచలిత దృష్టికి లక్ష్యవేధిత్వంబునకు మెచ్చి ద్రోణుండాతనికి ధనుర్వేద రహస్యంబు లుపదేశించె.

## భావాలు

1. గొప్ప బుద్ధి గల భీష్ముడు మనములైన కురుపాండవులను ద్రోణునికి చూపించి "వీరందరికి గురువై గొప్పవైన విలువిద్యలు అన్నింటిని నేర్పించండి, విద్యలోనూ, నీతిలోనూ, పరాక్రమంలోనూ పరశురాముడు కూడా నిన్ను మించలేదని నేను విన్నాను.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

2. అని చెప్పి, వారందరిని చూపించి, వాళ్ళను ద్రోణునికి శిష్యులుగా అప్పగించాడు. ద్రోణుడు వాళ్ళని దగ్గరగా పిలిచి ఇట్లనెను.

3. "నా దగ్గర అస్త్రవిద్యలు నేర్చుకుని, మీలో ఎవ్వడు నా కోరిక తీర్చగలడు" అని ద్రోణుడు అడగగా! కౌరవులందరూ, పెడముఖాలు పెట్టి మౌనంగా ఉండిరి. అందులో ఇంద్రుని కొడుకైన అర్జునుడు నేను తీరుస్తానని ముందుకు వచ్చాడు.

4. ఈ విధంగా తన కోరికను తీరుస్తానని ముందుకు వచ్చిన అర్జునుడిని, ద్రోణుడు అపారమైన ప్రేమతో కౌగలించుకొని, ఎంతో సంతోషపడి కురు కుమారులు అందరికీ విలు విద్య నేర్పుతుండగా! వివిధ దేశాల నుండి రాకుమారులు వచ్చి కౌరవపాండవులతో కలసి విద్యను నేర్చుకొంటున్నారు. సూతుని కొడుకు, రాధేయుడైన కర్ణుడు విలువిద్యా నైపుణ్యంలో అర్జునిపై ఈర్ష్యతో దుర్యోధనునితో కలసి ఉండెను.

5. అర్జునుడు వినయంతో ఎల్లప్పుడూ గురువుకు పూజ చేస్తూ శస్త్రాస్త్ర విద్యా నైపుణ్యంలో గొప్పవాడై ద్రోణునికి సంతోషం కలిగించాడు.

6. అర్జునుని విలువిద్యా నైపుణ్యంపై ఈర్ష్య పెంచుకొన్న అశ్వత్థామ అర్జునుడు చీకట్లో బాణాలు వేయటం నేర్చుకోకుండా ఉండాలని వంటవాణ్ణి పిలిచి "అర్జునుడికి చీకట్లో అన్నం పెట్టవద్దని" ఆజ్ఞాపించాడు. వంటవాడు అశ్వత్థామ ఆజ్ఞ ప్రకారం చేస్తుండగా, ఒకనాడు రాత్రి

7. ఇంద్రుని కొడుకైన అర్జునుడు అన్నం తింటూ ఉండగా, పెద్దగాలికి ఉన్నట్టుండి దీపం ఆరిపోయింది. అయినా అలవాటు ప్రకారం అన్నం ఆ చీకటిలోనే తిన్నాడు. ఇదేవిధంగా చీకట్లో అన్ని విద్యలను సాధనతో నేర్చుకోవచ్చని నిశ్చయించుకొన్నాడు.

8. అర్జునుడు పట్టుదల విడవకుండా చీకట్లో కూడా విలువిద్యను అభ్యసించ సాగాడు. అర్జునుని ధనువు అల్లె త్రాటి శబ్దాన్ని విని మేధావి అయిన ద్రోణుడు సంతోషంతో! అక్కడకు వచ్చి,

9. అర్జునునికి అస్త్ర విద్యాభ్యాసంపై గల పట్టుదలకు, అతని గురు భక్తికి ద్రోణుడు ఎంతో సంతోషించి, ప్రేమతో అన్ని ధనుర్విద్యల్లో ఇతరులెవ్వరూ నీకంటే అధికులు కానట్లుగా విలువిద్య నేర్పుతానని చెప్పి ద్వంద్వ యుద్ధ పద్ధతి, సంకుల యుద్ధ పద్ధతి, రథం మీద, నేల మీద, గుర్రాల మీద, ఏనుగుల మీద ఉండి దృఢం, చిత్రం, సౌష్ఠవాలయిన స్థితులలో బాణాలు వేయడాన్ని, అనేక విధాలైన వ్యూహాలను భేదించే ఉపాయాలను, బాణాలను ప్రయోగించే రహస్యాలను నేర్పించాడు. ఇంతకు ముందు ఆ పరశురాముడు కూడా విలువిద్యలో అర్జునంతటివాడు కాదని ప్రజలు మెచ్చే విధంగా ద్రోణుడు అర్జునునికి విద్య నేర్పించాడు.

10. ఆ కురుపాండవుల విలువిద్యా నైపుణ్యాన్ని తెలుసుకోవాలని ఒకనాడు ద్రోణుడు భాసమనే పక్షిని తయారుచేసి, ఒక చెట్టు కొమ్మ చివరన కట్టి దానిని విద్యార్థులందరికీ చూపి, "నేను చెప్పినప్పుడు మీ మీ ధనువులు ఎక్కుపెట్టి ఆ పక్షి తలను తెగగొట్టండి. నేను ఒక్కొక్కరినే ఆజ్ఞాపిస్తాను" అని ముందుగా ధర్మరాజుని పిలిచి "ఈ చెట్టు కొమ్మ చివరన ఉండే పక్షిని చక్కగా చూసి, నేను చెప్పినప్పుడు, బాణంతో కొట్టు" అనగా అతడు గురువు మాట ప్రకారం సిద్ధంగా ఉండగా, ద్రోణుడు ఇలా అన్నాడు.

11. ఓ ధర్మరాజా! చెట్టు కొమ్మ చివరనున్న పక్షితలను స్పష్టంగా చూశావా! అని అడుగగా, ధర్మరాజు చూశానని చెప్పగా, మరలా ద్రోణుడు ధర్మరాజుతో ఇట్లా అన్నాడు.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

12. జనులచేత పొగడబడే ఓ ధర్మరాజా! ఆ చెట్టుని, నన్ను, నీ తమ్ముళ్ళని చూశావా! అని ద్రోణుడు అడగగా, పుణ్యాత్మా! చెట్టు మీద నున్న ఆ పక్షితోపాటు అన్నిటినీ చూశానని ధర్మరాజు చెప్పాడు.

13. అనగా విని ద్రోణుడు ధర్మరాజును తిట్టి, "నీ దృష్టి చెదిరింది. నీవు పక్షిని కొట్టలేవు. ప్రక్కకు తప్పుకో అని అన్నాడు. ఇదేవిధంగా దుర్యోధనుడు మొదలైన కౌరవులను, భీముని, నకులుని, సహదేవునిని, వివిధ దేశాల నుండి వచ్చిన రాకుమారులను వరుసగా అడుగగా వాళ్ళందరూ కూడా ధర్మరాజు చెప్పిన జవాబులే చెప్పారు. ద్రోణుడు వారందరిని తిట్టి, దేవేంద్రుని కొడుకైన అర్జునుని పిలిచి – వాళ్ళను అడిగినట్లే అడుగగా అర్జునుడు ఇలా అన్నాడు.

14. "పక్షి తలను చక్కగా చూశాను. ఇంకేదీ నాకు కనిపించడం లేదు" అని అర్జునుడు అనగా ద్రోణుడు "గురి చూచి కొట్టుము" అని సూక్ష్మదృష్టి గల అర్జునుని ఆజ్ఞాపించాడు.

15. గురువు (ద్రోణుడు) చెప్పిన తరువాత అర్జునుడు బాణాన్ని వదిలాడు వెంటనే ఆ పక్షితల తెగి చెట్టుకొమ్మ కొన నుంచి నేలమీద పడింది.

16. ఈ విధంగా శ్రమలేకుండా (సులువుగా) ఆ కల్పిత పక్షి తలను తెగగొట్టిన అర్జునుని ఏకాగ్రతకు (నిశ్చల దృష్టి), గురిని కొట్టే సామర్థ్యానికి, ద్రోణుడు మెచ్చుకొని విలువిద్యా రహస్యాలు అర్జునునికి నేర్పించాడు.



## అభ్యాస వేదిక

### అర్థాలు

| | | |
|---|---|---|
| శాంతనవుండు | = | భీష్ముడు |
| జమదగ్నిసూనుడు | = | జమదగ్ని కొడుకు (పరశురాముడు) |
| ఇంద్రసుతుడు | = | ఇంద్రుని కొడుకు (అర్జునుడు) |
| కఱపుచున్న | = | నేర్పుతూ ఉండగా |
| సూతపుత్రుడు | = | కర్ణుడు (సూతుని కుమారుడు) |
| భారద్వాజున్ | = | భరద్వాజుని కొడుకు (ద్రోణుడు) |
| నరుడు | = | అర్జునుడు |
| సంప్రీతి | = | సంతోషం |
| అంధకారం | = | చీకటి |
| పటుమారుతం | = | పెద్దగాలి |
| వాసవుడు | = | ఇంద్రుడు |
| ధీయుక్తుడు | = | బుద్ధితో కూడిన వాడు |
| ముదం | = | సంతోషం |



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

XII Std Tamil Chap_02.indd 24 13-05-2019 17:47:28

| | | |
|---|---|---|
| ధనుర్ధరులు | = | విల్లును చేపట్టినవాళ్ళు |
| వాజి | = | గుర్రం |
| వారణం | = | ఏనుగు |
| భార్గవుడు | = | పరశురాముడు |
| సంకీర్ణయుద్ధం | = | అనేక మంది వీరులు కలియబడి చేసే యుద్ధం |
| భాసంబు | = | గ్రద్ద |
| ఇమ్ముగ | = | తగిన విధంగా |
| యుధిష్ఠరుడు | = | ధర్మరాజు |
| అనఘుడు | = | పాపంలేనివాడు |
| పదలి | = | నిండించి |
| పాయుము | = | తప్పుకో (దూరంగా వెళ్ళు) |
| పురంధరుడు | = | దేవేంద్రుడు |
| ధరణీరుహం | = | చెట్టు |
| సూక్ష్మేక్షణం | = | సునిశితమైన దృష్టి |

## సంధులు

1. శరాసన
2. విద్యలెల్ల
3. ఇట్లనియె
4. ఇందెవ్వడు
5. అయ్యర్జునుడు
6. క్రియాభ్యాసం
7. నిశ్చితాత్ముడు
8. భేదనోపాయం
9. రహస్యాతిశయం
10. అక్కుమారులు
11. ఇప్పక్షి
12. వచనానంతరంబు
13. అయ్యుధిష్ఠిరుడు
14. సూక్ష్మేక్షణుడు
15. మహోగ్రం



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

XII Std Tamil Chap_02.indd 25 13-05-2019 17:47:28

## సమాసాలు

1. జమదగ్నిసూనుడు
2. దీపశిఖ
3. నిశ్చితాత్ముడు
4. ప్రియశిష్యుడు
5. పక్షిశిరం
6. దివ్యబాణం
7. అస్త్రశస్త్రాలు
8. నకులసహదేవులు

## ప్రశ్నలు

1. నన్నయను గూర్చి రాయండి.
2. భీష్ముడు ద్రోణునితో ఏమని పలికెను?
3. అశ్వత్థామ – వంటవానితో ఏమని చెప్పెను?
4. అర్జునుడు – ద్రోణునకు ప్రియశిష్యుడు ఎట్లు అయ్యెను?
5. ద్రోణుని వద్ద అర్జునుడు నేర్చిన విద్యలు ఏవి?
6. ద్రోణుడు రాకుమారుల విలువిద్యా నైపుణ్యాన్ని ఎట్లు పరీక్షించెను?
7. అర్జునుని ఏకాగ్రతను తెలపండి.

## ఉపాధ్యాయులకు సూచన

1. విద్య విలువలు తెలియజేసే పురాణ, ఇతిహాస కథలను విద్యార్థులకు తెలపండి.

## విద్యార్థులకు సూచన

1. ఏకాగ్రతను పెంపొందించే రచనలు చదవండి.


www.Padasalai.Net



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

XII Std Tamil Chap_02.indd 26 13-05-2019 17:47:28

# 2 గద్యభాగం 2.2. కందుకూరి స్త్రీవిద్య




www.Padasalai.Net

తెలుగుజాతి నవయుగ వైతాళికుడు, సంఘసంస్కర్త, మన తెలుగుజాతి గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి కందుకూరి వీరేశలింగం పంతులు. సాహితీ వ్యాసాంగంలో కృషి చేసిన కందుకూరి బహుముఖప్రజ్ఞాశాలి. సంఘసంస్కరణకు, సామాజిక దురాచారాల నిర్మూలనకు నిరూపమానమైన కృషిచేసిన మహానుభావుడు. యుగకర్తగా, హేతువాదిగా ప్రసిద్ధిచెందిన వీరేశలింగానికి 'గద్య తిక్కన' అనే బిరుదు ఉంది. ఒక వ్యక్తిగా, సంఘసంస్కర్తగా, రచయితగా పలు విశిష్టతలు కలిగిన వీరేశలింగం అనేక విషయాలలో తెలుగువారికి ఆద్యులు. ఆధునికాంధ్ర సమాజ పితామహుడిగా కీర్తి గడించిన వ్యక్తి.

రాజమహేంద్రవరంలో పున్నమ్మ, సుబ్బారాయుడు దంపతులకు వీరేశలింగం 1848 ఏప్రిల్ 16న జన్మించారు. వీరిది సనాతన సంప్రదాయ కుటుంబం. నాలుగేళ్ళ వయస్సులోనే వీరేశలింగానికి పితృవియోగం కలిగింది. ఆ తర్వాత తన తండ్రి సోదరుడైన శ్రీవేంకటరత్నం దత్తతు తీసుకొని సొంత కుమారునిలాగా పెంచారు. కందుకూరి ప్రాథమిక విద్యాభ్యాసం వీధిబడిలోనే జరిగింది. వీరేశలింగానికి తన పదమూడవ యేట (1861) రాజ్యలక్ష్మమ్మతో వివాహమైంది.

వీరేశలింగం దాదాపు 130కి పైగా గ్రంథాలు రాశారు. తెలుగు సాహితీ చరిత్రలో అన్ని గ్రంథాలు రాసినవారు అరుదు. రాజశేఖర చరిత్ర, స్వీయచరిత్ర, సంగ్రహ వ్యాకరణం, తెలుగు పంచతంత్రం (నీతి చంద్రిక) లోని సంధి, విగ్రహం భాగాలను రాశారు. అంతేకాకుండా అనేక ఇంగ్లీషు, సంస్కృత గ్రంథాలను తెలుగులోకి అనువదించారు. బడి పిల్లల కొరకు వాచకాలు రాశారు. వీరు రచించిన రాజశేఖర చరిత్ర తెలుగులో మొట్టమొదటి నవలగా పేరుపొందింది. వివేకవర్ధిని, సతీహితబోధిని, సత్య సంవర్ధిని, సత్యదూత, చింతామణి, తెలుగు జనానా పత్రికలు కూడా నడిపారు.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

XII Std Tamil Chap_02.indd 27 13-05-2019 17:47:28

వీరేశలింగంలో సంస్కరణాభిలాష చాలా అధికం. నాటి సమాజంలోని మూఢాచారాలు, దురాచారాలు వీరిని కలిచివేశాయి. ముఖ్యంగా స్త్రీల సమస్యలు వీరిని ఎక్కువగా ప్రభావితం చేశాయి. దీంతో సంఘ సంస్కరణకు నడుం బిగించారు. వితంతు వివాహాలు నిర్వహించటం, బాల్యవివాహాలు నిర్మూలించటం సంస్కరణలోని ముఖ్య అంశాలు. స్త్రీలకు విద్య నేర్పించకపోవడమే ఈ దురాచారాలకు కారణమని భావించారు.

వీరేశలింగానికి చిన్నతనం నుంచి స్త్రీలంటే గౌరవం, వారి అసహాయ స్థితికి జాలి, దయ కలిగి వారిని అభివృద్ధికి తీసుకొనిరావడానికి ఏదో చేయాలనే తపన సహజ గుణాలుగా ఆయనలో మొలకెత్తాయి. స్త్రీలు అభివృద్ధి చెందాలంటే ముందుగా వారికి విద్య నేర్పించవలసిన అవసరం ఉందని గుర్తించారు. నిండా ఇరవైయేళ్ళు నిండకుండానే, విద్యార్థిగా ఉన్నప్పుడే, స్త్రీల పక్షం వహించి పత్రికలకు రచనలు చేశారు. స్త్రీకి విద్య అత్యంత ఆవశ్యకమని వాదించారు. స్త్రీల స్థితి బాగుపడితేకానీ మొత్తం దేశం బాగుపడదని ఆయన ప్రగాఢంగా విశ్వసించారు. అవిద్యవలననే స్త్రీలలో మూఢ నమ్మకాలు వంటివి పెరిగి దయ్యాలు, భూతాలు వంటి నమ్మకాలు హెచ్చి అనారోగ్యం పాలవుతున్నారని భావించారు. అందుకే వీరేశలింగం అధ్యాపకునిగానేకాక, విద్యాదాతగా కూడా అవతరించాలనుకొన్నారు.

1874లో వీరేశలింగం ధవళేశ్వరంలోని ఆంగ్లోదేశ భాషాపాఠశాలకు ప్రధానోపాధ్యాయులుగా నెలకు నలభైనాలుగు రూపాయల జీతంతో ఉద్యోగంలో చేరారు. అప్పటికి స్త్రీకి విద్య అవసరమా? అనే చర్చలు ముమ్మరంగా జరుగుతున్నాయి. వీరేశలింగం స్త్రీకి విద్య అవసరమనే పక్షంలో చేరి సంజీవని పత్రికలో ప్రచురితమయ్యే పలువిషయాలు ఖండిస్తూ పురుషార్థ ప్రదాయినిలో రాసేవారు. వీరేశలింగం నడిపిన పత్రిక వివేకవర్ధిని 1874లో ప్రారంభమైంది. వివేకవర్ధిని స్త్రీకి విద్య అవసరం అనే వాదాన్నే బలపరుస్తూ అనేక రచనలన వీరేశలింగం ప్రచురించేవారు. స్త్రీల విద్యావిజ్ఞాన వికాసాల కోసం 'సతీహితబోధిని' పత్రికను కూడా నడిపారు. ఇంగ్లీషు గ్రంథమైన 'ది గలీవర్స్ ట్రావెల్స్' ను అనుసరించి ఒక గ్రంథాన్ని రచించి రెండు భాగాలుగా ప్రకటించారు. స్త్రీలవిద్యావిహీనతల వల్ల కలిగే అనర్థాలు సంఘంలోని మూఢవిశ్వాసాలు, సాంఘికాచారాల పేరిట సర్వదురాచారాల్ని తీవ్రంగా మొదటి భాగంలో నిరసించారు. మాతృపూజ, పితృపూజ, సత్యాద్రౌపదీసంవాదం, స్త్రీ నీతిదీపిక మొదలైన రచనలు స్త్రీలు చదువుకోవడానికి, పాడుకోవడానికి అనువుగా రచించారు. స్త్రీలకు, పిల్లలకు ఆసక్తిదాయకంగా ఈసఫ్ నీతికథలను అనువదించి బొమ్మలతో సహా ప్రకటించారు.

ఈ విధంగా పత్రికాముఖంగా మాటలపోరాటం జరుగుతుంటే, బాలికా విద్య గురించి తరచుగా పత్రికలో ప్రకటించబడిన అనేక విషయాలను చదివి కొంతమందిలో మానసిక పరివర్తనం కలగడం మొదలైంది. దానికి తోడు వీరేశలింగం ధవళేశ్వరంలో సభలను ఏర్పాటుచేసి తరచుగా తన ఉపన్యాసాలలో బాలికా విద్య ఆవశ్యకత గురించి, ప్రాచీన శాస్త్రాలలో ఎక్కడా దానిపై నిషేధం లేని విషయం గురించి తెలియజేస్తూ ప్రాచీన స్త్రీలు ఏవిధంగా చదువుకొన్నారో తెలిపే ఉదాహరణలను గ్రంథాల నుంచి ఎత్తిచూపటం వలన క్రమంగా ప్రజల ఆలోచనలలో మార్పు రావటం మొదలైంది. బాలికావిద్యాభ్యాసం వలన కలిగే లాభాలను వీరేశలింగం వివరిస్తూరాగా, బుద్ధులు సంచలించే వృద్ధుల నుంచి మొదట్లో ప్రాతికూల్యత వచ్చినా, క్రమంగా వారి విముఖత తగ్గి అక్కడి ప్రముఖులకు బాలికా విద్య ఆవశ్యకమన్న నిశ్చయం కలిగింది. దీంతో అక్కడి ప్రముఖులంతా 1874 సెప్టెంబరులో ఒక బాలికా పాఠశాలను స్థాపించారు. తరువాత ఇదే స్థానిక సంఘం వారిచేత స్వీకరించబడింది. ఈ విధంగా ఒక విద్యా సంస్థ నిర్మాణానికి వీరేశలింగం కారణభూతుడయ్యారు. పురుషులకే విద్య అనావశ్యకమని అనుకొనే ఆ రోజుల్లో స్త్రీవిద్య కోసం బాలికా పాఠశాల కోసం పలువురు చందాలు వేసుకొని నడపడానికి ముందుకు రావడం, అదీ గ్రామంలో అంటే ఆశ్చర్యమే కదా. ఈ విద్యాసంస్థ వీరేశలింగం మానసిక పుత్రికే అనడంలో సందేహం లేదు.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com



వీరేశలింగం విద్యార్థులు ప్రార్థనా సమాజ కార్యాలలో శ్రద్ధాభక్తులు ప్రదర్శించి బీదలకు అన్నదానం చేయడం మొదలైన సత్కార్యాలు చేస్తుండేవారు. విద్యార్థులు ఇన్నీసుపేటలో ఒక బాలికా పాఠశాలను సహితం స్థాపించాలనుకొన్నారు. తగిన ధనం సమకూరనందున వీరేశలింగమే వారిపక్షం వహించి మిత్రులచేత చందాలు వేయించి ఇన్నీసుపేటలో 1881లో బాలికా పాఠశాల స్థాపించారు. ప్రభుత్వం వారి తరపున దానికి ధన సహాయం చేయించారు.

వితంతువులు కొంతమందికి ద్వితీయ వివాహం చేసుకోవటం ఇష్టం ఉండదు. అలాంటి వారికోసం వారు చదువుకొని, విద్యావంతులై స్వతంత్రంగా జీవించవచ్చుననే ఉద్దేశంతో వితంతు శరణాలయాన్ని ప్రారంభించారు. మద్రాసులో ఉన్నప్పుడు అక్కడ కూడా ఒక వితంతు శరణాలయాన్ని ప్రారంభించారు. ఈ వితంతు శరణాలయం హిందూ దేశ చక్రవర్తిని విక్టోరియా మహారాణి పేరున స్థాపన జరిగింది. ఇక్కడ ఉన్న వితంతువులను ఉపాధ్యాయినీ బోధనాభ్యసన పాఠశాలకు పంపేవారు. దీనికోసం పన్నెండు వందల రూపాయలు హెచ్చించి పురసైవాక్కం గంగాధరేశ్వరుని కోవెల వీధిలో భవనం నిర్మింపచేశాడు. శరణాలయంలోని వితంతువులు విద్యనేర్చుకొని వివాహం చేసుకొనటానికి ఇష్టపడితే కోరిన వరులతో వివాహం చేయించేవారు. ఇలా ఆయన స్థాపించిన వితంతు శరణాలయాన్ని దిగ్విజయంగా నడిపించారు. మద్రాసు నుండి రాజమహేంద్రవరానికి చేరుకోగానే ఈ వితంతు శరణాలయం కూడా వీరేశలింగం వెంటే రాజమండ్రి చేరింది.

రాజమహేంద్రవరంలోని వితంతు శరణాలయాలలో వితంతువులకు సమస్తమైన ఏర్పాట్లు చేసి వారు సుఖమయమైన జీవితం గడిపేటట్లు చేశారు. వితంతువుల కోసం ఒక పాఠశాల ఏర్పాటు చేశారు. చదువు చెప్పటానికి వయసు మళ్లిన ఇద్దరు పురుషులను, ఒక స్త్రీని ఉపాధ్యాయులుగా ఏర్పాటు చేశారు. తాను కూడా ఆ పాఠశాలలో ఉపాధ్యాయుడుగా పనిచేసేవారు. ఆయన భార్య వారికి సంగీతం నేర్పేది. వారికి చిత్రలేఖనం నేర్పటానికి ఒక ఉపాధ్యాయుడిని ఏర్పాటు చేశారు. వీరేశలింగం భార్య రాజ్యలక్ష్మమ్మ తోటలో కట్టిన ఆనందాశ్రమానికి శరణాలయంలోని స్త్రీలందరిని ప్రతిరోజూ ఉదయం సాయంకాలం ప్రార్థనకు తీసుకొని వెళ్ళేవారు. శరణాలయ నిర్వహణకు ఒక్కొక్క వితంతువు మీద నెలకు అయిదు రూపాయలు ఖర్చు అయినా స్వంత ధనమే ఖర్చుచేసేవారు. పుస్తకాలకు ఇతర ఖర్చులకు ఇంకొంత ఖర్చు అయ్యేది.

వితంతు శరణాలయ నిర్వహణకు వీరేశలింగం ఉద్దేశాల ప్రకారం చేయాలంటే కష్టసాధ్యమే. చాలా మంది వితంతువులు వివాహం కోసం వచ్చేవారు. వారికి చదువుపై శ్రద్ధ ఉండేది కాదు. పాఠాలు చదవలేదేమని ప్రశ్నిస్తే తాము వివాహం కోసం వచ్చాంగానీ, చదువు కోసం కాదని జవాబు చెప్పేవారు. వచ్చిన స్త్రీలు అనేక ప్రాంతాల నుండి వచ్చినవారు కాబట్టి అనేక రకాల మనస్తత్వాలతో ఉండేవారు. అనేక రకాల స్వభావాలతో ఉండేవారు. విద్యాగంధంలేని వారు కావడం వలన ప్రతి చిన్న విషయానికి తమలో తాము దెబ్బలాడుకొంటుండేవారు. వచ్చిన రెండవరోజు నుండే పెళ్ళి అని గోల చేసేవారు. తమ పక్షాన మాట్లాడలేదని అలిగి గోల చేయటం, భోజనం మానివేయటం మామూలే. "ఆయన తమ కోసం ఎంత శ్రమ చేస్తున్నారు? అసలు ఎందుకు చేయాలి? అది తమ హక్కా?" అని ఆలోచించగలిగేవారు కాదు. కృష్ణామండలం నుండి వచ్చిన హనుమాయమ్మ అనే వితంతువు వీరేశలింగం దంపతులను పెట్టిన బాధ ఆయన చాలా కాలం తరువాత కూడా మరచిపోలేకపోయారు.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

స్త్రీలకు వివాహం చేసుకోవటంలో స్వాతంత్ర్యమే కాకుండా విద్య కూడా అభ్యసించ గలిగినప్పుడే వారి అభివృద్ధి కలుగుతుందని ఆయనకు గట్టి నమ్మకం. ఆయన వితంతువులను వివాహం చేసుకోవటానికి సిద్ధపడే వరులను అన్వేషిస్తుండేవారు. వధువు, వరుడు మాట్లాడుకొని ఇద్దరూ అంగీకరించినా, అతడు ఆమెను చక్కగా గౌరవించ గలడనుకొన్నప్పుడే వారికి తాను వివాహం జరిపించేవారు. చాలా సందర్భాలలో వధువు వరుడి తరపు పెద్దల అంగీకారంతోనే ఈ వివాహాలు జరిగేవి. సంఘంలో ఈ వివాహాలు త్వరగా ప్రాచుర్యం పొందాలంటే కేవలం తన ఇంటిలోనే కాకుండా ఇతర స్థలాల్లో కూడా జరగాలని ఆయన ఆశించేవారు. అలాగే కొన్ని వివాహాలను తన శ్రేయోభిలాషుల ఇళ్ళలో జరిపించారు. వితంతు శరణాలయంలో వితంతువులు కాని వారిని కూడా విద్య కొరకు చేర్చుకొనవచ్చునని భావించారాయన. ఇలా వితంతు శరణాలయం, అనాథ శరణాలయాలను స్థాపించి, నిర్వహించి వారికి ఒక స్థాయి కల్పించారు.

వీరేశలింగం ఆస్తిక పాఠశాలను స్థాపించాలని చెన్నపట్టణానికి వెళ్లకముందే అనుకొన్నారుగాని అది అప్పటిలో కుదరలేదు. ఒకసారి ప్రారంభించిన దానిని ఏలూరి లక్ష్మీనరసింహం దారి తప్పించారు. అందువలన ఆయనకు ఆ కోరిక బలంగా నిలిచిపోయింది. అప్పటికే రాజమహేంద్రవరంలో చిలకమర్తి లక్ష్మీనరసింహం ఒక మాధ్యమిక పాఠశాలను ప్రారంభించి కొన్ని సంవత్సరాల నుండి నడుపుతున్నారు. వీరేశలింగం ఆయనను ఆ పాఠశాలను తనకివ్వమని కోరగా వెంటనే చిలకమర్తి లక్ష్మీనరసింహం అంగీకరించి అప్పగించారు.

1911 నవంబర్ 27న పాఠశాల గృహప్రవేశం జరిగింది. దీనికి సూర్యారావు బహద్దరు పేరును పెట్టటానికి వీరేశలింగం ప్రయత్నం చేశారు. కానీ, విద్యావిచారణాధికారికి పిఠాపురం రాజావారు ప్రత్యేకంగా రాయించి గృహప్రవేశ సమయంలో వీరేశలింగం ఆస్తిక పాఠశాల అనే పేరు మార్చేటట్లు ఉత్తర్వులను తెప్పించారు. ఈ పాఠశాల పేరుకు తగినట్లు సర్వమత ప్రార్థనతోను, మిగిలిన ఆస్తిక భావనలతోను విలసిల్లింది. ఈ పాఠశాల ఈనాటికీ కొనసాగుతున్నది. వీరేశలింగం బాలుర ఆస్తికోన్నత పాఠశాల, వితంతు శరణాలయం, బాలికల లోయర్ సెకండరీ స్కూలు, రాజమహేంద్రవర పురమందిరంలో ఆయన స్థాపించిన సంస్థలను మధ్యలో వదిలివేయకుండా, కలకాలం కొనసాగేటట్లుగా ఎంతో ముందు చూపుతో ఏర్పాట్లు చేశారు.

స్త్రీని విద్యావంతురాలిని చేయాలని అనేక రకాల సాహిత్య ప్రక్రియలు ప్రారంభించారు. "సత్యవతీ చరిత్రం" పేర 1883లో నవల రాశారు. స్త్రీ వివాహ వ్యవస్థ, విద్యా ప్రాధాన్యతను సమాజానికి తెలియజేసి, సమాజాన్ని చైతన్యవంతం చేసే విధంగా రచించిన ఈ నవల అప్పటిలో అత్యంత ప్రజాదరణ పొందింది.

స్త్రీల కోసం రాసిన "సత్యవతీ చరిత్రం"లో స్త్రీలు విద్యావంతులైతే ఎలా ఉంటారో, అవిద్యావంతులైతే ఎలా ఉంటారో పోలుస్తూ కథను నడిపించారు. సత్యవతీ చరిత్రంలో ప్రధాన పాత్ర విద్యా కుసుమం సత్యవతి తల్లిదండ్రులు సైతం స్త్రీ విద్యావంతురాలుగా ఉండాలని కాంక్షించేవారు. సత్యవతిని నారాయణమూర్తికిచ్చి వివాహం చేసిన తరువాత భర్త కూడా ఆమెను చదువుకోమని ఏదో ఒక పుస్తకాన్ని తెచ్చిచ్చేవారు. సత్యవతి కూడా భర్త నారాయణమూర్తికి చదువుకోవడానికి అవకాశం ఇచ్చేది. తనతో ఉన్న మరదలికి, మరిదికి చదువుకోమని చెప్తూ కథలు చెప్పేది. సత్యవతి తెలివైన స్త్రీ. తను పొందిన విజ్ఞానాన్ని తనతోటి వారికి స్త్రీ పురుష భేదం లేకుండా తెలియజేసేది. అది సహించలేని తోటి స్త్రీలు ఆమెను చాటుమాటుగా దూషించుకొనేవారు. ఆమెను నిందలు పాలు చేసిన అంశాలలో ప్రధానమైంది ఆమె చదువుకోవడం. ఆ రోజుల్లో చదువుకోవడం తప్పు. సత్యవతికి వివాహమైనప్పటికీ భర్త ప్రోత్సాహంతో పుస్తకాలు చదువుతూ, మంచి జ్ఞానాన్ని పొందేది. ఈమె అత్త యశోదమ్మ. సత్యవతి పుస్తకాలు చదువుటను మాన్పించాలని ప్రయత్నించింది. కాని ఫలితం లేదు. సత్యవతి చదువుటయందు ఆసక్తిని వీడలేదు. "చదువు నేర్చిన ఆడదానితోను వంట నేర్చిన మగవానితోను ఎవ్వరును



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

వేగలే"రని తిట్టేవారు. ఈ నవలలో సత్యవతి నారాయణమూర్తి ఆదర్శ దంపతులు. వీరు సంసార భారాన్ని పంచుకొని సుఖజీవనం సాగిస్తున్న తీరుని వివరిస్తూ నాటి సమాజమంతా ఇలా విజ్ఞానవంతంగా మెలగవలెనని ఆశించారు.

మతధర్మాలను, నీతి విషయాలను వర్ణిస్తూ స్త్రీల అభ్యుదయాన్ని ప్రబోధిస్తూ 15 ప్రకరణలలో 1884లో 'చంద్రమతీ చరిత్రం' అనే మరొక నవల రాశారు. ఈ నవలలో చంద్రమతిని విద్యావంతురాలిగా చిత్రించి, తమ ఆశయాలను ప్రబోధించారు. స్త్రీ విద్యపై హాస్య ప్రధానంగా రాయబడిన ప్రహసనం భ్రాంతి తరంగిణి. ఇంకా ఆయన ప్రసంగించే ఉపన్యాసాల్లో, రాసే వ్యాసాల్లో కూడా స్త్రీ విద్యకు సంబంధించి, సంఘ సంస్కరణకు సంబంధించి అధికమైన విషయాలు ఉండేవి. "స్త్రీలు విద్యకు తగరు" అని వ్యతిరేకులు అన్నప్పుడు "పురుషులు విద్యకు తగరు" అని ఎగతాళి చేస్తూ 'వివేకవర్ధిని'లో రాశారు. తన భార్య రాజ్యలక్ష్మమ్మకు విద్యనేర్పి ఆమెనొక ఉపాధ్యాయినిగా తయారుచేశారంటే త్రికరణ శుద్ధిగల వ్యక్తి కనుకనే వీరేశలింగం తాను ఆచరించి ప్రబోధం చెయ్యటంలో తనకు తానే సాటి అనిపించుకొన్నారు. "చదువెరగని స్త్రీలు తమ బిడ్డలకు శత్రువులు" అన్నారు. ఇలా స్త్రీ విద్యావ్యాప్తికి సంబంధించి విశేష కృషిచేసిన మహోన్నత వ్యక్తి, విద్యాపోషకులు, సాహితీ పిపాసి అయిన మన కందుకూరి వీరేశలింగం పంతులు చిరస్మరణీయులు.

## అభ్యాస వేదిక

### అర్థాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| అన్వేషించుట | = | వెదకడం | నిర్మూలించటం | = | తొలగించడం |
| విశిష్టత | = | మిక్కిలి శ్రేష్ఠమైనది | ప్రాతికూల్యత | = | వ్యతిరేకత |
| శ్రేయోభిలాషులు | = | మంచికోరేవారు | ప్రాధాన్యత | = | ముఖ్యత్వం |

### ప్రశ్నలు

1. కందుకూరి వీరేశలింగం గురించి సంక్షిప్తంగా రాయండి.
2. వీరేశలింగం నడిపిన పత్రికల గురించి తెలపండి.
3. వీరేశలింగం స్థాపించిన పాఠశాలల గురించి రాయండి.
4. వీరేశలింగం రచించిన స్త్రీవిద్యావశ్యకత నవల గురించి తెలపండి.
5. వీరేశలింగంగారి సంస్కరణాభిలాషను రాయండి.

### ఉపాధ్యాయులకు సూచన

1. సంఘసంస్కరణ కర్తలు మరికొంత మంది గురించి విద్యార్థులకు తెలపండి.

### విద్యార్థులకు సూచన

1. వివిధ రంగాల్లో అభివృద్ధి చెందిన మహిళామణుల గురించి తెలుసుకోండి



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

XII Std Tamil Chap_02.indd 31 13-05-2019 17:47:28

2 ఉపవాచకం

# 2.3. చైతన్య

– డా॥ వై.వి.యస్.యస్.యన్.మూర్తి

## రచయిత పరిచయం

డా॥ వై.వి.యస్.యస్.యన్.మూర్తిగారు ఆగస్టు 15, 1945 న విశాఖ జిల్లా అనకాపల్లిలో జన్మించారు. వీరి విద్యాభ్యాసం అనకాపల్లి, విశాఖపట్నం, మద్రాసులలో జరిగింది. ఈయన తెలుగులో వాంటెడ్‌కాలమ్, అనుభవాలు, కుటుంబయ్యకుటుంబం అనే నవలలు, అంతరంగ తరంగాలు, ప్రతిబింబాలు అనే కవితా సంకలనాలు, సాహిత్యవ్యాసాలు పేరుతో విమర్శనాత్మక వ్యాసాలు, చైతన్య పేరుతో కథాసంకలనం మున్నగు ఎన్నో రచనలు చేశారు. వీరు మద్రాసులోని పచ్చయప్ప కళాశాలలోను, వివేకానంద కళాశాలలోను హిందీ ఉపాధ్యాయులుగా పనిచేశారు.

ప్రస్తుత పాఠ్యభాగం వీరి 'చైతన్య కథాసంకలనం' నుండి గ్రహించబడింది.



"చైతన్య పెళ్ళి ఆగిపోయిందట!" అన్న శ్రీమతి మాటవిని నిర్ఘాంతపోయాను. చైతన్య నా ప్రియ మిత్రుడు సుందరం కూతురు. చదువు, సంస్కారం, అభ్యుదయ భావాలు కలిగిన యువతి. అటువంటి చైతన్య వివాహం ఆగిపోయిందన్న మాట నాకు ఎంతో బాధ కలిగించింది.

"నీకేలా తెలుసు?" అన్నాను.

"సుందరం గారు ఉత్తరం రాసారు చూడండి" అంది. శ్రీమతి, ఉత్తరాన్ని అందిస్తూ చాలా క్లుప్తంగా రాసాడు సుందరం.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

ప్రియమైన మధూ!

చైతన్య వివాహానికి నువ్వు తప్పక వస్తావనుకున్నాను. నువ్వు రాలేదు. ఇక్కడ పీటల మీద పెళ్ళి ఆగిపోయింది. నువ్వు వచ్చి ఉంటే ఇలా జరిగి ఉండేది కాదు. ఈ పెళ్ళి చేసి బరువు దించుకొందామనుకొన్నాను. అనుకున్నది ఒకటి అయింది మరొకటి. జీవితంలో ఇక చైతన్యకు పెళ్ళి చెయ్యగలుగుతానా! అన్న భయం నన్ను పీడిస్తుంది. వీలు చూసుకొని ఒకసారిరా! నీతో చాలా విషయాలు మాట్లాడాలి ఉంటాను.

– నీ సుందరం.

ఉత్తరం అయితే చదివాను కాని చైతన్య పెళ్ళి ఎందుకు ఆగిపోయిందో అర్థం కాలేదు. కాని పీటల మీద పెళ్ళిళ్ళు 'సాధారణంగా ఎందుకు ఆగిపోతాయి? కట్నకానుకలు అనుకున్న దానికీ రెండింతలు సరిగ్గా' వరుడి పక్షం వాళ్ళకు అందకపోతే ఏదో వంకన పెళ్ళి నిలిచిపోయేలా చేస్తారు.

ఆ విషయం ఎంతో బాధ కలిగించిందని, దిగులుపడకుండా ధైర్యంగా ఉండమని, ప్రయత్నిస్తే ఇంతకంటే మంచి సంబంధం రాకపోదని చైతన్య మనస్సుకు కష్టం కలక్కుండా మాత్రం చూసుకోమని, వీలు చూసుకోని త్వరలో రాగలనని" ఉత్తరం రాసి సుందరానికి పోస్ట్ చేశాను.

* * *

ఆఫీసు పని మీద విజయవాడ వెళ్ళాను. పని చూసుకొని స్టేషనుకు వస్తూ, ఒక మిత్రుణ్ణి కలవాలని ఏలూరు రోడ్‌లో ఉన్న వాళ్ళ ఆఫీసుకు వెళ్ళాను. అక్కడ సుందరం దగ్గర బంధువు కలిసాడు. ఒకే ఊరువాళ్ళ కావడంచేత మాకు బాగా పరిచయం ఉంది. కుశల సమాచారాల తరువాత సుందరం గూర్చి అడిగాను.

"ఆ ఏదోలే! అలాగే ఉన్నాడు" అన్నాడు ఆయన.

"అదేం?" అన్నాను నేను.

"వాళ్ళ చైతన్య పెళ్ళి ఆగిపోయిన దగ్గర నుండి మనిషి బాగా డీలాపడి పోయాడు," ఈ పిల్లకు పెళ్ళి అవుతుందా?" అని బెంగపడి పోతున్నాడు అన్నాడు ఆయన.

"అసలేం జరిగింది?" అన్నాను.

"ఏముంది జరిగేందుకు? చాలా చిన్న విషయం. చైతన్య తొందరపాటుతనం కొద్దీ ఈ పెళ్ళి ఆగిపోయింది. ఆడపిల్లలకు అంత అహంకారం పనికిరాదు. అణకువ ఉండాలి. పదిమంది మధ్యన పెళ్ళివారిని తూలనాడుతు మాట్లాడింది. దాంతో వాళ్ళకు కోపం వచ్చి ఈ పెళ్ళి అక్కరలేదు అంటూ వెళ్ళి పోయారు. మేమంతా ఎంతో నచ్చచెప్పాం. కాని ప్రయోజనం లేకపోయింది. చస్తే ఆ పిల్లని పెళ్ళాడను! అని ఆ పెళ్ళి కొడుకు భీష్మించుక్కూర్చున్నాడు. ఇక ఎవరు మాత్రం ఏం చేస్తారు? పెళ్ళి ఆగిపోయింది" అన్నాడు. ఆయన మాటల వలన పెళ్ళి ఆగిపోవడానికి చైతన్య నోటిదురుసు తనమే బలమైన కారణంగా కన్పడుతుంది. ఇంత కంటే మరొక కారణం ఏదో వుండే ఉంటుంది. కాకపోతే చైతన్య వంటి యువతి పదిమందితో అలా ప్రవర్తించగలదంటే ఎలా నమ్మడం. సుందరం బంధువు పనిగట్టుకొని ఇటువంటి కథనే ఊరూవాడా ఎందుకు ప్రచారం చేస్తున్నట్లు! అతడి మాటలు నాకు ఎంతో బాధను కలిగించాయి. మరుసటి రోజే సుందరానికి ఉత్తరం రాసాను.

* * *

వారం రోజులు తర్వాత ఉత్తరం వచ్చింది. తెరచి చూశాను. అది సుందరం రాసిందికాదు. చైతన్య రాసింది.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

పూజ్యనీయులైన బాబాయి గార్కి,

నమస్సులు, నాన్నగారు ఊరులో లేరు. పైగా విషయం నాకు సంబంధించింది కాబట్టి నేనే ఉత్తరం రాస్తున్నాను.

నా పెళ్ళి ఆగిపోయినందుకు నేను బాధపడ్డంలేదు. శంకరం మామయ్య వంటి వాళ్ళు ఎలాంటి కథలను ప్రచారం చేసినా నేను భయపడను. నా గూర్చి ఆయన చేస్తున్న ప్రచారాన్ని బట్టే మన సమాజంలో ఆడపిల్లల స్థితి ఎంత దయనీయంగా ఉందో స్పష్టమవుతుందని భావిస్తాను. నాకు పొగరమోతు, అహంకారి అన్న బిరుదులు తగిలించినందుకు బాధపడను. వాస్తవాన్ని గుర్తించలేని వాళ్ళ తెలివిహీనతను చూసి గుర్తించినా గుర్తించనట్లు వక్ర భాష్యం చెప్పేవాళ్ళ దుర్మార్గాన్ని చూసి చింతిస్తున్నాను. సిగ్గుపడుతున్నాను. ఆ వేళ పెళ్ళి ఎందుకు ఆగిపోయిందో నేను చెప్తే ఎవరూ నమ్మరు. ఏదో కథ అనుకుంటారు, కాదు ఇది వాస్తవంగా జరిగింది. పెళ్ళి విషయంలో నాకు కొన్ని కచ్చితమైన అభిప్రాయాలు ఉన్నాయి. కట్న– కానుకలు ఇచ్చి పెళ్ళాడడం నాకు ఇష్టం లేదు. ఆ విషయం అమ్మానాన్నలకు తెలుసు. ఈ కారణంగా చాలా సంబంధాలు వెళ్ళిపోయాయి. ఇటీవల కాలంలో నాన్నగారు చాలా దిగులు పడ్డం ప్రారంభించారు. అయినా పెళ్ళి సంబంధాల కోసం ప్రయత్నిస్తూనే ఉన్నారు. చివరకు ఈ సంబంధం వచ్చింది. వరుడు ఎం.కామ్. ప్యాసయి బ్యాంకులో పనిచేస్తున్నాడని, అతడికి కట్న–కానుకలతో నిమిత్తంలేదని చెప్పారు. అతడి ఫోటో నాకు చూపించారు. అతడు బాగున్నట్లే అనిపించింది. తరువాత ఫార్మల్‌గా పెళ్ళి చూపులు ఏర్పాటు అయ్యాయి. అతడు చాలా సరదాగా మాట్లాడాడు. పెళ్ళి నిశ్చయమయింది. అంతా చాలా సంతోషించారు.

మధ్య మధ్యలో వరుని పక్షం నుండి చాలా మంది బంధువులు వచ్చి వెళ్తు ఉండేవారు. తరచుగా నాన్నగార్కి చాలా ఉత్తరాలు వస్తూ ఉండేవి. ఆయన దిగులుగా ఉండేవారు. ఒకసారి నాన్నగార్ని అడిగాను "ఎందుకు అలా ఉంటున్నారు?" అని "అబ్బే ఏంకాదు" అని దాటవేసేవారు. ఆ ఉత్తరాల్లో ఏముందో తెలుసుకోవాలని, నాన్నగారి దిగులుకు కారణం తెలుసుకోవాలని చాలా ప్రయత్నించాను, నాకు ఆ ఉత్తరాలు అందకుండా చేశారు.

పెళ్ళిరోజు రానే వచ్చింది. మగ పెళ్ళివారు పెద్ద సంఖ్యలో ఆడంబరంగా తరలి వచ్చారు. వచ్చిన దగ్గర నుండి మర్యాదలు సక్రమంగా జరగడంలేదని ప్రతి చిన్న విషయానికి గొడవ చేసేవారు. అడుగడుగున అమ్మను, నాన్నను చిన్నబుచ్చే వాళ్ళ మాటలతో, అన్నయ్యకు చెప్పలేనంత కోపం వచ్చింది. తమ్ముడు తెగవిసుక్కునేవాడు. వాళ్ళు యిలాగే చేస్తుంటే వాళ్ళను సముదాయించడానికి ప్రయత్నించే నాన్నగార్ని చూస్తుంటే జాలికలిగేదీ మగపెళ్ళివారి మీద చెప్పలేనంత కోపం వచ్చేది.

వాళ్ళ నిజస్వరూపం పెళ్ళిపీటల మీద బయటపడింది. అంతవరకూ నాకు తెలియకుండా దాచివేయబడ్డ ఎన్నో విషయాలు బయటపడ్డాయి. నాన్నగారు రహస్యంగా వరుడికి 50 వేల రూపాయాలు కట్నంగా ఇచ్చారట. ఆ మొత్తం చాలదని వాళ్ళ పేచీయట. అంతేకాకుండా మోటార్ బైక్, కలర్ టి.వి., వి.సి.ఆర్ వెండి సామాన్లు వగైరా వగైరా ఏవేవో అడిగారు. వాటిల్లో కొన్ని పెళ్ళిల్లో ఇస్తామని, మిగిలినవి సంవత్సరం లోపల ఇస్తామని చెప్పారట. ఈ విషయాలు స్వయంగా వరుడి తండ్రే చెప్పాడు.

ముహూర్తానికి టైం అవుతుందని పురోహితుడు గోలపెడ్తున్నా, అతడ్ని ఆగమని "ఏమండీ సుందరంగారు! బుల్లెట్ మోటార్ బైక్ అంటే స్కూటరు ఇస్తున్నారు, సోనీ అంటే డయోనొరా తీసుకొచ్చారు. ఇలా అన్నింటిలో కోతపెట్టారు. కనీసం నగల్లో అయినా క్వాలిటీ ఉందా? మీ అమ్మాయికి పెడ్తున్న నగలు, మా అబ్బాయికి ఇస్తామన్న వాచ్, చైన్, రింగ్ ఇలా తెప్పించండి. మా ఆచారి వచ్చాడు. పరీక్ష చేసి లెక్కవేస్తాడు" అని అంతమంది జనంలో నాన్నగార్ని పెండ్లి కొడుకు తండ్రి నిలదీశాడు.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

"బావగారూ! ముహూర్తం కానివ్వండి. తరువాత చూసుకుందాం. అమ్మాయి ఇప్పుడు నగలు ఎలా తీస్తుంది?" అన్నారు నాన్నగారు.

"ఈ తతంగం అంతా అయ్యాకే ముహూర్తం. రానివ్వండి నగలు, ఏమయ్యా ఆచారీ! ముందు చూడీపని!" అని కేకవేశాడు ఆయన. ఆయన వెనుకనే ఉన్న ఆచారి పరీక్షకు సిద్ధమయ్యాడు "ఇదేం బాగులేదు" అని అక్కడున్న వాళ్ళలో ఏ ఒక్కరూ అనలేదు. "చోద్యం చూస్తున్నట్లు" "ఏం జరగబోతుందా!" అని అంతా ఉత్సాహంగా చూడసాగారు. పెళ్ళికొడుకు ఒక్క మాట కూడా మాట్లాడలేదు. తనకేం పట్టనట్లు తన ఫ్రెండ్స్‌తో కులాసాగా నవ్వుతూ మాట్లాడుతున్నాడు. నా శరీరం అవమానంతో ఉడికిపోయింది. ఆ మనుష్యులంటేనే ఒక రకమైన ఏవగింపూ కంపరం కలిగాయి. మరి పీటలమీద కూర్చోలేకపోయాను. లేచి నిలబడ్డ నన్నే అంతా ఆశ్చర్యంగా వింతగా చూడసాగారు.

"ఏం పరీక్ష చేస్తాడండి మీ ఆచారి?" అని పెళ్ళికొడుకు తండ్రినే సూటిగా అడిగాను నా మాటలను ఆయన ముందుగా ఊహించలేకపోవడం వల్ల అవాక్కు అయ్యాడు. తనని తాను నిగ్రహించుకొని "అమ్మాయ్! ఇవన్నీ పెద్దవాళ్ళ వ్యవహారాలు. నువ్వు కూర్చో!" అన్నాడు ఆయన.

"పెళ్ళి నాకే అయినప్పుడు ఈ విషయాలన్నీ పెద్దవాళ్ళవి ఎలా అవుతాయి?" అని ఎదురు ప్రశ్నవేశాను. ఇక నిగ్రహించుకోలేక ఆయన చిందులు త్రొక్కసాగాడు. నాన్నగారితో "ఏమిటండీ! సుందరంగారూ! ఇదేమయినా సంసార లక్షణమా?" అన్నాడు ఆయన.

"ఏమిటండీ సంసార లక్షణం? ఈ కానుకలన్నీ మీకు ఎందుకు ఇవ్వాలి? మీరు మాత్రం నాకు ఏం నగలు – కానుకలు ఇచ్చారు? మీ అబ్బాయి ఎం.కామ్. అయితే నేను ఎం.ఏ అతడు బ్యాంకులో పనిచేస్తే, నేను ఎల్.ఐ.సిలో పనిచేస్తున్నా! నా కంటే ఏ రకంగా మీ అబ్బాయి ఎక్కువ? 'మగవాడు' అన్న అర్హతకు ఇంత ధరా? ఇంత సర్వీసులో మీ అబ్బాయి ఒక వాచ్ కొనలేకపోయాడా? వెహికల్ సంపాదించలేకపోయాడా! నిజంగా మీ అబ్బాయికి వెహికల్ కావాలనుకొంటే, అవసరమనిపిస్తే నా జీతంపై లోన్ తీసుకొని పెళ్ళి అయ్యాక ప్రెజెంట్ చేసి ఉండేదాన్ని కదా!" అన్నాను ఆవేశంగా! అదెలాకుదురుతుంది? పెళ్ళి అయ్యాక నీకు వచ్చే ప్రతీ రూపాయి మీద హక్కు మాదే అన్నాడు రంకెలువేస్తూ ఆయన.

"అంటే మీ అబ్బాయితోపాటు సమానంగా చదువుకొని సమానంగా ఉద్యోగం చేస్తూ మీకు దాస్యం చేయడానికి ఒక చాకిరీ మనిషిలా, ఒక యంత్రంలా మీ యింటికి నేను రావాలన్నమాట. మీకు కావల్సింది కోడలు కాదు ఒక పనిమనిషి, ఒక యంత్రం, మీలాంటివారు యింటిలో అభిమానమున్న ఏ ఆడపిల్లా బ్రతకలేదు. ఇంత జరుగుతున్నా తనకు ఏమీ పట్టనట్లు ఏదో వినోదాన్ని చూసి ఆనందిస్తున్నట్లు కూర్చున్న ఇలాంటి మగపురుగును పెళ్ళాడే ఏ యువతికి సుఖం ఉండదు. జీవితంలో పెళ్ళాడి యాతనలు పడేకంటే పెళ్ళికాకుండా ఉండిపోవడమే ఎన్నో రెట్లు మేలు." అన్నాను ఉద్రేకంగా ఊగిపోతూ!





kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

"సిగ్గులేకుండా ఇంకా పెళ్ళిపీటల మీద కూర్చున్నావా? లేరా అబ్బాయ్! లే!" అంటూ కొడుకు రెక్కపట్టుకొని ఈడ్చుకుంటూ వెళ్ళిపోయాడు ఆయన. అలా పెళ్ళి ఆగిపోయింది. ఈ సంఘటన ఎవరికీ కొరుకుడుపడలేదు. నా మాటలు చేదు మాత్రల్లా మింగుడు పడలేదు. ప్రత్యక్షంగా పరోక్షంగా నన్ను నానారకాలుగా దూషించారు. అందుకు నేను బాధపడ్డంలేదు. ఆడపిల్ల ఆడబొమ్మ కాదని పెళ్ళి పేరిట అమ్మాయిల బ్రతుకుల్ని బుగ్గిపాలు చేస్తుంటే ఎంతోకాలం వాళ్ళు సహించలేరని, వాళ్ళకూ్కడా మానాభిమానాలు, ఇష్టాలు, అయిష్టాలు ఉంటాయని పురుషులతోపాటు స్త్రీకి సమాన హక్కులు అని ఘోషించే పెద్దలు సైతం ఈ విషయం గురించి ఆలోచించకపోవడం నాకు విచారాన్ని కలిగిస్తుంది. ఆనాడు నేను ఎదురు తిరగడాన్ని యీ సమాజం సహించలేకపోయింది. ముఖ్యంగా పురుష సమాజం ఈ అవమానానికి ప్రతీకారం చేయాలని కంకణం కట్టుకున్నట్లు వ్యవహరించసాగింది. బాబాయిగారూ! మీరే చెప్పండి ఇందులో తప్పు నాదేనా?" మీ అమూల్యమైన కాలాన్ని చాలా ఖర్చు చేయించాననుకుంటాను.

మన్నించగలరు.

మీ

చైతన్య

చైతన్య ఉత్తరం నన్ను కదిలించివేసింది, నేనూహించింది నిజమే! చైతన్య సాధారణమైన ఆడపిల్ల కాదు. చైతన్యానికి ప్రతీక. రేపటితరానికి ప్రతినిధి.

## అభ్యాస వేదిక

### ప్రశ్నలు

1. సుందరం తన మిత్రునికి రాసిన లేఖలోని సారాంశమేమి?
2. చైతన్య నవచైతన్యానికి, రేపటి తరానికి ప్రతినిధి – వివరించండి.
3. చైతన్య తండ్రి వరునికి ఇచ్చిన కట్నకానుకల వివరాలను రాయండి.
4. చైతన్య తన తండ్రి మిత్రునికి ఏమని లేఖ రాసింది?



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

XII Std Tamil Chap_02.indd 36 13-05-2019 17:47:28

3 పద్యభాగం

# 3. 1. వివేకం

– తిక్కన సోమయాజి

## కవి పరిచయం

సంస్కృతంలో వేదవ్యాసుడు రచించిన పంచమవేదమైన మహాభారతాన్ని ఆంధ్రీకరించిన కవిత్రయంలో తిక్కన రెండవవాడు. 13వ శతాబ్దానికి చెందినవాడు. తండ్రి కొమ్మనామాత్యుడు, తల్లి అన్నమ్మ. నెల్లూరును పరిపాలించిన మనుమసిద్ధి రాజుకు మంత్రిగాను, ఆస్థానకవిగాను తిక్కన ప్రసిద్ధికెక్కారు. ఇతను సోమయాగము చేసి సోమయాజి అయ్యెను. మొదటగా నిర్వచనోత్తర రామాయణాన్ని రచించి మనుమసిద్ధికి అంకితమిచ్చెను.

మహాభారతంలోని 18 పర్వాలలో 4వ పర్వమైన 'విరాట పర్వం' మొదలుకొని చివరదైన 'స్వర్గారోహణ పర్వం' వరకు 15 పర్వాలు ఆంధ్రీకరించి సింహ భాగాన్ని అనువదించినవారిగా పేరుపొందారు. ఇతనికి 'కవిబ్రహ్మ', 'ఉభయకవి మిత్రుడు' అను బిరుదులు కలవు. అల్ప పదాలతో అనల్పార్థ రచన చేయడంలో సిద్ధహస్తుడు.

www.Padasalai.Net

## పాఠ్యభాగ నేపథ్యం

ప్రస్తుత పాఠ్యభాగం ఆంధ్రమహాభారతం, శాంతిపర్వంలోని పంచమాశ్వాసం నుండి గ్రహింపబడినది. కురుక్షేత్ర యుద్ధంలో అంపశయ్యపై ఉన్న భీష్ముని చూచి ధర్మరాజు "కార్యాలు సమీక్షించడంలో అవసరమైనది బహుదీర్ఘ సమయమా? అత్యల్ప సమయమా?" అని అడుగగా "రాజా! పనిచేసేటప్పుడు త్వరపడరాదు, తొందరపడకుండా చక్కగా ఆలోచించి చేస్తే ఓటమి కలుగదు. అలా చేసే వాడిని విజయం వరిస్తుంది. సహనం లేని వాడు ఏది మంచో, ఏది చెడో తెలియజాలరు, వారు చక్కగా ఆలోచించి కార్యాలను నిర్వర్తించే వారిని చూచి వీడు జడుడు, అలసుడు అని నిందిస్తారు. అది బుద్ధిమంతుల లక్షణం కాదు" అని పలికి చిరకారి కథను వివరించెను.

1.క. అతఁడు చిరకాల సువిచా
రితంబుగాఁ జేసి యాచరించుం గురుభూ
పతివర్య! యెద్దియును నది
గతముగ ఁ జిరకారి నామకంబునఁ బరఁగున్.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com



2.సీ. విను మొక్క కారణంబున ముని పత్నిపైఁ
గోపించి చంప నక్కొడుకుఁ బనిచి
యెటయేని వెడలి పోవుటయును, బనులెల్లఁ
జిరవిచారముతోడఁ జేయుఁగాన
యచ్చిరకారి యిట్లని విచారించె 'జ
నకు పంపుసేఁత మానంగరాదు
తల్లిఁ జంపుటయును తగదు; తండ్రి తలంపుఁ
దప్పింతుఁ గాకని తలఁతునేనిఁ

తే. గల్మషంబంద్రు దాని సత్కర్మవిదులు;
మాతృరక్ష గర్తవ్య మెమ్మాడ్కినైనఁ;
బుత్ర భావ మస్వాతంత్ర్యమునకు నెలవు;
పాప మడఁగింప నెవ్వల నోపు నొక్కొ!

3.క.* జననీ వధంబు సేసిన
ననుమానమె నరక మగుట యని యుడిగితిఁ బో,
జనకావమాన మొనరిం
చిన వానికి నరకమున వసింపఁగ వలదే.

4.తే. తల్లి ధాత్రిక బీజంబు తండ్రి వెట్టు
వంశధరణార్థముగ; నిది వారి భంగి;
యేను బొత్తులవాఁడ; నయ్యిరువురకును
వీరలం దిప్పు డెవ్వరి విడుచువాఁడ?'

5.వ. అని విచారించి తలంచుకొని.

6.క. 'జనకుఁడ యేనై జన్మిం
చినవాఁడను; జనకు పంపు సేసినఁ బాయుం
దనయుని పాపము లనియును
వినియుండుదుఁ; దలఁపు లింక వేయును నేలా?

7.క. జనకుఁడు దపమును ధర్మం
బును విద్యయుఁ బరమదైవమును గావున నా
తనికిఁబ్రియంబగు పని సే
సిన దేవత లెల్ల బ్రీతిఁ జెందుట గల్గున్.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

8. వ. అని వితర్కించియుఁ దల్లి తెఱంగుఁ దలంచి.

9. చ. ‘కరచరణాది సంఘటితకాయము సంజననంబు వహ్నిపు
ట్టరణికిఁ బోలెఁ దల్లి దెసనైనది గాదొకొ! యట్లుఁగాక దు
ర్భరమగు గర్భఖేదమును బట్టికినై నిజదేహచింతపై
భర మొకయింతలేక పడుపాటులు నక్కట! యెక్కు డింతకున్.

10. ఆ. వచ్చిపోయి చూచువాఁడు గా కిడుమలఁ
బడునె తల్లిపోలెఁ బట్టితోడఁ
దండ్రి చెప్పు నిట్లు ధర్మశాస్త్రంబులు
నంబ గౌరవమున నధిక యగుట.

11. ఆ. బాలుఁ డైనఁ గొడుకు ప్రౌఢుఁ డైనను వృద్ధుఁ
డైన నొక్క విధమ యర్మిలియును
నరయు భరముఁ దల్లి కా పదార్థంబు జ
గంబు కలిమికెల్లఁ గారణంబు.

12. ఆ. క్షుద్ర జంతువులకు గురులకు నెమ్మెయిఁ
దలఁప నొక్కరూప తల్లి వలయు
నూఱడిల్లఁ గలదె యొండుసోటుల సువ
స్తువు నివాసమైన చోటఁ గాక!



13. క. అప్పుడ యసమర్థుం డగు
నప్పుడ దుఃఖియగు శూన్యమై తోఁచు జగం
బప్పుడ మాతృవియోగం
బెప్పుడు వాటిల్లె నపుడ యెంతయుఁ దూలున్.

14. క. కలవాఁడు లేనివాఁడు స
బలుఁ డబలుఁడు మూఢబుద్ధి ప్రౌఢుం డనఁగా
వల; దెవ్వరికైన జనని
కలిమియ యత్యంతసౌఖ్యకరమై యుండున్.

15. తే.* ఇట్టి జనని వధించుట యెల్లభంగి
నధికపాప పయోరాశియందు ముంచు;
దీని నెఱుఁగండె వసులవాఁడైన? వధకు
నేల తెంపు వాటిలుఁ? జేతు లెట్టులాడు?’



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

16. వ. అని యిట్లు పెక్కు భంగుల నూహించుచుఁ జిరకారి యగుట నతండు శీఘ్రకారి గాక యుండం దడవెంతయేనియుం గలిగె నంతకుం దదీయ జనకుండు.

17.క. వెడపనికి నాలిఁ జంపం
గొడుకుఁ బనిచి వచ్చినాఁడ గ్రూరత్వమునం
గడవంబడునొకొ పని?' యని
కడువెసఁ జనుదెంచె నశ్రుకణములు దొరఁగన్.

18.వ. అట్లు సనుదెంచునప్పుడు.

19.క. 'చిరకారి యెట్లునుం దన
చిరకారితఁ జూపుఁగాక శీఘ్రపుఁ జేఁతన్
దురటిల్లఁ జేయునే నను?
వెరవరి వాఁ డిట్టి పనికి వేగిరపడునే?'

20.వ. అని పుత్రునుద్దేశించి

21.చ.* 'చిరముగ గర్భవాసమునఁ జెందితి పుత్ర చిరంబుగాఁగ ని
న్నరసె గదయ్య తల్లి; యనయంబును నేఁబనుపంగఁ బూనియుం
జిరమగునట్టి యిత్తెఱఁగుసేఁత దలంచితయేని సత్కృపా
పర! చిరకారి నాబరఁగు భాసితనామము సార్థకం బగున్.

22.ఆ. నాకు నా తపంబునకు నింద రాకుండ,
దురితభయము నిన్నుఁ బొరయకుండ
నెమ్మిఁ జేసి తన్న నీ చిరకారిత
సకల భూతములను సంస్తుతింప.

23.వ. అనుచుం జనుదెంచి నివాసంబు ప్రవేశించినం గని చిరకారి నిజకరంబున నున్న వధసాధనంబు డిగ్గ విడిచి యగ్గౌతమవంశవర్యు చరణంబులు శిరంబు సోఁకఁ బ్రణామంబు సేసెం; బత్నియుం జాఁగి మ్రొక్కె; నయ్యిరువుర నెత్తి శోకబాష్పంబు లానందాశ్రువులుగా నమ్మునివరుండు దనయుని గాఢాలింగనంబును. మూర్ధఘ్రాణంబునుం జేసి దీవనలం బొగడ్తల నభినందించి దానును వారును సుఖాసీను లై యుండి యిట్లనియె.

24.క. 'కార్యవిచారము చిరముగ
ధైర్యముతో నడపవలయుఁ; దత్తత్క్రియలం
దార్యుఁ డనార్యుఁడు వీఁడని
యార్యులు సేయుదురు నిశ్చయమును; దిరముగన్.



www.Padasalai.Net
kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com
XII Std Tamil Chap_03.indd 40 13-05-2019 17:52:33

25.క. మిత్రత్వము శత్రుత్వముఁ
బాత్రతయు నపాత్రతయును బరికించు సుచా
రిత్రుఁడు చిరతరగణనా
సూత్రితముగ దాన నెల్ల శుభములు నొందున్.'

26.వ. అని నిర్దేశించె; నట్లా చిరకారి చిరకారిత్వంబు సఫలత్వంబు నొంది వినుతింబొందె.

## భావాలు

1. ధర్మరాజా! ఆ మేధాతిథిపుత్రుడు ఏ పనినీ తొందరపడి చేయడు. చక్కగా ఆలోచించి చాలాకాలం తర్వాత ఆ పని నెరవేరుస్తాడు. అందువలననే ప్రజలతడిని 'చిరకారి' అని వ్యవహరించారు.
2. మేధాతిథి ఏదో ఒక కారణాన భార్యపై కోపించాడు. కొడుకును పిలిచి ఆమెను చంపుమని ఆదేశించాడు. వెంటనే అతడెక్కడికో వెళ్ళిపోయాడు. మునికుమారుడైన చిరకారి తాను చేసే పనులన్నీ చాలాసేపు ఆలోచించి చేసే లక్షణం కలవాడు. అందువలన అతడిట్లా ఆలోచించాడు; 'మా తండ్రి ఆజ్ఞను పాటించకుండా ఉండటానికి వీలుగాదు. అట్లని తల్లిని చంపటం కూడా యుక్తం కాదు. తండ్రి యొక్క ఆలోచన తప్పించటానికి ప్రయత్నిద్దామనుకొంటే సత్కర్మవేత్తలైన పెద్దలు అట్లా చేయటం పాపమంటారు. తల్లినెట్లాగైనా కాపాడాలి. ఏ విధంగా చూచినా తల్లిదండ్రుల మధ్య ఈ 'పుత్రత్వం' అనేది స్వేచ్ఛలేనిదిగా ఉన్నది. ఈ పాపాన్ని తొలగించజాలినది ఏదైనా ఉపాయమున్నదా?
3. తల్లిని చంపితే నరకం వస్తుందని భావించి మాతృహత్యను వర్జిస్తాననుకో, అప్పుడు పిత్రాజ్ఞ ధిక్కరించిన దోషం రాదా? ఆ దోషం వలన నరకప్రాప్తి తప్పుతుందా?
4. వంశము నిల్పడానికి గాను తల్లి నేలకాగా, తండ్రి అందులో బీజావాపం చేస్తాడు. ఇది వారి పద్ధతి. నేను తల్లిదండ్రులిద్దరికీ సంబంధించినవాడను. ఈ క్లిష్టపరిస్థితిలో ఈ ఇరువురిలో నేనిప్పుడెవరిని వదిలిపెట్టగలను?
5. చిరకారి ఈ రీతిగా చింతించి తలచుకొన్నవాడై
6. తండ్రియే నేనై పుట్టాను. జనకుడి ఆజ్ఞ నెరవేరిస్తే కుమారుడి పాపాలన్నీ నశిస్తాయని కూడా విని ఉన్నాను. ఇంక లేనిపోని వేయి ఊహలు ఎందుకు?
7. 'తపస్సు, ధర్మం, విద్య, శ్రేష్ఠమైన దైవం - ఇవన్నీ తండ్రియే. అందువలన తండ్రికి ప్రీతి గలిగించే పని నెరవేరిస్తే దేవతలందరూ ప్రీతి పొందుతారు.'
8. ఈ విధంగా తండ్రిని గూర్చి విశేషంగా చిరకారి విచారించాడు. తదుపరి తల్లి యొక్క స్థితిని గూర్చి ఆలోచించి (మళ్ళీ ఇట్లా అనుకొన్నాడు)
9. అగ్ని అరణిని మథించటం వలన అందులో పుట్టుతుంది. అట్లాగే చేతులు, కాళ్ళు మొదలైన అంగాలతో కూడిన ఈ శరీరం తల్లినుండే జనిస్తుంది. అంతేకాదు సహించశక్యంకాని గర్భధారణ క్లేశం, తన శరీరం యొక్క బాగోగులు చూచుకొనకుండ బిడ్డకై పడే పలు కష్టాలు అయ్యో! తల్లికే ఎంతో ఎక్కువగా ఉంటాయి.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

10. తండ్రి బిడ్డ వద్దకు రాకపోకలు సాగిస్తూ చూస్తూ ఉంటాడు. అంతేకాని తల్లివలె బిడ్డ విషయాన్ని గాఢంగా పట్టించుకొని బాధపడడు. ధర్మశాస్త్రాలు కూడా తండ్రికంటె తల్లి గౌరవంలో గొప్పది అని ఇట్లాగే చెప్పుతున్నాయి.

11. కన్నకొడుకు చిన్న వయస్సులో ఉన్నా, యుక్త వయస్సు కలవాడైనా: వృద్ధుడైనా తల్లికి వాడి మీద ప్రేమ, అతడిని రక్షించే బాధ్యత ఒకేరీతిగా ఉంటాయి. 'తల్లి' అనే వస్తువే ఈ లోకానికంతటికీ మూలకారణం.

12. నీచ ప్రాణులకైనా, ఉత్తమ ప్రాణులకైనా ఏ రీతిగా ఆలోచించి చూచినా తల్లి ఒకే రీతిగా అవసరమై ఉన్నది. తల్లివంటి సత్పదార్థం ఉన్నచోట సుఖంగా ఉండగలంగాని, అది లేనిచోట ఉపశాంతితో జీవించటం సాధ్యమా?

13. ఎవడికి తల్లితో ఎప్పుడు వియోగం కలుగుతుందో, వాడు అప్పుడే అన్ని విధాలా ఆశక్తుడవుతాడు. అప్పుడే దుఃఖితుడవుతాడు. అతడికి లోకమంతా శూన్యమై తోస్తుంది. అప్పుడు వాడు చలించిపోతాడు.

14. వాడు ధనికుడు కావచ్చును, లేక పేదవాడు కావచ్చును. బలవంతుడు కావచ్చును, లేదా బలహీనుడు కావచ్చును. మూర్ఖుడు కావచ్చును. లేదా బుద్ధిమంతుడు కావచ్చును. వాడూ వీడూ అనవలసిన పనిలేదు. ఎవడికైనా తల్లి జీవించి ఉండటమే సుఖహేతువై ఉంటుంది.

15. 'ఇట్లాంటి పూజ్యురాలైన తల్లిని వధించటం అన్ని రీతులా మహాపాపమనే సముద్రంలో ముంచివేస్తుంది. ఈ సంగతి పసులకాపరికి కూడా తెలిసిందే. తల్లిని చంపటానికి సాహస మెట్లా కల్గుతుంది? చేతు లెట్లా ఆడుతాయి?'

16. చిరకారి ఈ రీతిగా అనేక విధాల ఆలోచిస్తూ ఉండిపోయాడు. సహజంగా అతడు బహుకాలం చింతించి పనిచేసేవాడు కావటం వలన తొందరపడలేదు. ఇట్లా చాలా సమయం జరిగిపోయింది. అప్పటికి అతడి తండ్రి మేధాతిథి

17. ఇంచుక పనికి కోపించి క్రూరుడనై భార్యను చంపమని పుత్రుడి నాజ్ఞాపించి వచ్చాను. కుమారుడు ఆ పనిచేసి ఉంటాడేమో! అని కన్నీరు కారుస్తూ వడివడిగా తిరిగి వచ్చాడు.

18. అట్లా అతడు వచ్చేటప్పుడు

19. 'నా పుత్రుడు చిరకారి ఏ రీతిగానైనా చాలాకాలం ఆలోచించి పనిచేసే తన సహజ స్వభావాన్నే ప్రదర్శిస్తాడు. కాని త్వరపడి పనిచేసి నన్ను దుఃఖింపజేస్తాడా? వాడు చాలా ఉపాయం కలవాడు. అందువలన ఇట్లాంటి క్రూరమైన పనికి తొందరపడతాడా? (తొందరపడడని భావం)

20. ఇట్లా భావించి కుమారుడితో (మళ్ళీ ఇట్లా అనుకొన్నాడు).

21. కరుణాపరుడవైన ఓ కుమారా! నీవు చాలాకాలం నీ తల్లి గర్భంలో ఉన్నావు. నిన్ను ఎంతోకాలం నీ తల్లి పోషించింది. నేను నిన్ను అవినీతి పరమైన కార్యం చేయడానికి పురికొల్పాను. ఐనా చాలాకాలం నీ తల్లి నీకై చేసిన సేవలను తలంచుకొన్నావంటే 'చిరకారి' అనే నీ పేరు సార్థకమవుతుంది. (నీవు తొందరపడి నీ తల్లి వధకు పూనుకొనవు అని భావం)

22. బాబూ! నాకూ, నే నింతకాలం చేసిన తపస్సుకూ నింద కలుగకుండానూ, నా కుమారుడవైన నీకు 'తల్లిని చంపినందుకు కలిగే పాపభీతి అంటకుండానూ, సమస్త ప్రాణులూ నీ 'చిరకారిత్వ' మనే లక్షణాన్ని



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

స్తుతింపగానూ, నీతల్లిపట్ల ప్రీతి నెఱపితివా? (నీ చిరకారిత్వ మనే ధర్మాన్ని ప్రీతితో నెరవేర్చావా నాయనా!' అని కూడా అన్వయించుకొనవచ్చును).

23. ఈ రీతిగా అనుకొంటూ వచ్చి మేధాతిథి తన ఇల్లు ప్రవేశించాడు. అతడిని చూచి చిరకారి తన చేతనున్న ఖడ్గాన్ని వదలిపెట్టాడు. ఆపై తండ్రి పాదాలు శిరస్సుసోకేటట్లు నమస్కరించాడు. మునిపత్ని కూడా ఆయనకు ప్రణమిల్లింది. ఆమునీంద్రుడు ఆ యిద్దరినీ ఎత్తి తన దుఃఖబాష్పాలు ఆనందబాష్పాలు కాగా కుమారుడిని గట్టిగా కౌగలించుకొన్నాడు. అతడి శిరసు మూర్కొన్నాడు. ఆశీర్వచనాలతోనూ, పొగడ్తలతోనూ అతడిని మెచ్చుకొన్నాడు. తరువాత మునీశ్వరుడూ, అతడి భార్యా, కుమారుడూ సుఖాసీనులై ఉన్నారు. అప్పుడు మేధాతిథి ఇట్లా అన్నాడు:

24. ఒక కార్యం చేయవలసి వచ్చినపుడు చాలాకాలం ఆలోచించి ధీరత్వంతో మంచి చెడ్డలు నిర్ణయించుకొని ఆ పని నెరవేర్చాలి. ఆయాపనులను నిర్వహించేటపుడు ఆలోచించి చేసేవాడిని ఆర్యుడనీ, తొందరపడేవాడిని అనార్యుడనీ పెద్దలైనవారు స్థిరంగా నిర్ణయిస్తారు.

25. తొందరపడక చాలాసేపు విచారించి 'ఇతడు మిత్రుడు, ఇతడు శత్రువు, ఇతడు యోగ్యుడు, ఇతడు అయోగ్యుడు' అని పరిశీలించి ఆచరించే సచ్చరితుడు – సమస్తమైన శుభాలనూ పొందుతాడు'.

26. అని మేధాతిథి వచించాడు. ఈ రీతిగా 'చిరకారి' నామకుడయిన ఆ ముని కుమారుడి చిరకారిత్వం సఫలమయింది. అతడు తన చిరకారిత్వం వలన శ్లాఘాపాత్రుడయ్యాడు.

## అభ్యాస వేదిక

### అర్థాలు

| | | | |
|---|---|---|---|
| కురుభూపతివర్యా | = కౌరవరాజశ్రేష్ఠా (ధర్మరాజా) | పత్ని | = భార్య |
| సత్కర్మ | = మంచి పని | కల్మషము | = పాపం |
| భీజము | = విత్తనం | పొత్తులవాడను | = ఉమ్మడివాడను |
| అంబ | = తల్లి | అర్మిలియున్ | = ప్రేమయును |
| జగంబు | = ప్రపంచం | కలిమి | = సంపద |
| క్షుద్రజంతువులు | = నీచ (క్రూర) జంతువులు | అసమర్థుడు | = శక్తిలేనివాడు, సమర్థత లేనివాడు |
| మాతృవియోగం | = తల్లియెడబాటు | ఎల్లభంగిన్ | = అన్ని విధాల |
| క్రూరత్వం | = కఠినమైన స్వభావం | వెరవరి | = ఉపాయశాలి |
| సత్కృప | = మంచి దయ | దురితభయం | = పాపభీతి |

www.Padasalai.Net



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

## సంధులు

1. అక్కొడుకు
2. నరకమందు
3. బాలుడైన
4. నివాసమైన
5. మేలెరుగు
6. ధరణీశుడు
7. దోషాలోచన
8. సార్థకము
9. సుఖాశీనులు
10. అత్యంత

## సమాసాలు

1. మాతృరక్షణ
2. ఉత్తమప్రాణులు
3. కరచరణములు
4. మునిసుతుడు
5. ధరణీశుడు
6. సత్కర్మ
7. అస్వాతంత్ర్యం

## ప్రశ్నలు

1. చిరకారి అనగానేమి?
2. మేధాతిథి, పుత్రుడిని ఏమని ఆజ్ఞాపించెను?
3. తండ్రి మాటను ఎందుకు జవదాటరాదో తెలపండి.
4. చిరకారి తల్లిని గూర్చి ఏమనుకొనెను?
5. చిరకారి తండ్రి మేధాతిథి ఎందుకు బాధపడెను?
6. చిరకారి ఏమి చేసెను? తండ్రి ఎందుకు సంతోషపడెను?
7. "ధర్మాధర్మ విచక్షణతో ఆలోచించి కార్యాన్ని నిర్వహించాలి" వివరించండి.

## ఉపాధ్యాయులకు సూచన

1. తొందరపాటుతో చేయు పనుల వలన కలుగు నష్టాలను, ఆలోచనతో చేయు పనుల వలన కలుగు లాభాలను విద్యార్థులకు మరికొన్ని ఉదాహరణలతో తెలియజేయండి.

## విద్యార్థులకు సూచన

1. ఏ పనినైనా తొందరపడి కాక, ఆలోచించి చేయాలి.

www.Padasalai.Net



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

3 గద్యభాగం

# 3.2. మిత్రలాభం

– పరవస్తు చిన్నయసూరి


**రచయిత పరిచయం**



పరవస్తు చిన్నయసూరి క్రీ.శ. 1806 వ సంవత్సరంలో మద్రాసుకు దగ్గరలో గల శ్రీపెరంబుదూరులో జన్మించారు. తండ్రి వేంకటరంగ రామానుజాచార్యులు, తల్లి శ్రీనివాసాంబ. తల్లిదండ్రులు ఇతనికి చిన్నయ్య అని పేరు పెట్టారు. లేకలేక కలిగిన సంతానం కనుక అల్లారుముద్దుగా పెంచిరి. విద్యాగంధంలేని తన కుమారుడిని తన కుమారుడిగా చెప్పడానికి తండ్రి సిగ్గుపడ్డాడు. అది గమనించిన అతని స్నేహితుడు చిన్నయ్యను మందలించాడు. ఏకసంథాగ్రాహి అయిన చిన్నయ్య విద్య వైపు మనస్సు పెట్టి అనతి కాలంలోనే పండితుడయ్యాడు.

పరవస్తు చిన్నయసూరి తెలుగు సాహిత్యానికి చేసిన అపారమైన సేవ ఆయనకు సాహితీలోకంలో స్థిరమైన ప్రతిష్ఠతను సంపాదించి పెట్టింది. తెలుగులో చక్కని వచన రచనకు సూరి ఒరవడి దిద్దారు. బాలవ్యాకరణం, సూత్రాంధ్రవ్యాకరణం, అక్షరగుచ్ఛము, విభక్తి బోధిని, శబ్దలక్షణ సంగ్రహము, ఆంధ్రశబ్దానుశాసనము, నీతి సంగ్రహము మొదలైనవి ఈతని రచనలు.

సంస్కృతంలో మహాపండితులైన విష్ణుశర్మ రచించిన "సుహృల్లాభము, సుహృద్భేదం, కాకోలూకీయము, లబ్ధప్రణాశము, అసంప్రేక్షితకారకము" అనే ఐదు తంత్రములు పంచతంత్రమనే గ్రంథంగా పేరుగాంచింది. ఈ పంచతంత్రమాధారంగా నారాయణ పండితుడు 'హితోపదేశము' అనే గ్రంథం రచించారు. ఈ హితోపదేశ గ్రంథాన్ని ఆధారంగా చేసుకొని చిన్నయసూరి 'నీతి చంద్రిక' అనే గ్రంథాన్ని రచించారు.





పాటలీపుత్ర రాజకుమారులకు, పండితుడయిన విష్ణుశర్మ నీతి కథల మూలంగా నీతిని, లోకజ్ఞానాన్ని బోధించెను. చెడుస్నేహం వలన కలిగే నష్టాలు, మంచి స్నేహం వలన కలిగే లాభాలను బోధించారు.

ప్రస్తుత పాఠ్యభాగమైన 'మిత్రలాభము' చిన్నయసూరి రచించిన నీతిచంద్రికలోని 'మిత్రలాభం' నుండి గ్రహించబడినది.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com



మగధ దేశమందు మందారవతియను వనము గలదు. అందు బహుదినముల నుండి మృగకాకములు రెండు మిక్కిలి సఖ్యముతో వాసము చేయుచుండెను. ఆ మృగము లెస్సగా బలిసి వనములో విచ్చలవిడి సంచరించుచుండఁగా నొక నక్క చూచి యిట్లు చింతించె, "ఆహా! ఈ జింక యెంత పోతరించియున్నది. ఏలాగున దీని మాంసము నాకు లభించును? మంచిది. దీనికి నమ్మకము పుట్టించెద"నని యాలోచించి తిన్నఁగా సమీపము చేరి యిట్లనియె : "మిత్రుడా, కుశలమా?" అనగానే విని "యెవ్వడవు నీవ"ని మృగమడిగెను. "నేను నక్కను. నా పేరు సుబుద్ధి. నా బంధువులందఱు నన్నొంటిజేసి పోయిరి. ఈ యడవిలో మృతకల్పుడనయి యున్నవాడను. మఱి యెవ్వరితోగాదు దైవముతో జెప్పుచున్నాను వినుము. నిన్ను జూడగానే నా బంధువులందఱు వచ్చినట్లు తోచినది. సజ్జన దర్శనము సమస్త దోషములు పోగొట్టును; సర్వశుభము లిచ్చునని పెద్దలు చెప్పుదురు. దానికిదే తార్కాణము. నేను నీతోడ సావాసము చేయవలెనని మిక్కిలి కోరుచున్నాడను, నా కోరిక నెఱవేర్పుము." అనిన విని మంచి దాలాగుననే కానిమ్మని మృగము నక్కను వెంటబెట్టుకొని పోయి సాయంకాలము తన వాసస్థానము చేరెను. అక్కడ మందారవృక్షము మీది కాకి తన మిత్రమయిన మృగమును జూచి 'యెవ్వడీతడ'ని యడిగెను. "ఈతడు సుబుద్ధియను జంబుకోత్తముడు. నా చెలిమి గోరి వచ్చినవా'డని జింక చెప్పెను. ఆ మాటలు వాయసము విని యిట్లనియె : 'క్రొత్తగా వచ్చిన వానిని నమ్మవచ్చునా? ఇప్పుడు నీవు చేసినపని మంచిది కాదు. కులశీలములు దెలియక యెవ్వరికిగాని తావిచ్చుట దగదు" అనగా విని నక్క కాకిని మిక్కిలి కోపించి చూచి యిట్లనియె : "ప్రథమదర్శన దినమందు మృగమునకు నీవు సహితము క్రొత్తవాడవే. అది యెట్లు నీతో మృగమునకు స్నేహము రాగారాగా వర్ధిల్లుచున్నది? నీకు మాఱులేదు గనుక నీతులని నోరికి వచ్చినవి వదరుచున్నావు. విద్వాంసుడు లేనిచోట స్వల్ప బుద్ధియు సమ్మానింపబడుచున్నాడు. మ్రాను లేని దేశమం దాముదపుఁ జెట్టు మహావృక్షము కాదా? వీడు తనవాడని, వీడు పరుడని యెన్నిక లఘుబుద్ధులకు, మహాత్ములకు లోకమే కుటుంబము. ఈ మృగము నాకు బంధు వయునట్లు నీవు కావా? ప్రపంచ మున్నంతకాలము బ్రదుకఁబోము. ఎప్పుడో కాలుఁడు మ్రింగఁగాచియున్నాఁడు. ఉన్నకాల మందఱికి మంచివాఁడనిపించుకొని పోవలెఁగాని యిట్టి విషమబుద్ధి చేత ఫలమేమి?" అనఁగా విని మృగమిట్లనియె : "ఈ వాదులాట యేల? మన మందఱ మొకచోట మంచి మాటలతో సుఖముగాఁ గాలక్షేపము చేయుదుము. వీనికి వీఁడు మిత్రము, వీనికి వీఁడు శత్రువని నియమము గలదా? వ్యవహారముచేతనే మిత్రులుగాని, శత్రువులుగాని కలుగుచున్నారు." నా విని కాకి యాలాగే కానిమ్మని పలికెను. అనంతరము మృగ, కాక, జంబుకములు కడు నేస్తము గలిగి తద్వనమందు వాసము చేయుచుండెను.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

ఇట్లు కొంతకాలము జరిగిన వెనుక నొక్కనాఁడు నక్క జింకతో నిట్లనియె : ఈ వనమం దొక చోట నిండు పయిరు గల పొలము నేఁడు చూచితిని. నీవు నా వెంబడి రా. నీకు నే నా పొలమును జూపుచున్నాను" అని చెప్పి మృగమును వెంటబెట్టుకొని పోయి క్షేత్రముఁ జూపెను. తరువాతఁ బ్రతిదిన మక్కడికి మృగము పోయి పయిరు మేయసాగెను. ఒకనాఁడది క్షేత్రస్వామి చూచి 'యీ మృగము పయిరు మేయ మరిగినది. దీనిని జీవముతో విడువరాద'ని యాలోచించి పొలములో గూఢముగా వల పన్ని యింటికి బోయెను. ఎప్పటి వాడుక చొప్పున మఱునాఁడు మృగము వచ్చి పొలములో మేయ దిగివలలో దగులుకొని యిట్లు చింతించె, "అయ్యో, వలలోఁ దగులుకొంటిని గదా! ఏమి చేయుదును! ఈ కాలపాశము వలన నన్ను విడిపించు దిక్కెవ్వరున్నారు? ఇప్పుడు నా ప్రియమిత్రుఁడు జంబుకోత్తముఁడు వచ్చెనా యీ విపత్తు మానుపఁగలడు." అని చింతించుచుండఁగా నక్క వచ్చి చూచి లోపల సంతోషపడి "యిన్నాళ్ళకు నా యత్నము ఫలమునకు వచ్చినది. పొలముకాఁపు దీనిని నేడు చంపక మానఁడు, దీని యొక్క రక్తమాంసములతోఁ గావలసినన్ని యెముకలు దొరకఁగలవు. నాకు



నేఁడుగా పండుగ." అని యెంచుకొనుచు దాపునకుఁ బోయెను. మృగము నక్కను జూచి యింక భయము లేదని యెంచుకొని యిట్లనియె : "చెలికాఁడా! శీఘ్రముగా వచ్చి వలఁగొఱికి నన్నుఁ గాపాడుము." అనగాఁనే నక్క కదియఁబోయి వల చూచి "చెలికాఁడా! ఈ వల నులినరములతోఁ జేయబడినది. నేఁడు భట్టారకవారము. నరములు పండ్లతో నేనెట్లు తాకుదును! మిత్రుఁడా! మనములో వేఱుగాఁ దలఁపఁబోకు. మఱి యేపని గాని చెప్పితివా యిప్పుడు తలతోఁ జేయుచున్నా"నని పలికెను. అంతట సాయంకాలము కావచ్చెను. కాకి తన మిత్రము హరిణము తావు చేరమికి మిక్కిలి చింతించి యక్కడక్కడ వెదుకుచు వచ్చి యీ పొలము కడకు వచ్చి చూచి 'చెలికాఁడా! ఇదియే? మని యడిగెను. 'మిత్రుని మాట విననిదానికి ఫలమిది. చేటుఁగాలము దాపించినవాఁడు హితులమాట యేల విను?"నని మృగము పలికెను. అది విని కాక "మా నక్క యెక్కడ?" నని యడిగెను. "నా మాంసము తినవలెనని యిక్కడనే యెక్కడనో కాచుకొనియున్న" దని మృగ ము చెప్పెను. నావిని కాకి యిట్లనియె : "నేను మునుపే చెప్పితిని. నా మాట వినకపోయితివి. పరులకు నేను గీడు చేయబోఁను, వారు నాకొక కీడు చేయఁబోరని నమ్మరాదు. మంచివారికి సహితము దుష్టుల వలన భయము గలదు. పోఁగాలము దాపించినవారు దీపనిర్వాణగంధము, నరుంధతిని మిత్రవాక్యమును మూర్కొనరు, కనరు, వినరని పెద్దలు



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

చెప్పుదురు. ప్రత్యక్షమం దిచ్చకములాడి పరోక్షమందుఁ గార్యహాని చేయు సంగాతకాఁడు పయోముఖవిషకుంభము వంటి వాడు. అట్టివాని సాంగత్య మవశ్యము మానుకోవలెను." అనగా విని హరిణము నిట్టూర్పు విడిచి యిట్లనియె "సజ్జన సాంగత్యము వలన సర్వశ్రేయములవలె, దుర్జన సాంగత్యమున సర్వానర్థములు ప్రాప్తించును. దానికి సంశయము లేదు. ఆ జిత్తులమారి మృగము యొక్క తేనెమాటలకు మోసపోయితిని. నాలిక తీపు, లోన విషమని యెఱుగుదునా?" అని చెప్పుచుండఁగా దూరమందు వచ్చుచున్న పొలముకాఁపును జూచి కాకి యిట్లనియె : "చెలికాఁడా! యిప్పుడు తగిన వెరవు విచారింపక మసలరాదు. అదిగోఁ బొలముకాఁపు బడియ చేతఁబట్టుకొని యమునివలె వచ్చుచున్నాడు. నాకొక యుపాయము తోఁచుచున్నది విను. ఊపిరి బిగియఁబట్టి కడుపు బూరటించి నాలుగు కాళ్ళు చాఁచుకొని బిఱ్ఱబిగిసి" కొని చచ్చినట్లు పడియుండుము. నేను నీపై నెక్కి ముక్కుతో నీ కన్నులు పొడుచుచున్నట్లు కూర్చుండి యుండెద. నేను సమయము చూచి కూసెదను. కూయఁగానే పాఱిపొ"మ్మని చెప్పెను. పిదప మృగము కాకి చెప్పినట్లు పడియుండెను. తదనంతరము పొలముకాఁపు దాపునకువచ్చి చూచి మృగము చచ్చినదని యెంచుకొని వల వదలింపఁగానే కాకి కూసెను. అది విని మృగము శీఘ్రముగా లేచి పరుగెత్తెను. "ఆహా! యిది యెంత మాయలమారి మృగము! నన్ను మోసపుచ్చినది గదా?"యని యెంచుకొని పొలముకాఁపు తన చేతి బడియనువిసరివ్రేసెను. దైవికముగా దాని తాఁకు వడి నక్క చచ్చెను. చూడు నక్క యేమి తలంచుకొని యుండెను? తుదకేమాయెను? పరులకు హాని చేయఁగోరువారు తామే చెడిపోదురు."

## అభ్యాస వేదిక

### అర్థాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| మృగం | = | జింక | కాకం | = | కాకి |
| పోతరించు | = | బలిసియుండు | మృతకల్పుడు | = | చచ్చినవానితో సమానుడు |
| తార్కాణం | = | నిదర్శనం | వాసస్థానం | = | నివసించు చోటు |
| జంబుకం | = | నక్క | వాయసం | = | కాకి |
| కాలుడు | = | యముడు | విషమబుద్ధి | = | చెడు బుద్ధి |
| క్షేత్రస్వామి | = | పొలంకాపు | గూఢము | = | రహస్యం |
| కాలపాశము | = | యముని త్రాడు | నులినరములు | = | సన్నని నరములు |
| భట్టారకవారం | = | ఆదివారం | హరిణం | = | జింక |
| దీపనిర్వాణ గంధం | = | దీపమారిపోయినప్పటి వాసన | సంగాతకుడు | = | స్నేహితుడు |
| వెరవు | = | ఉపాయం | మసలరాదు | = | ఆలస్యం చేయరాదు |
| బూరటించి | = | ఉబ్బించి | | | |



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

## సంధులు

1. ఇట్లనియె
2. జంబుకోత్తముడు
3. దిక్కెవ్వరు
4. నేనెట్లు
5. నిట్టూర్పు

## సమాసాలు

1. మిత్రలాభము
2. బహుదినములు
3. నాచెలిమి
4. కులశీలములు
5. లఘుబుద్ధులు
6. మిత్రవాక్యము

## ప్రశ్నలు

1. జింకను చూచి నక్క తనలో – ఏమనుకొనెను?
2. జింకతో నక్క ఏమని పలికెను?
3. జింక – నక్కల స్నేహాన్ని కాకి ఎట్లు వారించెను?
4. జింక వలలో ఎలా చిక్కుకున్నది?
5. వలలో చిక్కుకొన్న జింకను – కాకి ఏ విధంగా తప్పించెను?
6. "పరులకు హాని చేయగోరువారు తామే చెడిపోదురు" అను నీతిని తెలుపు కథను రాయండి.

## ఉపాధ్యాయులకు సూచన

1. మిత్రలాభంలోని మిగిలిన కథలను విద్యార్థులకు చెప్పండి.

## విద్యార్థులకు సూచన

1. మరికొన్ని నీతి కథలను సేకరించి చదవండి.

www.Padasalai.Net



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

3 ఉపవాచకం

# 3.3. మానవ సేవ

– ధనికొండ హనుమంతరావు



రచయిత పరిచయం

## ధనికొండ హనుమంతరావు

**(4-3-1919 – 21-12-1989)**

ధనికొండ హనుమంతరావు విద్యాభ్యాసం మచిలీపట్నం, ఏలూరు, గుంటూరులలో సాగింది. బి.ఏ. దాకా చదివారు. ఆయన మొదటి కథ 1938లో 'చిత్రగుప్త'లో అచ్చయింది. దాదాపు 150 కథలు; లోక చరిత్ర, ఇలవేల్పు, గుడ్డివాడు మొదలైన 9 నవలికలు; మగువ మనసు, జగదేక సుందరి క్లియోపాత్రా; దూతికా విజయం – నవలలు: మధురకల్యాణం, పవిత్రులు – 2 నాటకాలు: ఎర్రబుట్టలు మొదలైన 12 నాటికలు; 'అంతిమ పోరాటం' పేరిట 'ది లాస్ట్ ఆఫ్ ది మొహీకన్స్' అమెరికన్ నవలానువాదం – వీరి రచనా సేద్యం. వీరు కథారచయిత, నవలాకారుడు, అనువాదకుడు, సంపాదకుడు, ప్రచురణకర్తగా, ముద్రాపకుడుగా రాణించారనడం అతిశయోక్తి కాదు. అందుకేనేమో శ్రీకాళీపట్నం రామారావు గారు వీరిని 'బహుముఖ ప్రజ్ఞాశాలి'గా అభివర్ణించారు.

వీరి రచనా శైలి సులభతరమైనది. తేలిగ్గా అవగతమయ్యే భావవ్యక్తీకరణను ఆయన పుణికి పుచ్చుకున్నారు. వీరి రచనల్లో విషయం డొంక తిరుగుళ్ళు లేక సూటిగా ఉండటం గమనార్హం.

### ముందుమాట

నిస్వార్థంతో ప్రతిఫలాపేక్షలేకుండా ఇతరులకు సేవచేయడం ద్వారా నిజమైన ఆత్మసంతృప్తి కలుగుతుంది. 'మానవ సేవయే మాధవ సేవ' అని మాటల్లో చెప్పడం కన్నా ఆచరించడం ఎంత ముఖ్యమో ఈ పాఠం ద్వారా తెలుసుకుందాం.

www.Padasalai.Net



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

తీయని కలలు కన్న నిద్ర నుంచి మెలకువ వచ్చింది డాక్టర్ గోపాలానికి. ఐతే మంచం మీది నుంచి లేవబుద్ధి కాలేదు. గడియారం నాలుగు గంటలు కొట్టింది. ఇంకా గంటన్నర టైమున్నది. కనుక మరో అరగంటసేపన్నా తీయని ఆలోచనల్ని సాగించుకోవచ్చునుకున్నాడు డాక్టర్.

తన జీవితంలోని ముఖ్య ఘట్టాలన్నీ శరవేగంతో ఆయన బుర్రలో మెరుపులవలె మెరిశాయి. బాల్యంలో తాను అనుభవించిన బీదరికమూ, తల్లి ఎన్నో కష్టాలు పడి చదువు చెప్పించటమూ, తాను తల్లి కష్టాన్ని వృథా కానీకుండా ఉత్తమ తరగతుల్లో పాసు కావటమూ, స్కాలర్‌షిప్స్, ఇతర బహుమానాలెన్నో పొందటమూ, కాలేజీ చదువులు కూడా పూర్తి చేసి డాక్టరు అయ్యేందుకు ఉత్సహపడటమూ, ఇంతలో తల్లి కూడా మరణించగా, ఏకాకిగా మద్రాసు వచ్చి, వారాలు చేసుకుంటూ మెడిసిన్ చదవటమూ తన ప్రతిభా విశేషాల కారణంగా నలుగురి మన్ననల్నీ పొందటమూ, ముఖ్యంగా విశ్వేశ్వరరావుగార్ని – అంతకన్న అనసూయాదేవి హృదయాన్ని దోచెయ్యగలగటమూ, ఏకైక పుత్రికను కాదనలేక, విశ్వేశ్వరరావుగారు అనసూయాదేవి నిచ్చి తనకు పెళ్ళి చేయటమూ, ఆ దెబ్బతో తన పని తంతే గారెల బుట్టలో పడ్డట్టు కావటమూ, తన జీవిత చక్రమే సానుకూలంగా తిరగ నారంభించటంతో, ఐశ్వర్యవంతుడైన మామగారి సహాయ, సంపన్నతతో కెనడాకు వెళ్ళి హృద్రోగ నిపుణుడు కావటమూ, ఆ తరువాత స్వంత ప్రాక్టీస్ పెట్టటం వల్ల కొద్దిమందికే తాను సేవచేయగలుగుతాననే ఉద్దేశ్యం అడ్డురాగా, అత్యధిక సంఖ్యాకులకు తాను సేవచేయాలనే కుతుహలం వెన్నాడగా జనరల్ హాస్పిటల్‌లో హృద్రోగ నిపుణుడుగా జేరటమూ జరిగింది.

ఎంతమంది బీద ప్రజలను తాను మృత్యు గహ్వరంలోంచి తప్పించాడో తలుచుకుంటేనే తన జన్మ పావనమైనట్లు, మైమరిపించే విధంగా శరీరం పులకెత్తుతుంది. డబ్బు ప్రస్తావన లేకుండా మానవ సేవ పరమ లక్ష్యంగా వృత్తి ధర్మాన్ని స్వీకరించాడు. ఐతే తాను కూడా ధన సంపాదన చేసితీరాలని నలుగురూ అనటమూ, తాను కూడా నమ్మటమూ జరగటంతో, ఉదయం రెండు గంటల సేపు ఇంటి దగ్గర కన్సల్‌టేషన్ ఏర్పాటుచేశాడు.

మొదట్లో ఐదు రూపాయిలతో ఆరంభమై ఇప్పుడది యాభై రూపాయిలైంది. లక్షలు గడించిన తనకు ఇప్పుడా ధనాపేక్ష కూడా లేదు. ఐనప్పటికీ రోగుల సంఖ్య ఐదు రూపాయిలనాడు ఎలా ఉన్నదో, యాభై రూపాయిల నాడూ అలాగే ఉన్నది. ఒక్కోనాడు విసుగుపుట్టి అనేకమంది రోగుల్ని మర్నాడు రమ్మని చెప్పటం, ఆ మర్నాడూ తాను చూడలేనన్ని కేసులు కాచుకొని కూర్చోవటం జరుగుతూనే ఉన్నది.

స్పెషలిస్టుగా తన పేరు ప్రఖ్యాతులు దేశపు నలుమూలలా అలముకున్నవి. దూర తీరాలనుంచి లక్షాధికారులు వచ్చి, చికిత్స పొంది పెద్ద పెద్ద మొత్తాలు ముట్టజెప్పిపోతూనే ఉన్నారు. ఈవిధంగా తాను కలలో కూడా ఊహించలేనంత డబ్బు సంపాయించాడు.

ఇక దాంపత్య జీవితం – మూడు కాయలు ఆరు పూవులుగా ఉన్నది. అసలు ఇల్లాలి రాకతోనే అదృష్ట దేవత కూడా తనను వరించటం జరిగింది. అందుకనే అనసూయాదేవి (అసలు పేరు అనసూయే ఐనా 'దేవి' తాను జేర్చాడు) అంటే తనకు పంచప్రాణాలూను.

ఆ తలపుల ప్రవాహానికి ఆనకట్ట వలె టెలిఫోన్ గణగణ మన్నది. టెలిఫోన్ వైపైనా చూడకుండానే గోపాలం ఎంతో చికాకుపడ్డాడు. అదేమీ గమనించకుండా టెలిఫోన్ మోగుతూనే ఉన్నది. ఐనప్పటికీ గోపాలం లేచి వెళ్ళి టెలిఫోన్ ఎత్తలేదు.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

కొట్టుకు కొట్టుకు అదే ఆగిపోతుందనుకున్నాడు గోపాలం. కాని అది ఘోష పెడుతూనే ఉన్నది.

అనసూయాదేవి వచ్చి టెలిఫోన్ ఎత్తింది. కాస్త విని "లైన్‌లో ఉండండి .... " అన్నది.

అప్పటికి గోపాలం చిరాకుగా కళ్లు తెరిచాడు.

"ఏరోడ్రోమ్ నుంచి ...." అని అనసూయాదేవి టెలిఫోనును తన భర్త చేతికి ఇచ్చింది.

"హలో!" అన్నాడు డాక్టర్ గోపాలం చిరాకు ధ్వనించే కంఠస్వరంతో.

"డాక్టర్‌గారేనా మాట్లాడేది?"

"ఔను.... డాక్టర్ గోపాలం హార్టు స్పెషలిస్ట్" ఆ చిరాకును రెట్టించాడు.

"నేను ఏరోడ్రోమ్ నుంచి మాట్లాడుతున్నాను సార్! ఛీఫ్ స్ట్యూవర్డ్‌ను. బొంబాయి నుంచి వస్తున్న విమానంలో ఒక పాసింజర్‌కు హార్ట్ ఎటాక్ వచ్చిందనీ, ఏరోడ్రోమ్ దగ్గర హార్టు స్పెషలిస్టును సిద్ధంగా ఉంచమనీ వైర్‌లెస్ మెసేజ్ వచ్చింది. విమానం మరో గంటా, గంటం పావుకు వస్తుంది. కనుక మీరు దయచేసి ఇక్కడికి రావాలని కోరుతున్నాను."

డాక్టర్ గోపాలానికి చాలా చిరాకు వేసింది. ఈ రోగాలకు ఆదివారాలేమిటి? సోమవారాలేమిటి – రాత్రులేమిటి పగళ్ళేమిటి? తనను కాస్త విశ్రాంతి తీసుకోనీవు గదా! ఇన్ని వేలమంది గుండె జబ్బులకు చికిత్స చేసే తన గుండె ఎలా తయారవుతుందోనన్న సానుభూతన్నా ఉన్నదా వీళ్ళకు? ఎవడో విమాన ప్రయాణీకునికి హార్టు ఎటాక్ వస్తే పిలుపు తనకేనా? టెలిఫోన్ డైరెక్టరీ చూసి పిలిచి ఉంటారు. మొదట్లో రోగుల మీద ఉండే జాలి, దయా, ఇప్పుడు యీ వయస్సులో లేవు. అంతా రొటీన్ – దైనందిన కార్యక్రమంగా సాగిపోతున్నది. వృత్తి మీద శ్రద్ధ కూడా పూర్వమంత లేదు.

"నాకు వేరే పని ఉన్నది. ఇంకెవర్నన్నా పిలవండి" అని కాస్త మృదువుగానే చెప్పాడు డాక్టర్ గోపాలం.

"మీ కన్నా ప్రముఖులు లేరు. అవతల ఒక మానవ ప్రాణం డాక్టర్!"

డాక్టర్ గోపాలానికి ఛర్రుమన్నది. డాక్టర్‌గా తన బాధ్యతను గూర్చిన హెచ్చరిక ఏమిటి? తాను ఎన్నివేల మానవ ప్రాణాలను ఇంతకుముందు రక్షించలేదు కనుక! ఒకవేళ యీ మానవ ప్రాణాన్ని రక్షించలేకుంటే మాత్రం వచ్చిపడే ప్రమాదమేమిటి? అపకీర్తి ఏమిటి? నష్టమేమిటి?

"అయ్యా! నేను ఆలిండియా డాక్టర్స్ కాన్ఫరెన్స్‌కు వెళ్ళి తీరాలి. ఆదివారంనాడు కూడా కాస్త ఊపిరి పీల్చుకోవాలి. మీరు చెప్పేది అంత సీరియస్ కేస్ ఐతే, నేను వచ్చి చేసేది ఏమీ ఉండదు. కాకుంటే రేపు ఉదయం దాకా ఎలాగూ రోగి బతికి ఉంటాడు కనుక, రేపు చూసుకుంటాను."

"డాక్టర్! మీరు ...."

"వినండి – నాకు టైమ్ లేదు. మీరు జనరల్ హాస్పిటల్‌కు ఫోను చేసి ఏంబులెన్స్ తెప్పించుకోండి. అక్కడ, వాళ్ళు చూస్తారు ...." అని ఇక యీ సంభాషణను పొడిగించేందుకు ఇష్టంలేక ఫోన్ పెట్టేశాడు డాక్టర్ గోపాలం.

గదిలో ప్రశాంతత ఏర్పడ్డంతో గోపాలం తిరిగి తన తలపుల తాలూకు తెగిన కొనను అందుకొన్నాడు!

జీవితం తనకిప్పుడు వడ్డించిన విస్తరి. స్వయం ప్రతిభా విశేషాలకు తోడుగా 'కలిసి రావటం' కూడా



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

జరిగింది. సంసార సౌఖ్యం పరాకాష్ట నందుకుంది. కలిగింది ఒక్కడే కొడుకైనా రవ్వలాంటివాడు మాధవరావు. 22 ఏళ్ళ వయసులోనే లండన్‌లో యం.డి. చదువుకు వెళ్ళాడు. తన తదనంతరం గొప్ప హార్టు స్పెషలిస్టు అవుతాడనేందుకు ఎలాంటి సందేహమూ లేదు.

ఇవాళ ఐదున్నరకు ఆలిండియా డాక్టర్స్‌కాన్ఫరెన్స్‌లో తాను 'మానవ సేవ'ను గూర్చి అనర్గళంగా మాట్లాడబోతున్నాడు. రాత్రి చాలాసేపు మేలుకొని కూర్చిన ఆణిముత్యాల్లాంటి వాక్యాలు ఆ ఉపన్యాసంలో ఎన్నో దొర్లినవి. వాటి లోని కొన్నిటిని డాక్టర్ జ్ఞాపకం చేసుకున్నాడు.

'నీ వెంత సుఖపడుతున్నావని కాదు; నీ చుట్టూ ఉన్న జనావళిని ఎంత సుఖపెట్టావనేదే ముఖ్యం.'

'ఎంతమందిని మృత్యుగహ్వరం నుంచి రక్షించావో, రక్షించాలని కంకణం కట్టుకున్నావో అదే, నీ జన్మ సాఫల్యత!'

'మానవుని విలువను డాక్టర్ వృత్తిలో కన్నా మిన్నగా చూపేది మరొకటి లేదు. డాక్టర్ ప్రాణదాత అనేదాన్ని ఏమరచి వుండకు. ఎప్పుడు, ఎక్కడ ఏ విధంగా ఆపత్సమయం ఆసన్నమౌతుందో! నడుం కట్టుకొని కార్య రంగంలోకి దూకి, మృత్యువుతో పోరాడి వీరుడివనిపించుకో.'

'మానవ సేవే మాధవ సేవ అనే విషయాన్ని గాఢనిద్రలో కూడా మరిచిపోకు. ఏ తరగతికి చెందినవాడైనప్పటికీ మానవుడు ఒక్కడే! వాడి సేవకు ఎప్పుడూ సందేహించకు. నిండు మనసుతో నీ విద్యాకౌశలాన్ని ప్రదర్శించు. ప్రాణ రక్షణకు మించిన పవిత్ర కార్యం మరొకటి ఈ ప్రపంచంలో లేదు. నీ శ్రమ నంతట్నీ మానవాభ్యుదయానికే అంకితం చెయ్యి ..'

ఇలాంటి మెరికల్లాంటి వాక్యాలను తలుచుకుంటే డాక్టర్ గోపాలానికి ఒళ్ళు జలదరించింది.

గడియారం అరగంట గడిచిపోయిందని హెచ్చరించింది.

"మీటింగేదో ఉన్నదన్నారు!" అని భార్య కూడా చేసిన హెచ్చరికతో ఎంతో ఉత్సాహం రాగా, గోపాలం పక్కమీంచి లేచాడు.

త్వరత్వరగా బాత్‌రూమ్ వైపు దారి తీశాడు.

గోరు వెచ్చని నీరు ఒంటి మీద పోసుకుంటూంటే నిద్ర తాలూకు బడలికంతా మాయమై 'హాయి హాయి' అనిపించింది. విదేశాల్లో తయారైన సబ్బు పరిమళం ఆహ్లాదకరంగా ఉన్నది. జీవితంలో తనంత హాయిగా, సుఖంగా ఉండేవారెవరైనా ఉన్నారా?

తన గదిలో మళ్ళీ టెలిఫోన్ మోగుతోంది. రుచికరమైన భోజనం చేస్తూంటే మధ్యలో పలుగురాయి పంటికింద పడ్డట్టుంది! అధునాతన ప్రపంచంలో టెలిఫోన్‌ను చూసి మానవుడు మురిసిపోతుంటాడు; కాని ఒక్కో సమయంలో ఎంత ప్రశాంతతను అది భంగపరుస్తూంటుందో!

భార్య ఏదో మాట్లాడి ఉంటుందని అనుకున్నాడు గోపాలం. తొందర పడకుండా హాయిగా స్నానం చేసి, డ్రెస్ చేసుకొని గదిలోకి వచ్చాడు.

"ఆ ఏరోడ్రోమ్ నుంచి మళ్ళీ పిలిచారు ...." అంది భార్య.

"నేను వచ్చేందుకు వీల్లేదని చెప్పినా వాళ్ళకి బుద్ధిలేదు" అన్నాడు డాక్టర్ గోపాలం.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

"మీరు వచ్చి మాట్లాడుతారని చెప్పాను" తన బాధ్యతను వొదిలించుకున్నదామె.

చిరాకుగా ఉన్నా, భార్య మీది గౌరవంచేత, అనురాగం వల్ల డాక్టర్ గోపాలం టెలిఫోన్ తిప్పాడు.

"నేను డాక్టర్ గోపాలాన్ని మాట్లాడుతున్నాను. ఇంతకుముందే నేను రాలేనని తమకు విన్నవించుకున్నాను. మాటి మాటికి ఫోన్ చేసి ..."

"డాక్టర్‌గారూ! ఒక మనవి వినండి. తమ ఆదేశానుసారం ఇతర డాక్టర్లకు ఫోన్ చేశాను. ఎవరికి వారు ఆలిండియా మెడికల్ కాన్ఫరెన్స్‌కు వెళ్ళాలనే అన్నారు. అందులోనూ ఇది హార్టు ఎటాక్ కేసు. ఎంత ప్రమాదకరమైనదో, వెనువెంటనే హార్టు స్పెషలిస్టు చూడకుంటే ఏమౌతుందో నేను వేరుగా చెప్పక్కర్లేదు. ఆ వచ్చే రోగి ఎవరో, ఎక్కడివాడో కూడా మాకు తెలియదు. మా బంధువు, స్నేహితుడు కాదు సరికదా చివరికి పరిచయస్థుడు కూడా కాదు. ముక్కూ, మొహమూ తెలియని ఆ మానవుణ్ణి రక్షించేందుకు ప్రయాసపడుతున్నాము. బాధ్యతగా భావించి ...."

మధ్యలోనే డాక్టర్ చిరాకుతో అన్నాడు: "మిస్టర్! ఆ మాత్రం బాధ్యతలు మీకొక్కరికే తెలుసనీ, మాకు తెలియవనీ మీరు పొరబడుతున్నట్లు తెలుస్తోంది. అహోరాత్రులు మేమెంత కష్టపడి మానవ సేవ చేస్తున్నామో బహుశా మీకు తెలియదనుకుంటాను. 'మానవ సేవ' అంటే ఏమిటో, యీ వృత్తిలో ఉన్నవారు ఎంత మానవ సేవ చేస్తున్నారో, ఇత్యాది విషయాలు ఇవాళ కాన్ఫరెన్సులో మాట్లాడుతాము. తీరిక ఉంటే మీరూ రండి; లేదా రేపు పేపర్‌లో చదువుకోండి. నాకు టైం ఐంది .... వెళ్ళాలి ...."

అని టెలిఫోన్ పెట్టేసి డాక్టర్ గోపాలం ఆదరా బాదరా తన కారు దగ్గరికి పరుగెత్తాడు.

కాన్ఫరెన్స్ కళ కళ్ళాడుతూ ఉన్నది. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రత్యేక నైపుణ్యాలున్న డాక్టర్లు, విఖ్యాతులైనవారు ఎందరో వచ్చి ఉన్నారు. చిన్న చిన్న డాక్టర్లు తాము కూడా ఎప్పటికైనా ఆ గొప్పవారి స్థాయిని అందుకుంటామా అనే అనుమానంతోనూ, ఆ ఘనులు మాట్లాడే పసిడి పలుకుల్ని విని జీర్ణించుకోవాలనే కుతూహలంతోనూ వేచి ఉన్నారు.

'మానవ సేవ' అనే విషయం మీద ఒకర్ని మించి మరొకరు మాట్లాడుతున్నారు. డాక్టర్ గోపాలం. కూడా రాత్రి తయారుచేసుకొన్న ఉపన్యాసాన్ని గంభీర ధోరణిలో చదివేశాడు. అనేకసార్లు సభికుల కరతాళ ధ్వనుల కారణంగా ఉపన్యాసాన్ని కొద్ది క్షణాలపాటు ఆపుకోవలసి వచ్చింది. తాను ఆశించిన దానికన్న ఎక్కువ ఎఫెక్టు వచ్చినందుకు డాక్టర్ గోపాలం ఉప్పొంగిపొయ్యాడు. కీర్తితో ఎంతో బరువెక్కిన ఆయన శరీరం కుంగిపొయ్యేందుకు మారుగా ఎంతో తేలికై గాలిలో తేలియాడుతున్నట్లు తోచింది.

ఆ తరువాత మాట్లాడినవారు డాక్టర్ గోపాలం ఉపన్యాసాన్ని శ్లాఘించటంతోనూ, అధునాతన పద్ధతుల్లో ఆయన హృద్రోగులకు చేసే చికిత్సా విధానాన్ని పొగడటంలోనూ నిమగ్నులయ్యారు.

ఉపన్యాసాలు ఇంకా సాగుతూనే ఉన్నవి. ఎవరో వచ్చి గోపాలం చెవి దగ్గరకు వొంగి "మిమ్ము ఎవరో టెలిఫోన్‌లో పిలుస్తున్నారు సార్!" అన్నాడు.

వాడే – ఏరోడ్రోమ్ నుంచి తనను రమ్మని వేధించుకుతింటూన్నవాడే నన్న అనుమానం కలగటంతో డాక్టర్ గోపాలానికి అరికాలి మంట నెత్తికెక్కింది. ఎలాగో తమాయించుకొని "ఇప్పుడు ఇక్కణ్ణుంచి కదిలేందుకు వీల్లేదని చెప్పు" అన్నాడాయన. ఆ వచ్చినవాడు వెళ్ళిపొయ్యాడు.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

సభంతా నిశ్శబ్దంగా ఆ యా ఉపన్యాసాలను వింటూ, మానవ సేవ తాలూకు పరమార్థాన్నీ, సారాన్నీ నరనరానికీ పట్టించుకుంటోంది.

పావుగంట గడిచాక మళ్ళీ ఎవరో వచ్చి గోపాలం చెవి కొరికారు: "మీ ఇంటి దగ్గర్నుంచి పిలుస్తున్నారు సార్!" అని.

ఈ సారి చిరాకుపడకుండానే డాక్టర్ గోపాలం లేచి వెళ్ళాడు. అవతలి నుంచి అనసూయాదేవి మాట్లాడుతోంది: ఆమె కంఠస్వరం వొణికి పోతుంది; గొప్ప షాక్ తగిలిన వ్యక్తి మాట్లాడక తప్పనప్పుడు ఏ విధంగా మాటలు కూడబలుక్కుంటుందో ఎంతో అనుభవమున్న గోపాలం ఊహించకపోలేదు.

"ఏరోడ్రోమ్ నుంచి కబురండీ ... మన మాధవుడు హార్ట్ ఎటాక్‌తో బోంబే ప్లేన్ నుంచి దిగి గంటకుపైగా అయిందట..."

"ఎవరూ? .... మాధవుడా? ....వాడు లండన్ వెళ్ళాడుగా! బాంబే నుంచి రావటమేమిటి?" డాక్టర్ గోపాలానికి అయోమయంగా ఉన్నది.

"మీరు వెళ్ళాక కేబిల్ వొకటి వచ్చింది. నేనప్పుడు అది విప్పలేదు. పారిస్‌లో హార్ట్ ఎటాక్ రావడంతో ఎవరెంత చెప్పినా వినక మాధవుడు తిరుగు ప్రయాణం చేస్తున్నట్లుగా కేబిల్‌లో ఉంది!"

ఇక మాట్లాడి కాలయాపన చేయటం ఎంత మౌఢ్యమో డాక్టర్ గోపాలానికి అర్థమయింది.

"ఇప్పుడే వస్తున్నా..." అని టెలిఫోన్ పెట్టేసి డాక్టర్ గోపాలం ఆఘ మేఘాల మీద ఇంటికి బయలుదేరాడు.

తన భార్య మొహంలో కత్తి వేటుక్కూడా నెత్తురుచుక్క ఉన్నట్లు తోచ లేదు గోపాలానికి. హడావిడిగా ఎమర్జెన్సీ బాగ్ సర్దుకున్నాడు.

"ఏరోడ్రోమ్‌కు ఫోన్ చేశాను..." అన్నది అనసూయాదేవి. "ఎంత మంది డాక్టర్లుకు ఫోన్ చేసినా ఒక్కరూ రాలేదట. సీరియస్ కేసని తాము అభిప్రాయపడుతున్నారట... యీ డాక్టర్ల గుండెలు ఎంత మొండి బండవో!"

భార్య మాటలు డాక్టర్ గోపాలానికి సరిగా అర్థం కావటం లేదు. కాని చివరకు ఆమె అన్న మాటలు హృదయపు లోతుల్లో ఘాటుగా నాటుకున్నవి. ఆమె పొరబడినట్లు తేలిగ్గా తెలుస్తోంది. ఎందుకంటే ఆమె అన్నట్లు డాక్టర్ల గుండెలు మొండిబండలే ఐన పక్షంలో తన హృదయం ఇప్పుడిలా నీరైపోతూ తనను నిలవనీకుండా చేస్తుందా?

భార్యా సమేతంగా డాక్టర్ గోపాలం అరవై మైళ్ళ స్పీడుతో ఏరోడ్రోమ్ వైపు కారు పోనిచ్చాడు.

డాక్టర్ గోపాలం నిద్ర మేల్కొని సూర్యోదయాన్ని చూశాడనటంకన్నా, మేలుకొనే ఉండి తన జీవితంలో మొట్టమొదటిసారి సూర్యోదయాన్ని యీనాడు చూశాడనటం సమంజసం.

తెల్లవారుజామువరకు గుండెలవిసేటట్లుగా దుఃఖించిన అనసూయాదేవి కటిక నేల మీద తలకింద మెత్తని తలగడా అన్నా లేకుండానే సొమ్మసిల్లింది. తన చేతుల్లోంచి అన్ని అవకాశాలూ జారిపోగా జీవమున్న కట్టెవలె నిలబడి తన శూన్యదృక్కుల్ని దేనిమీదా కేంద్రీకరించలేని అశక్తుడయ్యాడు డాక్టర్ గోపాలం.

ఉదయపు వార్తా పత్రిక వచ్చింది. బంగళా చుట్టూ భరించలేని శోకం మూర్తీభవించి, గడ్డకట్టి పోయింది.

యథాలాపంగానే పత్రిక విప్పాడు డాక్టర్.

www.Padasalai.Net



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

XII Std Tamil Chap_03.indd 55 13-05-2019 17:52:34

గత సాయంత్రం 'మానవ సేవ'ను గూర్చి తానిచ్చిన ఉపన్యాసం మకుటాలతో ప్రచురించబడింది. అదంతా చదవవలసిన పని లేదు: దాని మీద ఇంటరెస్టూ లేదు.

ఆ కిందనే ఉన్న వార్త కూడా తనకు కొత్త కాదు. సుప్రసిద్ధ హృద్రోగ నిపుణుడైన డాక్టర్ గోపాలం ఏకైక పుత్రుడు మాధవరావు సకాలంలో సరైన డాక్టర్ లభ్యపడని కారణంగా, హార్ట్ ఎటాక్‌తో ఏరోడ్రోమ్‌లో మరణించినందుకు పత్రికవారు తమ సంతాపాన్ని తెలియజేశారు!

మానవ సేవను గూర్చి తాను నిన్న చెప్పిన ఉపన్యాసంలోని ఆణిముత్యాల్లాంటి వాక్యాలు, తాను మనసా వాచా నమ్మినవి ఎంత నిరర్థకమైనవో డాక్టర్ గోపాలానికి నిన్న ఏరోడ్రోమ్‌లోనే తెలిసింది. ఇప్పుడు వాటిని ఖండిస్తూ తాను మరొక ఉపన్యాసం ఇవ్వవలసిన పనిలేదు. దేశంలో పత్రికలు చదివేవారందరూ కూడా వాటిని ఎంతో మెచ్చుకోవచ్చు. పిల్లలకు కాపీ పుస్తకాలకుగాను కొన్ని వాక్యాలను ఏరుకోనూవచ్చు. కానీ ఆ మాటలన్నీ కూడా తన జీవితంలో అర్థహీనమై నిస్తేజంగా, నిస్సారంగా పనిలేనివాడు నిఘంటువులో నుంచి ఏరి, ఏరి కూర్చిన పదజాలాల వలె నిష్ప్రయోజనం! అందుకనే ఆ వార్తాపత్రికను తునాతునకలుగా చింపి పారేశాడు -- డాక్టర్ గోపాలం.

ఇప్పుడు నిజమైన 'మానవ సేవ' ఏమిటో, దాని రూపురేఖ లెలాంటివో, ఆచరించవలసిన విధానాలేమిటో డాక్టర్ గోపాలానికి నషాళానికి అంటేటట్లుగా వంటబట్టింది. తనలో తను సిగ్గుపడుతూ, కుంగిపోతూ మూలనున్న కుర్చీలో కూలబడి సకాలంలో మానవసేవ చేయలేని తన అసమర్థతను గూర్చి దుఃఖించసాగాడాయన.

## ప్రశ్నలు

1. గోపాలం వైద్య వృత్తిని గురించి రాయండి.
2. గోపాలం – టెలిఫోన్ సంభాషణను వివరించండి.
3. గోపాలం దుఃఖించుటకు గల కారణమేమి?
4. గోపాలం తన వృత్తి ధర్మాన్ని పాటించాడా లేదా మీ మాటల్లో తెలపండి.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com


XII Std Tamil Chap_03.indd 56 13-05-2019 17:52:34

4 పద్యభాగం

# 4.1. అంబరీషోపాఖ్యానం

– బమ్మెర పోతనామాత్యుడు

## కవి పరిచయం



వ్యాసుడు రచించిన సంస్కృత మహాభాగవతాన్ని బమ్మెరపోతన ఆంధ్రీకరించారు. ఇతని కాలం క్రీ.శ. 15వ శతాబ్దం. సహజపాండిత్య బిరుదాంకితులు. లక్కమాంబ, కేసన ఈతని తల్లిదండ్రులు. పోతనకు శ్రీరామచంద్రుడు కలలో కనిపించి "భాగవతాన్ని ఆంధ్రీకరించమని" కోరగా, భాగవతాన్ని ఆంధ్రీకరించి శ్రీరామచంద్రునకు అంకితం ఇచ్చారు. పోతన భాగవతం భక్తిరస ప్రధానం. ఇందులోని భాగాలను "స్కంధాలు" అని అంటారు. పోతన తన కవిత్వంలో వస్తువర్ణన, పాత్రచిత్రణ, రసపోషణ, శబ్ద సౌందర్యం చేకూర్చుటలో నేర్పరి. ఇతని కవిత్వం మృదుమధురంగా ఉండి పండిత పామరులను ఆకట్టుకొంటుంది. కనుకనే పోతన భాగవతంలోని పద్యాలు రాని, వినని తెలుగువారు లేరు అనే నానుడి ఏర్పడింది.

వీరభద్రవిజయం, భోగినీదండకం, నారాయణశతకం అనునవి పోతన ఇతర రచనలు.

"అంబరీషోపాఖ్యానము" అను ఈ పాఠ్యభాగం పోతన రచించిన భాగవతంలోని తొమ్మిదవ స్కంధంలోనిది.

శుకమహర్షి పరీక్షన్మహారాజుకు భాగవతాన్ని చెబుతూ, అంబరీషుడను రాజు, గృహస్థ ధర్మాన్ని ఆచరించి, లోకంలో తిరుగులేని మహర్షి శాపాన్ని కూడా నిరర్థకమయ్యేటట్లు చేశాడని తెలుపుటయే ప్రస్తుత పాఠ్యభాగం.

1. శా. సప్తద్వీప విశాల భూభరము దోఃస్తంభంబునం బూని సం
ప్రాప్త శ్రీయుతుఁడై మహీవిభవసంపచ్చాతురిం గల్గి దు
ర్వ్యాప్తి జెందక వైష్ణవార్చనల మేరం గాలముం బుచ్చుచున్
సుప్తిం బొందక యొప్పె సద్గుణ గరిష్ఠుం డంబరీషుం డిలన్.

2. క. హరియని సంభావించును
హరి యని దర్శించు; నంటు; నాఘ్రాణించున్;
హరియని రుచిగొనఁ దలఁచును
హరిహరి! ఘను నంబరీషు నలవియె పొగడన్?

www.Padasalai.Net



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

3.వ. అంతఁ గొంతకాలంబున క మ్మేదినీకాంతుండు సంసారంబు వలని తగులంబు విడిచి నిర్మలుండై యేకాంతంబున భక్తి పరవశుండయి యుండ నా రాచతపసికి భక్తలోకవత్సలుండగు పురుషోత్తముండు ప్రతిభటశిక్షణంబును, నిజజనరక్షణంబును, నిఖిలజగ దవక్రంబునగు చక్రంబు నిచ్చి చనియె నంత.

4.క. తనతోడి నీడకైవడి
నసురూప గుణాఢ్యయైన యాత్మ మహిషితో
జనవిభుఁడు ద్వాదశీవ్రత
మొనరఁగ హరిఁగూర్చి చేసె నొక యేఁడధిపా!

5.వ. ఇట్లు వ్రతంబు సేసి, యా వ్రతాంతంబునం గార్తికమాసంబున మూఁడు రాత్రు లుపవసించి, కాళిందీజలంబుల స్నాతుండయి, మధువనంబున మహాభిషేక విధానంబున విహిత పరికర సంపన్నుండయి, హరి నభిషేకంబు సేసి, మనోహరంబు లయిన గంధంబులు సమర్పించి యభినవామోదంబులైన పుష్పంబులం బూజించి తదనంతరంబ.

6.క. పెక్కండ్రు విప్రవరులకు
గ్రక్కున నతిభక్తి తోడఁ గడుపులు నిండం
జొక్కపు టన్నంబిడి విభుఁ,
డెక్కడఁ బారణము సేయ నుద్యోగించెన్.

7.వ. అ య్యవసరంబున.

8.క. భాసుర నిగమ పదోప
న్యాసుఁడు సుతపోవిలాసుఁ డనుపమ యోగా
భ్యాసుఁడు రవిభాసుఁడు దు,
ర్వాసుఁ డతిథి యయ్యెఁ దన్నివాసంబునకున్.

9.వ. అట్లతిథియై వచ్చిన న మ్ముని వల్లభునకుఁ బ్రత్యుత్థానంబు చేసి, కూర్చుండ గద్దియ యిడి పాదంబులు గడిగి పూజించి సేమం బరసి తనయింట నన్నంబు గుడువుమని నమస్కరించిన నమ్మహాత్ముండును సంతసించి భోజనంబునకు నంగీకరించి నిర్మలంబులగు కాళిందీజలంబులం బరమధ్యానంబు సేయుచు, మునింగి లేచి రాక తడవుసేసిన, ముహూర్తార్ధావశిష్ట యగు ద్వాదశి యందుఁ బారఁణ సేయవలయుటఁ జింతించి బ్రాహ్మణాతిక్రమదోషంబునకు శంకించి విద్వజ్జనంబుల రావించి వారల నుద్దేశించి.

10.క. 'ముని నీరు సొచ్చి వెడలఁడు
చనియెడు ద్వాదశియు నింత సనియె న్నీలో
నన పారణచేయవలయు
వినిపింపుం డర్హమైన విధ మెట్టిదియో?



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

XII Std Tamil Chap_04.indd 58 13-05-2019 17:59:19



11.వ. అని పలికిన నా రాజునకు బ్రాహ్మణజను లిట్లనిరి.

12.ఆ. 'అతిథి వోయి రామి నధిప! యీా ద్వాదశి
పారణంబు మానc బాడి గాదు
గుడువకుంటcగాదు కుడుచుటయును గాదు
సలిలభక్షణంబు సమ్మతంబు'

13.వ. అని ధర్మసందేహంబు వాపిన, నా రాజర్షి శ్రేష్ఠుండును మనంబున హరిం దలంచి నీరు పారణంబు సేసి, జలంబుల మునింగిన తపసిరాక కెదురుచూచుచున్న సమయంబున.

14.సీ. యమునలోc గృతకృత్యుcడై వచ్చి రాజుచే
సేవితుండై రాజుచేష్టితంబు
బుద్ధిలో నూహించి బొమముడి మొగముతో
నదరెడి మేనితో నాగ్రహించి
రెట్టించి యాcకలి కొట్టుమిట్టాడంగ
నీ సంపదున్మత్తు నీ నృశంసు
నీ దురహంకారు నిందఱుc గంటిరే?
విష్ణుభక్తుcడు గాcడు వీcడు నన్నుc

తే. గుడువ రమ్మని మునుముట్టc గుడిచినాడు
ధర్మభంగంబు సేసి దుష్కర్ముడయ్యె!
నయిన నిప్పుడు నూపెద నన్నిదిశల
నేనుc గోపింప మాన్పువాcడెవ్వcడనుచు.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

15.చ.* పెటపెటఁ బండ్లు గీఁటుచును, భీకరుఁడై కనుఁగ్రేవ నిప్పుకల్
పొటపొట రాల, గండములు పొంగ, మునీంద్రుఁడు హుంకరించుచున్,
జట మొదలంటఁగా బెఱికి చక్కన దానన కృత్య నాయుధో
త్కట వలమాన హస్తయుతఁగా నొనరించె నయించె రాజుపైన్'

16. వ. అంత

17. క. కాలానల సన్నిభయై
శూలాయుధహస్త యగుచు సుఱసుఱ స్రుక్కన్,
నేలఁ బదంబులఁ ద్రొక్కుచు
వాలి మహాకృత్య మనుజవల్లభుఁ జేరెన్.

18.ఆ. ఆ ప్రకార మెఱిఁగి హరి విశ్వరూపుండు
'వెఱ్ఱితపసి సేయు వేడబంబుఁ
జక్కఁ బెట్టు' మనుచుఁ జక్రంబుఁ బంచిన
వచ్చె నదియుఁ బ్రళయ వహ్నిపగిది.

19.వ. వచ్చి ముని పంచిన కృత్యను దహించి, తనివి సనక ముని వెంటంబడిన, మునియును మేరుగుహ సొచ్చిన నదియు వ్యాళంబు వెనుకొను దవానలంబు చందంబునఁ దోన చొచ్చి మఱియును.

20.మ.* భువి దూఱన్ భువిదూఱు; నబ్ధిఁ జొర నబ్ధుల్ సొచ్చు; నుద్వేగియై
దివిఁ బ్రాఁకన్ దివిఁ బ్రాఁకు; దిక్కులకుఁ బో దిగ్వీథులం బోవుఁ; జి
క్కి వెసం గ్రుంకినఁ గ్రుంగు; నిల్వ నిలుచు; గ్రేడింపఁ గ్రేడించు నొ
క్క వడిన్ దాపసు వెంటనంటి హరిచక్రం బన్యదుర్వక్రమై.

21.శా. ఏలోకంబున కైన వెంటఁబడి తో నేతెంచు చక్రానల
జ్వాలల్ మానుపువారు లేమిఁ జని దేవజ్యేష్ఠు లోకేశు వాఁ
డాలోకించి "విధాత! విశ్వజన నవ్యాపార పారీణ రే
ఖా లీలేక్షణ! కావవే కరుణఁ జక్రంబు న్నివారింపవే"

22. వ. అనిన బ్రహ్మ యిట్లనియె.

23. ఆ. ఏను, భవుఁడు దక్షుఁ, డింద్రాదులునుఁ బ్రజా
పతులు, భృగుఁడు, భూతపతులు శిరము
లందుఁ దాల్తు మతని యాజ్ఞ జగద్ధితం
బంచు భూరికార్యమతుల మనుచు.

www.Padasalai.Net



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

24.వ. కావున సుదర్శనానల నివారణంబునకు నోపనని విరించి పలికిన దుర్వాసుండు కైలాసంబునకుం జనుదెంచి, శర్వు నాలోకించి, చక్రానలంబు తెఱం గెఱింగించిన న మ్మహాదేవుం డిట్లనియె.

25.సీ. వినవయ్య! తండ్రి! యీ విశ్వేశ్వరుని యందుఁ
జతురాస్య జీవకోశములు పెక్కు
వేల సంఖ్యలు గూడి వేళతో నిబ్బంగి
నగుచుండుఁ జనుచుండు; నదియుఁగాక
యెవ్వానిచే భ్రాంతి నేమందుచున్నార
మేను దేవలుఁ దసురేంద్ర సుతుఁడు
నారదుఁ దజుఁడు సనత్కుమారుఁడు ధర్మ
డాకపిలుఁడు మరీచ్యాదు లన్య



ఆ. పారవిదులు సిద్ధపతులు నెవ్వని మాయ
నెఱుఁగలేము దాన నింత పడుదు
మట్టి నిఖిల నాథు నాయుధశ్రేష్ఠంబుఁ
దొలఁగజేయ మాకు దుర్లభంబు.

26.వ. మునీంద్రా! నీవు న మ్మహాత్ముని శరణంబు వేఁడు మతండు మేలు సేయంగలవాఁడని పలికిన నీశ్వరునివలన నిరాశుండై, దుర్వాసుండు వైకుంఠనగరంబునకుం జని.

27.ఉ. నీ మహిమార్ణవంబు తుది నిక్కముగా నెఱుఁగంగ లేక నీ
ప్రేమకు వచ్చు దాసునకుఁ గ్రించుఁదనంబున నెగ్గు చేసితిన్
నా మఱపున్ సహింపు మట నారకుఁడైన మనంబులో భవ
న్నామము చింతసేసిన ననంత సుఖస్థితిఁ జెందకుండునే?

28.వ. అని పలికి, పాదకమలంబులకు మ్రొక్కి, లేవకయున్న దుర్వాసునిం గని హరి యిట్లనియె.

29.క. అదె పో బ్రాహ్మణ! నీకును
సదయుఁడు నా భాగసుతుఁడు జనవినుత గుణా
స్పదుఁ డిచ్చు నభయ మాతని
మది సంతసపఱచి వేఁడుమా శరణంబున్.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

30.మ. అని శ్రీవల్లభుఁ డానతిచ్చిన మహోద్యచ్చక్రకీలావళీ
జనితాయాసుఁడు నిర్వికాసుఁ డుదితశ్వాసుండు దుర్వాసుఁ డ
ల్లన యేతెంచి సుభక్తిఁ గాంచెఁ గరుణాలావణ్య వేషున్ విదో
షు నయోదారమనీషు మంజుమితభాషు న్నంబరీషున్ వెసన్.

31.వ. కని, దుఃఖితుండై, యమ్మహీవల్లభు పాదంబులు వట్టి విడవకున్న నా నరేంద్రచంద్రుండు చరణస్పర్శనంబునకు నోడుచుఁ గరుణారసభరిత హృదయుండై, హరిచక్రంబు నిట్లని స్తుతియించె.

32.సీ. నీవ పావకుఁడవు; నీవ సూర్యుండవు;
నీవ చంద్రుండవు; నీవ జలము;
నీవ నేలయు; నింగి వీవ; సమీరంబు
నీవ; భూతేంద్రియ నికర మీవ;
నీవ బ్రహ్మంబును; నీవ సత్యంబును;
నీవ యజ్ఞంబును; నీవ ఫలము;
నీవ లోకేశులు; నీవ సర్వాత్మయు;
నీవ కాలంబును! నీవ జగము;

తే. నీవ బహుయజ్ఞభోజివి; నీవ నిత్య
మూలతేజంబు; నీకు నే మ్రొక్కువాఁడ
నీరజాక్షుండు చాల మన్నించు నట్టి
శస్త్రముఖ్యమ! కావవే చాలు మునిని!

33.మ.* హరిచే నీవు విసృష్టమై చనఁగ ము న్నాలించి నీ ధారలన్
ధరణిన్ వ్రాలుట నిక్క మంచు మునుపే దైత్యేశ్వర వ్రాతముల్
శిరముల్ పాదములున్ భుజోరుయుగమున్ చేతుల్ నిజాంగంబు ల
ప్డారగం ప్రాణసమీరముల్ వెడలు నీ యుద్ధంబులం జక్రమా!

34.వ. అని వినుతించి కేలుఁదమ్మిదోయి నొసలం బొసంగించి యిట్లనియె.

35.ఆ. ఏ నమస్కరింతు నింద్రశాత్రవ ధూమ
కేతువునకు ధర్మ సేతువునకు
విమల రూపమునకు విశ్వదీపమునకుఁ
జక్రమునకు గుప్త శక్రమునకు.

36.వ. అని మఱియు నిట్లనియె



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

XII Std Tamil Chap_04.indd 62 13-05-2019 17:59:19

37.ఆ. విహితధర్మమందు విహరింతు నేనియు,
నిష్టమైన ద్రవ్య మిత్తునేని
ధరణిసురుఁడు మాకు దైవతం బగునేని,
విప్రునకు శుభంబు వెలయుఁగాక!

38.వ. అని యివ్విధంబునం బొగడు పుడమిఱేని వలన మన్నించి, తపసిని దాహంబు నొందింపక, రక్కసుల గొంగ చక్రంబు తిరిగి చనియె; నంత దుర్వాసుండు శాంతిం బొంది మెల్లని మేలిమి మాటల నా రాజుందీవించి, యిట్లనియె.

39.శా. "కంటిన్ నేఁటికి నిన్ను నీ వచనముల్ కర్ణద్వయ ప్రీతిగా
వింటి న్నన్నముఁ గొంటి నీ గృహమునన్ వేడ్కన్ ఫలం బబ్బె నే
మంటిన్ బోయెద! నీ చరిత్ర మమరుల్ మర్త్యుల్ సుఖాసీనులై
మింటన్ మేదిని సన్నుతింపఁ గల రీమీఁద న్నరేంద్రాగ్రణీ!

40.వ. అని చెప్పి దుర్వాసుం డంబరీషుని దీవించి, కీర్తించి, మింటి తెరువున బ్రహ్మలోకమునకుం జనియె, మునీశ్వరుండు తిరిగి చనువేళకు నొక సంవత్సరంబు నిండి, వ్రతంబు పరిపూర్ణం బయిన.

41.ఆ.* అవనిసురుఁడు గుడువ నతిపవిత్రంబైన
వంటకంబు భూమి వరుఁడు గుడిచెఁ
దపసి నెగులు మాన్పఁ దానెంత వాఁడను
హరి కృపామహత్త్వ మనుచుఁ దలఁచి.

## భావాలు

1. శ్రేష్ఠుడైన ఆ అంబరీషుడు ఏడు దీవులతో కూడిన భూమండల భారాన్ని తన భుజస్తంభాల మీద మోపి శుభాలనూ పొంది, రాజ్యసంపదను కలిగి చెడునడతకు లోనుకాకుండా, విష్ణుపూజలతోనే కాలాన్ని వెళ్లబుచ్చుతూ ఏమరుపాటు పొందక ఈ లోకంలో ప్రశస్తి గాంచాడు.

2. భగవంతుని భక్తుడైన అంబరీషుడు "హరీ" అని తలిచేవాడు. "హరి" అని చూచేవాడు. "హరి" అని తాకేవాడు. "హరి" అని వాసన చూసేవాడు. "హరి" అంటూ రుచిచూసేవాడు. ఆహా! గొప్పవాడైన ఆ అంబరీషుణ్ణి కొనియాడ సాధ్యమా!

3. కొంతకాలానికి ఆ రాజు సంసారంపట్ల మోహాన్ని వదులుకొని పరిశుద్ధుడై ఏకాంతంలో భక్తి పారవశ్యంతో ఉండగా భక్తులపట్ల ప్రేమ కలిగిన పురుషోత్తముడు ప్రతిపక్షాలను శిక్షించేదీ, ఆత్మీయులను రక్షించేదీ, సమస్తలోకాలలోనూ అడ్డులేనిదీ ఐన సుదర్శనచక్రాన్ని ఆ రాజర్షికి అనుగ్రహించి వెళ్లాడు.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

4. ఓ రాజా! గుణవంతురాలై తనకు తోడునీడలాగా ఉన్న పట్టపురాణితో కలసి ఆ అంబరీషుడు ఒక సంవత్సరంపాటు శ్రీహరిని గూర్చి ద్వాదశీవ్రతాన్ని చేశాడు.

5. ఈవిధంగా చేసి వ్రతం పూర్తయ్యాక కార్తీక మాసంలో మూడు రాత్రులు ఉపవాస ముండినాడు. యమునా నదిలో స్నానం చేసి మధువనంలో మహాభిషేక విధి ప్రకారం శ్రీహరిని అభిషేకించినాడు. మనోహరాలైన సుగంధాలను సమర్పించి సువాసనలతో కూడిన పూలతో పూజించాడు.

6. అతడు పెక్కుమంది బ్రాహ్మణశ్రేష్ఠులకు మిక్కిలి భక్తితో కడుపులు నిండేటట్లుగా షడ్రసోపేతమైన భోజనం పెట్టి ఉపవాసానంతరం తాను భోజనం చేయడానికి పూనుకొన్నాడు.

7. ఆ సమయంలో

8. వేదాలను పుక్కిట పట్టినవాడూ, మహాతపస్సంపన్నుడూ, గొప్ప యోగాభ్యాస నిపుణుడూ, సూర్యుడిలాగా ప్రకాశించేవాడూ ఐన దుర్వాసుడు అతడి ఇంటికి అతిథిగా వచ్చాడు.

9. అట్లా వచ్చిన మునీశ్వరుణ్ణి చూచి అంబరీషమహారాజు ఆయన కూర్చోవడానికి ఏర్పాటు చేశాడు. ఆయన పాదాలు కడిగి పూజించి కుశల మడిగి తన ఇంట్లో భోజనం చేయమని ప్రార్థించాడు. ఆ మహాత్ముడు సంతోషించి ఆ రాజు కోరికను అంగీకరించాడు. కాళిందీనదికి వెళ్ళి స్నానంచేసి ధ్యానం చేస్తూ నీటిలో మునిగి లేచి రాకుండా జాగు చేశాడు. అప్పుడు గడియ మాత్రమే మిగిలి ఉన్న ద్వాదశిలోనే పారణచేయవలసి ఉంటుందని ఆ అంబరీషుడు చింతించాడు. బ్రాహ్మణ తిరస్కారానికి వెనుకాడి పండితులను పిలిపించి వారిని ఉద్దేశించి ఇట్లా అన్నాడు.

10. 'స్నానానికి వెళ్లిన దుర్వాసముని కాళింది నుండి బయటపడలేదు. ద్వాదశి గడిచిపోతూ ఉంది, ఈ లోపల పారణ చేయాలి . ఇప్పుడు తగిన ధర్మాన్ని తెలియజేయండి.'

11. అని అడిగిన ఆ రాజుతో బ్రాహ్మణులు ఇట్లా అన్నారు.

12. వెళ్ళిన అతిథి రాకపోవడం వల్ల ద్వాదశి పారణను మానడం ధర్మం కాదు. నీళ్లు తాగితే భోజనం చేసినట్టూ అవుతుంది, చేయనట్టూ అవుతుంది. ఇది ధర్మసమ్మతమే.'

13. అని ధర్మజ్ఞులు తన ధర్మ సందేహాన్ని పోగొట్టగా ఆ రాజర్షి మనస్సులో శ్రీహరిని స్మరించి పారణచేసి, స్నానార్థం పోయిన తపస్వి రాక కోసం ఎదురుచూస్తున్నాడు.

14. ఆ సమయంలో యమునలో స్నానాదికం పూర్తిచేసుకొని వచ్చిన దుర్వాసుడు అంబరీషుని సేవలు అందుకొని ఆ రాజు చేసిన పనిని మనోదృష్టితో తెలుసుకొన్నాడు. కనుబొమ్మలు ముడిపడేటట్లు, శరీరం కంపించి పోయేటట్టుగా కోపం తెచ్చుకొన్నాడు. కరకరలాడే ఆకలితో అతడు "ఐశ్వర్యంతో కన్నుమిన్ను గానని ఈ ఘాతుకుణ్ణి మీరందరూ చూచారు కదా! నన్ను భోజనానికి పిలిచి ముందు తానే ఆరగించి కూర్చున్నాడు. వీడు విష్ణుభక్తుడు కాడు. ధర్మభంగం చేసి చెడ్డవాడయ్యాడు. ఐనా పరవాలేదు. నాశక్తి ఏమిటో ఇప్పుడే చూపుతాను. నేను కోపిస్తే మాన్పగలిగిన వాడెవడూ ఈ ప్రపంచంలో లేడు" అని మండిపడ్డాడు.

15. పెట పెటమని పండ్లు కొరుకుతూ, భయంకరుడై, కనుకొనల నుండి, చిటచిట మని నిప్పులు రాలగా చెంపలు జేవురించేటట్టుగా హూంకరిస్తూ తన సిగలోని ఒక జడను సమూలంగా పెరికి దానిచే ఆయుధహస్తయైన కృత్యను సృష్టించి అంబరీషునిపైకి ప్రయోగించాడు.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

16. అప్పుడు

17. ఆ కృత్య ప్రళయాగ్ని సమానమైన చేతిలో శూలాన్ని ధరించి, నేల క్రుంగి పోయేటట్లుగా కాళ్లతో త్రొక్కుతూ అతిశయించి అంబరీషుని పైకి దూకింది.

18. విశ్వరూపుడైన హరి ఆ సంగతి తెలుసుకొని వెఱ్ఱితపసి చేసే మాయను చక్కబెట్టమని సుదర్శన చక్రాన్ని పురమాయించాడు. అప్పుడది ప్రళయాగ్నిలాగా వచ్చింది.

19. ఆ విధంగా వచ్చిన సుదర్శనచక్రం ముని పంపిన కృత్య అనే శక్తిని కాల్చివేసింది. దానితో తృప్తి పడకుండా ముని వెంటబడింది. అతడు మేరు పర్వతపు గుహలోనికి ప్రవేశించాడు. వెంటనే అది కూడా పామును వెంటాడే కార్చిచ్చులాగా గుహలో ప్రవేశించింది.

20. ఇతరులకు మరిలింపరానిదైన ఆ విష్ణుచక్రం ముని వెంట బడింది. అతడు భూమిలోనికి దూరితే తానూ భూమిలోనికి దూరేది. అతడు సముద్రంలో మునిగితే తాను మునిగేది. కలతపడి ఆకాశానికి ఎగబ్రాకితే తానూ ఆకాశానికి ఎగబ్రాకేది. దిక్కులవైపు పరుగులు తీస్తే తానూ దిక్కులవైపు ఉరకలు వేసేది. ఆ ముని పరుగులు తీయడం మానితే తానూ మానేది. రొప్పుతూ నిలబడితే తానూ నిలబడిపోయేది. ప్రక్కకు తొలిగితే తానూ తొలిగేది.

21. ఏ లోకానికి వెళ్ళినా తరుముకొని వచ్చే ఆ చక్రపు మంటలను మాన్పేవారు లేకపోవడం వల్ల ఆ దుర్వాసుడు బ్రహ్మలోకానికి వెళ్లాడు. లోకేశుడైన బ్రహ్మను చూచి 'ఓ విధాతా! సృష్టించే పనిలో నేర్పు తీర్పు గల విలాసమైన చూపులు గలవాడా! నన్ను కాపాడు. చక్రాన్ని తొలగించు' అని ప్రార్థించాడు.

22. అప్పుడు బ్రహ్మ ఇట్లా అన్నాడు.

23. లోకకల్యాణమన్న తలంపుతో ఆ శ్రీహరి ఆనతిని నేనూ, శివుడూ, దక్షుడూ, ఇంద్రుడూ, ప్రజాపతులూ, భృగుడూ, భూతపతులూ గొప్ప బుద్ధితో తలదాలుస్తాము.

24. కాబట్టి సుదర్శన చక్రం మంటలను నే నాపలేను' అని బ్రహ్మ చెప్పగా దుర్వాసుడు కైలాసానికి వెళ్ళి శివుణ్ణి దర్శించి ఆ చక్రం మంటలను గూర్చి తెలియజేశాడు. అప్పుడు ఆ మహాదేవుడు ఇట్లా అన్నాడు.

25. నాయనా! విను. ఆ విశ్వేశ్వరునిలో వేలకొలది బ్రహ్మాండాలు నియమంతో పుట్టుతుంటాయి, గిట్టుతుంటాయి. అదీగాక ఎవనిచేత మేమందరమూ భ్రాంతికి లోనవుతున్నామో; నేను, దేవలుడు, ప్రహ్లాదుడు, నారదుడు, బ్రహ్మ, సనత్కుమారుడు, ధర్ముడు, కపిలుడు, మరీచి, సిద్ధేశ్వరులు, పరతత్త్వం తెలిసినవారు ఎవని మాయను తెలుసుకోటానికి అశక్తులు మౌతున్నామో అటువంటి సర్వేశ్వరుని చక్రాన్ని తొలగేటట్లు చేయడం మావల్ల అయ్యేపనికాదు.

26. ఓ మునీంద్రా! నీవు ఆ మహాత్ముడినే శరణువేడు. అతడు మేలు చేస్తాడు అని పలికిన ఈశ్వరుని వల్ల నిరాశపొంది దుర్వాసుడు వైకుంఠానికి వెళ్ళి.

27. నీ మహిమ ఒక మహాసముద్రం వంటిది. దాని ఆవలి గట్టును నిజంగా తెలుసుకోలేక నీ ప్రేమకు పాత్రులైన నీ దాసునకు నీచత్వంతో కీడుచేశాను. నా అజ్ఞానాన్ని క్షమించు. నరకాన్ని అనుభవించే పాపాత్ముడైనా మనస్సులో నీ నామాన్ని తలిస్తే అనంతసుఖస్థితిని పొందకుండా ఉంటాడా?



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

28. ఈ విధంగా పలికి తన పాదపద్మాలకు మ్రొక్కి లేవకుండా ఉన్న దుర్వాసుణ్ణి చూచి, శ్రీహరి ఇలా అన్నాడు.

29. ఓ బ్రాహ్మణుడా! వెళ్లు! జనులచేత పొగడబడే సుగుణాల ప్రోవు, దయాపరుడు ఐన అంబరీషుడే అభయమిస్తాడు. అతని మనస్సును సంతోషపెట్టి శరణువేడు.

30. అని శ్రీపతి ఆనతిచ్చిన వెంటనే ఎగసిపడే సుదర్శనచక్రం మంటలవల్ల ఆయాసాన్ని పొందినవాడూ, వెలవెల బోతున్న వాడూ, రొప్పుతున్న వాడూ ఐన దుర్వాసుడు వచ్చి దయామయుడూ, దోషంలేనివాడూ, మహాత్ముడూ, హితమితభాషీ ఐన అంబరీషుణ్ణి చూశాడు.

31. చూచి, దుఃఖించి అంబరీషుని కాళ్లను వదలకుండా పట్టుకొన్నాడు. అట్లా ఋషి తన పాదాలను పట్టినందుకు వెనుకాడి ఆ రాజు దయతో నిండిన హృదయంతో విష్ణుచక్రాన్ని ఇట్లా స్తుతించాడు.

32. ఆయుధశ్రేష్ఠమా! నిన్ను శ్రీహరి బాగా మన్నిస్తాడు. నీవే అగ్నివి, నీవే సూర్యుడివి. నీవే చంద్రుడివి. నీవే నీరు, నీవే నేల, నీవే ఆకాశం, నీవే గాలి, సమస్త ప్రాణులూ, ఇంద్రియాలూ నీవే. నీవే బ్రహ్మం. నీవే సర్వాత్మ; కాలమూ నీవే, సమస్త యజ్ఞ ఫలాన్నీ నీవే పొందుతున్నావు. నిత్యమైన మూలతేజస్సు నీవే. నీకు నేను నమస్కరిస్తున్నాను. ఈ మునిని కాపాడు, నాకదే చాలు.

33. ఓ చక్రమా! నీ పరాక్రమం సాటిలేనిది. శ్రీహరిచే వదలబడి నీవు విజృంభిస్తే ఆ సంగతి ముందే పసిగట్టి నీ పదును వల్ల ఎలాగూ చావు తప్పదని ముందుగానే రాక్షససమూహాలు, తలలూ, కాళ్లూ, చేతులు తెగి దేహాల్లోని ప్రాణవాయువును వదులుతారు.

34. అని పొగిడి అంబరీషుడు తామరల వంటి తన చేతులను నొసట చేర్చి ఇట్లా అన్నాడు.

35. ఇంద్రుని శత్రువులైన రాక్షసులకు మృత్యుసూచకమైన ధూమకేతువు, ధర్మరూపమైన సేతువు, పరిశుద్ధ స్వరూపం, విశ్వదీపం, ఇంద్రుని కాపాడే సుదర్శన చక్రానికి నేను నమస్కరిస్తాను.

36. అని సంస్తుతించి ఇంకా ఇట్లా అన్నాడు.

37. నాకు విధింపబడ్డ ధర్మమార్గంలో నేను నడిచే వాణ్ణయితే, యాచకులు కోరిన మేరకు నేను ద్రవ్యాన్ని దానం చేసేవాణ్ణయితే, బ్రాహ్మణుడు మాకు దైవస్వరూపుడైతే ఈ దుర్వాసునికి శుభం కలుగుగాక.

38. అని ఈ విధంగా రాజు ప్రార్థింపగా విష్ణుచక్రం మునిని మన్నించి తపింపజేయకుండా తరలి వెళ్ళింది. అప్పుడు దుర్వాసుడు శాంతిని పొంది చల్లని మంచి మాటలతో ఆ రాజును దీవించి ఇట్లా అన్నాడు.

39. ఓ నరేంద్ర చంద్రా! నేటికి నిన్ను కళ్లారా చూడగలిగాను. నీ మాటలను చెవులారా విన్నాను. నీ యింట్లో కడుపారా తిన్నాను. నాకు ఫలం దక్కింది. ఇక వెళ్ళి వస్తాను. ఇక మీదట స్వర్గంలోని సురలూ, భూలోకంలోని నరులూ, నీ నడవడిని మెచ్చుకుంటారు.

40. అని చెప్పి దుర్వాసుడు అంబరీషుణ్ణి ఆశీర్వదించి అభినందించి ఆకాశమార్గం గుండా బ్రహ్మలోకానికి వెళ్లాడు. దుర్వాసుడు వచ్చి వెళ్ళినప్పటికి ఒక సంవత్సరం నిండి వ్రతం పూర్తయింది.

41. 'ఋషి కష్టాన్ని మాన్పడానికి నే నెంతటివాణ్ణి? అంతా ఆ శ్రీహరి ప్రభావం' అని మనస్సులో తలచి, దుర్వాసుడు భోజనం చేసిన తర్వాత మిగిలిన పవిత్రమైన వంటకాన్ని ఆ అంబరీషుడు భుజించాడు.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

## అభ్యాస వేదిక

### అర్థాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| సప్తద్వీపాలు | = | ఏడు దీవులు | మహావిభవం | = | రాజ్యసంపద |
| ఆఘ్రాణించు | = | వాసనచూచు | జనవిభుడు | = | రాజు |
| సలిలం | = | నీరు | జట | = | సిగ |
| వహ్ని | = | అగ్ని (అగ్గి) | విధాత | = | బ్రహ్మ |
| చతురాస్యుడు | = | బ్రహ్మ | నాభాగసుతుడు | = | అంబరీషుడు (నాభాగుని కుమారుడు) |
| కేలుదోయి | = | రెండు చేతులు | ఉద్యోగం | = | ప్రయత్నం |
| అనుపమ | = | పోలికలేనిది | అనలం | = | అగ్ని |
| దుర్లభం | = | కఠినమైనది | పుడమితేడు | = | రాజు |
| మర్త్యులు | = | మనుషులు | కర్ణద్వయం | = | రెండు చెవులు |
| మింటి తెరువు | = | ఆకాశ మార్గం | నెగులు | = | కష్టం |
| కుడుచుట | = | భుజించుట | | | |

### సంధులు

1. వైష్ణవార్చన
2. పురుషోత్తముడు
3. మహాభిషేకం
4. అయ్యవసరం
5. యోగాభ్యాసం
6. అమ్మని
7. ఆయుధోత్కట

### సమాసాలు

1. సప్తద్వీపం
2. నిర్మలుడు
3. దుష్కర్మ
4. దురహంకారం
5. భూతపతి



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

XII Std Tamil Chap_04.indd 67 13-05-2019 17:59:19

www.Padasalai.Net

6. చతురాస్యుడు
7. పాదకమలం
8. నరేంద్రుడు
9. విదోషుడు
10. అనుపమ

## ప్రశ్నలు

1. బమ్మెర పోతన గురించి రాయండి.
2. అంబరీషుని భక్తితత్త్వాన్ని తెలపండి.
3. అంబరీషుడు చేసిన వ్రతాన్ని గురించి రాయండి.
4. దుర్వాస మహర్షికి అంబరీషుడు చేసిన అతిథి సత్కారాన్ని తెలపండి.
5. దుర్వాసమహర్షి కోపానికి గల కారణమేమి? దాని పర్యవసానమేమి?
6. దుర్వాసమహర్షి సుదర్శనచక్రం నుంచి కాపాడమని ఎవరెవరిని వేడెను?
7. దుర్వాస మహర్షిని ఎవరు? ఎలా కాపాడిరి?
8. అంబరీషుని కథను రాయండి.

## ఉపాధ్యాయులకు సూచన

1. గృహస్థ ధర్మాన్ని తెలిపే కథలను వివరించండి.

## విద్యార్థులకు సూచన

1. భాగవతంలోని కథలను తెలుసుకోండి.

www.Padasalai.Net



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.com

4 గద్యభాగం

# 4.2. భూదానం

మూలం: ఆచార్య వినోబా భావే
తెలుగు అనువాదం: వేమూరి రాధాకృష్ణమూర్తి



## రచయిత పరిచయం

ప్రముఖ రంగస్థల నటుడు, దర్శకుడు, శ్రీరామభక్త కళాసమితి స్థాపకుడు వేమూరి రాధాకృష్ణ మూర్తి 1934 సెప్టెంబర్ 20న గుంటూరు జిల్లా, తెనాలి తాలూకా వేమూరి గ్రామంలో జన్మించారు. వీరి తల్లిదండ్రులు వేమూరి రామమూర్తి, సీతారామమ్మ. రాధాకృష్ణమూర్తి 1955లో సచివాలయంలో ఉద్యోగంలో చేరారు. 1992 సెప్టెంబరు 30న సచివాలయంలో డిప్యూటీ సెక్రెటరీ హోదాలో పదవీవిరమణ పొందారు.

చిన్నవయసు నుండే నాటకాలపై ఆసక్తి కలిగిన రాధాకృష్ణమూర్తి తన ఎనిమిదవ ఏట "ధృవవిజయం" అనే నాటకంలో స్త్రీ పాత్ర పోషించారు. పాఠశాల, కళాశాల రోజులలో చాలా నాటకాలలో నటించారు. 1966లో హైదరాబాదులో శ్రీభక్తరామదాసు కళాసమితి సమాజాన్ని స్థాపించి అనేక నాటకాలు ప్రదర్శించారు. 1988 నుండి సంస్కారభారతి హైదరాబాదు శాఖ ప్రదర్శించిన అనేక నాటకాలకు దర్శకత్వం వహించారు. దుర్యోధనుడు అన వేమారెడ్డి, గయుడు, హరిశ్చంద్రుడు, రంగరాయుడు, భోజరాజు మొదలైన పాత్రలు ధరించారు.

ఉద్యోగ విజయం, సత్యహరిశంద్ర, బొబ్బిలి యుద్ధం, గయోపాఖ్యానం, కాళిదాసు, అలెగ్జాండరు మొదలైన నాటకాలలో నటించారు. నాయకురాలు, అల్లూరిసీతారామరాజు, శిరోమణి, విషప్రయోగం, మనిషిలో మనిషి, బంగారు సంకెళ్ళు మొదలైన నాటకాలకు దర్శకత్వం వహించారు. 2001లో మహాకవి కాళిదాసు నాటకానికి ఉత్తమ దర్శకునిగా నంది అవార్డును అందుకున్నారు. వీరు 2001 అక్టోబరు 4న పరమపదించారు.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

XII Std Tamil Chap_04.indd 69 13-05-2019 17:59:19

హైదరాబాదుకు సమీపంలో గల శివరాంపల్లిలో సర్వోదయ సమ్మేళనం జరుగబోతున్నది. రైల్లో వెళ్తే వార్థా నుంచి హైదరాబాదుకు ఒక రాత్రి ప్రయాణం. కానీ నేను పాదయాత్ర చేయాలని నిర్ణయించుకున్నాను. ఇది మార్చి 1951 నాటి మాట. రైల్లోగాని, విమానంలోగాని వెళ్లకూడదా? అని జనం అడిగారు. విమానాల వంటి యాత్రా సాధనాలను మనం ఎంత ఇష్టపడినా మన కాళ్లకు గల ప్రత్యేకత మన కాళ్లదే గదా!పాదయాత్ర సాగిస్తున్నప్పుడు ప్రకృతిని, ప్రజలను బహు దగ్గరగా చూడవచ్చు. అలాంటి అవకాశం మరే యాత్రా సాధనంవల్లా లభించదు. అలాంటి అనుభవం పొందాలనే లక్ష్యంతో పాదయాత్రకు పూనుకొన్నాను. మన దేశాన్ని ఈ విధంగా దర్శించడం ఊహాతీతమైన విషయం కాకపోయినా నిజానికి ఒక గొప్ప విశేషం కాలినడకన యాత్ర సాగించి ఉండకపోతే ఇలాంటి అవకాశం నాకు లభించి ఉండేది కాదు.

పల్లె ప్రజల్లో ఉత్సాహం ఉంది. పట్టణాల ప్రజలలో కూడా ఉత్సాహం ఎక్కువగానే ఉంది. వీళ్ళను కలియడం ఎంత అవసరమో ఇప్పుడు బోధపడింది. చిన్న చిన్న గ్రామాలలో మకాంచేయాలని అనుకొన్నా. సాధ్యమైనచోట్ల గ్రామాలలో కొందరు ఇళ్లకు కూడా వెళ్లి వచ్చా. నాకు తెలుగు వచ్చు. కానీ తెలుగులో మాట్లాడలేను. అయినా నాకు వచ్చిన తెలుగు భాష వల్ల ఎంతో ప్రయోజనం కలిగింది. ప్రార్థనా సభల్లో స్థితప్రజ్ఞుని లక్షణాలను గురించి తెలుగులో చెప్పేవాణ్ణి. నా తెలుగు మాటలు ప్రజల హృదయాలకు హత్తుకోవడం నేను గమనించాను. మనవాడే, మన సోదరుడే మాట్లాడుతున్నాడని వాళ్ళు భావించేవారు. ఎంతో ప్రేమతో ప్రజలు మాకు స్వాగతం పలికారు. శివరాంపల్లి వెళ్లవలసిన అవసరం లేకపోతే తోవలో కొద్దిరోజులపాటు ఉండవలసిన గ్రామాలు అనేకం తగిలాయి. ఒక ఊరు వెళ్ళడం, అక్కడి పరిస్థితి చూడడం, అక్కడి లోటుపాట్లు తెలుసుకోవడం, అక్కడి సమస్యల్ని పరిష్కరించగలగడం అనే పనులు చేసినా ఆ చోటు వదిలి ముందుకు సాగి పోవడం నాకు నచ్చలేదు. కానీ అలా చేయక తప్పలేదు. ఇక ఆయా చోట్ల ఆ పనులు చేసేందుకు అక్కడి స్థానికుల్ని తయారు చేసే ప్రయత్నం కూడా చేశా. ఒక్క విషయం స్పష్టంగా బోధపడింది. ప్రతి గ్రామంలోనూ మనకు సంబంధించిన వ్యక్తి ఒకరు ఉండాలి. వారితో మనకు సంబంధం ఏర్పడి ఉండాలి. అప్పుడు ఎన్నో ఘనకార్యాలను మనం సాధించవచ్చుననే నిర్ణయానికి వచ్చాను.

శంకరాచార్యులు, మహావీరుడు, బుద్ధుడు, కబీర్, చైతన్యుడు, నామదేవ్ వంటివాళ్ళు భారతదేశంలో కాలినడకన తిరిగారు. వారు కావాలనుకొంటే గుర్రాలమీద తిరగగలిగేవారే. కానీ వారంతా వేగంగా నడిచేవాహనాన్ని అభిలషించలేదు. ప్రజల ఆలోచనా ప్రక్రియలో మార్పు తేవాలని వారు కోరుకోవడమే అందుకు కారణం. పాదయాత్ర తగిన యాత్రా సాధనమని వారు విశ్వసించారు. దేశమంతా కాలినడకన తిరిగారు. అయితే ఈ నాటి యుగంలో పాదయాత్రను గురించి యోచించడమే విడ్డూరంగా ఉంటుంది. కాని ప్రశాంతంగా యోచిస్తే అంతకంటే మించిన మంచి సాధనం మరొకటి లేదని చెప్పక తప్పదు. అందువల్ల కాలినడకన తిరగాలనే నిర్ణయానికి వచ్చాను. ఇలా తిరిగేటప్పుడు ప్రతి మాటా నిండు హృదయంతో, ఎంతో విశ్వాసంతో చెప్పేవాణ్ణి. అందుకు అవసరమైన నిబ్బరం, ఆత్మవిశ్వాసం నాకు కలిగాయి.

1951 ఏప్రిల్ 8వ తేదీ, అది మా యాత్రలో మూడో రోజు. పోచంపల్లిలో గ్రామ దళితులు మమ్మల్ని కలుసుకోవడానికి వచ్చారు. "మాకు కొద్దిగా భూమి దొరికితే కష్టపడి పని చేసుకుంటాం. కష్టార్జితం తింటాం," అని వాళ్ళు చెప్పారు. వాళ్ళకు 80 ఎకరాల పొలం అవసరం అని తేలింది. "మీకు పొలం కావాలంటే ఇప్పిస్తా! కానీ ఒక్క షరతు. మీరు విడివిడిగా పొలం తీసుకోగూడదు. అంతా కలసి మొత్తం పొలంలో సమిష్టి వ్యవసాయం చేసుకోవాలి," అని చెప్పాను.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

మా షరతుకు వాళ్లు అంగీకరించారు. అయితే కాగితం మీద రాసి సంతకాలు చేసి ఇవ్వండి. మీ అర్జీని ప్రభుత్వానికి పంపిస్తాను అని చెప్పాను. కాని అక్కడే అదే సభలో ఒక సోదరుడు (వెదిరె రామచంద్రారెడ్డి) వంద ఎకరాల భూమి దళితులకు ఇవ్వడానికి సంసిద్ధతను వెల్లడించారు. "మీకు వంద ఎకరాల పొలం దానంగా ఇస్తాను." అని నా సమక్షంలో ఆయన దళితులకు వాగ్దానం చేశారు.

ఇది ఒక అసాధారణమైన ఘట్టం. సాధారణంగా రక్తపాతానికి, కోర్టు కచ్చేరీల చుట్టూ తిరగడానికి,కుత్తుకలు నరుక్కోవడానికి ఆటపట్టు అవుతుంది పొలం. అటువంటి పొలం, అందులో వంద ఎకరాల భూమి దానంగా లభించడం సామాన్యమైన విషయమా? దీని వెనక ఏదో ఒక కారణం, ఏదో ఒక సంకేతం ఉన్నది అని అనిపించింది. ఆ రాత్రంతా యోచిస్తూనే ఉన్నాను. ప్రజలు ప్రేమతో భూమిని ఇవ్వగలరు అనే అనుభూతి నాకు కలిగింది.



పండిత జవహర్‌లాల్ నెహ్రూ నాకు ఒక జాబు రాశారు. ఆ జాబులో, ఇప్పుడు జరుగుతున్న దానికి తన సంతోషం వ్యక్తం చేశారు. ఆయనకు సమాధానం రాసి పంపాను. అసలు ఏ సమస్యనైనా అహింసా విధానంలో తప్పక పరిష్కరించవచ్చు. అందుకు హృదయ శుద్ధి అవసరం. ఇంతవరకు ఈ విషయం మా ఊహలో మాత్రమే ఉంది. కానీ ఇప్పుడు అది ఆచరణలోకి వచ్చిందని తెలుసుకున్నాను.

భూ సమస్య చాలా పెద్దది. ఇది అంతర్జాతీయ సమస్య. ఈ సమస్యను మనం శాంతియుతంగా పరిష్కరించగలిగితే స్వరాజ్యం లభించిన తరువాత మనం సాధించిన ఘనకార్యమవుతుంది. ఊహించే శక్తితో మనం యోచించగలిగితే ఈ సమస్యలో ప్రపంచ శాంతికి సంబంధించిన బీజాలు నిక్షిప్తమై ఉన్నాయని బోధపడుతుంది. నేనేదో గొప్ప సమస్యను పరిష్కరిస్తున్నానే భావం నాకు కలగలేదు. ఆ విధంగా భావిస్తే అది అహంకారానికి హేతువవుతుంది. కాని ఒక్క విషయం మాత్రం నేను గ్రహించగలిగాను. భూ సమస్య విషయంలో కలిగిన ప్రత్యక్షానుభవాన్ని సరిగా అర్థం చేసుకోగలిగితే భూ సమస్యాపరిష్కారానికి మార్గం సుగమమవుతుంది. భూదానం కోసం ప్రజల ముందు చేయి చాచాను. నెమ్మది నెమ్మదిగా భావ ప్రచారం జరిగింది. భగవంతుడు నా మాటలకు శక్తిని ప్రసాదించాడు. ప్రభుత్వ శక్తికి మించిన కార్యం. ఇది జీవిత విలువల్ని మార్చివేసే కార్యక్రమం అని ప్రజలు గ్రహించారు.

ఇది ఒక యజ్ఞం. దీనికి భూదాన యజ్ఞం అని పేరు పెట్టాను. ఇది సాధారణమైన యజ్ఞం కాదు. ఈ యుగంలో జరిగిన ఈ ఘట్టం అసాధారణమైనది. అందుకు కారణం ఇది ఒక మహత్తరమైన దానం కావడమే. చిత్తశుద్ధితో ప్రజలు చేసిన మహత్కార్యం, ప్రజల ఔదార్యానికి ఒక తార్కాణం. అందుకు నేనే సాక్షిని.

నేను ప్రతి చోటా స్పష్టంగా చెప్పాను. బీదవాళ్లకు ఏదో ఉపకారం చేశామని దాతలు భావించగూడదు. అది అహంకారం అవుతుంది. దానివల్ల మేము ఆశించిన ఫలితం చేకూరదు. గాలి మీద, నీటిమీద, వెలుగు మీద అందరికీ హక్కు ఉన్నట్లే భూమి మీద కూడా అందరికీ హక్కు ఉన్నది. కొందరి దగ్గర ఒక్క అంగుళమైనా భూమి లేకపోవడం, కొందరి దగ్గర వందలాది వేలాది ఎకరాలు పడి ఉండటం సబబు కాదు. ధర్మం కాదు. ఈ



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

విషయాన్ని సక్రమంగా గ్రహించి భూదానం చేసినప్పుడే నా సంకల్పం నెరవేరుతుంది అని స్పష్టంగా దాతలకు, ప్రజలకు చెప్పాను. చేసిన తప్పును సవరించుకొంటున్నామనే భావంతో ఇలాంటి సత్కార్యానికి పూనుకోమని కూడా చెప్పాను. ఎవరైనా భూదానానికి ముందుకు వచ్చినప్పుడు వారి దానంలో తామస భావం గాని, రాజసభావంగాని ఇమిడి ఉన్నదా అని జాగ్రత్తగా పరిశీలించి చూసేవాణ్ణి. అలాంటి భావం కనపడితే ఆ దానం నేను స్వీకరించలేదు. ఏదో విధంగా భూమిని సమీకరించడం నా లక్ష్యం కాకపోవడమే అందుకు కారణం.

పేదలకు భూమిని ఇప్పించడమే పాదయాత్రలో నా ప్రధాన కార్యక్రమం. తల్లికీ, బిడ్డలకూ కలిగిన ఎడబాటును తొలగించి ఇద్దరినీ దగ్గరకు చేర్చడమే నా లక్ష్యం. దేశంలో దానం చేయాలన్న ప్రవృత్తిని మేల్కొలపాలి. ఒక ప్రభంజనాన్ని సృష్టించాలి. ఆ ప్రేరణే నన్ను ముందుకు నడిపిస్తున్నది. భూదాన యజ్ఞానికి మూలం గాంధీజీయే!

పవనార్ నుంచి ఢిల్లీ వరకు పాదయాత్ర సాగింది. అప్పటికి సుమారు 35 వేల ఎకరాల భూమి దాన రూపంలో లభించింది. భారతీయుల సంస్కృతి విశేషాలతో విలసిల్లిన ఈ భూఖండంలో శాంతియుతంగా సాగిన ఈ ఉద్యమానికి ప్రజల సహకారం పూర్తిగా లభించింది. దేశంలో మొత్తం 30 కోట్ల ఎకరాల భూమి ఉన్నది. ఆ మొత్తంలో 6వ భాగం ఇమ్మని కోరాను. భారతదేశంలో గల ఒక్కొక్క కుటుంబంలో సగటున ఐదు మంది చొప్పున ఉన్నారు. ఆ కుటుంబంలో మరొకణ్ణి చేర్చుకోమని చెప్పాను. సామాన్య బీద ప్రజానీకమే ఆరో వ్యక్తి. అందువల్లనే ఆ ఆరో వ్యక్తి కోసం నేను మొత్తం భూమిలో ఆరో భాగం ఇమ్మని కోరాను.

"నేను చేస్తున్నదంతా ఏమిటి? నా ఉద్దేశం ఏమిటి? నేను మార్పు కోరుతున్నాను. మొదట హృదయ పరివర్తనం. తరువాత జీవన పరివర్తనం. తరువాత సమాజ పరివర్తనం. ఈ విధంగా మూడు విధాల మార్పులు అంటే మూడు రకాల విప్లవాలు రావాలని నా ఆకాంక్ష." నేను మొదటి నుంచి న్యాయం, అధికారం అనే ప్రాతిపదిక మీద భూదానాన్ని గురించి ప్రస్తావిస్తూ ఉన్నాను. న్యాయం అంటే చట్టపరమైన న్యాయం కాదు. నేను కోరేది భగవంతుని విధానం ప్రకారం లభించే న్యాయం. స్వరాజ్య శాస్త్రం అనే నా గ్రంథంలో ఈ విషయం స్పష్టంగా పేర్కొన్నాను. మనం చట్టరీత్యా భూమిని సంపాదించాలి.

నేను భూ సమస్యను శాంతియుతంగా పరిష్కరించాలని కోరుకున్నాను. భారతదేశమంతటా భూదానాన్ని గురించి ఒక్కొక్క సభ జరుగుతూ ఉండేది. భూమిని ఇమ్మని నేను ప్రజల్ని కోరడం, వాళ్ళు భూదానం చేయడం ముమ్మరంగా సాగింది. ఒక ఏడాదిలో ఒక లక్ష ఎకరాల భూమి దాన రూపంలో లభించింది. నా ఆనందానికి అవధులు లేవు.

పాదయాత్ర చేస్తున్నప్పుడు ఎన్నో అనుభవాలు కలిగాయి. వాటినన్నింటిని రెండు మాటల్లో క్రోడీకరించి చెబుతున్నాను. నా అనుభవాన్ని టూకీగా ఎలా చెప్పాలా అని యోచించాను. సాక్షాత్కారం అనే మాటనాకు గోచరించింది; ఈ రూపంలో నిజంగా నాకు లభించింది దేవుని సాక్షాత్కారమే! మనిషి మనస్సులో మంచితనం ఉంది. దాన్ని వెలికి తీయవచ్చుననే కృతనిశ్చయంతో నేను పని చేశాను. అందుకు భగవంతుడుఈ రూపంలో నా ముందు సాక్షాత్కరించాడని నా దృఢవిశ్వాసం. మనిషి మనస్సు ఈర్ష్య, అసూయ, మాత్సర్యం, లోభం మొదలయినవాటికి నిలయం అని విశ్వసించి బయలుదేరి ఉంటే నాకు ఆ గుణాలే దర్శనం ఇచ్చి ఉండేవి. అలా జరగలేదు. భగవంతుడు అనుగ్రహించాడు. దేవుడు కల్పవృక్షం వంటివాడు. మనం ఏరూపంలో కోరుకుంటే ఆ రూపంలో దర్శనమిస్తాడనే సత్యాన్ని నేను తెలుసుకోగలిగాను.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.com

## అభ్యాస వేదిక

### అర్థాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| స్థితప్రజ్ఞుడు | = | ఇంద్రియ నిగ్రహం కలవాడు | నిక్షిప్తం | = | ఇముడ్చుకున్నది |
| ఆకాంక్ష | = | కోరిక | ఘనకార్యం | = | గొప్ప పని |
| తార్కాణం | = | నిదర్శనం | ఔదార్యం | = | ఉదార స్వభావం |
| సుగమం | = | సులభం | మహత్తరమైన | = | గొప్పదైన. |

### ప్రశ్నలు

1. వినోబా భావేను గురించి రాయండి.
2. భూసమస్యను ఎలా పరిష్కరించాలని వినోబా భావించారు?
3. వినోబాకు పోచంపల్లిలో ఎలాంటి అనుభవం ఎదురైంది?
4. వినోబా గ్రామాలకు వెళ్ళడం వల్ల ఏమి గ్రహించారు?
5. వినోబా భూదాన ఉద్యమాన్ని చేపట్టడానికి గల కారణమేంటి?
6. మీ పాఠం ఆధారంగా భూదాన ఉద్యమాన్ని గురించి రాయండి.
7. వినోబా శివరాంపల్లికి ఎందుకు వెళదామనుకున్నారు?

### ఉపాధ్యాయులకు సూచన

1. స్వాతంత్ర్య సమరంలో జరిగిన మరికొన్ని ఉద్యమాలను విద్యార్థులకు తెలపండి.

### విద్యార్థులకు సూచన

1. ఉద్యమాలను చేపట్టిన మరికొంత మంది స్వాతంత్ర్యోద్యమ నాయకులను గురించి తెలుసుకోండి.

www.Padasalai.Net



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

XII Std Tamil Chap_04.indd 73 13-05-2019 17:59:20

www.Padasalai.Net www.Trb Tnpsc.com

# 4 ఉపవాచకం 4.3. చిరుతొండనంబి కథ



బదరికాశ్రమంలో దుర్వాస మహర్షి చేత శపించబడిన తుంబురుడనే ప్రమథుడు కంచిలో ఒక ప్రసిద్ధమైన వైశ్యవంశంలో చిరుతొండనంబి అనే పేరుతో జన్మించి, పరమశివభక్తుడైనాడు. శాపగ్రస్త అయిన అప్సరస కూడా కంచిలోనే కౌశిక గోత్రజులైన వైశ్యవంశంలో తిరువెంగనాంచిగా పుట్టి ఈ జన్మలో అతనికి భార్య అయింది. వారికి సిరియాలుడు అనే కుమారుడు పుట్టాడు. ఈ దంపతులు శుద్ధ వీరశైవాచార పరాయణులు. చిరుతొండనంబి జంగమయ్యలు వచ్చి ఏదడిగినా లేదనకుండా ఇవ్వాలని వ్రతం చేపట్టాడు.

ఒకనాడు ఒక జంగమయ్య చిరుతొండనంబి ఇంటికి వచ్చి శివుని అభిషేకానికి తూమెడు చెరుకురసం ఇమ్మని అడిగాడు. దానికోసం నూరు చెరుకుగడలు మోపుగా కట్టాడు చిరుతొండనంబి. కాని ఆ మోపుని ఎత్తలేక పోయాడు. అప్పుడు శివుడు వచ్చి అతనికి సాయం చేశాడు. చిరుతొండనంబితో కలిసి చెరుకు రసం తీశాడు. చెరుకురసం గానుగాడడం వలన శివుడికి చెమటపట్టింది. కాని కైలాసంలో నాట్యం చేస్తున్న అప్సరసల నాట్యం చూడడం వలన శివునికి చెమట పట్టిందని భావించి, కోపించిన పార్వతీదేవి తన చేతిలోని తామరపువ్వుతో ఒక దెబ్బ కొట్టింది.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

అప్పుడు చిరునవ్వుతో శివుడు పార్వతికి, తనకు చెమట పట్టడానికి గల కారణాన్ని చెపుతూ చిరుతొండనంబి కథ చెప్పాడు. పార్వతీదేవి ఆ పరమభక్తుణ్ణి చూడటానికి కంచికి తీసుకుపొమ్మని కోరింది. శివుడు చిరుతొండని వ్రత దీక్షను పరీక్షించుటకై ఇరవైఒక్కరోజులు కంచిలో అకాల వర్షాలు కురిపించమని ఆనతిచ్చాడు. విపరీతమైన వర్షాలు కురవడం వలన ఊళ్ళో ఉన్న వాళ్ళందరూ ఊరువిడిచి వెళ్ళిపోయారు. చిరుతొండడు తన వ్రతం ప్రకారం ఒక జంగముడు కూడా రాకపోయేసరికి వాడవాడలూ వెతికాడు. అప్పుడు ఒక పూలతోట మధ్యలో పాడుబడిన గుడిలో ఎనభై ఏళ్ళ ముసలి జంగం, అతని కాళ్ళొత్తుతున్న గుడ్డి అవ్వ కనపడ్డారు. చిరుతొండడు ఆ ముసలి జంగమయ్యను భోజనానికి పిలిచాడు. ఆ జంగమయ్య "నేను ఘోరమైన నిరాహారవ్రతం చేస్తున్నాను. ఆ వ్రతాన్ని ముగించాలంటే బ్రాహ్మణ క్షత్రియ వైశ్య జాతుల్లో ఒక చిన్నవాడిని, అతని తల్లిదండ్రులే చంపి ఆ మాంసాన్ని వండి వడ్డిస్తే, శివునికి నైవేద్యం పెట్టి తింటాను. నాతో పాటు ఆ ఇంటి యజమాని అతని కొడుకు కూడా భోజనం చెయ్యాలి" అన్నాడు. అందుకు చిరుతొండడు అంగీకరించాడు. నీ భార్యను కూడా అడిగిరమ్మన్నాడు. ఆమె కూడా అందుకు అంగీకరించింది. చిరుతొండడు ఆ ముసలి జంగమయ్య దంపతులను తనతో తీసుకువచ్చాడు.

అప్పుడు శివుడు మారువేషంలో గురువుగారింట్లో చదువుకుంటున్న సిరియాలుడి దగ్గరకు వెళ్ళి నీ తండ్రి నిన్ను చంపబోతున్నాడు. ఎక్కడికైనా పారిపొమ్మన్నాడు. అందుకు సిరియాలుడు సంకోచించకుండా "శివభక్తుల కోసం శరీరాన్ని అర్పించటానికి నేను సిద్ధమేనన్నాడు.

వీడు తండ్రికంటే అధికుడుగా ఉన్నాడని అతనిని మూర్ఛిల్లచేసి వెళ్ళిపోయాడు. సిరియాలుని తల్లి తిరువెంగనాంచి మనసు మార్చాలని పార్వతి పదహారు సంవత్సరాల పచ్చి బాలింతరాలుగా వారింటికి వచ్చింది. జంగమురాలి వేషంలో వచ్చిన పార్వతీదేవి తన పిల్లవాడికి కొంచెం పాలు ఇమ్మని తిరువెంగనాంచిని అడిగింది. పిల్లవాణ్ణి చంపటానికి అంతరాయం కలిగించాలన్న ఆలోచనతో "అమ్మా వాడవాడలా ప్రజలంతా మీరు నిర్దాక్షిణ్యంగా మీ పిల్లవాణ్ణి చంపి ఒక జోగికి భోజనంగా పెట్టబోతున్నారని" అనుకుంటున్నారు. జోగులు నవనిధులు సంపాదించటానికి ఇటువంటి కపటోపాయాలు చేస్తూ ఉంటారు. నీ కొడుకును చంపటం ఉచితం కాదు. "ఆవగింజంత విభూతి పూసుకుంటే గుమ్మడికాయంత వెఱ్ఱి పుడుతుందన్నట్లు" నీ భర్త బుద్ధిహీనుడై కొడుకును చంపదలచాడేమో అని ఆ తల్లి మనస్సులో వాత్సల్యం కలిగేలా మాట్లాడింది.

తిరువెంగనాంచి ఆ మాయా జంగమురాలి మాటలు పట్టించుకోలేదు. మామూలుగా పాలుపోసి, అమ్మా! శివునికి, శివయోగికి భేదం లేదు. శివుడే కర్త, శివుడే భోక్త నీకాలస్యమౌతోంది, బాలెంతరాలివి బిడ్డ ఆకలితో ఏడుస్తూ ఉంటాడు వెళ్ళు. ఎప్పుడు పాలు అవసరమైనా మా ఇంటికి వస్తూవుండు అని నమస్కరించి తన పనుల్లో ఉండగా పార్వతీదేవి అక్కడి నుంచి అంతర్థానమైంది.

చిరుతొండనంబి ఇంటికి వచ్చి తన భార్యతో గురువుగారి ఇంటి నుండి పిల్లవాణ్ణి తీసుకురా! అన్నాడు. ఆమె అలాగేనని గురువుగారింటికి వెళ్ళి చదువుకుంటున్న పిల్లవాణ్ణి తీసుకురాగా, మేనత్తలు ప్రేమతో చేసి పంపిన పిండివంటలను తేనెలో, నేతిలో ముంచుకొని తింటూ తల్లిదండ్రులను ఊరిస్తూ సిరియాలుడు ఇంటి ముందు ఆడుకొనుచుండెను. అప్పుడు తల్లిదండ్రులతని జడలు విప్పి సంపంగి నూనె అంటి వొళ్ళంతా జవ్వాదితో నలుగు పెట్టి పన్నీరు పోసి నూరిన పసుపు కస్తూరి కలిపిన గంధం సీకాయపొడితో వొంటి జిడ్డు పోగొట్టి, విభూతి రేఖలుపెట్టి పిల్లవాణ్ణి అలంకరించారు.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

"కుమారా! ఒక భైరవయోగి వ్రత దీక్షను ముగించటానికై నిన్ను ఆహారంగా చేసి భోజనం పెట్టబోతున్నాం. నీ మనసులో ప్రాణం పోగొట్టుకుంటున్న బాధలేదుకదా! అని అడిగాడు. అప్పుడు సిరియాలుడు నాకీ జీవితం మీద మమకారంలేదు. చావు అంటే భయంలేదు. జంగముల కొరకు మీరు పాటించెడి వ్రతాన్ని పూర్తిచేయుటకు నేను సిద్ధంగా ఉన్నాను. నన్ను చంపుతున్నందుకు మీరేం బాధపడకండి అంటూ సిరియాలుడు చేతులు జోడించి నమస్కరిస్తూ నిల్చున్నాడు. అప్పుడు చిరుతొండనంబి, భక్తతత్పరుడై నిల్చున్న కుమారున్ని చూసి "నాయనా! వీరశైవవ్రతా! నీ మనస్సులో ఏమి అనుమానాలు పెట్టుకోకు. మాపై ప్రేమ, స్నేహం వద్దు. నాలుక చివర పంచాక్షరీ మంత్రాన్ని నిలుపు. అదే మోక్షదాయకం" అని చిరుతొండనంబి రవ్వంత కూడా సంకోచం లేకుండా శివుని ధ్యానిస్తూ పిల్లవాడి మెడమీద పదునైన కత్తి పెట్టగానే తలతెగి కిందపడింది. ఏ మాత్రం కళ తప్పకుండా చిరునవ్వుతో నిద్ర పోతున్నట్లుగా ఉన్న పిల్లవాడి తలను చూసి తల్లిదండ్రులు ఆనందాన్ని పొందారు. పందెంలో గెలిచినట్లు అప్పు తీర్చినట్లు ఆ దంపతులు వీరశైవ వ్రతాన్ని నడిపారు.

సిరియాలుడి మాంసాన్ని షడ్రసోపేతంగా అమృతపాకంగా వండిన తిరువెంగనాంచి, చందనిక జంగమ దంపతులకు భోజనం సిద్ధమైనదని చిరుతొండనంబితో చెప్పారు.అప్పుడు ఆ ముసలి దంపతులను నంబి తీసుకువచ్చాడు.

భోజన పాత్రలు శుభ్రంగా తోమి శాలలోకి చేర్చారు. పన్నీటితో అలికి రత్నకంబళిని పరిచారు. దేవతార్చనకు ధూపదీపాలు సమకూర్చి కర్పూరంతో ముగ్గులు పెట్టారు. ఎడమ పక్కన రాగిపళ్ళెంపెట్టి గరగతో నీళ్ళు పెట్టారు. అయ్యగారి భోజనానికి అన్నీ సిద్ధమైనాయని చెప్పగా నంబి ముసలి జంగమయ్యను ముసలి అవ్వను తీసుకువచ్చాడు. వారి పాదాలు కడిగి ఆ నీటిని దంపతులిద్దరూ స్వీకరించారు. వారికి లేత, ముదురుకాని వెడల్పైన అరిటాకు కడిగిపెట్టి పాయసం, భక్ష్యాలు, పప్పు, చెఱుకురసం, ద్రాక్షరసం, ఆవుపాలు, తేనె, పంచదార, నెయ్యి, పెరుగు మొదలైన వానితో పాటు ముద్దుల కొడుకు మాంసంతో చేసిన వంటలు చక్కని అన్నంతో ఇద్దరికీ వడ్డించి పరమేశ్వరా! అమృతాహారాన్ని ఆరగించి రక్షించమని దంపతులిద్దరూ నమస్కరించారు.

భైరవయోగి పసిపాపని, మాంసపు కూరలని పరిశీలించి తలమాంసం లేదని కొడుకుమీద ప్రేమతో దానిని వండలేదనీ, దీనితో తన వ్రతం భగ్నమైందనీ గొడవచేశాడు. అదివిని చిరుతొండనంబి భయపడి భార్యవంక చూశాడు. చందనిక సిద్ధంచేసి ఉంచిన తలమాంసం తెచ్చి వడ్డించింది. యోగి సంతోషించాడు. చిరుతొండనంబితో నీవు నా పక్కన కూర్చొని తినకుండా, నేను తిననని, ఇంటి పిల్లవాడు కూడా తనతోపాటు భోజనానికి కూర్చోవాలనే మరొక నియమం ఉన్నదని చెప్పాడు. మగబిడ్డడు లేని ఇంట్లో భోజనం చేయరాదు. నీ కుమారుణ్ణి రప్పించు అప్పుడారగిస్తాం అన్నాడు.

అప్పుడు నంబి తన కుమారుడు ఆడుకోవటానికో, చదువుకోవటానికో వెళ్ళాడని పిలిపిస్తాననీ ఇంతలో కూరలు చల్లారిపోతాయి కావున భోజనం ప్రారంభించమనీ వేడుకొన్నాడు. అప్పుడా యోగి నీ భార్యను గొంతెత్తి నాలుగు దిక్కులా పిలవమను. పిల్లవాడు వస్తే పక్కన కూర్చుండ బెట్టుకుని కలిసి భోజనం చేద్దాం. రాకపోతే మనమిద్దరం భోజనం చేద్దాం అన్నాడు. అంతట తిరువెంగనాంచి తన దుఃఖాన్ని దిగమింగుకుని "సిరియాల.. సిరియాల.." అని గొంతెత్తి పిలిచింది. అప్పుడు సిరియాలుడు ఆ వంటకాల నుండి పునర్జీవుడై పరుగెత్తుకొని వచ్చాడు.

చిరుతొండనంబి – తిరువెంగనాంచి వచ్చినవారు సామాన్యులుకారని సాక్షుత్తు పార్వతీపరమేశ్వరులేనని గుర్తించి ఆనంద భాష్పాలతో ఆ జంగమ దంపతులకు ప్రణమిల్లారు.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

అప్పుడు పరమేశ్వరుడు ప్రత్యక్షమయ్యాడు. చిరుతొండనంబి భక్తితో భగవంతుణ్ణి స్తుతించాడు. చిఱుతొండనంబీ! నీవు తుంబురుడవు, సిరియాలుడు కుమారస్వామి, తిరువెంగనాంచి గంధర్వ కన్య, చందనిక అప్సరస, మీరందరూ శాపం కారణంగా మానవులుగా జన్మించారు. మీరు నన్ను సేవిస్తూ మీ శరీరాలతో కైలాసానికి రండి అన్నాడు శివుడు.

అప్పుడు చిరుతొండనంబి స్వామీ! కంచిలో ఏడువాడల్లో వేయిగోత్రాల వైశుల్యం ఉన్నాం. మేమందరం వీరశైవ వ్రతాన్ని ఆచరిస్తున్నాం. ఇటువంటి బంధువుల్ని వదలి నేనొక్కణ్ణీ రాలేను. అందర్నీ తీసుకుపోతానంటే వస్తా లేకపోతే నువ్వే ఇక్కడికిరా, మేమంతా ప్రమథగణంగా నిన్ను సేవిస్తాం అన్నాడు. దానికి శివుడు కరుణతో అంగీకరించి ఏడువాడలవారూ కలిసిరండి ఇది నేను నీకిస్తున్న వరం అని ఆనతిచ్చాడు. ఆ క్షణంలో ఏడువాడల వైశ్యులూ అన్ని జీవరాశులతో కలిసి ఆకాశమార్గంలో కైలాసానికి చేరుకొన్నారు.

## అభ్యాస వేదిక

### ప్రశ్నలు

1. చిరుతొండనంబి గుణశీలాలను తెలపండి?
2. జంగమురాలి మాటలకు తిరువెంగనాంచి ఏమని బదులు చెప్పింది?
3. చిరుతొండనంబి వ్రతదీక్ష గురించి రాయండి?
4. పరమేశ్వరుడు ప్రత్యక్షమై చెప్పిన మాటలు రాయండి?
5. సిరియాలుని త్యాగశీలత గురించి రాయండి?

www.Padasalai.Net



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.com

5 పద్యభాగం

# 5.1. స్వాతంత్ర్యం

– కాళోజీ నారాయణరావు



## కవి పరిచయం

కాళోజీ కర్ణాటక రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా 'రట్టిహళ్ళి' గ్రామంలో 1914 సెప్టెంబరు 9న జన్మించారు. వీరి తల్లిదండ్రులు రమాబాయమ్మ, రంగారావు. కాళోజీ అసలు పేరు 'రఘువీర్ నారయణ్ లక్ష్మీకాంత్ శ్రీనివాసరావు రామరాజా కాళోజీ'. తరువాత తన పేరును నారాయణరావుగా మార్చుకొన్నారు. 'కాళోజీ' అనేది ఆయన ఇంటి పేరు. అదే వ్యవహార నామంగా మారిపోయింది.

'జీవన గీత' కు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే ఉత్తమ అనువాద రచన అవార్డు, బూర్గుల రామకృష్ణారావు మెమోరియల్ మొదటి అవార్డు, గురజాడ అవార్డు, ఉండేల మాలకొండా రెడ్డి విజ్ఞాన పీఠం అవార్డు, రామినేని ఫౌండేషన్ అవార్డు వంటివి కాళోజీకి వచ్చిన వాటిలో కొన్ని మాత్రమే. ఈయనను కాకతీయ విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్‌తో గౌరవించింది. భారతప్రభుత్వం 1992లో 'పద్మభూషణ్', 1996లో 'పద్మవిభూషణ్' బిరుదలతో సత్కరించింది. కాళోజీ ప్రజాకవి.

కాళోజీ 'నా గొడవ' – ఆయన ఏడు దశాబ్దాల సుదీర్ఘకాలంలో రాసిన కవితలు, చెప్పిన కథలు. దాదాపుగా ఆయన కవితలన్నింటికీ 'నా గొడవ' సర్వనామం. అణాకథలే కాక నా భారతదేశ యాత్ర, జీవన



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

XII Std Tamil Chap_05 Folder.indd 78 13-05-2019 18:21:39

www.Padasalai.Net www.Trb Tnpsc.com

గీత వంటి అనువాదాలు; తుది విజయం – మనది విజయం, కాళోజీ కథలు, బాపూ! బాపూ!! బాపూ!!! అన్నవి ఆయన ముద్రిత రచనలు. 'ఇది నా గొడవ' (కాళోజీ ఆత్మకథ)తో పాటు 1953 నుంచి 2001 సెప్టెంబరు వరకు 'నా గొడవ' శీర్షికతో ఆయన రచనలు అనేకం, అనేకసార్లు అచ్చయినాయి. అంజలి, ఖలీల్ జిబ్రాన్ కవితలకు అనువాదాలు, భారతీయ సంస్కృతి ఆయన అముద్రితా రచనలు.

కాళోజీ 'నేను ప్రస్తుతాన్ని, నిన్నటి స్వప్నాన్ని, రేపటి జ్ఞాపకాన్ని, గతానికి శిఖరాన్ని, భావికి ఆధారాన్ని' అంటూ తన కవితా లక్ష్యాన్ని ప్రకటించాడు. 'పుట్టుక నీది, చావు నీది, బ్రతుకంతా దేశానిది' అని లోక్‌నాయక్ జయప్రకాష్ నారాయణ్‌ను గూర్చి కాళోజీ అన్న మాటలు కాళోజీకి కూడా వర్తిస్తాయి.

2002 నవంబరు 13న కన్నుమూశారు.

ప్రస్తుత పాఠ్యభాగం 'నా గొడవ' అనే కవితా సంపుటిలోని పరాభవ వసంతం నుంచి గ్రహించబడింది.

## పాఠ్యభాగ నేపథ్యం

స్వేచ్ఛ పేరిట విచ్చలవిడిగా వ్యవహరించే వారికి, స్వాతంత్ర్యమంటే స్వైర విహారం కాదని, బాధ్యత తెలుసుకొన్న స్వేచ్ఛే స్వాతంత్రమని ఈ కవిత నొక్కి చెబుతుంది. నీతియుక్తంగా శ్రమించే చిత్తవృత్తి, నమ్మకంగా ఉండడం, అవగాహన కలిగిన ఓటరుగా ఉండటం, మిత వ్యయం చేస్తూ జాతి ధనాన్ని పెంచే కృషి చేయడం స్వతంత్రతా లక్షణాలని ఈ పాఠం సారాంశం. బాధ్యతల్ని తలత్తెకొని, సామాజిక, సాంస్కృతిక, రాజకీయ అవగాహనతో, జాతి గౌరవాన్ని నిలుపుతూ మెలగడమే స్వాతంత్ర్యమని చెప్పడమే ఈ పాఠ్యభాగ ఉద్దేశం.

1. స్వాతంత్ర్యంబన సఖుడా!
స్వైర విహారంబు గాదు
స్వైర విహారుల కెపుడు
స్వాతంత్ర్యం బచ్చిరాదు.

2. బాధ్యత ఎరుగని స్వేచ్ఛ
బానిసత్వ లక్షణము.
బాధ్యత యెరిగిన స్వేచ్ఛ
స్వాతంత్ర్యపు రక్షణము.

3. విచ్చల విడి వర్తనమే
స్వేచ్ఛా స్వాతంత్ర్యంబని
భావించెడి వారెవ్వరు
బాధ్యత గల పౌరులవరు.

4. నీతియుక్తమైన శ్రమము
చేతకాని వారందరు
జాతి ధనము దిగమ్రింగెడి
బాతాఖానీ నేతలు.

5. రాజకీయములు 'సట్టా
బాజా'రనుకొను వారికి
చేజిక్కిన కాని కాసు
కాజేయుటె కర్తవ్యము.

6. విత్తనాల గింజలతో
విందులారగించువారు
విత్తి, పెంచి పండించెడి
చిత్తవృత్తి మెచ్చలేరు.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

XII Std Tamil Chap_05 Folder.indd 79 13-05-2019 18:21:39

7 నూటికి యెనుబదియైదు
మేటి కాపులుండు పుడమి
కూటికి బిచ్చము నెత్తుట
లోటెగాదు సిగ్గుచేటు.

8. ఉమ్మడి సంసారంబున
నమ్మకంబు లేనివారు
నమ్మకద్రోహము తప్పని
నమ్మరు నమ్మించుతారు.

9. పాడికి కాడికి అందని
దూడలు, కోడెలు రైతుకు
వశముగాని పసరాలు
పశుధనము కాజాలవు.

10. పచ్చని చేలను మేయుచు
విచ్చలవిడిగా తిరిగెడి
దొంగగొడ్లు యేరికైన
బెంగబెట్టు చేటుగూర్చు.

11. పనిదొంగలు పరభృతులు
ప్రతి పదేండ్లకొక్కసారి
జనాభాలో చేరువారు
జాతిధనముగాజాలరు.

12. విచ్చలవిడి వర్తనంబు
విశృంఖల జీవనంబు
సంఘ జీవితమునకెపుడు
సంక్షోభము సంహారము.

13. ఆర్జించెడివారు లేక
ఆరగించు వారుండిన
అమరతరువు కుబేరాస్తి
ఆగలేవు అంతమొందు.

14. శక్తిమంతులగువారలు
శక్తి వంచనంబు లేక
శ్రమల కోర్చునాడు గాని
జాతి ధనము పెంపొందదు.

15. తంజావూరీ రాజుల
తరహా లాలస గలిగిన
లాంఛనాల ఓహోలే
రమ్యనవ్య కవిత్వాలు.

16. స్వాతంత్ర్యంబన సఖుడా!
స్వైర విహారంబు గాదు
స్వైర విహారుల కెప్పుడు
స్వాతంత్ర్యం బచ్చిరాదు.

## భావాలు

1. ఓ స్నేహితుడా! స్వాతంత్ర్యము అంటే స్వేచ్ఛగా తిరగడం కాదు. ఇష్టము వచ్చినట్లు స్వేచ్ఛగా తిరిగేవారికి స్వాతంత్ర్యము వల్ల ఎప్పుడూ ప్రయోజనం ఉండదు.

2. తన బాధ్యత ఏమిటో తెలియని స్వేచ్ఛ బానిసత్వానికి గుర్తు. తన బాధ్యత తెలిసి నడుచుకొనే స్వేచ్ఛ స్వాతంత్ర్యాన్ని రక్షిస్తుంది.

3. ఇష్టం వచ్చినట్లు నడుచుకోవడమే స్వేచ్ఛా స్వాతంత్ర్యాలని భావించేవారు ఎవరూ బాధ్యత కలిగిన పౌరులు కారు.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

4. నీతితో కష్టపడి శ్రమించి పనిచేయడం చేతకాని వారంతా, జాతి యొక్క ధనాన్ని (ప్రజల సొమ్ము) తినివేస్తూ కేవలం మాటలు చెప్పే నాయకులు.

5. రాజకీయాలంటే కూరగాయల బజారు అనుకొనేవారికి, తమ చేతికి లభించిన డబ్బును దొంగిలించడమే కర్తవ్యం.

6. విత్తనాల గింజలను భూమిలో నాటితే అవి మొక్కలుగా పెరిగి పంటలు పండి పదిమంది తినడానికి ఉపయోగపడుతాయి. విత్తనాల గింజలను భూమిలో నాటకుండా విత్తనాల గింజలనే తినేసేవారు, విత్తనాలు నాటి పంటలను పండించే వారి మనస్తత్వాన్ని ప్రశంసించలేరు. (స్వాతంత్ర్యం ఇచ్చే ఫలాన్ని కాకుండా స్వాతంత్ర్యాన్నే తినాలనుకొనేవారి గురించి ఇది చెప్పబడింది).

7. దేశ ప్రజలలో నూటికి ఎనభైఐదు మంది వ్యవసాయదారులు ఉన్నా తిండికోసం యాచించడం అన్నది లోటయిన విషయం. ఇది సిగ్గులేనితనం.

8. ఉమ్మడి సంసారం సాగించడంలో మంచి ఉందని విశ్వసించని ప్రజలు, నమ్మకద్రోహం చేయడం తప్పని వారు నమ్మరు. కాని ఇతరులను నమ్మకద్రోహం చేయడం తప్పని నమ్మిస్తారు.

9. పాలు ఇయ్యడానికి దుక్కుదున్నడానికీ, బండ్లు లాగడానికీ పనికిరాని దూడలూ, గిత్తలూ రైతుకు పనికిరాని పశువులూ, పశుధనం కింద లెక్కకురావు.

10. పచ్చగా ఉన్న చేలలో పడితింటూ స్వేచ్ఛగా తిరిగే దొంగ పశువులు ఎవరికైనా మనోవ్యధను కల్గిస్తాయి. నష్టాన్ని చేకూరుస్తాయి.

11. కష్టించి పనిచేయకుండా తప్పించుకు తిరిగే సోమరిపోతులూ, ఇతరుల కష్టంపై ఆధారపడి బ్రతికే సోమరులూ కేవలం పది సంవత్సరాలకు ఒకసారి లెక్కపెట్టే జనాభా లెక్కలలో లెక్కకు మాత్రమే పనికివస్తారు. అంతేకాని వారు జాతీయ సంపదగా లెక్కలోకిరారు.

12. విచ్చలవిడిగా నడుచుకోవడం, నిరాటంకంగా జీవించడం అనేవి సంఘ జీవితానికి అధికమైన సంతాపాన్ని, ప్రళయాన్ని కల్గిస్తాయి.

13. సంపాదించే వారు లేక, కేవలం తినేవారు మాత్రమే ఉన్నట్లయితే మన వద్ద అడిగిన సంపదలన్నీ ఇచ్చే కల్పవృక్షమూ, కుబేరునికి ఉన్నంత ఆస్తి ఉన్నా, అవి నిలబడవు, నశిస్తాయి.

14. శక్తి కలవారు, వారి శక్తికొద్దీ శ్రమపడితేనే జాతి సంపద అభివృద్ధి అవుతుంది.

15. తంజావూరును పాలించిన రఘునాథరాయలు, విజయ రాఘవనాయకుడు వంటి శృంగారాసక్తి గల రాజుల ఓహో అనే పొగడ్తలతో నిండినవే కొత్త కవిత్వాలు.

16. ఓ స్నేహితుడా! స్వాతంత్ర్యము అంటే స్వేచ్ఛగా తిరగడం కాదు. ఇష్టము వచ్చినట్లు స్వేచ్ఛగా తిరిగేవారికి స్వాతంత్ర్యము వల్ల ఎప్పుడూ ప్రయోజనం ఉండదు.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

XII Std Tamil Chap_05 Folder.indd 81 13-05-2019 18:21:39

www.Padasalai.Net

## అభ్యాస వేదిక

### అర్థాలు

| | | |
|---|---|---|
| స్వైరవిహారంబు | = | స్వేచ్ఛగా సంచరించడం |
| విహారులకున్ | = | తిరిగేవారికి |
| అచ్చిరాదు | = | కలిసిరాదు |
| స్వేచ్ఛ | = | స్వాతంత్ర్యం |
| విచ్చలవిడిగా | = | ఇష్టం వచ్చినట్లు |
| జాతి ధనం | = | ప్రజల సొమ్ము |
| బాతాఖాని నేతలు | = | కేవలం కబుర్లు చెప్పే నాయకులు |
| సట్టాబజారు | = | సంత |
| కానికాసు | = | డబ్బు, బంగారం |
| మేటికాపులు | = | శ్రేష్ఠమైన వ్యవసాయదారులు |
| పుడమి | = | భూమి |
| పాడికి | = | పాలు ఇవ్వడానికి |
| కాడికి | = | బండ్లు లాగడానికి, దున్నడానికి |
| దూడలు | = | పశువులు |
| కోడెలు | = | ఎద్దులు, దున్నపోతులు |
| వశముకాని | = | లొంగని |
| పసరాలు | = | పశువులు |
| ఏర్కైనా | = | ఎవరికైనా |
| బెంగబెట్టు | = | మనోవ్యధను కలిగించు |
| పనిదొంగలు | = | పనిచేయకుండా తప్పించుకు తిరిగేవారు |
| పరభృతులు | = | ఇతరుల కష్టంపై ఆధారపడి వారి సంపాదనను తినేవారు |
| వర్తనంబు | = | నడవడి |
| విశృంఖల జీవనంబు | = | అడ్డులేకుండా బ్రతకడం |
| సంక్షోభం | = | అధికమైన సంతాపం |
| సంహారం | = | ప్రళయం, నాశనం |
| ఆర్జించెడి వారు | = | సంపాదించేవారు |

www.Padasalai.Net



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

XII Std Tamil Chap_05 Folder.indd 82 13-05-2019 18:21:39

| | | |
|---|---|---|
| ఆరగించువారు | = | తినేవారు |
| అమరతరువు | = | కోరిన కోరికలన్నీ తీర్చే కల్పవృక్షం |
| జాతి ధనం | = | జాతి సంపద |

## సంధులు

1. వారెవ్వరు
2. కాపులుండు
3. కుబేరాస్తి
4. పౌరులవరు
5. విందులారగించు

## సమాసాలు

1. పశుధనం
2. జాతిధనం
3. నవ్యకవిత్వాలు
4. మేటికాపులు
5. పచ్చనిచేలు

## ప్రశ్నలు

1. కాళోజీ నారాయణరావు గూర్చి తెలపండి.
2. కాళోజీ నారాయణరావుగారికి లభించిన అవార్డులు తెలపండి.
3. స్వాతంత్ర్యమంటే ఏమిటి?
4. బానిసత్వ లక్షణాలేవి?
5. "ఆర్జించెడి వారు" లేకుంటే కుబేరాస్తి ఏమవుతుంది?
6. స్వాతంత్ర్యాన్ని గురించి కాళోజీ భావనను నిర్వచించండి.
7. బాతాఖానీ నేతలు ఎవరు? వారి ప్రవర్తన ఎలా ఉంటుంది?
8. స్వాతంత్ర్య దేశానికి సిగ్గుచేటైన విషయం ఏమిటి?

## ఉపాధ్యాయులకు సూచన

1. విద్యార్థులకు దేశభక్తిని పెంపొందించే రచనలు గూర్చి వివరించండి.

## విద్యార్థులకు సూచన

1. స్వాతంత్ర్య ఉద్యమాలకు సంబంధించిన కొన్ని కవితలను చదవండి.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com



www.Padasalai.Net

# 5 గద్యభాగం 5.2. అమరజీవి పొట్టిశ్రీరాములు

ఒక్కొక్క సత్కార్యసిద్ధికి ఒక్కొక్క మహాత్ముడు లోకంలో జన్మిస్తూ ఉంటాడు. స్వాతంత్ర్యం సిద్ధించాక ఆంధ్రులకు ప్రత్యేకంగా ఒక రాష్ట్రం కావాలని నిరాహారదీక్ష చేపట్టి ఆ నిరాహారదీక్షలో తత్కార్యసిద్ధికై అసువులు అర్పించిన త్యాగధనులు అమరజీవి పొట్టిశ్రీరాములు. అచ్చమైన గాంధేయవాది. గాంధీజీ మెచ్చిన ప్రియ శిష్యులు. హరిజనోద్ధరణకు బద్ధకంకణుడైన సత్కార్య దురంధరుడు.

## శ్రీరాములు పుట్టుక – బాల్యం



మద్రాసు జార్జిటౌన్ అన్నాపిళ్లై వీధి 163వ నెంబరు గృహంలో మహాలక్ష్మమ్మ, గురవయ్య దంపతులకు మూడవ సంతానంగా పొట్టి శ్రీరాములు 1901 మార్చి 16న జన్మించారు. వీరి పూర్వీకుల నివాసం నేటి ప్రకాశం జిల్లా కనిగిరి ప్రాంతంలోని పడమటి పల్లె. శ్రీరాములు శ్రీరామనవమి ఉత్సవ సమయంలో జన్మించడం వలన రామభక్తుడైన గురవయ్య తన కుమారునికి ఆ శ్రీరాముని పేరు పెట్టుకున్నారు. కొంతకాలానికి ఈ దంపతులకు నాలగవ సంతానంగా రంగయ్య అనే కుమారుడు జన్మించాడు. కుటుంబ పోషణ కోసం మహాలక్ష్మమ్మ ఇరుగుపొరుగు ఇళ్ళల్లో వడ్లు దంచి, ఆ కొంత సంపాదనతో కుటుంబాన్ని పోషిస్తూ వచ్చేది. చాకిరీ చేసి మరికొంత సంపాదించి కుటుంబ అవసరాలు తీర్చేది.

స్వయంకృషితో మనిషి దేన్నైనా సాధించవచ్చునని వయోభారంచేత ఏమీచేయలేని స్థితిలో ఉన్న భర్తను ఆమె ఊరడించేది. ఏదో విధంగా ఆ పెద్ద సంసారాన్ని ఈడ్చుకు వస్తున్న దశలోనే 1908లో గురవయ్య మరణించారు. అప్పటికి శ్రీరాములకు ఏడేళ్ళు మాత్రమే. ఆ పసి వయసులోనే ఆ లేత మనస్సుపై జీవితపు అతి కష్టతరమైన దారిద్ర్య సంఘటనల ముద్రలు బలంగా పడినాయి. తన తల్లి పడిన కష్టాలు, కష్టాలలో ఆమె సహన శక్తి, సమయస్ఫూర్తి, ఆయన ఆలోచనలపై చెరగని ముద్ర వేశాయి. గురవయ్య మరణానంతరం మహాలక్ష్మమ్మ కుటుంబ పోషణకు కందిపప్పు వ్యాపారాన్ని ప్రారంభించింది. వచ్చే కొద్దిపాటి సంపాదనతో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటూ అతికష్టంతో జీవనం సాగిస్తూ వచ్చారు. 1917లో శ్రీరాములు అన్నయ్య మరణించారు. కొంతకాలానికే అక్కయ్య గురవమ్మ కూడా కన్ను మూసింది. ఇలా పలు

www.Padasalai.Net



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

కష్టాలు ఆ కుటుంబాన్ని పీడిస్తున్నా శ్రీరాములు తల్లి మహాలక్ష్మమ్మ కుంగిపోకుండా చిన్న కుటీర పరిశ్రమ ప్రారంభించి పిల్లల్ని పోషిస్తూ వచ్చింది.

### విద్యాభ్యాసం–ఉద్యోగం

శ్రీరాములు విద్యాభ్యాసం ఇరవై యేళ్ళ వరకు చెన్నైలోనే జరిగింది. చెన్నైలో శ్రీరాములు విద్యాభ్యాసం మూడు పాఠశాలలలో జరిగింది. గోవిందప్ప నాయకన్ వీధిలోని వీధిబడిలోను, ఆదియప్ప నాయకన్ వీధిలోని ప్రోగ్రెసివ్ యూనియన్ సెకండరీ స్కూల్‌లోను, మింట్ స్ట్రీట్‌లోని హిందూ థియోలాజికల్ హైస్కూల్‌లోను శ్రీరాములు చదువుకున్నారు. ఆ తర్వాత బొంబాయిలో శానిటరీ ఇంజనీరింగ్ చదువు పూర్తి చేశారు. ఈ సమయంలో శ్రీరాములికి తన తల్లి పంపించిన డబ్బు చాలని పరిస్థితుల్లో కొన్ని ధర్మ సంస్థలు ఆయనకు ఆర్థిక సాయం చేశాయి. శానిటరీ ఇంజనీరింగ్‌లో డిప్లమా పొందిన శ్రీరాములకు రైల్వేలో ప్లంబరు ఉద్యోగం లభించింది. నెలసరి వేతనం 150 రూపాయలు. అసిస్టెంట్ ప్లంబర్‌గా బొంబాయి నుండి కల్యాణ్ స్టేషన్లు వరకు రైళ్లోనే తన విధులు నిర్వర్తించాల్సి ఉండేది. ఇలాంటి సమయంలో శ్రీరాములు తన మేనమామ కుమార్తె సీతమ్మను వివాహం చేసుకొని బొంబాయిలో కాపురం పెట్టారు. శ్రీరాములు జీవన వ్యయం ఎక్కువగా ఉండే బొంబాయిలో ఖర్చులు తట్టుకుంటూ వైద్యకళాశాలలో చదువుకుంటున్న తమ్ముడు రంగయ్య గుప్తకు డబ్బు పంపిస్తుండేవారు. 1928లో శ్రీరాములు తల్లి మరణించడంతో కుటుంబ భారం పూర్తిగా శ్రీరాములే భరించాల్సి వచ్చింది. శ్రీరాములు భార్య సీతమ్మ మగశిశువును ప్రసవించింది. కానీ ఆ శిశువు ఐదు రోజులకే కన్నుమూసింది. శ్రీరాములు తల్లి మరణించిన ఏడాదికే తన భార్య సీతమ్మ క్షయ వ్యాధితో మరణించింది.

### ఉద్యమాల్లో శ్రీరాములు

తల్లి, భార్య, సంతానం మరణంతో శ్రీరాములకు జీవితం శూన్యంగా తోచింది. తమ్ముడు, మేనల్లుళ్ల కోసం కొంతకాలం ఉద్యోగం చేశారు. అయితే పొట్టి శ్రీరాములకు ఆ ఉద్యోగ జీవితం సంతృప్తిని ఇవ్వలేదు. ఇహపరసుఖాలపై విరక్తి కలిగి తన జీవిత లక్ష్యాన్ని దేశ సేవ వైపు మళ్ళించాడు. శ్రీరాముల మనసును గాంధీజీ ఆకర్షించ సాగారు. తన జీవిత లక్ష్యం ఏమిటో ఆయనకు అర్థమైంది. కాషాయి వస్త్రాలు ధరించి సన్యాసాశ్రమం స్వీకరించకపోయినా శ్రీరాములు మానసికంగా సన్యాసి అయ్యారు. ఉద్యోగానికి రాజీనామా చేసి సబర్మతి ఆశ్రమంలో చేరి గాంధీజీ సన్నిధిలో దేశ సేవ చెయ్యాలని సంకల్పించారు. కొందరు మిత్రులు వారించినా ఆయన దృఢ సంకల్పం మారలేదు. ద్వితీయ వివాహం చేసుకోమని ఒత్తిళ్లు వచ్చాయి. ఆయనకు అప్పటికే ఐహిక సుఖాలపట్ల కోరిక నశించింది. సూరత్ వెళ్ళి గాంధీజీని కలుసుకున్నారు. యోగ్యులని నిర్ధారణ అయితే తప్ప గాంధీజీ ఆశ్రమంలో తేలికగా ప్రవేశం లభించదు. శ్రీరాములు తొలి పరిచయంలోనే గాంధీజీని ఆకట్టుకున్నారు. ఆశ్రమ ప్రవేశం లభించింది. ఉద్యోగం వదులుకున్నారు. ఆశ్రమవాసులు పాటించాల్సిన కఠిన నిబంధనలకు అలవాటు పడ్డారు. శ్రీరాములు 3 సంవత్సరాలు సబర్మతి ఆశ్రమంలో ఉన్నారు. ఖాదీ ఉత్పత్తికి సంబంధించి మంచి శిక్షణ పొందారు. గాంధీజీ రచనలను క్షుణ్ణంగా చదివేవారు. గాంధీజీ శిష్యులుగా నిర్మాణ కార్యక్రమాల్లో పాల్గొనసాగారు. మూడుసార్లు రాజకీయ నిర్బంధితులుగా కారాగారవాసం చేశారు. సత్యాగ్రహం, శాసనోల్లంఘనం వంటి ఉద్యమాల్లో అగ్రగామిగా ఉంటూ గాంధీజీ ప్రశంసలందుకొన్నారు. గుజరాత్ రాష్ట్రంలోనూ, వివిధ ప్రాంతాల్లోనూ, ఆంధ్ర రాష్ట్రమండలి కొమరవోలులోనూ, నిర్మాణ కార్యక్రమాల్లో పాల్గొని గొప్ప సేవ చేశారు. 1941 – 1942లో సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని జైలు శిక్ష అనుభవించారు. 1944లో నెల్లూరు కార్యక్షేత్రంగా ఖద్దరు ఉత్పత్తి, వ్యాప్తి కార్యక్రమాల్లో తీవ్రంగా కృషి చేశారు.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

XII Std Tamil Chap_05 Folder.indd 85 13-05-2019 18:21:40

## హరిజనోద్ధరణలో శ్రీరాములు

1946లో నెల్లూరు మూలపేటలోని వేణుగోపాలస్వామి ఆలయంలో హరిజనుల ప్రవేశం కోసం నిరాహారదీక్ష ప్రారంభించారు. ఆయన దీక్ష ఫలితంగా హరిజనులు ఆలయంలో ప్రవేశించగలిగారు. ఆ సంవత్సరంలోనే మద్రాసు ప్రభుత్వంచే హరిజనుల ఆలయ ప్రవేశం, హరిజనోద్ధరణకు సంబంధించిన రెండు శాసనాలను ఆమోదింప చేసేందుకు 23 రోజులు నిరశన దీక్ష చేశారు. ఆయన వజ్ర సంకల్పం ఫలించింది. 1948లో మూడోమారు వార్ధాలో నిరాహారదీక్ష 29 రోజులు సాగించారు.



పొట్టి శ్రీరాములు పదవుల కోసం, కీర్తి ప్రతిష్ఠల కోసం ఏనాడూ పోరాడలేదు. గాంధీజీ బోధించిన సత్యాహింసలు, హరిజనోద్ధరణ ఆయన జీవితాశయాలు. మిత్రుల వత్తిడిని కాదనలేక కొంత కాలం ఆంధ్రరాష్ట్ర గాంధీ స్మారక సంఘ కార్యదర్శిగా పనిచేశారు. తన జీవితపు చివరి దశలో నెల్లూరులో ఉంటూ హరిజనోద్ధరణకు నిర్విరామంగా పనిచేశారు. అంతే కాకుండా హరిజనోద్ధరణకు అందరూ పూనుకోవాలని రాసిన అట్టలను మెడకు, వీపుకు తగిలించుకుని ప్రచారం చేసేవారు.

త్యాగమే ధనంగా పెరిగిన ఆయన ముతక ఖద్దరు దుస్తులు ధరించి, నెల్లూరు పట్టణ వీధుల్లో దయగలవారు పెట్టిన ఆహారంతో బతికారు. కాళ్ళకు చెప్పులు గాని, తలపై గొడుగు గాని లేకుండా మండుటెండల్లో తిరుగుతూ జాతీయ ఉద్యమ ప్రచారం చేసేవారు. ఆ దేశభక్తుణ్ణి సామాన్యులు 'పిచ్చి శ్రీరాములు' అనేవారు. అవును దేశాభ్యుదయమనే పిచ్చి ఆయనకు పట్టింది.

## ఆమరణ నిరాహారదీక్ష పూర్వరంగం

జాతీయోద్యమం జరుగుతున్న రోజుల్లోనే ఆంధ్ర మహాసభలు జరిగాయి. స్వాతంత్ర్యానంతరం ఇది మరింత ఉధృతమైంది. మద్రాసు నగరం కోసం ఆంధ్రులు పట్టుపట్టారు. ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రం ఉండాలనే ఆకాంక్షతో పాటు మద్రాసు నగరాన్ని గురించి కూడా పొట్టి శ్రీరాములకు స్పష్టమైన అభిప్రాయాలు ఉన్నాయి. చిరకాలంగా మద్రాసు నగరంలో క్షీర నీర న్యాయంగా కలిసి మెలిసి జీవిస్తున్న ఆంధ్రులకు, తమిళులకు మధ్య కేంద్ర ప్రభుత్వం 'విభజించు పాలించు' అనే నీతిని అనుసరిస్తున్నదని ఆవేదన చెందారు. మద్రాసు నగర భవిష్యత్తు విషయమై అందరికీ ఆమోదయోగ్యమైన ఒక ఒప్పందాన్ని సాధించడానికి కృషి జరగాలని అందరి ప్రయోజనాలకు భద్రత కలిగించాలని విజ్ఞప్తి చేశారు.

దేశభక్త కొండా వెంకటప్పయ్యకు కుడి భుజంగా ఉంటూ ఆంధ్ర రాష్ట్రోద్యమంలో ప్రముఖ పాత్ర పోషించిన స్వామి సీతారామ్ గుంటూరు జిల్లాలోని 'కళ్యాణపురం'లో వినయాశ్రమం స్థాపించుకొని అక్కడే ఆమరణ నిరాహారదీక్ష ప్రారంభించారు. ఇది 1951 ఆగస్టు 16న జరిగింది. 30 రోజుల దీక్ష తర్వాత వారి ఆరోగ్య పరిస్థితి ఆందోళన కలిగించగా వినోబాభావే కల్పించుకుని తను రాజేంద్ర ప్రసాద్, నెహ్రూలతో చర్చ జరుపుతున్నానని వారు సుముఖంగానే ఉన్నారని వెంటనే దీక్ష విరమించమని కోరగా సీతారామ్ 35వ రోజున



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

XII Std Tamil Chap_05 Folder.indd 86 13-05-2019 18:21:40

విరమించారు. అయితే ప్రభుత్వం తర్వాత ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఆ రోజుల్లోనే గోరా కుమార్తె వివాహానికి విజయవాడ వెళ్తున్న శ్రీరాములును రైలు ఎక్కించడానికి సికింద్రాబాద్ స్టేషన్‌కు వచ్చిన ఆయన శిష్యుడు చిప్పాడ సూర్యనారాయణమూర్తి "స్వామి సీతారామ్ తమ నిరాహారదీక్షను కొనసాగించి ఆ దీక్షలో ఆత్మార్పణం చేసి ఉంటే ఆంధ్రరాష్ట్రం తప్పకుండా సిద్ధించేది కదా" అని అంటే, అప్పుడు శ్రీరాములు ఎవరో ఒకరు ఆత్మార్పణం చేస్తే తప్ప ఆంధ్రరాష్ట్రం రాదని సాలోచనగా అన్నారు. ఆ 'ఎవరో ఒకరు' తనే అనే సంగతి అప్పుడు పొట్టి శ్రీరాములకే తెలియదు. ఆ తర్వాత భీమవరంలోనూ, మద్రాసులోనూ టి. అమృతరావు, ప్రత్తి శేషయ్య మొదలైన కొంత మంది 'రిలే నిరాహారదీక్ష'లు సాగించారు. ఇదంతా పొట్టి శ్రీరాములు ఆత్మబలిదాన యజ్ఞానికి పూర్వరంగం.

ఆంధ్రరాష్ట్ర సమస్య అనేకమందికి, అనేక పార్టీలకు, అనేక అభిప్రాయాలకు, అనేక భావాలకు పుట్టినిల్లయింది. ఎవరి స్వార్థాలు, లాభాలు వారి వారికి ఉన్నాయి. అందరూ పరమార్థ దృష్టితో ఆలోచిస్తే తప్ప ఏకాభిప్రాయం రాదు. అధికారంలో ఉన్న మహా నాయకుల దృష్టి మార్చాలంటే నిష్కామ దృష్టితో నిశ్చితంగా ప్రాణాలు అర్పించడమే అని శ్రీరాములు నెల్లూరు నుంచి భాగవతుల లక్ష్మీనారాయణకు లేఖ రాశారు. టంగుటూరి ప్రకాశం వంటి నాయకులు నిరశన వ్రత దీక్షకు పూనుకుంటే ఎంత బాగుంటుదని శ్రీరాములు ఆశించారు కూడా. శ్రీ రాములు నిర్మాణ కార్యక్రమ దీక్షాపరుడు, సంఘసేవకుడేగాని రాజకీయనాయకుడుకాడు.. ఆయన ఆంధ్ర రాష్ట్ర స్థాపన వంటి రాజకీయ సమస్య కోసం నిరశన వ్రతం పూనడానికి రెండు అంశాలను కారణాలుగా విశ్లేషిస్తారు. ఒకటి – భారతదేశంలో భాషా ప్రయుక్త రాష్ట్ర స్థాపన జరిపితే తప్ప నిర్మాణ కార్యక్రమం పటిష్ఠంగా అమలు జరపడం అసాధ్యం, రెండు – గాంధీజీ నిర్యాణం తర్వాత ఆయన ప్రవచించిన సత్యాహింస సిద్ధాంతాలు, నిరశన వ్రతాలు ప్రజల్లో నవ్వులపాలు కావడం శ్రీరాములకు మనస్తాపం కలిగించింది. వాటి పట్ల గౌరవ భావం కలగాలంటే ఆ అస్త్రాలతోనే సాధించాలని సంకల్పించారు.

## నిరాహార దీక్షలో శ్రీరాములు

మద్రాసు రాష్ట్రం నుండి తెలుగువారు విడిపోవాలని, ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రం కావాలని ఎందరో నాయకులు ఉద్యమాలు చేపట్టినా సాధించలేకపోయారు. మద్రాసు రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్ర ప్రాంతం పట్ల ప్రదర్శిస్తున్న సవతి తల్లి దృష్టిని ఆయన గమనించారు. మద్రాసు నగరంపై ఆంధ్రులకు హక్కు ఉన్నదని ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం వల్లనే ఆంధ్రులు బాగుపడగలరని పొట్టి శ్రీరాములు భావించారు. మహర్షి బులుసు సాంబమూర్తి నిర్ణయించిన ముహూర్తానికి మద్రాసు మైలాపూర్‌లోని సాంబమూర్తి నివాసం వద్ద 1952 అక్టోబర్ 19న ఉదయం 10 గంటలకు ఆమరణ నిరశన వ్రతం ప్రారంభించారు. భాగవతుల లక్ష్మీనారాయణ సతీమణి వండి వడ్డించిన భోజనం శ్రీరాముల చివరి ఆహారం. దీక్ష ప్రారంభమై అవిచ్ఛిన్నంగా సాగింది. ప్రభుత్వం నిమ్మకు నిర్తెతినట్లుండి పోయింది. ప్రజల్లో ఆందోళన పెరిగింది. తనకు స్పృహ



తప్పిన పక్షంలో తన దీక్షకు భంగం కలిగించే విధంగా ఎలాంటి పని చేయరాదని శ్రీరాములు శాసించారు. ఆంధ్ర నాయకులు దేశాధినేతలకు విన్నపాలు పంపారు. కేంద్ర ప్రభుత్వం చూస్తూ ఉండిపోయింది. దీక్ష ప్రారంభించిన రోజు శ్రీరాములు బరువు 54 కి.గ్రా ప్రాణత్యాగం చేసిన రోజు 38 కి.గ్రాకు బరువు తగ్గిపోయింది. ప్రకాశం పంతులు వంటి నాయకులెందరో దీక్ష విరమించమని కోరినా శ్రీరాములు కఠోర సంకల్పం మారలేదు. 1952

www.Padasalai.Net



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

డిసెంబర్ 16న అర్ధరాత్రి 11.23 నిమిషాలకు పొట్టి శ్రీరాములు తన ఆశయ సాధనలో ప్రాణాలర్పించి అమరజీవి అయ్యాడు. పొట్టి శ్రీరాములు మరణ వార్త మెరుపు తీగలా దేశమంతటా వ్యాపించింది. ఆంధ్రుల సహనం హద్దులు దాటి విశృంఖలంగా దౌర్జన్యానికి దారితీసింది. ఆంధ్రావని అంతటా బంద్‌లు, హర్తాళ్‌లు. నెల్లూరు, విశాఖపట్నాల్లో కొందరు మరణించారు. చాలా మంది శాసనసభ్యులు తమ పదవులకు రాజీనామాలు చేశారు. దినపత్రికలన్నీ శ్రీరాముల త్యాగనిరతిపై సంపాదకీయాలు రాసాయి. పరిస్థితులు రోజు రోజుకి తీవ్రరూపం దాల్చటంతో కేంద్ర ప్రభుత్వం ప్రజాప్రభంజనానికి ఎదురు నిలువలేక ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర స్థాపనకు అంగీకరించింది.



1953 అక్టోబర్ 1వ తేదీన కర్నూలు రాజధానిగా ఆంధ్రరాష్ట్రం ఏర్పడింది.

'ఆంధ్ర రాష్ట్రం వచ్చె
మహాంధ్ర రాష్ట్ర మేరుపడు వేళ
పొలిమేరచేర పిలిచె'

అని దాశరథి ప్రజలనుత్తేజపరిచారు. ఆంధ్రుల అంతిమ లక్ష్యమైన ఆంధ్రప్రదేశ్ 1956 నవంబర్ 1న హైదరాబాద్ రాజధానిగా అవతరించింది.

మైలాపూర్ రాయపేట హైరోడ్‌లోని 126 నంబర్‌న పొట్టి శ్రీరాములు కన్నుమూసిన ఇంటిని ఆ త్యాగమూర్తి స్మృతి చిహ్నంగా ప్రభుత్వం సంరక్షిస్తూవుంది. ఆ స్మృతి మందిరాన్ని పవిత్ర సాంస్కృతిక క్షేత్రంగా పెంపొందించటం తెలుగు ప్రభుత్వ, తెలుగు సంస్థల, తెలుగు వారి ప్రథమ కర్తవ్యం. తెలుగు వారి కోసం ప్రాణాలు అర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు మన తెలుగు వారందరి హృదయాల్లో సజీవంగా ఉంటారు.

## అభ్యాస వేదిక

### అర్థాలు

| | | |
|---|---|---|
| అసువులు | = | ప్రాణాలు |
| విరక్తి | = | వైరాగ్యం |
| కాషాయం | = | కావి వస్త్రం |
| కారాగారం | = | చెరసాల, జైలు |
| ఇహం | = | ఈ లోకం, భూలోకం |



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

| | | |
|---|---|---|
| పరం | = | పరలోకం |
| ఐహికం | = | ఇహలోక సంబంధమైనది |
| క్షయవ్యాధి | = | ఊపిరితిత్తుల రోగం |
| క్షుణ్ణం | = | పూర్తిగా |
| సంకల్పం | = | మనో వ్యాపారం |
| నిరాహారదీక్ష | = | అన్న పానాదులు లేక యుండుట, (తమ రాజకీయార్థిక సాంఘిక లక్ష్యాలను సాధించుటకై నిరాహార దీక్షను ఆయుధంగా ఉపయోగించుట.) |
| నిర్ధారణ | = | నిశ్చయం |

## ప్రశ్నలు

1. పొట్టి శ్రీరాములుగారి బాల్యం గురించి రాయండి.
2. శ్రీరాములు విద్యాభ్యాసం, ఉద్యోగం గురించి రాయండి?
3. శ్రీరాముల హరిజనోద్ధరణ పోరాటం తెలపండి.
4. శ్రీరాములు నిరాహార దీక్ష పూనుకోవడానికి నేపథ్యమేమిటి?
5. అమరజీవి ఆమరణ నిరాహార దీక్ష గురించి రాయండి.

## ఉపాధ్యాయులకు సూచన

1. రాష్ట్రోద్యమం కోసం పోరాడిన కొంతమంది నాయకుల గురించి వివరించండి.

## విద్యార్థులకు సూచన

1. క్విట్ ఇండియా ఉద్యమం, ఉప్పు సత్యాగ్రహాలను గురించి తెలుసుకోండి.

www.Padasalai.Net



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.com

5 ఉపవాచకం

# 5.3. కీర్తి వడ్డీ

– సదానంద శారద

**రచయిత పరిచయం**

వాణిజ్యశాస్త్రంలో పోస్ట్‌గ్రాడ్యుయేషన్ పట్టాపొందిన పాకాల సదానంద్ తన అర్ధాంగి శారదను చేర్చుకొని సదానందశారద పేరుతో రచనలు చేశారు. ఈయన 1952లో జన్మించారు. ఈయన జన్మస్థలం వరంగల్. "జాడి, గొలుసు" మొదలైన కథాసంపుటాలు ప్రచురించారు. అనేక సాహిత్య వ్యాసాలు, 150కి పైగా కథలు, "మంచి నీళ్ళ బావి" మొదలైన నవలలు రాశారు. డా॥ ముదిగంటి సుజాతా రెడ్డిగారు సంపాదకత్వం వహించిన "నూరేండ్ల తెలుగు కథలు" సంపుటం నుండి ఈ ప్రస్తుత పాఠ్యభాగం గ్రహించబడింది. స్వాతంత్ర్య సమరంలో తమ సర్వస్వాన్ని పోగొట్టుకొని జీవితాన్ని గడుపుతున్న త్యాగధనుల త్యాగ చిహ్నంగా ప్రభుత్వం వారికి కొన్ని ఉచిత సదుపాయాన్ని కల్పించింది. అలాంటి సదుపాయాన్ని కుటుంబ సభ్యులు స్వలాభం కొరకు ఎట్లు దుర్వినియోగం చేసారో ఈ పాఠం నందు చెప్పబడింది.

చంద్రయ్య వయసు అరవై ఆరేళ్ళు! స్వాతంత్ర్యం వచ్చేనాటికి ఇరవై నాలుగేళ్ళ కుర్రాడు. అందులో తొమ్మిదేళ్ళు గాంధీ మార్గాన్ని అనుసరించి జైళ్లోనే గడిపాడు.

ఆ రోజుల్లో, ఆ ప్రాంతంలో చంద్రయ్య ఓ బాలచంద్రుడూ – వీరాభిమన్యుడు!

ఎందరో యువకులను చేరదీసి తెల్లదొరతనానికి వ్యతిరేకంగా పితూరీలు నిర్వహించాడు. ఫలితంగా అయిదుసార్లు అరెస్టు అయి అన్నేళ్ల జైలు జీవితాన్ని అనుభవించాడు.

తెల్లగడ్డాన్ని సవరించుకుంటూ..... తెల్లవాళ్ళు ఆ కాలంలో పెట్టిన హింసలను గుర్తుచేసుకుంటున్నాడు చంద్రయ్య.

'వందేమాతరం' అంటే తప్పు.

'భారతమాత' అంటే తప్పు. మరి నేడు?

చంద్రయ్య కళ్ళు చిప్పిల్లాయి –

చేతిలోని వార్తాపత్రిక గాలికి రెపరెప లాడుతోంది. అందులోని ఒక వార్త చంద్రయ్య గుండెలో గునపాన్ని దించింది.

నేటి స్వాతంత్ర్య భారతదేశంలో ఒక కలెక్టర్ 'భారతమాత' అన్న పదం వాడటం తప్పు అని సెలవిచ్చాడట!

దేశాన్ని 'తల్లీ! అని సంబోధించడం తప్పా? ఇండియాను భారత్ అనటం తప్పా మరోచోట ఒక పాఠశాలలో జాతీయ గీతాన్నే నిషేధించారట!

ఏమైంది జనానికి! ఎటు పోతున్నది దేశం? అంటూ వాపోయాడు చంద్రయ్య.

హార్లిక్స్ గ్లాసు అందించి భర్త పక్కన కూర్చుంది పార్వతమ్మ.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

XII Std Tamil Chap_05 Folder.indd 90 13-05-2019 18:21:40

అతని కళ్లలోని తడిని చూసింది. ఆమె మనసు చివుక్కుమంది.

ఈ మధ్య వార్తాపత్రిక చూస్తే తరచుగా ఆవేదనకు గురవుతున్నారు.

భర్త మొహంలోకి చూస్తూ తానూ బాధ పడటం తప్ప ఆయనను ఎలా ఓదార్చాలో ఆమెకు తెలియదు.

దేశం వెర్రి వెంగళప్పల పాలయి సుందర భారతం కోసం కలలుగన్న చంద్రయ్య లాంటి స్వాతంత్ర్య సమరయోధులను కలవరపరుస్తున్నది.

దేశానికి సాధించిన స్వాతంత్ర్యం ఈన కాచి నక్కల పాలు చేసినట్లయింది.

ఆకాశంలో మేఘాలు కమ్ముకున్నాయి. ఏ క్షణాన్నైనా కుండపోతగా వర్షం కురిసేట్టుగా వుంది. చల్లగాలి రివ్వున చెంపల్ని తాకుతూ సన్నగా వొణికిస్తున్నది.

“గదిలోకి వెళదాం రండి” అన్నది పార్వతమ్మ.

వరండాలోని వాలు కుర్చీలోంచి లేవలేదు చంద్రయ్య.

మబ్బుపట్టిన బరువైన ఆకాశం వంక చూస్తున్నాడు.

“చలిగా వుంది – లోనికి వెళదాం రండి” మరోసారి అనునయంగా అన్నది పార్వతమ్మ.

వారం రోజుల్నించి ఆయనకు విశ్రాంతి లేదు.

ఉదయమే బొంబాయి నుంచి వొచ్చాడు – పెద్దకొడుకుతో వెళ్ళాల్సి వచ్చింది.

బొంబాయిలో చంద్రయ్యకేం పనిలేదు. బొంబాయిని చూడాలని లేదు. ఇదివరకే చాలాసార్లు చూశాడు. కాని పెద్ద మనవడికి ఏదో పని వుందట. తాతను పిలుచుకుపోయాడు.

తాతతో వెళ్తే రైలు ప్రయాణం ఉచితం. సుఖం కూడా! స్వాతంత్ర్య యోధులకు .... అంటే ఫ్రీడం ఫైటర్స్‌కు ఏర్పాటు చేసిన రైల్వే పాస్ చంద్రయ్యకు వుంది.

అతడు ఎన్నిసార్లైనా దేశంలో ఏ ప్రాంతానికైనా రైలులో ఉచితంగా ఫస్ట్‌క్లాస్, ఎ.సి. పెట్టెల్లో ప్రయాణం చేయవచ్చు. అతనికి తోడుగా వెళ్ళే ఒకరికి కూడా ఆ ఉచిత ప్రయాణ సదుపాయం ఉంది.

అదిగో ఆ సదుపాయమే చంద్రయ్యకు విశ్రాంతిని కరువు చేస్తోంది. వారం రోజుల క్రితమే ఢిల్లీ వెళ్ళి వచ్చాడు. పెద్దకొడుకు తోలుకుపోయాడు. అంతకుముందు చిన్న కొడుకు బావమరిదికి మద్రాసులో పని వుండి చంద్రయ్యను తీసుకుపోయాడు. ఉచితంగా ఫస్ట్‌క్లాసు రైలు ప్రయాణమాయె! అక్కణ్ణుంచి వ్యాపారం పనిమీద కోయంబత్తూర్‌కు తీసుకుపోయాడు. నెలకు రెండు సార్లైనా అతని వెంట కోయంబత్తూర్ వెళ్ళాల్సి వస్తున్నది. వరుసగా ప్రయాణాలతో ఒళ్లు హూనమై పోతోంది. కంటి నిండా నిద్ర వుండదు. విశ్రాంతి లేదు. ప్రయాణాలు... ప్రయాణాలు... ప్రయాణాలు...

చంద్రయ్య గుండెలో అగ్ని పర్వతం కూర్చుంది .....

అతనికి తోడుగా వెళ్ళాల్సిన వాళ్ళు కాస్త ఉచిత ప్రయాణం కోసం తమకు తోడుగా అతడ్ని తోలుకుపోతున్నారు.

ఆ వయస్సులో అంతంత దూరం ప్రయాణాలు చేయలేక అతనెంత ఇబ్బంది పడుతున్నాడో ఎవరూ గమనించినట్టు లేదు. పైగా రాలేనంటే కోపం, నిష్ఠూరం....

ఈ రోజైనా తీరిగ్గా భర్తతో మాట్లాడే వీలు చిక్కినందుకు పార్వతమ్మ మనసు కుదుట పడింది. నెల రోజుల్నుంచి చెప్పులో కాలు చెప్పులో వుండగానే ప్రయాణాలు మీద ప్రయాణాలు.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

ఆయన వేళకు భోజనం చేశారో లేదో, ఎంత ఇబ్బంది పడుతున్నారో ఆ ప్రయాణాల వల్ల అని పార్వతమ్మ దిగులు పడుతూ బిక్కుబిక్కున ఇంట్లో ఒంటరిగా గడుపుతుంది.

కొడుకులు వేరుపడి వేరు ఇళ్లలో వుంటున్నారు. ఏ ప్రయాణానికో తండ్రి అవసరం పడినప్పుడు వస్తారు – మనవలూ అంతే!

"రండి ..... లోనికి వెళదాం " భర్త చేయిపట్టుకుంది పార్వతమ్మ

భార్య అనురాగ వెల్లువలో తడిసి ఆలోచనల వేడి నుంచి ఉపశమనం పొందటం చంద్రయ్యకు కొత్తకాదు.

కార్యేషుదాసీ గానే కాదు... కరణేషు మంత్రిగా ఎన్నోసార్లు తన పనులల్లో పాలు పంచుకుంది. కష్టాలు అనుభవించింది. తనకు పెళ్ళయిన కొత్తలోనే మూడేళ్ళు జెయిల్లో వున్నాడు.

పుట్టింటివారు తీసుకుపోతానన్నా పోక ఆ మూడేళ్లు అత్తగారింట్లోనే వుండి ఒక పూట భోజనంతో ఉపవాసాలు చేస్తూ తన కోసం ఎదురు చూసింది.

అన్నేళ్ల జెయిలు జీవితం వల్ల అటు చదువు ఆగిపోయింది. ఇటు ఆర్థికంగా తన కుటుంబం దెబ్బతిన్నది. ఆ గడ్డు రోజులలో ఎంతో గుట్టుగా సంసారాన్ని ఈదుకొస్తూ ఒక్కరోజైనా కంట తడిపెట్టని ఉత్తమ ఇల్లాలు పార్వతమ్మ.

ఆప్యాయంగా ఆమె కళ్లలోకి చూశాడు చంద్రయ్య.

"పదండి – బయట చలిగా వుంది" అతని చేయి పట్టుకొని లోనికి నడిపించుకు పోయింది. ఆ చేయి వెచ్చగా కాక వేడిగా తగిలింది చంద్రయ్యకు.

"ఒంట్లో నలతగా వుందా పార్వతీ?" నుదుటి మీద చేయి వేసి చూశాడు.

చురుక్కుమంది –

జొరం వచ్చినట్లుందే! ...

"ఆ కొంచెం జలుబు చేసింది" తేలికగా అంది పార్వతమ్మ.

"కొంచెం జలుబేమిటి పార్వతీ! ఒళ్లిలా కాలిపోతుంటేనూ..."

జొరంతో వాణికి పోతున్నది పార్వతమ్మ – కళ్లలోంచి వేడి వేడి సెగలు లేస్తున్నాయి. ముక్కుపుటాలు వేడిగాలికి అదురుతున్నాయి.

పైకి మాత్రం .... భర్త తీరిగ్గా ఇంట్లో వున్న రోజు..... అతను ఆందోళన పడవద్దని.. ఏం లేదు జలుబు చేసింది అంతే... కంగారు పడకండి అంటున్నది.

ఆమెను మంచం మీద పడుకోబెట్టి గుండెల దాకా దుప్పటి కప్పి – ప్రేమగా తల నిమిరాడు చంద్రయ్య.

తల నొప్పిగా వుందా పార్వతీ.. అని అడిగాడు. కణతలు నొక్కాడు.

మరునాడు ఉదయమే భార్యను ఆసుపత్రికి తీసుకుపోవాలి అనుకున్నాడు.

అప్పటికే రాత్రి ఎనిమిది గంటలు దాటింది.

బజారుకు వెళ్ళి డబుల్ రొట్టె, నవాల్జిన్ టాబ్లెట్ తెచ్చాడు.

పాలు వేడిచేసి, టాబ్లెట్ వేసి డబుల్ రొట్టె తినిపించాడు – పాలు తాగించాడు.

పిల్లల చేత సేవలందుకోవల్సిన ఆ వయసులో తనకు సేవలు చేస్తున్న భర్తను చూసి పార్వతి కళ్లు చెమర్చాయి.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

"నాకిప్పుడు బాగానే వుంది. మీరు భోంచేయండి" అని బతిమిలాడింది.

"చేస్తా... నువ్వు నిద్రపో పార్వతీ కొంచెం అమృతాంజనం రాయనా...."

అల్మారాలోంచి సీసా తీస్తున్నాడు తలుపు టక టక శబ్దమయింది –

"ఎవరూ?..." అన్నాడు చంద్రయ్య!

అమృతాంజనం సీసా టేబుల్ మీద పెట్టి తలుపు తెరిచాడు.

"ఇంట్లోనే వున్నావా తాతయ్య ... " అన్న గొంతు వినిపించింది పార్వతమ్మ కలత పడింది. కలవరపడింది ఆమె మనసు.

"నువ్వా ప్రవీణ్..... రా నాయనా...." చిన్న కొడుకు కొడుకును ఆప్యాయంగా పలకరించాడు చంద్రయ్య.

ముందు గదిలో అడుగుపెట్టిన మనవడు లోనికి తొంగి చూసి –

"నాన్నమ్మ తొందరగానే పడుకుందే" అన్నాడు.

"ఆ .... ఆరోగ్యం సరిగా లేదు. ఇప్పుడే పడుకుంది...." అని చెప్పాడు చంద్రయ్య.

"మందులు ఇప్పించారా?...."

"రేపు పొద్దున్నే డాక్టరు దగ్గరికి తీసుకుపోవాలి" అని చంద్రయ్య చెబుతున్నాడు. ఆ మాటల్ని మనవడు వినిపించుకుంటేనా ...

తాను వచ్చిన పని చూసుకోసాగాడు.

"కలకత్తాకు పోయే పని వుంది..." అన్నాడు.

"ఊహూ ...." మనవడి మనోగతం అర్థమయ్యింది చంద్రయ్యకు –

స్వాతంత్ర యోధుడినే తాత కీర్తివడ్డీతో తన పబ్బం గడుపుకోవాలని చూస్తున్నాడు ఆ మనవడు.

ఇప్పటికి నాలుగుసార్లు పోలీస్ స్టేషన్ పాలయి తాత పలుకుబడితో బయటపడ్డాడు.

ఇక ఉచిత ప్రయాణాల సంగతి సరేసరి!

"ఈసారికి నన్ను వొదిలేయ్ బాబూ, మీ నాన్నమ్మకు ఒంట్లో బాగాలేదు చూశావుగా అన్నాడు చంద్రయ్య.

"ఆ ... ముసలోళ్లు అన్నాక ఏదో కంప్లైంట్ ఉంటూనే వుంటుంది....." ఎంతో తేలిగ్గా అనేశాడు మనవడు.

ఆత్మీయతలు, అనురాగాలు, నీతి, నియమాల్ని పుటుక్కు పుటుక్కున తెంపేస్తున్న నేటితరంలోని ఒక నీడ మనవడి కళ్లలో కనిపించింది చంద్రయ్యకు –

"నువ్వు నడుస్తున్న దారి తప్పు నాయనా...." అని ప్రేమగా చెబితే వినే తడి మనసు కాదు – వ్యాపారం కళ్లు... పీడించే మనసు.... రాక్షసుని కలియుగ అవతారంలా పెరుగుతున్న మనవడి చెంప చెళ్లుమనిపించి .... మార్గంలో పెట్టాలని.... క్షణకాలం చంద్రయ్య మనసులోని సంస్కర్త .... స్వాతంత్ర యోధుడు పట్టుపడతాడు.

కానీ... తన శక్తేమిటో తనకు తెలుసు. తలచుకుంటే తనను ఖూనీ చేసి తన భార్య మీదే హత్యానేరం మోపగల సమర్థుడు మనవడు.

'మాట్లాడవేం తాతయ్యా – రేపే ప్రయాణం'

భార్య అనారోగ్యం కలవరపెడుతున్నది, రేపు తప్పక ఆసుపత్రికి తీసుకుపోవాలి.

"ఈసారికి నన్ను క్షమించు బాబూ...." వసుదేవుడిలా తల వంచాడు చంద్రయ్య.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.com

"మీ పెద్ద మనవడు, పెద్ద కొడుకు వచ్చి అడిగితే ఇలాగే అంటావా? నేనన్నా, మా నాన్న అన్నా మీకు మొదట్నించి చిన్నచూపే"

గుండెను రంపంతో పరపర కోసేస్తున్నాడు మనవడు.

"అంత మాటనకు బాబూ... నా కొడుకులిద్దరు నాకు రెండు కళ్లు బాబూ. మీరంతా మాకు ఒక్కటే."

"మరి మొన్న పెద్ద మనవడితో బొంబాయి వెళ్లావా – నా పనిమీద వెళ్దామంటే ముసల్దాని రోగం అడ్డు వొచ్చిందా?"

"ముసల్దాని రోగం!" నాన్నమ్మను ఎంత తేలిగ్గా తీసి పడేస్తున్నాడు మనవడు.

"పొద్దున్నే ప్రయాణం..." హుకుం జారీ చేశాడు.

మనవడి వంక తేరిపార చూశాడు చంద్రయ్య.

"నేను రాను...." అన్నాడు ఖచ్చితంగా.

"రావా?" రెట్టించి అడిగాడు మనవడు.

"రాను – ఇంకెప్పుడూ ఎవరితో ఎక్కడికి రానూ.." దృఢంగా అన్నాడు చంద్రయ్య.

"అయితే నేనిచ్చిన మాటేం కావాలి?"

"మాటా! ఎవరికిచ్చిన మాట?"

"మా ఫ్రెండ్ భాస్కర్‌కు కలకత్తా, ఢిల్లీ ప్రయాణం పడింది. అతనితో నిన్ను పంపిస్తానని మాట ఇచ్చాను. – డబ్బు కూడా తీసుకున్నాను–"

డబ్బా!! ఆశ్చర్యంగా చూశాడు చంద్రయ్య.

"ఆ... తప్పేముంది? అతడు నీ వెంట ఫస్ట్‌క్లాస్‌లో ప్రయాణం చేస్తాడుగా ... సెకండ్ క్లాసు టికెట్‌లో సగం ఛార్జీలు మాత్రమే తీసుకున్నా దీనివల్ల అతనికీ లాభం. మనకూ అంతో ఇంతో ఆదాయం కదా!"

"ఓరి దౌర్భాగ్యుడా...." చంద్రయ్య కళ్లు చింత నిప్పులయ్యాయి..."నన్ను అడ్డం పెట్టుకొని కమీషన్ వ్యాపారం చేస్తావా? ... స్వాతంత్ర యోధుడనే నీ తాత కీర్తిని అమ్ముకుంటావా?..."

తాత కళ్లలోని రక్తాన్ని చూసి అదిరి పడ్డాడు ప్రవీణ్!....

## అభ్యాస వేదిక

### ప్రశ్నలు

1. చంద్రయ్య ఆవేదనకు కారణమేమి?
2. చంద్రయ్యకు ప్రభుత్వం కల్పించిన సదుపాయం ఏమి?
3. ప్రభుత్వం చంద్రయ్యకు సదుపాయం కల్పించుటకు కారణమేమి?
4. చంద్రయ్య తీరిక లేకుండా కష్టపడుటకు కారణమేమి?
5. చంద్రయ్యకు ప్రభుత్వం కల్పించిన సదుపాయాన్ని కుటుంబ సభ్యులు ఏవిధంగా దుర్వినియోగం చేశారో వివరించండి.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

XII Std Tamil Chap_05 Folder.indd 94 13-05-2019 18:21:40

6 పద్యభాగం

# 6.1. చాటువులు

## పరిచయం

తెలుగు సాహిత్యంలో చాటు కవిత్వం ఒక విలక్షణమైన ప్రక్రియ. దీని పరిధి బహు విస్తృతమై, వైవిధ్యంతో కూడుకొన్నది. చాటువులు ఆశుకవితా మార్గానికి చెందినవి కావడం వల్ల చాలా చాటు పద్యాలు గ్రంథస్థమయ్యే అవకాశాలు బాగా తక్కువ. ఇవి ఎక్కువగా మౌఖికంగానే ప్రచారంలో ఉంటాయి.

"చట" ధాతువు నుండి పుట్టిన 'చాటు' శబ్దానికి ప్రియ వాక్యమని, మిథ్యా ప్రియ వాక్యమనీ అర్థాలు. చాటువుల్లో కొన్ని సమస్యా పూరణ రూపంగా, కొన్ని పొడుపు కథలుగా ఉంటాయి. వర్ణనలుగా, అధిక్షేపంగా ఉండేవి ఉన్నాయి. చాటువుల్లో ప్రధానగుణం "చమత్కారం" కాబట్టి అవి ప్రజల నాల్కల మీద లాస్యం చేస్తూ ఉంటాయి.

కీ.శే. దీపాల పిచ్చయ్యశాస్త్రిగారు "వినేవాళ్ళ మనస్సుకు ఉల్లాసాన్ని కలిగిస్తూ, ఏ పద్యానికాపద్యం స్వతంత్రమయిన భావాన్ని తనలో యిముడ్చుకుంటే అది ముక్తకమనీ, దాన్నే చాటువంటారనీ" చెప్పారు.

"ఒక భోగి చేత చీత్కరింపబడినప్పుడో, అనిష్టం తొంగిచూచినప్పుడో, అందమైన దృశ్యం కనబడినప్పుడో, దెందం గాయపడినప్పుడో, హాస్యం లాస్యం చేసినప్పుడో, అనేక సందర్భాల్లో చిత్రమైన చిత్త వృత్తుల్లో, ఛందో రూపంలో జుమ్మని చిమ్ముకొని వచ్చే కవితారూపమే చాటుపద్యమని" డా॥సి.నారాయణరెడ్డి పేర్కొన్నారు.

"కవులు ఒకానొక సందర్భంలో ఆశువుగా చమత్కార జనకంగా ముక్తక రూపంలో చెప్పగా లోకుల నాల్కలమీద నిలిచి ఉన్న పద్యం చాటువని" డా॥జి.లలితగారు నిర్వచించారు.

**చాటువును ఏ ఒక్క నిర్వచనంతోనూ కట్టి పారేయలేం.**

1.ఉ* వాసన లేని పువ్వు బుధవర్గము లేని పురంబు భక్తివి
శ్వాసము లేని భార్య గుణవంతుడు గాని కుమారుడున్ సద
భ్యాసము లేని విద్య పరిహాసము లేని వాచ్యప్రసంగ ముల్
గ్రాసము లేని కొల్వు కొఅగానివి పెమ్మయ సింగ ధీమణీ – జక్కన

2.ఉ కప్పుర భోగి వంటకము కమ్మని గోధుమ పిండివంటయున్
గుప్పెడు పంచదారయును గ్రొత్తగ గాచిన యాలనే పెస
ర్పప్పును గొమ్మునల్లనటి పండ్లును నాలుగు నైదునం జలున్
లప్పుల తోడ క్రొంబెరుగు లక్ష్మణవజ్జలయింట రూకకున్. – శ్రీనాథుడు



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

XII Std Tamil Chap_06 Folder.indd 95 13-05-2019 17:59:58

3.తే*
పర్వతశ్రేష్ఠ పుత్రికా పతి విరోధి
యన్న పెండ్లాము సత్తను గన్న తండ్రి
పేర్మి మీరిన ముద్దుల పెద్దబిడ్డ!
సున్న మించుక తేగదే సుందరాంగి!

4.క.
శతపత్రంబుల మిత్రుని
సుతు జంపినవాని బావ సూనుని మామన్
సతతము దాల్చెడు నాతని
సుతు వాహన వైరి వైరి! సున్నం బిదిగో

5.చ.
చదివిన పద్యమందుఁగల సారమెరుంగఁలేని యజ్ఞుడున్
హృదయము హాయి గన్నను గవీంద్రుని మెచ్చకపోవు కొంటెయున్
బదవి విశేషముండి, కృతి పద్యములూరక కోరు లోభియున్
గద భువి మూఢ మూర్ఖజన గార్దభముల్మ్ గురేకరాశియే. – చాటు మణిమాల

6.ఉ
వండెడి వాని సత్కవిని వైద్యుని మంత్రిని మంత్రవాదినిన్
కొండెము జెప్పువాని రిపుగూడినవాని ధనేశునిన్ ధరా
మండల మేలు వాని దనమర్మమెరింగిన వాని తో వెసన్
ఖండితమాడిన న్మిగుల గండమె వచ్చునదెంతవారికిన్ – చాటు పద్యరత్నావళి

7.ఉ
ఎవ్వడ వీవు కాళ్ళు మొగమెఱ్ఱన? హంసను –నెందునుందువో
దవ్వల మానసంబునను, దాన విశేషము లేమి తెల్పుమా
మవ్వపు గాంచనాబ్జములు మౌక్తికముల్గలవందు; నత్తలో
యవ్వి యెఱుంగ మన్న నహహాయని నవ్వె బకంబులన్నియున్. – చాటుపద్య మణిమంజరి

8.కం*
సిరిగల వానికి చెల్లును
తరుణులు పదియారువేల దగ పెండ్లాడన్
తిరిపమున కిద్దరాండ్రా
పరమేశా! గంగవిడుము పార్వతి చాలున్. – శ్రీనాథుడు

9.కం*
శివుడద్రిని శయనించుట
రవి చంద్రులు మింట నుంట రాజీవాక్షుం
డవిరతమును శేషునిపై
బవళించుట నల్లి బాధ పడలేక సుమా!



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.com

10.చ. మలమల మాడు పొట్ట, తెగమాసిన బట్ట, కలంత పెట్టుగా
విలవిల యేడ్చుచున్న నిరుపేదకు జాలిని చూపకుండ ఉ
త్తలపడిపోయి, జీవరహితంబగు బొమ్మకు నిండ్లు వాకిళుల్
పొలమును బుట్రనిచ్చెడు ప్రబుద్ధవదాన్యుల నిచ్చమిచ్చెదన్.

– త్రిపురనేని రామస్వామి చౌదరి

## భావాలు

1. వాసనలేని పూవు, పండితులు లేని పట్టణం, భర్తయందు భక్తి విశ్వాసం లేని భార్య, మంచి గుణాలు లేని కొడుకు, చక్కగా అభ్యాసం చేయని విద్య, మధ్య మధ్య నవ్వు పుట్టించే పరిహాసం లేని సంభాషణ, జీతభత్యాలు లేని ఉద్యోగం ఇవన్నీ పనికిరానివి, నిష్ఫలాలు అని ఒకే విధంగా చెప్పబడ్డాయి. పూవు అందంగా ఉన్నా, దానికి పరిమళముంటేనే విలువ కదా! అదే విధంగా తక్కినవన్నీ పైన చెప్పిన విధంగా ఉంటేనే రాణిస్తాయని భావం.

2. ఆరోజుల్లో (శ్రీనాథుని కాలంలో) లక్ష్మణ వజ్జల అనే అత(డి)ని పూట కూళ్ళింటిలో కప్పురభోగి అనే మేలిరకం బియ్యపు అన్నం, గోధుమ పిండితో చేసిన పిండివంటలు, పంచదార, ఆవు నెయ్యి, పెసరపప్పు, అల్లపు కొమ్ము, అరటి పండ్లు, నాలుగైదు కూరలు, పచ్చళ్ళు కొత్త పెరుగు గడ్డలు వీటన్నిటితో ఒక రూపాయికి భోజనం పెట్టేవారట.

3. పర్వత శ్రేష్ఠ పుత్రిక అంటే పార్వతి. ఆమె పతి శివుడు. అతని విరోధి మన్మధుడు. అతని అన్న బ్రహ్మ. వాని భార్య సరస్వతి. ఆమె అత్త లక్ష్మి. ఆమెను కన్నతండ్రి సముద్రుడు, అతని పెద్ద బిడ్డ జ్యేష్ఠాదేవి. ఇప్పుడర్థమయిందా చాటువుల్లో కవిగారు పెళ్ళాం మీద ఎంత ప్రేమ ఒలకబోశాడో! "ఓ దరిద్ర దేవతా! కాస్త సున్నం తెచ్చి పెట్టు" అని అర్థం.

4. శతపత్రంబుల మిత్రుడు అంటే కమల బాంధవుడు సూర్యుడు, వాని సుతుడు కర్ణుడు, వానిని చంపినవాడు అర్జునుడు. అతని బావ కృష్ణుడు, అతని కుమారుడు మన్మధుడు, వాని మామ చందమామ, అతణ్ణి ఎల్లప్పుడు తలపై దాల్చేవాడు శివుడు. వాని కుమారుడు వినాయకుడు, వినాయకుని వాహనం ఎలుక, ఎలుకకు శత్రువు పిల్లి, పిల్లికి వైరి కుక్క. "ఓ కుక్కా! సున్నం తెచ్చానిదిగో" అంది.

5. ఒక మంచి పద్యం చదివి అందులోని తాత్పర్యం తెలుసుకోలేని అజ్ఞాని, భావం గ్రహించి మనసుకు రసానందం కలిగినప్పటికీ ఆ కవిని మెచ్చుకోని అవివేకి, ఏదో ఒక గొప్ప పదవిలో ఉండి కూడా కావ్యాన్ని తనకూరికే అంకితమివ్వాలని కవిని కోరే లోభి – ఈ ముగ్గురూ కూడా లోకంలో ఒకే జాతికి చెందినవారు మూఢుడు, మూర్ఖుడు, గార్దభం సమానమైనట్లుగా పైన తెలిపిన మూడు రకాల వారు గార్దభ సమానులని భావం.

6. ఎలాంటివారికైనా ఎటువంటి సంకటాలు కలుగకుండా ఉండాలంటే వంటవానితో, మంచి కవిత్వం చెప్పేవానితో, వైద్యునితో, మంత్రితో, మంత్రగానితో, చాడీలు చెప్పేవానితో తన శత్రువును చేరిన వానితో, ధనవంతునితో, రాజుతో, తన రహస్యాలు తెలిసినవానితో కఠినంగా మాట్లాడితే ఎలాంటి వారికైనా

www.Padasalai.Net



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

XII Std Tamil Chap_06 Folder.indd 97 13-05-2019 17:59:58

కష్టములే వచ్చును. (అందుకే ఎవరితోనైనా విరోధం పెట్టుకోకూడదు. అలాగే మిగిలిన రంగాల వారితో కూడా వ్యవహరించేటప్పుడు ఎంతో జాగ్రత్తగా ఉండి తనను తాను కాపాడుకోవాలి).

7. ఒక హంసకు, కొంగలకు మధ్య జరిగిన సంభాషణ ఇందులో వర్ణించబడింది.

కొంగలు : నీవెవరు? ముఖం, కాళ్ళు ఎర్రగా ఉన్నాయి?

హంస : నేను హంసను.

కొంగలు : నీవెక్కడ ఉంటావు?

హంస : చాలా దూరంలో మానససరోవరంలో ఉంటాను.

కొంగలు : అక్కడి విశేషాలేంటి?

హంస : అందులో బంగారు కమలాలు, మంచి ముత్యాలు ఉంటాయి.

కొంగలు : మరి నత్తలుంటాయా?

హంస : అవేమిటో నాకు తెలియదు.

ఆ మాట విని కొంగలన్నీ హేళనగా అహహా అని నవ్వాయట.

8. కృష్ణుడు సిరిగలవాడు కనుక ఆయనకు పదహారు వేలమంది గోపికలున్నా పరవాలేదు. ఓ శంకరా! నీవు బిచ్చమెత్తుకొనే వాడవు కదా! నీకు పార్వతి ఒక్కతే చాలు, గంగను విడిచి పెట్టు" అని అర్థం. (శ్రీనాథుడు నీటి ఎద్దడి బాగా ఉన్న పలనాటి ప్రాంతంలో సంచరిస్తూ ఓ శివాలయంలో ఈశ్వరుణ్ణి చూచి చెప్పిన పద్యం)

9. వెండికొండ మీద శివుడు పరుండడానికీ, సూర్యచంద్రులు ఆకాశంలో తిరగడానికీ, విష్ణువు శేషతల్పం మీద శయనించడానికి కారణం నల్లి బాధ పడలేకనేనట! (నల్లి రక్తాన్ని పీలుస్తుంది. మంచానికి నల్లులు పడితే యిక ఆ బాధ వర్ణనాతీతం. దేవతలకు కూడా ఈ బాధ తప్పలేదని ఒక కవి చమత్కారంగా చెప్పిన పద్యం)

10. "దేశంలో ఎందరో పేదలు ఆకలితో మలమలమాడే పొట్టలతో, మురికిపట్టి మాసిన బట్టలతో బాధపడుతుంటే అన్నం కొరకు ఆక్రోశిస్తుంటే అటువంటి వారి మీద జాలి చూపక, వారికింత సహాయం చేయకుండా, ప్రాణం లేక బొమ్మల రూపంలో ఉండే విగ్రహాలకు మందిరాలు, గోపురాలు, సత్రాలు కట్టించి, భూములను, ఆస్తులను దానం చేసే దానగుణం కలవారిని నా మనస్సులో మెచ్చుకొంటాను" అని వ్యంగ్యంగా తెలిపిన పద్యం.

## అభ్యాస వేదిక

### అర్థాలు

| | | | |
|---|---|---|---|
| మౌక్తికము | = ముత్యం | కాంచనము | = బంగారం |
| బుధవర్గము | = పండితులు | గార్దభము | = గాడిద |
| అజ్ఞుడు | = అవివేకి | రూక | = ఆ రోజుల్లో వాడుకలో ఉన్న రూపాయి (శ్రీనాథుని కాలం) |
| అఘము | = పాపం | విత్తము | = ధనం |



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

XII Std Tamil Chap_06 Folder.indd 98 13-05-2019 17:59:58

| | | | | | |
|---|---|---|---|---|---|
| కొండెము | = | చాడీ | మింట | = | ఆకాశం |
| సారము | = | తాత్పర్యం, శ్రేష్ఠం | హరుడు | = | శివుడు |
| అబ్జము | = | కమలం | బకము | = | కొంగ |
| గ్రాసము లేని కొల్వు | = | జీతంలేని పని | కృతి | = | కావ్యం |
| శక్యమే | = | సాధ్యమా | లోభి | = | పిసినారి |
| డెందం | = | హృదయం | జీవరహితం | = | ప్రాణంలేని |
| సతతము | = | ఎల్లప్పుడు | పర్వతశ్రేష్ఠుడు | = | హిమవంతుడు |
| వైరి | = | శత్రువు | సూనుడు | = | కుమారుడు |

www.Padasalai.Net

## సంధులు

1. కవీంద్రుడు
2. పాతకోత్తములు
3. ధనేశుడు
4. వారిజాక్షులు
5. కాంచనా
6. పదియారు
7. మొగమెట్టిన
8. కన్నొక్కటి

## సమాసాలు

1. రాజీవాక్షుడు
2. రవిచంద్రులు
3. సదభ్యాసము
4. పాతకోత్తముడు
5. కాంచనాబ్జములు
6. అసురగురుడు
7. పతివిరోధి

## ప్రశ్నలు

1. చాటువు అనగానేమి?
2. చాటువు స్వరూప స్వభావాలను రాయండి.
3. కొరగానివి ఏవని కవి చెప్పాడు?
4. ఒక రూపాయికి పూటకూళ్ళింటిలో ఎలాంటి భోజనం పెట్టేవారు?
5. ఎలాంటి వారిని గార్దభ సమానులని చెప్పబడింది?



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

6. ఎటువంటి సంకటాలు కలగకుండా ఉండాలంటే ఏ విధంగా వ్యవహరించాలి?
7. హంస, కొంగలకు మధ్య జరిగిన సంభాషణను రాయండి.
8. శ్రీనాథుడు చమత్కారంగా చెప్పిన చాటు పద్యాన్ని వివరించండి.

## ఉపాధ్యాయులకు సూచన

1. సాహిత్యం నందలి వివిధ ప్రక్రియలను విద్యార్థులకు తెలియజేయండి.

## విద్యార్థులకు సూచన

1. మరికొందరి కవుల చాటువులను సేకరించి చదవండి.

www.Padasalai.Net



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

XII Std Tamil Chap_06 Folder.indd 100 13-05-2019 17:59:58

6 గద్యభాగం

# 6.2. హరికథా గానం

– మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి



www.Padasalai.Net

## రచయిత పరిచయం

గుంటూరు జిల్లా, లింగాయపాలెంలో 1916 జూలై 7న మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి జన్మించారు. తెలుగు రంగస్థల నటులుగా, సినిమా నటులుగా, రచయితగా ప్రసిద్ధి చెందారు. పౌరాణిక, జానపద సాంఘిక నాటకాలలో స్త్రీ, పురుష పాత్రలు ధరించారు. జాతీయ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని 5 సార్లు జైలు శిక్ష అనుభవించారు. స్వాతంత్ర్యానంతరం నిరంకుశ నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడారు.

ప్రజానాట్యమండలి రాష్ట్ర వ్యాపిత ఉద్యమంలో ముఖ్య వ్యవస్థాపకులుగా పని చేశారు. తెలుగు సినిమాలలో సుమారు 400 పైగా పౌరాణిక, జానపద, సాంఘిక చిత్రాలలో విభిన్న పాత్రలు ధరించారు. ఆంధ్రప్రభలో 400 మంది నటీనటుల జీవితాలను 'నటరత్నాలు' శీర్షికగా రాశారు. 1982లో ఆంధ్రవిశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్, కళాప్రపూర్ణ బిరుదుతో సత్కరించింది. "తెలుగువారి జానపద కళారూపాలు, మన పగటి వేషాలు, ఆంధ్రుల నృత్యకళా వికాసం" మొదలైన గ్రంథాలను రచించారు. వీరు 2011 ఫిబ్రవరి 22న మృతి చెందారు.

ప్రస్తుత పాఠ్యభాగం 'తెలుగువారి జానపద కళారూపాలు' అనే గ్రంథం నుండి స్వీకరించబడింది.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

మన తెలుగు నేలపై అన్ని జానపద కళారూపాలతోపాటు వర్ధిల్లి ప్రజాభిమానాన్ని చూరగొన్న కళారూపాలలో ముఖ్యమైనది హరికథా గానం. ఆంధ్రుల హరికథా చరిత్రలో హరికథ ఒక ప్రత్యేకతనూ, గౌరవాన్నీ సంపాదించింది. దానిని ఒక విశిష్ట కళారూపంగా తీర్చిదిద్దినవారు శ్రీమత్ అజ్జాడ ఆదిభట్ల నారాయణదాసుగారు.

హరికథా కళారూపంలో ఒకే ఒక పాత్రధారి మూడు గంటల పాటు కథా గానం కావిస్తాడు. ఒకే వ్యక్తి అన్ని పాత్రల్లోనూ జీవించి, రసవత్తరంగా నటిస్తాడు. నోటితో వాచికం చెపుతూ, మృదుమధురమైన గానం పాడుతూ, ముఖంతో సాత్వికమూ, కాలితో నృత్యమూ, చేతులతో ఆంగికమూ గుప్పిస్తూ ఆకర్షణీయమైన ఆహార్యంతో ఏకకాలంలో అభినయిస్తారు. హరికథలో వున్న ప్రత్యేకత ఇదే. మూడు గంటల పాటు కూర్చున్నా ప్రేక్షకులకు విసుగు జనించకుండా పిట్ట కథలతో, మధ్య మధ్య హాస్యరసాన్ని పోషిస్తూ సమాజంలో ఉన్న కుళ్ళును ఎత్తి చూపిస్తూ, వేదాంత బోధ చేస్తూ జనరంజకంగా హరికథను గానం చేస్తారు.

## వేష భాషలు:

కథకుడు కేవలం అతని ప్రతిభవల్లనే ప్రేక్షకులను హరికథతో రంజింపజేయగలడు. హరికథకుని వేషధారణ కూడా సామాన్యమే. చేతిలో చిడతలు, కాలికి గజ్జెలు, పట్టు దోవతి పంచకట్టు, పట్టు కండువా నడుముకుకట్టి, మెడలో ఒక పూలహారం ధరించి చక్కగా తిలకం దిద్దుతాడు.

## కట్టు కథలు కావు అచ్చంగా హరికథలే :

హరికథకులు రామాయణం, భారతం, భాగవతం మొదలైన ఆధ్యాత్మిక సంబంధమైన కథలను విరివిగా చెపుతూ ఉంటారు. సంపూర్ణ రామాయణం, సంపూర్ణ భారతం, భాగవతం మొదలైన కథలు వరుసగా పదిహేను రోజులూ, నెల రోజుల వరకు కూడా సాగుతాయి. పట్టణాలలోనూ, గ్రామాల్లోనూ పనుల తరుణం అయిపోయిన తరువాత, పర్వదినాలలోనూ ఆంధ్రదేశపు హరిదాసులు ఈ కథలు చెపుతూ ఉంటారు.

## హరికథల ప్రాచీనత:

హరికథల స్వరూపం వేదకాలంనాటిదనీ, సర్వజ్ఞులైన మహర్షులు ఈ హరికథా శిల్పాన్ని ప్రప్రథమంగా సృష్టించారనీ పండితులు నిర్ణయించారు. బ్రహ్మ మానస పుత్రుడైన నారదుడు భక్తిసూత్రాలను ఉపదేశిస్తూ హరికథాగానం చేస్తూవుంటాడని ప్రతీతి. వేద విభజన చేసినా, అష్టాదశ పురాణాలను లిఖించినా మనశ్శాంతి పొందనేరని శ్రీ వ్యాసునకు శ్రీమద్భాగవతం రచించి హరికథామృతాన్ని పంచిపెడుతూ మానవోద్ధరణ గావింపుమని నారదుడు ఆదేశించాడు. తరువాత శుకదేవుడు, శౌనకాది మహర్షులు, సూతుడూ హరికథా రూపకమైన భాగవతాన్ని భారతదేశం అంతటా ప్రచారం చేశారని పాతూరి ప్రసన్నంగారు 1965 ఫిబ్రవరి 'నాట్యకళ' సంచికలో వివరించారు.

## రంగస్థలం, రంగైన ప్రదర్శనం :



హరికథా ప్రదర్శనలు రాత్రిపూటే జరుగుతూ ఉంటాయి. ఇవి ముఖ్యంగా గణపతి నవరాత్రులు, దసరా, కృష్ణజయంతి, ముక్కోటి ఏకాదశి, సంక్రాంతి పర్వదినాలలో విరివిగా జరుగుతూ ఉంటాయి. ఈ ప్రదర్శనానికి ఖర్చు చాలా తక్కువ. ఒకేనాటి ప్రదర్శనమైతే, గ్రామం మధ్య పెద్ద బజారులోగాని, విశాలమైన మైదానంలోగాని ఒక చిన్న పందిరివేసి, పందిరిలో ఎత్తైన దిబ్బనుగాని చెక్కలతో చిన్న స్టేజిని నిర్మించిగాని రెండు



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

ప్రక్కలా కాంతివంతమైన పెట్రోమాక్సు లైట్లను అమరుస్తారు. ఆరుబయట ప్రేక్షకులు కూర్చుంటారు. అదే కథ ఒక నెల రోజులు చెప్పవలసి వస్తే ఒక పెద్ద పందిరివేసి దానిని చక్కగా అలంకరిస్తారు.

## సన్మానాలు, సత్కారాలు:

ఒకే రోజు కథకైతే, ఏదో ఒక పారితోషికాన్ని హరిదాసుకు ముట్టజెపుతారు. అదే నెలరోజుల కథైతే నెల రోజులూ కథలు జరిగిన తరువాత హరిదాసు ఇంటింటికీ వెళ్ళి ప్రతివారినీ కలుసుకుంటాడు. నెలరోజులపాటు మదులకు నెమ్మదిగా హరికథను విని ముగ్ధులైన ప్రజలు భక్తి ప్రపత్తులతో దాసుగారిని గౌరవించి ఎవరికి తోచింది వారు సమర్పిస్తారు. ఇలా హరిదాసు మొత్తం మీద అందరివద్దా చేరి ఎక్కువ మొత్తాన్ని వసూలు చేసుకొని సంతృప్తిగా వెళ్ళిపోతాడు. ఈ విధంగా గ్రామ గ్రామాలు తిరిగి హరిదాసులు కార్యక్రమాలిస్తూ ఉంటారు. మరికొందరు ప్రతి యేడాది వార్షికంగా ఆయా ప్రదేశాల్లో ఈ కథలు చెపుతూ ఉంటారు.

సినిమా, నాటకం అభివృద్ధికాక పూర్వం గ్రామాల్లో ఇతర జానపద కళారూపాలతో పాటు ఎక్కువ ప్రజాదరణను పొందిన కళారూపాల్లో హరికథ చాలా ముఖ్యమైంది. ఏది ఏమైనా ఆనాటి నుంచి ఈనాటి వరకూ శిథిలం కాకుండా నానాటికీ కొత్త రూపును సంతరించుకున్న కళారూపం హరికథ.

ఈ హరికథను అత్యంత ఉత్తమ కళారూపంగా తీర్చిదిద్ది దానికొక గౌరవాన్నీ, విశిష్టతనూ చేకూర్చినవారు ఆదిభట్ల నారాయణదాసుగారు. ఆయన ఎన్నో హరికథలు రచించారు. ఎంతోమంది ఉద్దండులైన శిష్య ప్రశిష్యుల్ని తయారుచేశారు.

## ఇంటా బయటా ఇంచక్కని పేరు పొందిన ఆదిభట్ల నారాయణదాసు:



ఆదిభట్ల నారాయణదాసు 1864న శ్రీకాకుళం జిల్లా, బొబ్బిలి తాలుకాలో సువర్ణముఖీ తీరంలో ఉన్న అజ్జాడ గ్రామంలో జన్మించారు. తల్లి నరసమాంబ, తండ్రి వేంకటచయనులు. చిన్ననాడే తల్లి ద్వారా భాగవతాన్ని విని ఆధ్యాత్మికతత్వాన్ని జీర్ణించుకున్నారు. తండ్రి ద్వారా పాండిత్యాన్నీ, కవిత్వాన్నీ నేర్చుకున్నారు. నారాయణదాసుగారు స్వయంకృషి వలన సకల విద్యల్నీ అపారజ్ఞానాన్నీ సంపాదించారు.

దాసుగారు బొబ్బిలు వాస్తవ్యుడైన వాసా సాంబయ్య వద్ద కొంతకాలం వీణ నేర్చుకున్నారు. తరువాత విజయనగరం మహారాజావారి కాలేజీలో యమ్.ఏ. వరకు చదివి తరువాత ఆంగ్ల విద్యకు స్వస్తి చెప్పారు.

దాసుగారు ప్రప్రథమంగా యక్షగానాలను, తరువాత హరికథా ప్రబంధాలను రచించారు. షేక్స్పియర్, కాళిదాసు గ్రంథాలను అనువాదం చేశారు. వీణా వాదనలోనూ, నృత్య సంగీతాల్లోనూ అసమానమైన ప్రజ్ఞను సంపాదించారు. లయలో ఈయన సామర్థ్యం సాటిలేనిది. చల్లపల్లి జమీందారుగారిచే గజయాన, గండపెండేర సత్కారాన్ని పొందారు.

www.Padasalai.Net www.Trb Tnpsc.com

## దర్బారుల్లో దర్జాగా సన్మానాలు:

పిఠాపురం, ఏలూరు, విజయవాడ, బళ్ళారి, మద్రాసు నగరాల్లో హరికథా ప్రదర్శనాలనిస్తూ అనేక సంస్థానాల్లో సత్కారాలనందుకున్నారు. బెంగుళూరులో తన హరికథా కథన ప్రజ్ఞను ప్రదర్శించి మైసూరు మహారాజా దర్బారునకు ఆహ్వానింపబడి గొప్ప సన్మానాన్ని పొందారు.

ఈ విధంగా అన్య ప్రాంతాల్లో సన్మానాల నందుకున్న దాసుగారి కీర్తిని గుర్తించి ఆనంద గజపతి మహారాజు దాసుగారిని ఆహ్వానించి దర్బారు పండితుణ్ణిగా చేశారు. ఆనంద గజపతి మరణానంతరం దాసు మరల ఆంధ్రదేశ మంతటా హరికథ ప్రదర్శనాలిచ్చారు.

1919లో ఆనాటి విజయనగర సంస్థానాధీశ్వరుడు శ్రీ విజయరామ గణపతి సంగీత పాఠశాల నొకదానిని స్థాపించి దానికి ఈయనను అధ్యక్షులుగా నియమించారు. ఈ పదవిలో ఆయన 17 సంవత్సరాలు పని చేశారు. 1936లో ఉద్యోగాన్ని వదిలివేశారు. వృద్ధాప్యం వచ్చే కొద్దీ కథలను తగ్గించి అనేక మంది శిష్యుల్ని తయారుచేసి ఆంధ్రదేశ హరికథా పితామహుడనిపించుకున్నారు. వీరు 1945 జనవరి 2న మరణించారు.

## శిష్యులూ, ప్రశిష్యులూ:

ఆదిభట్ల నారాయణదాసు 80 సంవత్సరాలు జీవించారు. వీరి శిష్యులైనవారు నారాయణదాసు సాంప్రదాయాన్ని అపారంగా ప్రచారం చేశారు. వీరేగాక, పాణ్యం సీతారామ భాగవతార్, పట్రాయని సీతారామశాస్త్రి, ప్రయాగ సంగయ్య, బాలాజీదాసు, కోసూరి భోగలింగదాసు, తంపిళ్ళ సత్యనారాయణ, ఎరుకయ్య మొదలైన మహామహులెందరో ఆంధ్రదేశంలో హరికథా గానాన్ని ప్రచారం చేశారు.

## ప్రసిద్ధ హరిదాసులు:

పైవారే గాక వడ్లమాని నరసింహదాసు, ఉమాకాంతదాసు, బాలబ్రహ్మానందదాసు, బులుసుపాటి వెంకటప్పయ్య, బెజవాడ లింగమూర్తి, భమిడిపాటి వెంకటరమణ, చిట్టిమళ్ళ రంగయ్యదాసు, శనగవరపు లింగమూర్తి శర్మ, పెద్దింటి సూర్యనారాయణ దీక్షితదాసు, పాతూరి మధుసూదనరావు, చొప్పల్లి సూర్యనారాయణ భాగవతార్, మహావాది వెంకటప్పయ్య, కోసూరి పున్నయ్య, కొండపల్లి కళ్యాణదాసు, మైనంపాటి నరసింగరావు, కడలి వీరదాసు, శ్రీమతి ఆర్. దుర్గాంబ, మహేంద్రవాడ కామేశ్వరరావు, పిల్లలమర్రి రామదాసు, ములుకుట్ల సదాశివశాస్త్రి, రాజశేఖరుని లక్ష్మీపతిరావు, పొడుగు పాండురంగదాసు, తాతిన సీతారామయ్య, ములుకుట్ల పున్నయ్యశాస్త్రి, శ్రీమతి యస్.రాజకుమారి చౌదరి, నవుడూరి విశ్వనాథశాస్త్రి, పొట్లూరి వెంకటరామయ్య, ముట్నూరి సూర్యనారాయణశాస్త్రి, బంకువల్లి సింహాచల భాగవతార్, చిట్యాల ఆంజనేయ భాగవతార్, శ్రీమతి బేబిరాణి, బసవలింగం, అమ్ముల విశ్వనాథం, కోట సచ్చిదానందశాస్త్రి మొదలైన ప్రసిద్ధ హరికథకులు నారాయణదాసు లాంటి పెద్దల బాటల్లో నడిచి హరికథ కళను ప్రచారం చేశారు.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

## అభ్యాస వేదిక

### అర్థాలు

| | | |
|---|---|---|
| వాచికం | = | వాక్కు |
| ఆంగికం | = | అంగము చేత గలిగినది |
| ఆహార్యం | = | హారాది భూషణాలచే కలిగెడి అభినయ విశేషం |
| శిథిలం | = | సంధులు వదలినది |
| ప్రజ్ఞ | = | బుద్ధి, సామర్థ్యాన్ని తెలిపెడు మాటలు |
| ప్రతిభ | = | అప్పటికప్పటికీ వికసించెడు బుద్ధి |
| పర్వదినాలలో | = | పండుగ రోజుల్లో |
| దిబ్బ | = | ఉన్నత భూమి, కుప్ప |
| గానం | = | గీతం, పాట |
| కథకుడు | = | కథ చెప్పేవాడు |
| పారితోషికం | = | బహుమతి |
| సన్మానం | = | గౌరవం |

### ప్రశ్నలు

1. హరికథ గురించి రాయండి.
2. హరికథ కళారూపంలోని వేష, భాషల గురించి తెలపండి.
3. ఆదిభట్ల నారాయణదాసు గురించి రాయండి.
4. హరికథల ప్రాచీనత పేర్కొనండి.
5. హరికథ ప్రదర్శనా విధానాన్ని తెలపండి.

### ఉపాధ్యాయులకు సూచనలు

1. జానపద కళారూపాల విశిష్టతను విద్యార్థులకు వివరించండి.
2. బుర్రకథ, తోలుబొమ్మలాట వంటి ఇతర కళారూపాల గురించి విద్యార్థులకు పరిచయం చేయండి.

### విద్యార్థులకు సూచన

1. మీ ప్రాంతాల్లో నిర్వహించే హరికథల గురించి తెలుసుకోండి.

www.Padasalai.Net



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.com

6 ఉపవాచకం

# 6.3. తంజావూరు



దక్షిణ భారతదేశంలోని తమిళనాడు రాష్ట్రానికి చెందిన తంజావూరు శిల్పకళలకు ప్రసిద్ధి. తంజావూరులో బృహదీశ్వరాలయాన్ని మొదటి రాజరాజచోళుడు నిర్మించాడు. ఇది శిల్ప కళలకు ప్రపంచ ప్రసిద్ధి చెందింది. ఈ దేవాలయాన్ని రాజరాజేశ్వరం, పెరియవుడయార్ కోయిల్, పెరియ కోయిల్, దక్షిణ మేరు అని కూడా అంటారు. ద్రావిడుల శిల్పకళను ప్రతిబింబింపచేసే బృహదీశ్వరాలయం "ప్రపంచ వారసత్వ సంపద"గా ఐక్యరాజ్య సమితికి చెందిన UNESCO గుర్తించినది. శిల్పకళలకు పేరుపొందిన తంజావూరు బృహదీశ్వరాలయం గురించి తెలుసుకొందాం.

తంజావూరు అనేక కారణాల వలన భారతదేశంలోనే కాక ప్రపంచంలోనే పేరుపొందినది. ముఖ్యంగా బృహదీశ్వరాలయం భారతీయ శిల్పాకళా చాతుర్యానికి, కట్టడాల నిర్మాణ చాకచక్యానికి అద్భుతమైన మచ్చుతునక.

తమిళనాడును పరిపాలించిన చక్రవర్తులలో అత్యంత కీర్తిప్రతిష్టలు ఆర్జించిన మొదటి రాజరాజ చోళుడు క్రీ.శ. 985 నుంచి 1014 వరకు తంజావూరును రాజధానిగా చేసుకొని పరిపాలించాడు. ఆయన 1010 ప్రాంతంలో బృహదీశ్వరాలయాన్ని కట్టించాడు. తరువాత వచ్చిన మొదటి రాజేంద్ర చోళుడు రాజధానిని తంజావూరు నుంచి గంగైకొండ చోళపురానికి మార్చాడు. దీనితో 11వ శతాబ్దం నుంచి 16వ శతాబ్దం వరకు తంజావూరు పేరు మరుగున పడింది. తరువాత విజయనగర చక్రవర్తులకు సామంతులుగా వుండి రాజ్యాన్ని పరిపాలించిన నాయక వంశంవారు 16వ శతాబ్దపు మొదటి నుంచి తంజావూరును రాజధానిగా చేసుకొని సుమారు 120 సంవత్సరాలు పరిపాలించారు. విజయనగర సామ్రాజ్యం పతనమైన తరువాత ఏకోజీ



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

XII Std Tamil Chap_06 Folder.indd 106 13-05-2019 17:59:58

క్రీ.శ. 1676లో తంజావూరును ఆక్రమించుకోవడంతో సుమారు 180 సంవత్సరాలు మరాఠా వంశంవారి పరిపాలనలో తంజావూరు రాజధానిగా సాగింది. కాలక్రమంలో మొగలాయిలు, ఫ్రెంచివారు, ఆంగ్లేయులు తంజావూరును పరిపాలించారు.

తంజావూరు బృహదీశ్వరాలయాన్ని కట్టించిన మొదటి రాజరాజచోళుడు అమిత పరాక్రమశాలి. ఈయన ప్రస్తుతం ఉన్న తమిళనాడు ప్రాంతమే కాకుండా శ్రీలంక, మలయ ద్వీపంలోని కొంత భాగాన్ని, ఉత్తర భారతదేశంలోని గంగానది తీరం వరకు ఉన్న ప్రాంతాన్నంతా జయించి గంగానది నీటిని ఏనుగులతో మోయించుకొని వచ్చి రామేశ్వరంలోని రామలింగేశ్వరస్వామికి అభిషేకం చేశాడట. అందువల్ల రాజరాజచోళుడికి 'గంగైకొండ' అనే బిరుదు వచ్చింది.

బృహదీశ్వరాలయం గొప్పతనాన్ని తెలిపే 'బృహదీశ్వర మాహాత్మ్యం' అనే గ్రంథం ప్రకారం ఒకానొక సమయంలో రాజరాజ చోళ చక్రవర్తి వ్యాధితో బాధపడుతుండేవారు. ఆయన గురువుగారయిన హరదత్తుడి సూచన మేరకు రాజరాజు బృహదీశ్వరాలయాన్ని కట్టించాడట. వెంటనే ఆ వ్యాధి కూడా నయమైపోయిందట.

బృహదీశ్వరాలయం ఒక పెద్ద కోటలో ఉంది. చుట్టూ వున్న ప్రాకారపు కోటగోడ కన్నా ఎత్తుగా వుంది. ఆ ప్రాకారానికి బయట బాగా వెడల్పుగావుండే లోతయిన కందకం, అందులో నిండుగా నీళ్ళు ఉన్నాయి. ప్రాకారం లోపలి ప్రాంగణంలో పర్లాంగున్నర పొడవు, ఒక పర్లాంగు వెడల్పు గల ప్రాంతంలో వెనుకగా 'బృహదీశ్వరాలయం' ఉంది. ఆలయానికి ముందు భాగంలో నల్లరాతితో చెక్కిన బ్రహ్మాండమయిన నంది విగ్రహం వుంది. ఈ నంది విగ్రహం పొడవు 19 1/2 అడుగులు, వెడల్పు 9 1/2 అడుగులు, ఎత్తు 12 అడుగులతో 25 టన్నుల బరువు గలదు. ఇది భారతదేశంలోని నంది విగ్రహాలలో లేపాక్షిలోని నంది విగ్రహం తరువాత అతి పెద్దది.



నంది విగ్రహానికి 50 గజాల దూరంలో ఆలయ ప్రాంగణం ప్రారంభమవుతుంది. ఆలయం ముందు భాగం సుమారు ఆరు అడుగుల ఎత్తుగా వుండే పునాదిమీద నిర్మించబడిన ఈ ఆలయం గర్భగృహం వద్ద సుమారు 15 అడుగుల ఎత్తు పునాది వుంది. ఈ ఆలయం ఒకటే సుమారు వంద గజాల పొడవు, 50 గజాల వెడల్పు ఉంటుంది. ప్రవేశ ద్వారం దగ్గర నుంచి లోపల గర్భగృహం వరకు అతి పెద్ద విశాలమయిన మంటపాలు ఒకదాని తర్వాత ఒకటిగా ఉన్నాయి. అవి వాద్య మంటపం, నాట్య మంటపం, స్థాపన మంటపం, అంతరాలయం, గర్భగృహం వరుసగా ఉన్నాయి. ప్రతి మంటపంలో ఎన్నో అత్యున్నత శిల్పాలు ఉన్నాయి.

గర్భగృహంలో ఉన్న శివలింగం ఒక మహాద్భుత దృశ్యం. పూర్తిగా నల్లరాయితో చేయబడిన ఈ విగ్రహం ఎత్తు 16 అడుగులు, 21 అడుగుల కైవారం కలిగి చూడటానికి ఆశ్చర్యం కలిగిస్తూ వుంటుంది. ఈ స్వామికి అభిషేకం చేయడానికి విగ్రహం ప్రక్కనే ఎత్తుగా కట్టబడిన దిమ్మెలు ఉన్నాయి. ఈ శివలింగ విగ్రహాన్ని చెక్కడానికి రాయి కోసం ఎన్నో చోట్ల వెదికి, చివరకు నర్మదా నదీ గర్భంలో నుంచి సంపాదించారట. ఈ రాయిని వెతికి



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.com

తీసి చెక్కి తీసుకురావడానికి రాజరాజ చక్రవర్తి 24 మంది శిల్పులతో వెళ్ళి స్వయంగా దగ్గర వుండి ఏనుగుల చేత మోయించుకొని వచ్చాడట.

బృహదీశ్వరుని గర్భగృహానికి ఆనుకొని వెనుకగా కుమారస్వామి ఆలయం ఉంది. ఇది పూర్తిగా నల్ల చలవరాయి (బ్లాక్‌గ్రానెట్)తో నిర్మించబడింది. ఇది నలభై అయిదు అడుగుల చదరం, యాభై అయిదు అడుగుల ఎత్తు వున్న ఈ ఆలయంలోని ప్రతి అంగుళం అతి సూక్ష్మమైన నగిషీలు ఉండునట్లు చెక్కబడి, మనలను అలాగే కట్టిపడేస్తుంది. బృహదీశ్వరాలయం ప్రత్యేకత ఏమిటంటే "ఈవాళ్టి రోజున కూడా గుడి కట్టిన రోజువున్న కాంతి, నునుపు తరిగిపోకుండా వుంది'. సున్నితమైన చెక్కడపు పనిలో భారతీయ శిల్పాలకున్న గొప్పతనాన్ని ప్రపంచం మొత్తానికి గర్వంగా చాటి చెప్పగల అద్భుత కళాఖండాలు ఈ దేవాలయంలో ఉన్నాయి. ఈ దేవాలయంలో ఎక్కడగాని సిమెంటు, సున్నం, ఇనుము ఉపయోగించినట్లు దాఖలాలు లేవు. ఇక్కడ 13 అంతస్తులతో పెద్దరాజగోపురం, దానిపై 80 టన్నుల బరువుగల ఒకే గ్రానైట్ అమర్చారు. ఈ దేవాలయంలో




అనేక శిల్పాలతో పాటు 108 భరతనాట్య భంగిమలలో శిల్పాలు చెక్కబడినాయి. ఇవి చూడడానికి ఎంతో ఆకర్షణగా, కొత్తగా మలచబడినట్లుగా అనిపిస్తుంది. బృహదీశ్వరాలయపు గొప్పతనాన్ని, కళాఖండాల్ని మనం ఎప్పటికి మరచిపోలేము" అని యూరప్ చరిత్రకారుడు 'ఫర్గూసన్' పేర్కొన్నాడు.

ఈ బృహదీశ్వరాలయంలోని సుబ్రహ్మణేశ్వర ఆలయాన్ని 17వ శతాబ్దంలో నాయకరాజులు కట్టించారని అభిప్రాయం. బృహదీశ్వరాలయ ప్రాంగణపు ఉత్తరవైపున ఒక ఉద్యానవనం ఉంది. దీనిని శివగంగ వనం అంటారు. ఇందులో అనేక రకాల మొక్కలు, చెట్లు, జంతువులు, పక్షులు పెంచడం జరిగింది. ఇది చాలా ఆకర్షణీయంగా ఉంది.

బృహదీశ్వరాలయానికి కొంతదూరంలో పెద్ద గ్రంథాలయం ఉంది. ఈ గ్రంథాలయానికి "సరస్వతి మహల్" అని పేరు. ఇది అతిప్రాచీనమైన గ్రంథాలయం. అందులో అత్యంత ప్రాచీనమైన గ్రంథాలు, రాత ప్రతులు, తాళపత్ర గ్రంథాలు మొదలైనవే కాకుండా ఇంకా అనేక రకాలైన ఆకుల మీద రాయబడినవి, లోహాల మీద రాయబడినవి (రాగి), చెక్కబడినవి మొత్తం 33,433 ప్రతులు ఉన్నాయి. ఇవేగాక 6,426 అచ్చువేసిన గ్రంథాలు కూడా వున్నాయి. అందులో సంస్కృతం, మిగిలిన భారతీయ భాషలకు సంబంధించిన గ్రంథాలు తెలుగు, తమిళం, కన్నడం, మలయాళం, హిందీ మొదలైన గ్రంథాలే కాకుండా లాటిన్, గ్రీకు, రోమన్ లాంటి



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

XII Std Tamil Chap_06 Folder.indd 108 13-05-2019 17:59:58

www.Padasalai.Net www.Trb Tnpsc.com

భాషలకు సంబంధించి అపురూపమైన గ్రంథాలెన్నో ఉన్నాయి. అయితే ఈ గ్రంథాలయం ప్రస్తుతం కేవలం పరిశోధకులకు మాత్రమే అనుమతించబడుతూవుంది. సాధారణ యాత్రికులు చూడడానికి ముందు భాగంలోని రెండు గదులలో మాత్రం కొన్ని గ్రంథాలు ఉంచబడ్డాయి. ప్రతి ఒక్కరు తంజావూరును, బృహదీశ్వరాలయాన్ని, సరస్వతి మహల్ గ్రంథాలయాన్ని తప్పకుండా సందర్శించాలి.

## అభ్యాస వేదిక

### ప్రశ్నలు

1. బృహదీశ్వరాలయాన్ని ఎందుకు? ఎవరు కట్టించారు?
2. బృహదీశ్వరాలయాన్ని గురించి రాయండి.
3. సరస్వతి మహల్ గురించి రాయండి.

www.Padasalai.Net



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

7 పద్యభాగం

# 7.1. సముద్ర వర్ణన

– అయ్యలరాజు రామభద్రుడు

## కవి పరిచయం

సాహితీ సమరాంగణ సార్వభౌముడైన శ్రీకృష్ణదేవరాయల ఆస్థానంలోని అష్టదిగ్గజ కవులలో ఒకడైన అయ్యలరాజు రామభద్రుడు క్రీ.శ. 16వ శతాబ్దివాడు. కడప జిల్లా ఒంటిమిట్ట ప్రాంతానికి చెందినవాడు. ఈతడు తన రామాభ్యుదయ కావ్యాన్ని అళియరామరాయల మేనల్లుడైన గొబ్బూరి నరసరాజుకు అంకితమిచ్చాడు. ఇతని మరొక రచన "సకల కథాసార సంగ్రహం".

రామభద్రకవి ధర్మస్వరూపమైన శ్రీరామకథను ఎనిమిది ఆశ్వాసాల ప్రబంధంగా మలిచారు. ప్రతిపద్యంలో కల్పనా చాతుర్యం కనిపిస్తుంది. రామభద్రుని కవితా సామర్థ్యమంతా అతని వర్ణనల ద్వారా విశదమౌతుంది. 'చతుర సాహిత్య లక్షణ చక్రవర్తి', 'ప్రతివాది మదగజ పంచానన' అనేవి ఈతడి బిరుదులు.

## పాఠ్యభాగ సందర్భం

రామలక్ష్మణులు సీతాన్వేషణ చేస్తూ కిష్కంధకు చేరుకొని సుగ్రీవునితో స్నేహం చేస్తారు. సుగ్రీవుడు సీతమ్మను వెదకడానికి వానర సైన్యాన్ని నలుదిక్కులకూ పంపిస్తాడు. ఆంజనేయుని బృందం దక్షిణ దిక్కునకు వెళుతుంది. సముద్రాన్ని చూసి విచారంతో ఉన్న హనుమంతుడు జాంబవంతుని ప్రోత్సాహంతో మహేంద్రగిరి నుండి సముద్ర లంఘనానికి సిద్ధం కావడం పాఠ్యభాగ సందర్భం.

ప్రస్తుత పాఠ్యభాగం అయ్యలరాజు రామభద్రుడు రచించిన "రామాభ్యుదయము" అను ప్రబంధంలోని ఆరవ ఆశ్వాసంలోనిది.

1.సీ. అడుగు లొత్తినపట్లఁ బిడుగు మొత్తినయట్ల
బహుమహోపలములు పగిలి పడఁగ
దోఁక త్రిప్పినపట్ల మూఁక విప్పినయట్ల
బలుగాన లిలఁ గూలి బయలు గాఁగఁ
గేలఁ దట్టినపట్లఁ గోల గొట్టినయట్లఁ
గరికేసరాదులు గలఁగి పఱవ
రంతు చూపినపట్ల వంతు మోపినయట్ల
గుహలు ప్రతిధ్వనుల్ గ్రుమ్మరింపఁ



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

XII Std Tamil Chap_07 Folder.indd 110 13-05-2019 17:58:50

తే. గంపితధరాధరాధిత్యకార్ఝరీత
రంగఘట లెల్లెడల నుప్పరంబు లెగసి
పడి తడిపి కార్యదాహవిభ్రాంతకపుల
యుల్లములతో దవాగ్నులఁజల్లజేయ,

2.తే. ఒడలు వడసిన తమతండ్రి వడువు దోప
రయమునకుఁ గూటకోటులన్నియుఁ జలింపఁ
బెరిఁగి గిరి గాడ్పుకొడు కెక్కి తిరిగి తిరిగి
యొక్క చో నిల్చి దక్షిణ దిక్కుఁ జూచి.



3.క. కటకట! ధరణీకటితట
పట మనిపించుకొనఁ గన్న పారావారం
బిటు వచ్చి కుటిలదానవ
పుటభేదనవప్రపరిఖపో యనఁ దగెఁగా

4.ఆ. గాడ్పు వేల్పుపట్టి గట్టెక్కి యుక్కునఁ
జూచె సూటి నేటిజోటిమగని
భావిసేతు వచ్చుపడ లంకకడకును
సూత్రపట్టుమాడ్కిఁ జూడ్కి వెలుఁగ

5.మ.* తన చూపంబుధి మీఁదఁ జాచి శ్రవణద్వంద్వంబు రిక్కించి వం
చిన చంచద్భుజముల్ సముత్కటకటీసీమంబులన్ బూన్చి తోఁ
క నభోవీథికిఁ బెంచి యంఘ్రు లిఱియంగాఁ బెట్టి బిట్టూది గ్ర
క్కున నక్కొండ యడంగఁద్రొక్కి పయికిం గుప్పించి లంఘించుచోన్

6.క. గిరి గ్రుంగఁద్రొక్కి చెంగున
హరి నింగికి దాఁటుగొనిన హరిహరి యపుడా
హరి యెగసినట్లు దోఁచక
గిరి యెగిసినయట్లు తోఁచెఁ గెళవుల కెల్లన్.

7.క.* గిరికార్ముకనిర్గతమై
హరిశర మపు డసురవరపురాభిముఖంబై
సురగరుడదురవలోక
త్వరతోఁజనె నొకమహారవం బుదయింపన్



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

8.క. వాలంబుఁ దానుఁ గరువలి
వేలుపుఁ గొడు కరుగఁ జూచి విపరీతగతిన్
దోల దొరఁకొనెనొ రవి యిటు
దేలం బెనుగాడితోడితే రవి రమరుల్

9.క. పవనజజంఘాసంభవ
పవనము వడిఁగడలిఁ బాయవడ నడఁచి మహా
వివరమునకుం జొరంబడి
పవనాశనకోటి నాశపఱచి గమించెన్

10.సీ. రఘువరేణ్యక్రోధరసము లంకకు ముట్టఁ
గ్రొవ్వారు కాలువ ద్రవ్వె ననఁగ
నాగామి సేతుబంధానురూపంబుగాఁ
జేయు గుణావర్తమో యనంగ
నవయశో వసనంబు లవని కర్పించి య
చ్చెల్వ నల్లనివల్వ చించె ననఁగఁ
దనుఁ జూడ శేషుండు తలుపులు దెఱచిన
బలిమందిరంబు వాకిలియొ యనఁగ

తే.గీ. నొక నిమిష మాత్ర మప్పుడయ్యుదధి నడుమ
నఱకువడి తోఁచె నదరంటఁ జఱచి పఱచు
నలఘుజంఘా ప్రభంజనంబులఁ దనర్చి
యతఁడు వ్రాలెఁ ద్రికూటకూటాగ్రవీథి.

## భావాలు

1. సముద్రాన్ని దాటడానికి సిద్ధమైన హనుమంతుడు అడుగులు వేస్తుంటే పిడుగులు పడినట్లు పెద్ద పెద్ద రాళ్ళు పగిలి పడిపోతున్నాయి. తోకను వేగంగా తిప్పినప్పుడు వచ్చిన గాలికి పెద్ద పెద్ద అడవులే చెదిరిపోయి బీళ్ళు (పగుళ్ళు) ఏర్పడుతున్నాయి. హనుమంతుడు చేతులు తట్టినట్లు, గోలపెట్టినట్లు ధ్వని (చేస్తే) చేస్తుంటే పోటీపడుతూ గుహలు ప్రతిధ్వనిస్తున్నాయి. అక్కడి కొండల కంపనాల వల్ల కొండనేలలపై గల సెలయేళ్ళ తరంగాలు ఆకాశవీధికి వ్యాపించి, రామకార్యం పూర్తి చేయాలనే ఆతురతతో తపించిపోతున్న వానరుల హృదయాల్లోని దావాగ్నిని చల్లార్చి వేస్తున్నాయి.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

2. హనుమంతుడు శక్తిమంతుడైన తన తండ్రి వాయుదేవునిలా వేగంగా వెళుతుండగా ఆ వేగానికి పర్వత శిఖరాలన్నీ కంపిస్తున్నాయి. వాయునందనుడైన హనుమంతుడు తన శరీరాన్ని పెంచి ఒక కొండ పైకెక్కి అక్కడ తిరిగి తిరిగి ఒకచోట నిలిచి (నిలబడి) దక్షిణ దిక్కుకు చూశాడు.

3. హనుమంతుడు సముద్రాన్ని చూసి "అయ్యయ్యో! భూదేవి నడుముకు కట్టిన వస్త్రంలా శోభిల్లే సముద్రం ఈ దిక్కుకు (ఇటు వైపు) వచ్చి ఈ దుష్ట రాక్షసులున్న కోటకు ముందుండే కందకంగా మారిందే. అని

4. వాయుదేవుని ముద్దుల పట్టి అయిన ఆంజనేయుడు కొండనెక్కి లంకానగరం వైపు సూటిగా చూశాడు. ఆ చూపు ఎలా ఉందంటే రాబోయే కాలంలో రఘువీరుడైన శ్రీరాముడు సముద్రంపై లంకవరకు సేతువును ఏర్పాటు చేయుటకు కొలత తీసుకున్న దారంలా ఉంది.

5. హనుమంతుడు చూపులను సముద్రంవైపు నిలిపి, రెండు చెవులూ రిక్కించి, వంగి కదలిస్తున్న చేతులను విశాలమైన తన నడుముకు ఆనించి, తోకను ఆకాశ వీధికి పెంచి, పాదాలు దూరంగా పెట్టి, బలంగా గాలి పీల్చి, తాను నిలబడిన కొండను ఒక్కసారిగా అణగదొక్కి పైకి ఎగిరాడు.

6. ఆవిధంగా ఆంజనేయుడు కొండను అణగదొక్కి ఆకాశం పైకి ఎగిరి ప్రయాణిస్తుంటే దూరం నుండి చూసేవారికి హనుమంతుడు ఎగిరినట్లు కాకుండా ఒక పర్వతము ఎగిరినట్లుగా అనిపించింది.

7. కొండ అనే విల్లు నుండి వెలువడిన హనుమంతుడు అనే బాణం, గొప్ప ధ్వనితో రావణుని (రాక్షసుల) పట్టణమైన లంకవైపు వెళ్ళింది. అది దేవతలకు గాని, గరుడులకు గాని చూపుకందనంత వేగంతో దూసుకుపోయింది.

8. వాయునందనుడైన హనుమంతుడు తోకతో ఎగరడం చూసిన దేవతలు "సూర్యుడు చాలా వేగంతో పెద్దకాడి ఉన్న తన రథాన్ని నడిపిస్తూ ఇటు వచ్చాడేమో" అని అనుకున్నారు.

9. మారుతాత్మజుడైన హనుమంతుని పిక్కల నుండి పుట్టిన గాలి వేగంగా సముద్రాన్ని చీల్చి లోతుకు ప్రవేశించగా, వాయువే ఆహారంగా తీసుకుంటూ పాతాళంలో నివసిస్తున్న పాములకు ఆ వాయువే ఆహారంగా వచ్చిందేమో అన్న ఆశను కలిగించి వెళ్ళింది.

10. శ్రీరాముని కోపప్రవాహం లంకకు చేరేటట్లుగా కాలువ తవ్వినారా అన్నట్లు రాబోయే కాలంలో నిర్మించే సేతుబంధనానికి అనుగుణంగా చేసిన అల్లెతాడు ధ్వని సుడులా అన్నట్లు, కొత్తవైన కీర్తివస్త్రాలను భూమికి అర్పించి అంతకు ముందున్న నల్లని వస్త్రాలు చించెనా అన్నట్లు, హనుమంతుని చూడడానికి ఆదిశేషుడు వచ్చి తలుపులు తెరిచిన బలిచక్రవర్తి ఇంటివాకిలా అన్నట్లు ఒక్క నిమిషం సముద్రుని మధ్య కనబడిన త్రికూట పర్వతం మీద తన బలమైన పిక్కల ప్రతాపాన్ని చూపుతూ హనుమంతుడు ఆగాడు.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

# అభ్యాస వేదిక

## అర్థాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| అవని | = | భూమి | కరి | = | ఏనుగు |
| కేసరి | = | సింహం | ఉల్లము | = | మనస్సు |
| ఒడలు | = | శరీరం | రయము | = | వేగంగా |
| వాలము | = | తోక | పారావారం | = | సముద్రం |
| మహారవం | = | గొప్పధ్వని | నభోవీధి | = | ఆకాశవీధి |
| పవనజుడు | = | వాయుపుత్రుడు | చంచద్భుజముల్ | = | కదిలిస్తున్న చేతులు |
| ధరాధరం | = | కొండ, పర్వతం | ఆగామి | = | రాబోయేకాలం |
| గాడ్పువేల్పుపట్టి | = | ఆంజనేయుడు (గాడ్పు – వాయువు, వేల్పు – దేవుడు, పట్టి – కుమారుడు) | | | |
| అసురవరపురం | = | లంకానగరం (అసురవరుడు = రావణుడు, పురం = లంక) | | | |

## సంధులు

1. బంధానురూపము
2. కూటాగ్రవీధి
3. పురాభిముఖము
4. హరియపుడు
5. అయ్యుదధి

## సమాసాలు

1. హరిశరము
2. కూటాగ్రము
3. పవనజుడు
4. ధరాధరము
5. పారావారం
6. క్రోధరసము
7. కరికేసరాలు
8. త్రికూటము
9. మహారవము

www.Padasalai.Net



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

XII Std Tamil Chap_07 Folder.indd 114 13-05-2019 17:58:50

## ప్రశ్నలు

1. లంకాపట్టణం హనుమంతుడికి ఏ విధంగా కనిపించింది?
2. హనుమంతుడు సముద్రాన్ని ఏ విధంగా దాటాడు?
3. వాయువేగంతో వెడుతున్న హనుమంతుడిని చూసి దేవతలు ఏమనుకున్నారు?
4. హనుమంతుడు ఎందుకు దుఃఖించెను?
5. హనుమంతుని చూపు ఎలా ఉంది?
6. హనుమంతుడు సముద్రాన్ని దాటడానికి సిద్ధమైనపుడు ప్రకృతి ఎలా స్పందించింది?
7. సముద్ర వర్ణన పాఠ్యభాగ సారాంశాన్ని రాయండి.

## ఉపాధ్యాయులకు సూచనలు:

1. విద్యార్థులకు అష్టదిగ్గజ కవులను పరిచయం చేయండి.
2. అష్టాదశ వర్ణనలను గురించి విద్యార్థులకు తెల్పండి.

## విద్యార్థులకు సూచనలు:

1. రామాయణ కథను తెలుసుకోండి.
2. హనుంతుని భక్తి తత్త్వాన్ని తెలుసుకోండి.

www.Padasalai.Net



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

7 గద్యభాగం

# 7.2. ప్రకృతిని కాపాడుకుందాం – భవిష్యత్తును రక్షించుకుందాం

– పోరుపోలు లీలారెడ్డి





## రచయిత్రి పరిచయం

పోరుపోలు లీలారెడ్డిగారు రచించిన "ప్రకృతిని కాపాడుకుందాం – భవిష్యత్తును రక్షించుకుందాం" అన్న ప్రస్తుత పాఠ్యభాగం "నాల్గవ ప్రపంచ తెలుగు మహాసభల ప్రత్యేక సంచిక" నుండి గ్రహించబడింది.

"ఆత్మనః ఆకాశః సమ్భూతః ఆకాశాతవాయుః, వాయోరగ్ని
ఆగ్నేరావః అద్భ్యః పృథివీ, పృధివ్యా ఓషధియ్
ఓషధీభ్యోన్నయ్, అన్నాత్ పురుషః" (తైత్తిరీయ ఉపనిషత్ 2.1.1).

ఈ సృష్టిలో పరమాత్మ నుండి ఆకాశము, ఆకాశము నుండి వాయువు, వాయువు నుండి అగ్ని, అగ్ని నుండి నీరు, నీటి నుండి భూమి, భూమి నుండి వృక్షములు, వృక్షముల నుండి అన్నము, అన్నము నుండి జీవుడు ఈ ఉత్పత్తి క్రమంలో ఉద్భవించారు. దీన్ని బట్టి చెట్లు ఎంత ప్రాచీనమైనవో సృష్టిలోని జీవనోత్పత్తికి ఎంత అవసరమో మనకి అర్థమౌతుంది.

### మనిషి పుట్టుక

సృష్టి ఉత్పత్తి క్రమంలో మనిషి జీవరాశుల తరువాత ఉద్భవించాడు. మనిషి పుట్టగానే పాములా పాకలేకపోయాడు. పక్షిలా ఎగరలేకపోయాడు. లేడిలా పరుగెత్తలేకపోయాడు, సింహంలా వేటాడలేకపోయాడు.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

కాని క్రమేపి విజ్ఞానాన్ని పెంపొందించుకుంటూ సృష్టిలోని అన్ని జీవరాసులపై ఆధిపత్యాన్ని చలాయించటం ప్రారంభించాడు.

మనిషి పుట్టినపుడు ఆటవిక జంతువులతో సహజీవనం చేస్తూ ఆదిమానవుడుగా జీవనం సాగించాడు. కాలక్రమేణా నాగరికత నేర్చుకుంటున్న క్రమంలో సరైన జీవనశైలి అలవరచు కోవడానికి ఒక్కొక్కరు ఒక్కొక్క పద్ధతిని అలవరచుకున్నారు. ఆ జీవన విధానమే ఒక్కో మతంగా ప్రపంచంలో ప్రసిద్ధి చెందాయి. ఏ మతంలో అయినా మనిషి ప్రకృతిలో మమేకమై జీవించమనే చెప్పారు. ప్రకృతిని దైవంగా భావించి పూజించమని చెప్పారు. ప్రకృతి లేకుండా ఏజీవి కూడా మనలేదనే అక్షర సత్యాన్ని వేల సంవత్సరాల క్రితమే మన మతాలు, మన పురాణాలు, గ్రంథాలు, ఉపనిషత్తులు ఎలుగెత్తి చాటాయి. మన మతాలు, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, రీతి రివాజు, సద్భావం పెంచే మత సాహిత్యం, ధ్యాన చింతనా మార్గాలు పరమగురు పరంపరలు. ప్రచార మాధ్యమాల విజ్ఞానం ఏదీ, ఏవి, మన పరిసరాల గురించి గాని, ప్రకృతి గురించి గాని మనలో నిజమైన ప్రేమను కాదుగదా, చిన్నపాటి కదలికను కూడా సృష్టించలేకపోయాయి. మన దేశంలో చెట్లను బ్రహ్మ దేశాలనీ, జంతువులు పక్షులు దేవతల ప్రతి రూపాలని హిందూ మత పురాణాలు వర్ణించాయి. అయితేనేం? చివరికి భక్తి విశ్వాసాలు వాటి పని, అవి చేసుకుపోతుండగానే ప్రతి రోజూ వేలాది చెట్లు అన్యాయంగా బలైపోతున్నాయి. జంతువులు, పక్షులూ వేల సంఖ్యలో నశించి పోతున్నాయి. ఇక కలుషితం కాని జీవ పదార్థం ఏదీ మిగలకుండా పోతున్నాయి.

### మన తల్లి కడుపులో చిచ్చు మనమే

ప్రపంచంలోని ప్రతి మనిషి ఆస్తికుడో నాస్తికుడో అయి వుంటాడు. ఒకవేళ రెండూ పట్టని మనిషయినా సరే. అందరిలో సమానంగా కనిపించే సహజమైన జబ్బు ఒకటే., ప్రకృతి మీద పరిసరాల మీద తెలిసో, తెలియకో పగబట్టినట్టు ప్రవర్తించడం. ఇదంతా ఎవరికీ తెలియదనుకుందామా? అలా అనుకుంటే అమాయకత్వమో, అజ్ఞానమో అయితీరాలి!

ఆధునిక ప్రపంచం కనిపెట్టిన సవాలక్ష సాంకేతిక విశేష పరికరాలు మనిషికి సమాచారాన్ని, విజ్ఞానాన్ని ఇచ్చినంతగా విశాలమైన దూరదృష్టిని, సుజ్ఞానాన్ని, పెద్ద మనసునీ ఇవ్వలేకపోతున్నాయని చెప్పడానికి మనం, మనం ఎంచుకున్న ప్రభుత్వాలూ, మనలో భాగమైన రాజకీయ నాయకులూ, అధికార యంత్రాంగం చేస్తున్న పరమ అవకతవకల నిర్వాకాలే చక్కని నిదర్శనాలు.

ప్రతి మనిషి అవసరానికి ప్రకృతి అందిస్తుంది గాని ప్రతివాడి దురాశకూ కావలసినంతగా ప్రకృతి ఇవ్వలేదని గాంధీజీ సున్నితంగా చెప్పారు. అభివృద్ధి ప్రణాళికలు రూపొందించే వారికి ఈ పాటి తెలీదనుకుందామా?

ప్రకృతి సమాజంలో మనమంటే భాగమే కనుక మన సదుద్దేశాల్ని ఆచరణలో పెట్టడానికి ఏ మతం, ఏ కులం, ఏ ప్రాంతం ప్రత్యేకించి నిర్దేశించాల్సిన పని లేదు. ఇటువంటివి సాధ్యం కావడానికి ఏదో ఒక రూపంలో ఎవరి ప్రయత్నం వారు చేయవలసిన పుణ్యకాలం దగ్గరయింది.

### మనిషి మారిపోయాడు

ఇలా అన్ని మతాలు మనిషి మానసిక, శారీరక సామాజిక జీవన విధానాన్ని సరియైన పద్ధతిలో జీవించటానికి నిర్దేశింపబడినాయి. ఈ నియమ నిబంధనలను పాటిస్తూ ప్రకృతిని ఆరాధిస్తూ ఉన్నంతకాలం మనిషి సుఖశాంతులతో ఉన్నాడు. ఎప్పుడైతే మనిషి ఈ నియమ నిబంధనల నుండి ప్రక్కదోవ పట్టడం ప్రారంభించాడో అక్కడి నుండే దుఃఖం, అశాంతి ప్రారంభమయింది. చెదిరిపోయిన ఈ వ్యవస్థలో ఎక్కువగా



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

XII Std Tamil Chap_07 Folder.indd 117 13-05-2019 17:58:50

నష్టపోయింది పర్యావరణం. మనుషులు నాగరికులు అవుతున్నకొద్ది మనిషి సౌకర్యాల వైపు మొగ్గు చూపాడు. ఆ సౌకర్యం అనుభవించటంలో మనం అనే భావన నుండి నేను అనే స్వార్థం ప్రారంభమయింది. మనిషి ఎప్పుడయితే మనం అనే భావన నుండి నేను అనే స్వార్థానికి మారిపోయాడో సౌకర్యాలు సృష్టించుకోగలిగాడు. కాని సుఖాన్ని కోల్పోయాడు. అంతస్థులు పెంచుకోగలిగాడు కాని ఆనందం తరిగిపోయింది. ఇలా మనిషి మన నుండి నేనుగా మారిపోయాడు.

## పురోగమనమా... తిరోగమనమా?

మనిషి ఎప్పుడయితే మన నుండి నేనుగా మారిపోయాడో ప్రకృతి నుండి విడిపోయాడు. ప్రకృతి అంతా కూడా ఒక చక్రబంధం ప్రకృతిలోని ప్రతి ప్రాణి ఇంకొక ప్రాణిపై ఆధారపడి జీవిస్తుంది. ఇలా జీవించటం వలన ప్రకృతి సమతుల్యత కాపాడబడుతుంది. జనాభా పెరుగుతుంది. వారి అవసరాలకు తగ్గట్లు ఉత్పత్తి పెంచే క్రమంలో క్రమంగా అడవులు అంతరించి పోవటం మొదలైంది. అవసరాలకు అటవీ ప్రదేశాలు తగ్గుతూ ఉన్న క్రమంలో ఆ నష్టపోయిన వృక్ష సంపదను సామాజిక అటవీ సంపదగా పెంపొందించినట్లయితే కొంత వరకు ప్రకృతి సమతుల్యత లోపించకుండా ఉండేది. కాని ఆ విషయంలో ప్రభుత్వాల దగ్గరి నుండి ప్రతి ఒక మనిషి వరకు జరుగుతున్న నష్టాన్ని అంచనా వేయలేకపోవటంలో వైఫల్యం చెందాము. ప్రకృతి పరంగా జరిగే నష్టం పూడ్చలేనట్టువంటిదనే స్పృహను కోల్పోయాము. అణుశక్తిని సృష్టించుకోగలిగే పురోగమనమా? స్వచ్ఛమైన జీవన విధానం నుండి కాలుష్యపు కోరలలో చిక్కుకునే తిరోమనమా?

## పల్లెటూర్లే దేశానికి వెన్నెముక

"పల్లెటూర్లే దేశానికి వెన్నెముక" అంటూ మహాత్మాగాంధీ ఎంతటి గొప్ప సత్యం చెప్పాడు. ఆ నాటి పెద్దలు సామాజిక బాధ్యతతో ఆలోచించి చేసినటువంటి వ్యాఖ్యానాలు ఒకప్పటి పల్లెల పరిస్థితి వేరు. ఇప్పటి పరిస్థితి వేరు. పూర్వం పల్లెలు వృక్ష సంపదతో, ఆ వృక్షాల ఆధారంగా జీవించే మత్స్య సంపద పశుపక్ష్యాదుల సంపదే అసలైన సంపద అనే విషయాన్ని మరిచాము.సంపదకు అర్థం మారిపోయింది. నిజానికి పల్లెటూర్లలో ఆర్థికపరంగా సామాజికపరంగా మంచి అభివృద్ధే జరుగుతుంది. ప్రతి ఇంట్లో ఒక కలర్ టీవీ , ఇంటికో ఫోన్ పోయి మనిషికో ఫోన్, రోజువారిగా ఖర్చుచేసే ఆర్థిక వనరులు ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉన్నాయి. అభివృద్ధి పేరుతో వేసిన రహదారులలో ఎన్నో వందల సంవత్సరాల కాలం నాటి మహావృక్షాలు నేలకొరిగాయి. తిరిగి వాటి స్థానంలో మరొక చెట్టు నాటాలనే స్పృహ ఎవరికీ లేదు. యూస్ అండ్ త్రో సంస్కృతికి అలవాటుపడిన మనిషి తను వాడి పారేసే ప్లాస్టిక్ వస్తువులు తన చుట్టే దుర్గంధ భూయిష్టమైన వాతావరణాన్ని సృష్టిస్తుందనే విషయాన్ని మరిచిపోతున్నాడు. భవిష్యత్తరాలకు తరగని సంపదను కూడబెట్టే ఆరాటంలో తన పిల్లలకు బ్రతుకు లేకుండా చేస్తున్నాననే విషయాన్ని మరుస్తున్నాడు. అక్షర జ్ఞానం లేని ఆ రోజులలో మన పూర్వీకులు అసలైన సంపద విలువను గుర్తించి వారి ముందు తరాలకు స్వచ్ఛమైన ప్రకృతిని ప్రసాదించారు. ఆ వనరులను మొత్తం వాడుకుని తిరిగి తన పిల్లలకు లేకుండా చేసి పిల్లల కోసం జీవితాలనే త్యాగం చేస్తున్నామనే భ్రమలో మనిషి కాలం గడుపుతున్నాడు. వందల సంవత్సరాలకు కరగని ప్లాస్టిక్ భూమి, వేల అడుగుల లోతుకు చేరిన నీళ్లు, చెట్లు నరికి వాహనాల ద్వారా అందించే కాలుష్యపు గాలి ఇలాంటి సంపదనే మనం మన పిల్లలకు అందిస్తున్నామనే విషయాన్ని అందరం మరుస్తున్నాం.మనం చేసే ఈ చేష్టల వల్ల భవిష్యత్తరాల పిల్లలకు జీవితాన్నే లేకుండా చేసిన చరిత్రహీనులుగా మనం చరిత్రలో నిలిచిపోతున్నాము.

సృష్టిలోని ప్రతి ప్రాణి ప్రకృతిని అవసరం ఉన్నంత మేరకే వాడుకుంటున్నాయి. ఒక క్రూర మృగం ఆకలి వేసినపుడు మాత్రమే వేటాడుతుంది. దాని కడుపు నిండే వరకే తింటుంది. రేపటికి ఎల్లుండికి అని దాచిపెట్టుకోదు.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

ఒక తేనెటీగ తన ఆహారాన్వేషణలో మకరందాన్ని సేకరిస్తూ పువ్వుపై వాలి పరపరాగ సంపర్కానికి తోడ్పడుతూ ప్రపంచానికి ఎనలేని సేవలనందిస్తుంది. ఒక చిన్న వానపాము మట్టిని ఆహారంగా తీసుకుని తిరిగి ఆ మట్టికి తన వంతు సేవనందిస్తుంది. ఒక చిన్న పక్షి పండుతో తన ఆకలిని తీర్చుకుని ఆ పండు విత్తనాలను శుద్ధి చేసి దూర దూర ప్రాంతాలకు వెదజల్లి ఆ వృక్ష సంతతిని వృద్ధి చేస్తుంది. ఇలా చెప్పుకుంటూ పోతే ప్రకృతిలోని ప్రతి ప్రాణి తన అవసరాలను తీర్చుకుని తిరిగి ప్రకృతి రక్షణ చేస్తున్నాయి. ఇవన్నీ ఏ గురువుల వద్ద విద్య నేర్చుకోలేదు. అయినా అవి ఎంత వివేకంతో ఆలోచిస్తున్నాయి. ప్రకృతి విశ్వ సంపద, ఇది సమస్త జీవరాశుల సమిష్టి సంపద, విశ్వాన్నంతా తన మదిలో బంధించిన మానవుడు, ఈ విశ్వంలోనే విజ్ఞానం కలిగి ఆలోచించగలిగే మానవ జాతి మాత్రమే ప్రకృతిని కాపాడే ప్రయత్నం చెయ్యకుండా కృతఘ్నులుగా మిగిలిపోతున్నాము. మన విజ్ఞానంతో మనం చెయ్యాల్సింది కృతజ్ఞతా లేక కృతఘ్నతా? ఇది ప్రతి ఒక్కరం ఆలోచించాల్సినటువంటి విషయం.

**అభివృద్ధి జరగాలంటే పర్యావరణం నష్టపోవాల్సిందేనా?**

కానే కాదు. పర్యావరణాన్ని కాపాడుకుంటూ జరిగే సుస్థిరాభివృద్ధి మానవాళి మనుగడకు ఉపయోగ పడుతుంది. అలా కాకుండా అభివృద్ధి పేరుతో జరిగే పర్యావరణ నష్టం ద్వారా మనమొక్కరమే కాదు భూమిపైన ఉన్న సకల జీవరాశులతో పాటు ఈ భూమాత భవితనే ప్రశ్నార్థకంగా మారుస్తుంది. ప్రకృతి మన అమ్మలాంటిది. అమ్మ ఆరోగ్యంగా ఉంటేనే బిడ్డకు భవిష్యత్తు ఉంటుంది. అభివృద్ధి పేరుతో అమ్మ అవయవాలను అమ్ముకుంటే అనారోగ్యానికి గురైన అమ్మ ఆరోగ్యకరమైన బిడ్డలను ఎలా తయారుచేయగలదు. అందరం అమ్మ చేతితో వండిన అన్నం తింటేనే ఆరోగ్యంగా ఉంటాము. అమ్మ ఉంటే అరగంట ఆలస్యంగానైనా మనకి అన్నం పెడుతుంది. కాని మనం అమ్మనే తినేయాలని చూస్తున్నాం. అమ్మ లేకుంటే అందరం అనాథలమయిపోతాం.

**పర్యావరణం రక్షింపబడాలంటే మన బాధ్యత ఏంటి?**

అనంతకోటి జీవరాసుల పుట్టుకకు ఆధారమై, వాటి మనుగడకు జీవనాధారమైన ఈ పుడమితల్లి ఆరోగ్యమే ఇప్పుడు యావత్ ప్రపంచానికి ప్రశ్నార్థకంగా మారింది. కాలుష్య కారణాలతో అది చికిత్సకు అలవికాని అనారోగ్య స్థితికి చేరుతూ ఆందోళన కలిగిస్తుంది. అది వేడిమితో రగిలిపోతూ ప్రాణికోటి జీవితాల్లో సర్వ కాలాల్లోనూ సెగలు రేపుతుంది.

తల్లి ఆరోగ్యమే బిడ్డకు క్షేమమైనట్టే, పుడమి పచ్చగా ఉంటేనే సమస్త ప్రాణులూ ఆరోగ్యంగా తమ జీవితకాలం మనగలుగుతాయి. ఐతే అంతటి అపురూపమైన భూదేవిని కూడా అనారోగ్యానికి గురిచేస్తున్న మానవ దుశ్చర్యల్ని మనం ముందుగా నిరసించాలి. ఆ క్రమంలో మనల్ని మనం ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన సమయం ఆసన్నమైందని ప్రతి ఒక్కరం గుర్తించాలి. భూమాత మన అందరికి తల్లిలాంటిది. ఆ తల్లి జన్మనిచ్చిన ప్రతి ప్రాణిని మనం మన తోబుట్టువులుగా భావించాలి. ఈ భూమిపైన ఉన్న నదీనదాలు, సతత హరిత మహారణ్యాలు మనకు అన్నదమ్ముల వంటివని, జంతువులు, పక్షులు మనకు అక్కాచెల్లెళ్ల వంటివని ప్రేమించి గౌరవించాలి. అలా సంరక్షించకపోతే భావితరాలు ఒక రోజు కేవలం కరెన్సీ నోట్లని మాత్రమే ఆహారంగా తీసుకోవాల్సి వస్తుందనే విషయాన్ని అందరం గుర్తించాలి. పర్యావరణ పరిరక్షణ దిశగా అందరం ఉద్యమిద్దాం. చేయి చేయి కలుపుదాం పచ్చని చెట్లని పెంచుదాం!



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

XII Std Tamil Chap_07 Folder.indd 119 13-05-2019 17:58:50

## అభ్యాస వేదిక

### అర్థాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| ఉత్పత్తి | = | తయారు చేయడం (తయారీ) | ప్రణాళికలు | = | పథకాలు |
| స్పృహ | = | తెలివి | పురోగమనం | = | అభివృద్ధి |
| తిరోగమనం | = | తగ్గడం | పర్యావరణం | = | పరిసరాలు |
| మకరందం | = | తేనె | ఆధిపత్యం | = | అధికారం |
| ప్రాచీనం | = | పురాతనం | ఉద్భవించడం | = | పుట్టడం |
| భావితరాలు | = | రాబోయే తరాలు. | | | |

### ప్రశ్నలు

1. పోరుపోలు లీలారెడ్డిగారు ప్రకృతిని గురించి చెప్పిన విషయాలను క్లుప్తంగా రాయండి.
2. అభివృద్ధి పేరుతో మహావృక్షాలు నేలకొరుగుటకు గల కారణాలేవి?
3. జీవోత్పత్తికి చెట్లు ఎంత అవసరమో తెలపండి?
4. మన మతాలు పర్యావరణాన్ని గురించి ఏమంటున్నాయి?
5. మనిషి మారిపోయాడు – ఎలా? వివరించండి?
6. "పల్లెటూర్లే దేశానికి వెన్నెముక" వివరించండి?
7. ప్లాస్టిక్ వస్తువులకు అలవాటు పడిన మనిషి ఏ ఏ విషయాలను మరచిపోతున్నాడు?
8. మనిషి ప్లాస్టిక్ ఉపయోగంలో ఏ సంపదలను విలువలను పోగొట్టుకొంటున్నాడో తెలపండి?
9. ప్రకృతి నుండి మానవుడు ఏ విధంగా విడిపోయాడు?
10. పర్యావరణ పరిరక్షణలో మన బాధ్యత ఏంటి?
11. ప్రకృతి – తల్లితో సమన్వయ పరచి మీ మాటల్లో రాయండి?

### ఉపాధ్యాయులకు సూచన

1. ప్రకృతి అనగానేమో తెలిపి ప్రకృతి వైపరీత్యాలను గురించి విద్యార్థులకు తెలియచేయండి.

### విద్యార్థులకు సూచన

1. పరిసరాల పరిరక్షణకు ఎలాంటి చర్యలను చేపట్టాలో తెలుసుకుని ప్రకృతిని రక్షించుటకు ప్రయత్నించండి.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

XII Std Tamil Chap_07 Folder.indd 120 13-05-2019 17:58:50

# 7 ఉపవాచకం 7.3. తెలుగు సామెతల్లో – హాస్యం

– ఆచార్య వి.రామచంద్ర చౌదరి

## రచయిత పరిచయం

ఆచార్య వి.రామచంద్ర చౌదరి 1937లో చిత్తూరు జిల్లాకు చెందిన నేలటూరులో జన్మించారు. మద్రాసు, విశాఖపట్టణం, తిరుపతిలో ఉన్నత విద్యాభ్యాసం చేశారు. తెలుగులోనే కాక, సంస్కృతాంగ్లాల్లో కూడా గొప్ప పండితులు. ప్రాకృతాది భాషా పరిచయం కలవారు. మొదట అనంతపురం శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖలో పనిచేశారు. 1976లో మద్రాసు విశ్వవిద్యాలయం తెలుగు శాఖలో ప్రవేశించి ఆచార్యులయ్యారు. 1987 నుంచి దశాబ్దం పాటు తెలుగు శాఖ అధ్యక్షులుగా పనిచేశారు. వీరి అనేక రచనల్లో వేంకటేశ్వర శతకం, అశ్రుతర్పణం అనే పద్య కృతులు, తిక్కన కవితాశిల్పం, మరిమూడు గద్యకృతులు, అనేక వ్యాసాలు ప్రకటితాలు. ఎర్రన కవితా సర్వస్వం, కళాభిరామం మొదలైన గద్య, పద్య కృతులెన్నో అప్రకటితాలు. డాక్టర్ రామచంద్ర చౌదరి బహుముఖ ప్రజ్ఞాశాలి, గొప్పకవి, సహృదయులు, నటులు, గాయకులు, మహావక్త, విమర్శకాగ్రేసరులు. చక్కని హాస్యరసాన్ని మేళవించి ఉపన్యసించడంలో వీరిది పెట్టినది పేరు. ఆదర్శవంతులైన ఉపాధ్యాయులుగా, పరిశోధకులుగా వీరు మంచి పేరు పొందారు. ప్రసాదగుణం, విషయప్రాధాన్యం, శైలీరమ్యత వీరి రచనలకు ముఖ్య లక్షణాలు. వీరి ఆధ్వర్యంలో 25 మంది ఎం.ఫిల్, 12 మంది పిహెచ్.డి. డిగ్రీలు పొందారు. 13.2.2017న మరణించారు.

సామెతలు మన పూర్వీకులు మన కందించిన అనుభవాల ఆమెతలు. తరతరాలుగా సాగివస్తున్న జన జీవిత విధానాల్ని వాటికి సంబంధించిన సత్యాల్ని ప్రతిబింబిస్తూ సారభూతమైన భాషలో సూత్రప్రాయంగా ఆవిష్కరింపబడి మన పెద్దల నుండి మనకు సంక్రమించిన సంపదలు సామెతలు. ఒక జాతి ఆచార వ్యవహారాల్ని, నమ్మకాల్ని కేవలం ప్రతిబింబించడమే గాక జీవిత సత్యాల్ని కాచి వడబోసిన తీరు మనకు సామెతల్లో కనిపిస్తుంది. సామెతలు పుట్టించినవారు జీవితాన్ని సమగ్రంగా అధ్యయనం చేసినవాళ్లు. అందుకే ప్రపంచంలో ఎక్కడ పుట్టిన సామెత అయినా ఇంచుమించుగా అన్ని దేశాల, అన్ని వర్గాల ప్రజలకూ అన్వయిస్తుంది. మానవ స్వభావం, వాళ్ల జీవితాలూ ఇంచుమించు ఒకే రకమైనవే అనే విషయం వాళ్ల అంతస్తత్త్వాల్ని పరీక్షించినపుడు తేలే సత్యం. ఈ సామెతలకు భాషా రూపమిచ్చిన వాళ్లలో ఎక్కువ మంది చదవడానికీ, రాయడానికి రానివాళ్లే. అందుకే ఈనాడు ఎంతమంది ఎన్ని సేకరించినప్పటికీ సేకరింపబడని సామెతలెన్నో మౌఖికంగా ప్రజల నోళ్లలోనే నానుతున్నాయి. ఇంకా గ్రంథస్థం కావలసి ఉన్నాయి.

సామెతలెప్పుడు పుడతాయి? ఒక వ్యక్తికి అనుభవం కలిగిన వెంటనే సామెత పుడుతుందా? లేక ఎందరో వ్యక్తుల అనుభవాన్ని పురస్కరించుకొని ఎవరో ఒక వ్యక్తి సామెతను పుట్టిస్తాడా? అనుభవం ఎందుకు చెందినదైనా సామెతను పలువురు చేరి పుట్టించడం కుదరదు. అలాగే ఒక వ్యక్తికేదో అనుభవం కలిగిన వెంటనే దాన్ని సామెతనూ చేయలేదు. ఒక వ్యక్తి ఒక సంఘంలో పుట్టి పెరగాలి. ఆ సంఘ జీవితాన్ని క్షుణ్ణంగా అర్థం



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

XII Std Tamil Chap_07 Folder.indd 121 13-05-2019 17:58:50

చేసుకున్నవాడు కావాలి. ఆ వ్యక్తికి తన జీవితంలో సాంఘిక జీవిత విధానానికి సంబంధించిన సత్యం ఒక ఋషికి గోచరించినట్లు గోచరిస్తుంది. అది ఒక దర్శనమనే చెప్పాలి. ఆ జీవిత సత్యాన్ని దర్శించిన ఆ వ్యక్తి ఆ సామెతను పుట్టిస్తాడు. మంత్ర ద్రష్ట ఐన ఋషి ఎంతటివాడో జీవిత సత్యాన్ని సామెతగా సృష్టించిన వ్యక్తి కూడా అంతటి వాడే! అందుచేతనే వేద మంత్రాల వలె సామెతలు కూడా శ్రుతిలయాత్మకాలై, అపౌరుషేయాలుగా భాసిస్తాయి. అంటే కర్తృత్వం తెలియని సత్య వాక్కు అని అర్థం. ఈ సామెతల్లో పద్యాల్లోని యతుల్లాగా అక్షరమైత్రి కూడా నెలకొని ఉంటుంది. ఇలాంటి సామెతల మంత్ర ద్రష్టలైన ఋషులెందరో ఈ జాతిలో పుట్టి, జీవించి ఉంటేనే గాని మనకిన్ని జీవిత సత్యాలు సామెతల రూపంలో లభించి ఉండేవి కావు. ఏ జాతిలో సామెతలు లేవో ఆ జాతికి జీవితమే లేదని అర్థం. తనదైన జీవిత విధానం లేని జాతి లోకంలో ఏదీ ఉండదు. అందువల్లనే లోకంలోని ప్రతి జాతిలోనూ జీవిత సత్యాల్ని పట్టి ఇచ్చే సామెతలు పుట్టడం జరిగింది. సామెతల్లో ప్రజల ఆచార వ్యవహారాలు ప్రతిబింస్తాయి. జీవితంలో అనేకమైన అనుభూతులు, వాటికి ఆధారభూతమైన అనేక భావాలూ ఉండడం సహజం. వాటిలో హాస్యమనేది కూడా చాలా ముఖ్యమయింది. అది లేకుండా ప్రజలు జీవించలేరు. ఆ భావం తెలుగు సామెతల్లో ఏ విధంగా అభివ్యక్త మయిందో ఈ వ్యాసంలో సోదాహరణంగా వివరిస్తాను.

### 1. అంగట్లో అన్నీ ఉన్నవి, అల్లుని నోట్లో శని ఉన్నది

అనే సామెత మన నోళ్లల్లో అనిశమూ నానేదే! కొందరిల్లాళ్లుంటారు. వాళ్లకు దంతసిరి ఉంటుంది. మరి కొందరిల్లాళ్లకు దంతాలు గట్టిగాను ఉంటాయి గాని సిరి ఉండదు. అంటే కొందరు వ్యక్తులకు అన్నీ అందుబాటులో ఉన్నా ఏదీ అనుభవం లోకి రాదు. కొందరికి అందుబాటులో లేకపోయినా సమయానికి అన్నీ అమరికగా కుదురుతాయి. అనుభవించడానికి ఎన్ని అవకాశాలున్నా ఒక వ్యక్తి ఏదీ అనుభవించలేని స్థితిలో ఈ సామెతను వాడడం జరుగుతుంది.

### 2. అప్పు ఇచ్చిన వాడు బాగు కోరును. తీసుకున్న వాడు చెడుగోరును

అప్పిచ్చిన వాడికి తీసుకొన్నవాడు బాగుంటేనే గాని తిరిగి రాదు. కాబట్టి వాడు బాగే కోరుతుంటాడు. అప్పిచ్చినవాడు చస్తే తీసుకొన్నది తిరిగి ఇవ్వక్కర్లేదని అప్పు తీసుకొన్నవాడు ఇచ్చిన వాడి చెడునే కోరుతుంటాడు. అప్పిచ్చిన వాడికీ తీసుకొన్న వాడి మీద ప్రేమ లేదు. తీసుకొన్నవాడికి ఇచ్చిన వాడి మీద ద్వేషం లేదు. ఇవన్నీ అప్పిచ్చినందువల్ల వచ్చే తిప్పలు. అలాగని అప్పులివ్వడాలూ, తీసుకోవడాలూ మానుతున్నారా! ఈనాడు ప్రపంచమంతా అప్పుల మీదనే నడుస్తున్నది మరి!

### 3.అయిన వాళ్లందరూ ఆ దారిని పోగా జంగాన్ని పట్టుకొని జాము ఏడ్చినాడు

కొందరికి తమ బాధ వెళ్లబుచ్చు కోవడానికి ఎవరో ఒకరు వినే వాళ్లు కావాలి. అలాంటివాడి నుండి అయిన వాళ్లందరూ తప్పుకొని వెళతారు. దారే పోయేవాడెవడో దొరికాడో వాడు చచ్చాడే. ఆ దారే పోయేవాడే జంగం లాంటివాడు. మనం చూస్తూనే ఉంటాం. అత్యవసరంగా పరిగెత్తుతున్న ఒక అభాగ్యుణ్ణి వీథి మీద ఆపి, గంటసేపు తన సోదె వెళ్లబోసుకొని, అతని పని చెడగొట్టి ఏడుపు తెప్పించే మహానుభావులు మనకప్పుడప్పుడూ కంటబడుతుంటారు. వాణ్ణెవణ్ణో తానిలా తిట్టానంటూ ఆ అభాగ్యుడి ముందు వాళ్లు బూతులరుస్తూంటే దారేపోయేవాళ్లు ఆ వ్యక్తి ఆ అభాగ్యుణ్ణే తిడుతున్నట్లు భావించడం కూడా జరుగుతుంది. అందువల్ల మనల్ని జంగాల్ని చేసే పరిచితుల మనకు తారసపడనంత వరకూ మనం అదృష్టవంతులం క్రిందే లెక్క! అసలైన వ్యక్తి ఎక్కడో ఉండగా సంబంధం లేని వ్యక్తిని పట్టుకొని సతాయించే వాళ్లను గురించి చెప్పవలసి వచ్చినప్పుడు ఈ సామెత బాగా ఉపయోగపడుతుంది.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

**4.అరుంధతీ కనపడదు, అధ్వాన్నమూ కనపడదు, అరవై వరహాల అప్పు మాత్రం కనపడుతున్నది**

నూత్నదంపతుల దాంపత్యం సుఖంగా గడవాలనీ, వాళ్లిద్దరూ అరుంధతీ వశిష్ఠుల వంటివారు కావాలని మనవారి ఆశ. అందుకు అరుంధతీ దర్శనం ముఖ్యమని వారి భావన. కాని సాధారణంగా పెండ్లి ముహూర్తాలు ప్రొద్దుటి పూట జరుగుతాయి. కొన్ని రాత్రిపూట కూడా జరగవచ్చు. కాని అరుంధతీ దర్శనం చాలా ఏకాగ్రతతో చేయవలసిన పని. చూడు చూడమని పురోహితుడు సతాయిస్తే అరుంధతీ నక్షత్రాన్ని చూడలేనివాడూ, పెండ్లి కోసం అప్పుల పాలయిన వాడూ విసుక్కోవడం ఈ సామెతలో కనిపిస్తుంది. ఇటీవల కొందరు పురోహితులు కూర్చున్న చోటు నుండి కదలకుండానే చెయ్యెత్తి అరుంధతిని చూడమని ఏదో దిక్కును చూపడం కూడా జరుగుతున్నది. ఆ సన్నివేశాన్ని చూసినప్పుడు మనకు నవ్వు కలగక మానదు. మనిషి బాధల్లో ఉన్నప్పుడు ఎప్పుడో కలగబోయే అదృష్టం లెక్కకురాదు. అటువంటి సందర్భంలో ఈ సామెత వాడబడుతుంటుంది.

**5. ఆకు పోయి నూత పడితే వెతక పోయి ఏడుగురు పడ్డారట!**

వీళ్లు పరమానందయ్య శిష్యుల్లాంటి వాళ్లు. పనికి మాలిన దాని కోసం తీవ్ర ప్రయత్నం చేసేవాళ్లు.

**6. ఇంటి దీపమని ముద్దు పెట్టుకొంటే మూతి మీసాలు తెగ కాలినవట!**

ఎవరికెంత చనువివ్వాలో అంతే ఇవ్వాలి. ఎక్కువిస్తే నవ్వుల పాలు కాకతప్పదు. మీసాలు కాల్చుకొన్నవాణ్ణి చూస్తే జాలీ కలుగుతుంది, నవ్వూ వస్తుంది.

**7.ఎక్కిపోయి, పట్టి చూసి, దిగి వచ్చి రాళ్లు రువ్వినట్టు**

బుద్ధి హీనుల్నీ, మతిమరపు వాళ్లనీ గురించి చెప్పేటప్పుడు ఈ సామెత బాగా అక్కరకు వస్తుంది.

**8.ఎనుము తన్నునని గుర్రం వెనక్కు పోయినట్టు**

వీడూ వానిలాంటివాడే! ఎనుము తంతే శరీరంలో తగులుతుంది. గుర్రం తంతే మొహం పగిలిపోతుంది.

**9. కోతికి కొబ్బరికాయ దొరికినట్టు**

అసమర్థుడికి అనుభవించలేని వస్తువో, పదవో లభించినప్పుడు ఈ సామెత వాడబడుతుంది. కోతి కొబ్బరి కాయను తిననూ లేదు, వదలనూ వదలదు. ఆ దృశ్యాన్ని ఊహించుకొన్నప్పుడు మనకు నవ్వు రాకమానదు. ప్రత్యక్షంగా చూస్తే చెప్పనే అక్కరలేదు.

**10. గడ్డం కాలి ఒకడేడుస్తూ ఉంటే చుట్టకు నిప్పిమ్మని ఒకడు వెంబడించినట్టు**

ఎవడి గోల వాడిది. ఎవడి స్వార్థం వాడిది. లోక స్వభావాన్ని పట్టి చూపుతూ ఈ సామెత సాక్షాత్కరింప జేసే దృశ్యం కించిత్కోపంతో పాటు నవ్వును కూడా పుట్టిస్తుంది.

**11. గాడిద పిల్ల కోమలము**

గాడిద పిల్లను చూడనివారు కొందరుండవచ్చునేమో! అది చాలా కోమలంగా, అందంగా ఉంటుంది. ముచ్చట గొలుపుతుంది. కానీ చూస్తుండగానే కొన్నాళ్లలోనే అది పెరిగి వట్టి గాడిదలా తయారవుతుంది. చూడగానే 'అబ్బో' అనిపించి ఆ తరువాత 'అబ్బే' అనిపించే ఏ సందర్భంలో నయినా ఈ సామెత ఉపకరిస్తుంది. ఆ సందర్భం నవ్వు పుట్టించడంతో పాటు కొంత ఆశ్చర్యాన్ని కూడా కలిగిస్తుంది.

**12. దయలేని అత్తకు దండం పెట్టినా తప్పే!**

ఆమెకు నిజంగానే దండం పెట్టినప్పటికీ 'హాత్తెరి నేను నిన్నంత బాధ పెడుతున్నానా? నాకు దండం పెడతావా?' అని మీద కొస్తుంది. అనేక సందర్భాల్లో దండం పెట్టడం ఉంది కదా! అత్తగారు మాత్రం దండానికి



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

పెడర్థమే తీస్తారు. ప్రేమ ఉన్నచోట తప్పు కనిపించదు. అది లేని చోట అన్నీ తప్పులే!

13. గుర్రం వలె కుక్కను పెంచి రెడ్డి తానే మొరిగినాడు.

14. దొంగకు తేలు కుట్టినట్టు.

15. కుట్టేదానికి కుడిచేతి వైపునా ఏడ్చేదానికి ఎడమచేతి వైపునా కూర్చోవద్దు.

16. నేతికుండ నేల పెట్టి వట్టి కుండ ఉట్టిమీద పెట్టేవాడు.

17. 'పట్ట పగలు కన్నం వేస్తావేమిరా?' అంటే 'నా కక్కుర్తి నీకేం తెలుసు?' అన్నాడట!

18. పది మందిలో పడ్డ పాము చావదు.

19. పాండవుల వారి సంపాద్యం దుర్యోధనులవారి పిండాకూళ్లకు సరి!

20. పీతాంబరం ఎరువిచ్చినమ్మ పీట వెంబడి పట్టుకు తిరగవలసిందే!

21. మాధవ బొట్లకు పడిసెం ఏటా రెండు మార్లు రావడమూ, వచ్చినప్పుడల్లా ఆరేసి మాసాలుండడమూ!

22. 'ముసలమ్మా! బుర్ర వణికిస్తావేమీ?' అంటే 'ఊరకుండి నేనేం చేస్తాను?' అన్నదట!

23. హాస్యగాణ్ణి తేలు కుట్టినట్టు.

ఇలా చెప్పుకుంటూ వెడితే నేల విడిచి సాము చేసిన వాణ్ణవుతాను. అందుచేతనే 'కలిగినంతలో సర్దుకోవాలన్నట్లు' కొన్ని సామెతల్ని మాత్రం దిక్ప్రదర్శనంగా ఉదాహరించి వివరించాను. ఈ సామెతలనే 'నానుడులు' అంటారు. అంటే ప్రజల నోళ్లలో నానిన నాటి నుడులు. ఎవరూ ఇది నా నుడి అని చెప్పుకోవడానికి వీలు కాకపోయినా ప్రతి వ్యక్తికీ సొంత మయినదే నానుడి – అనేది నా నుడి! తెలుగులోని సామెతలన్నింటినీ సమగ్రంగా అధ్యయనం చెయ్యగలిగితే ఆ వ్యక్తికి అమోఘమైన లోకజ్ఞానం కలుగుతుందనేది సత్యం. మన విద్యార్థుల చేత సామెతలూ, జాతీయాలూ ప్రత్యేకించి అధ్యయనం చేయిస్తే దానివల్ల వాళ్లకు జీవితంలో గొప్ప ప్రయోజనం కలుగుతుంది. సామెతలతో కూడిన సంభాషణ చాలా సరసంగా ఉంటుంది. అందునా హాస్యంతో కూడిన సామెతలు సంభాషణలో ఉంటే అది మరింత రక్తి కడుతుంది. పరిహాస ప్రసంగము లేని వాక్యము – పనికి రాదని మన పెద్దలన్నారు. కాబట్టి మనిషి నవ్వుల పాలు కాకుండా నవ్వుతూ నవ్విస్తూ బ్రతకాలనేది తెలుగులోని హాస్య స్ఫోరకాలైన సామెతలు మనకుపదేశించే సత్యం. ఇలా బ్రతుకగలిగిన వాళ్లు ధన్యులు.

## అభ్యాస వేదిక

### ప్రశ్నలు

1. ఆచార్య వి.రామచంద్ర చౌదరి గారిని గురించి రాయండి.
2. సామెతలు మనకు ఏ విధంగా సంక్రమించాయి?
3. సామెతలు ఎక్కడ, ఎలా పుడతాయో తెలపండి?
4. మీ పాఠంలోని సామెతలను కొన్నింటిని రాసి వివరించండి.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.com

8 పద్యభాగం

# 8.1. తెలుగు సీమ

– దుగ్గిరాల బలరామకృష్ణయ్య





## కవి పరిచయం

స్వాతంత్ర్య సమరయోధుడు బౌద్ధ, వాఙ్మయ బ్రహ్మ అనే బిరుదాంకితుడైన దుగ్గిరాల బలరామకృష్ణయ్య 1905, జూలై 10న కృష్ణాజిల్లా అంగలూరులో జన్మించారు. బుద్ధపురాణం, మానవ జీవితం (మూడు భాగాలు), తెలుగు సీమ, గాంధీగీత, ఆత్మ విజయం, శ్రీకృష్ణవేణువు, నిష్కామయోగం, సర్వోదయం, దండియాత్ర ప్రవచనాలు మొదలైనవి రచించారు. వీరు 1982 నవంబర్ 11న మరణించారు.

## పాఠ్యభాగ నేపథ్యం

కాకతీయుల వీరత్వం, శ్రీకృష్ణదేవరాయలకీర్తి, తాండ్రపాపయ పరాక్రమం మొదలైన ఆంధ్రదేశ చారిత్రక విశేషాలను, తెలుగు భాషా సాహిత్య విశిష్టతను, కళలలో తెలుగువారి ప్రతిభను ప్రపంచానికి చాటి చెప్పాలనే ఉద్దేశమే ప్రస్తుత పాఠ్యభాగ నేపథ్యం.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

XII Std Tamil Chap_08.indd 125 11-05-2019 16:56:43

1. కాకతీయుల - కదన పాండితి
విచ్చి మండిన - వీర భూమిని
తెలివిగడ్డను - తెలుగు సీమను
జగతిఁ - జాటర తమ్ముఁడా!

2. కృష్ణరాయల - కీర్తి లతికలు
తీగబారిన - దివ్యపథమును
తెలివిగడ్డను - తెలుగుసీమను
జగతిఁ - జాటర తమ్ముఁడా!

3. తాండ్ర పాపయ - తాండ్రవెట్టుచు
ఘనత బెబ్బులి - యనఁగఁజెలగిన
తెలివిగడ్డను - తెలుఁగుసీమను
జగతిఁ - జాటర తమ్ముఁడా!

4. వాఙ్మయంబును - వన్నె వన్నెల
తళుకుబెళుకులఁ - దనరఁజేసిన
తెలివిగనియగు - తెలుఁగు సీమను
జగతిఁ - జాటర తమ్ముఁడా!

5. దేవవాణిని - దివ్యటీకల
నవ్యఫణతుల - నడపి రంజిలు
ధీరవిదుషిని - తెలుఁగుసీమను
జగతిఁ - జాటర తమ్ముఁడా!

6. లలితకళలకు - జెలువుఁదొడగుచు
రసముఁగూర్చుచు - రక్తిఁగొలిపిన
వెలఁదిమిన్నను - తెలుఁగుసీమను
జగతిఁ - జాటర తమ్ముఁడా!

7. నాట్యకళలకు - నవ్యరీతుల
మెఱుఁగు వెట్టిన - మేటితల్లిగ
వెలుఁగు పూజ్యను - తెలుఁగుసీమను
జగతిఁ - జాటర తమ్ముఁడా!



8. దేశభాషలఁ - దెలుఁగు లెస్సని
కృష్ణరాణ్మణి - కీర్తి సేయఁగఁ
బులకరించిన - తెలుఁగుసీమను
జగతిఁ - జాటర తమ్ముఁడా!

9. చిత్రకళలకుఁ - జేతిపనులకు
సకలవైభవ - సదనమగుచును
పాలుబారిన - తెలుఁగుసీమను
జగతిఁ - జాటర తమ్ముఁడా!

10. కృష్ణగౌతమ - లెలమిఁబాఱుచు
పాడిపంటల - పసలఁబెంచఁగ
వెలుఁగుతల్లిని - తెలుఁగుసీమను
జగతిఁ - జాటర తమ్ముఁడా!

11. తుంగ భద్రయ - భంగగతులను
బొంగి పొరలుచుఁ - బొగడుపదములఁ
గులుకుసాధ్విని - తెలుఁగుసీమను
జగతిఁ - జాటర తమ్ముఁడా!

12. ఎంతపాడిన - నెంతపొగడిన
నంతుదొరకని - వింతపనులకు
దెన్నుఁదీసిన - తెలుఁగుసీమను
జగతిఁ - జాటర తమ్ముఁడా!



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com



13. దిక్కు దిక్కులు – పిక్కటిల్లఁగ
విశ్వజనులకు – విశద పడఁగను
దెలుఁగు ఘనతను – దెలుపుధక్కను
మ్రోగఁజేయర తమ్ముఁడా!

14. తెలుఁగు రోషము – తెలుఁగు చేవయు
దెలుఁగు తెగువయు – దెలుఁగు బలిమియు
వెల్లివిరియఁగ వీర ధర్మము
తెలిసి నడవర తమ్ముఁడా!

## భావాలు

1. తమ్ముడా! కాకతీయుల యుద్ధ నైపుణ్యంతో విజృంభించిన వీరభూమి, తెలివితేటలకు పుట్టినిల్లు అయిన తెలుగు సీమను ప్రపంచానికి చాటిచెప్పు.
2. తమ్ముడా! శ్రీకృష్ణదేవరాయలు కీర్తి ప్రతిష్ఠలతో నిండిన పుణ్యభూమి తెలుగు సీమను ప్రపంచానికి చాటి చెప్పు.
3. తమ్ముడా! బొబ్బిలి తాండ్రపాపరాయుడు పెద్ద పులిలా చెలరేగిన గొప్పనేల. తెలుగు సీమను ప్రపంచానికి చాటి చెప్పు.
4. తమ్ముడా! సాహిత్యంలో వన్నెచిన్నెలతో, చమత్కారాలతో విలసిల్లిన తెలుగు నేలను ప్రపంచానికి చాటి చెప్పు.
5. తమ్ముడా! సంస్కృత వాఙ్మయాన్ని టీకా తాత్పర్యాలతో కొత్త పద్ధతులతో వివరించి విరాజిల్లిన గొప్ప విద్వాంసిని (పాండితీ పటిమ గలిగిన) తెలుగు నేలను ప్రపంచానికి చాటిచెప్పు.
6. తమ్ముడా! లలిత వన్నెలు చేకూర్చి రసానందాన్ని, రక్తిని కలిగించిన తెలుగు తల్లిని ప్రపంచానికి చాటి చెప్పు.
7. తమ్ముడా! కొత్త నాట్య రీతులతో నాట్యకళకు మెరుగులు దిద్దిన మాతృమూర్తి, పూజ్యురాలైన తెలుగు తల్లిని ప్రపంచానికి చాటి చెప్పు.
8. తమ్ముడా! శ్రీకృష్ణదేవరాయలచే 'దేశ భాషలందు తెలుగు లెస్స' అని కీర్తించబడి పరవశించిన తెలుగు నేలను ప్రపంచానికి చాటి చెప్పు.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

9. తమ్ముడా! చిత్రకళలకు, హస్తకళలకు గొప్ప నిలయమై పేరుపొందిన తెలుగు నేలను ప్రపంచానికి చాటి చెప్పు.

10. తమ్ముడా! కృష్ణా, గోదావరి నదీ ప్రవాహాలు, పాడిపంటలను, పశుసంపదను వృద్ధి చేయగా వెలుగొందు తెలుగు తల్లిని ప్రపంచానికి చాటి చెప్పు.

11. తమ్ముడా! తుంగభద్ర ఒంపు సొంపులతో పొంగి పొరలుతూ ప్రవహించగా కీర్తించబడి, సంతసించిన తెలుగు తల్లిని ప్రపంచానికి చాటి చెప్పు.

12. తమ్ముడా! ఎంత పాడినా, ఎంత పొగడినా అంతు చిక్కని అద్భుతాలకు పేరుగాంచిన తెలుగు సీమను ప్రపంచానికి చాటి చెప్పు.

13. తమ్ముడా! దిక్కులన్నీ మారుమ్రోగునట్లు ప్రపంచ ప్రజలకు అర్థమయ్యేటట్లు తెలుగు గొప్పతనాన్ని తెలియజేసే ఢక్కను మ్రోగించు.

14. తమ్ముడా! తెలుగు వారి పౌరుషం, సామర్థ్యం, పరాక్రమం, బలం వికసించునట్లుగా వీరధర్మాన్ని తెలుసుకొని నడుచుకోవాలి.

www.Padasalai.Net

## అభ్యాస వేదిక

### అర్థాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| కదనం | = | యుద్ధం | జగతి | = | ప్రపంచం |
| లతికలు | = | తీగలు | పథము | = | మార్గము |
| బెబ్బులి | = | పెద్దపులి | వాఙ్మయం | = | సాహిత్యం |
| దేవవాణి | = | సంస్కృతం | నవ్య | = | కొత్త |
| విదూషిని | = | పండితురాలు | వెలది | = | స్త్రీ |
| సదనం | = | ఇల్లు | తెగువ | = | ధైర్యం |

### సంధులు

1. తనరఁజేసిన
2. మ్రోగజేయు
3. మెఱుగువెట్టిన
4. కీర్తిసేయగ
5. రాణ్మణి
6. వాఙ్మయము



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

XII Std Tamil Chap_08.indd 128 11-05-2019 16:56:44

## సమాసాలు

1. దేవవాణి
2. కదనపాండితి
3. కీర్తిలతికలు
4. దివ్యటీక
5. నవ్యఫణతులు
6. నవ్యరీతులు
7. లలితకళలు
8. మేటితల్లి
9. కృష్ణగౌతములు
10. పాడిపంటలు

## ప్రశ్నలు

1. తెలుగు సీమ పాఠ్యభాగ సారాంశాన్ని రాయండి.
2. తెలుగు సీమ ఎలాంటిది?
3. మీ పాఠ్యభాగ గేయం ఆధారంగా కృష్ణరాయల గురించి రాయండి.
4. కృష్ణా, గోదావరి, తుంగభద్ర నదుల గూర్చి కవి ఏమన్నాడు?
5. దుగ్గిరాల బలరామకృష్ణయ్య కళలను గురించి ఏమన్నాడు?
6. దుగ్గిరాల చెప్పిన సంగీత, సాహిత్యాలు ఎలాంటివి?

## ఉపాధ్యాయులకు సూచనలు

1. కాకతీయ, విజయనగర సామ్రాజ్య వైభవాలు, బొబ్బిలియుద్ధం మొదలైన ఆంధ్రదేశ చారిత్రక విశేషాలను విద్యార్థులకు తెలియజేయాలి.
2. తెలుగు కళాకారులను గురించి తెలియజేయాలి.

## విద్యార్థులకు సూచనలు

1. చెయ్యెత్తి జైకొట్టు తెలుగోడా, ఏ దేశమేగినా వంటి గేయాలను సేకరించాలి.
2. దామెర్ల రామారావు, బాపు, వడ్డాది పాపయ్య వంటి కళాకారుల వివరాలు తెలుసుకోవాలి.




kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

8 గద్యభాగం

# 8.2. జాతీయాలు – ప్రయోగాలు

– డా|| బూదరాజు రాధాకృష్ణ

## రచయిత పరిచయం



ప్రస్తుత పాఠ్యాంశం డాక్టర్ బూదరాజు రాధాకృష్ణ రచించిన 'తెలుగు జాతీయాలు' అనే గ్రంథంలోనిది.

డాక్టర్ బూదరాజు రాధాకృష్ణ 1932 మే 3న ప్రకాశం జిల్లా వేటపాలెంలో జన్మించారు. "హిస్టారికల్ గ్రామర్ ఆఫ్ ఎర్లీ తెలుగు ఇన్‌స్క్రిప్షన్స్ (తొలినాటి తెలుగు శాసనాలలో చారిత్రక వ్యాకరణం)" అనే అంశంపై ఆంధ్ర విశ్వవిద్యాలయంలో పరిశోధన చేసి 1965లో డాక్టరేట్ పట్టా అందుకున్నారు. చీరాలలోని వి.ఆర్.ఎస్ & వై.ఆర్.ఎస్ కళాశాలలో తెలుగు అధ్యాపకులుగా పనిచేశారు. తెలుగు అకాడమీకి డిప్యూటీ డైరెక్టర్‌గా పనిచేసి 1988లో పదవీవిరమణ చేశారు. హైదరాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయంలో అతిథి ఆచార్యులుగా ఉన్నారు. 1990 నుంచి దశాబ్దం పాటు 'ఈనాడు' జర్నలిజం పాఠశాలకు ప్రధాన అధ్యాపకులుగా పనిచేశారు.

రాధాకృష్ణగారికి తెలుగు భాషపై మంచిపట్టు ఉంది. ఆయన రచించిన వ్యావహారిక భాషావికాసం, భాషాశాస్త్ర వ్యాసాలు, పురాతన నామకోశం, మాటల మూటలు, వాడుక మాటలు – మాటల వాడుక, కళలపై మాండలిక వృత్తి పదకోశం, మాటలూ – మార్పులూ ఇందుకు చక్కని తార్కాణం. ఇంకా ఈనాడు వ్యవహారకోశం, సాగరశాస్త్రం, మంచి జర్నలిస్టు కావాలంటే, ఆధునిక వ్యవహారకోశం, విన్నంత కన్నంత (ఆత్మకథ) వంటి తెలుగు గ్రంథాలు రచించారు.

ఇవేకాక ఇంగ్లీషులో మహాకవి శ్రీశ్రీ, పరవస్తు చిన్నయసూరి, అకేషనల్ పేపర్స్ అనే గ్రంథాలు రచించారు.


రాధాకృష్ణగారు రచనలు చాలా వివరంగా, సమగ్రంగా కదళీ పాకంలాగా (అరటిపండు ఒలిచిపెట్టినట్లుగా) ఉంటాయి. ఇక ఆయన ఉపన్యాసం ప్రవాహంలాగా దూసుకొని వచ్చే వాక్‌జలధి అంటే అతిశయోక్తి కాదు. తెలుగు, సంస్కృత భాషల్లో మౌలికమైన విద్వత్తు, ప్రతిభతో తెలుగు భాషలోని పలు రహస్యాలను గురించి సాధికారంగా చెప్పగలిగేవారు, చిక్కుముడులు విప్పగలిగేవారు. ఎందరికో ఆదర్శప్రాయుడైన తెలుగు అధ్యాపకుడు. పత్రికల భాషను ప్రామాణికంగా తయారుచేసిన ఘనత రాధాకృష్ణగారిదే. తెలుగు అకాడమీ ఉపసంచాలకునిగా వీరి కృషి చిరస్మరణీయమైనది.

ఆత్మీయులు 'బూరా' అని పిలుచుకొనే బూదరాజు రాధాకృష్ణ జూన్ 4, 2006న పరమపదించారు.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

XII Std Tamil Chap_08.indd 130 11-05-2019 16:56:44




భావవ్యక్తీకరణ సాధనం భాష. **జాతీయాలు, సామెతలు, పొడుపు కథలు, చాటువులు, సూక్తులు** మొదలైనవి భాషను సుసంపన్నం చేస్తాయి. ఇవి ఒక జాతి సంస్కృతి సంప్రదాయాలై ఆ జాతి ప్రత్యేకతను విలక్షణతను జీవన విధానాన్ని ప్రతిబింబింప చేస్తాయి.

ఒక వ్యక్తి అనుభవాల పరిజ్ఞానం గురించి విశిష్టంగా వినూత్నంగా విడి విడి అనుభవాల మాటలతో ప్రయోగించే పదాల కలయికే ఆ నోట ఈ నోట పడి జాతీయాలుగా రూపుదిద్దుకున్నాయి. ఈ విధంగా ఏర్పడిన జాతీయాలు భాషలో ప్రాచుర్యం పొంది ఉమ్మడి సొత్తుగా మారి నిలదొక్కుకొని పరివ్యాప్తం చెందాయి. సాంప్రదాయికంగా వ్యాప్తి చెందిన జాతీయాలకు ప్రజలే సృష్టికర్తలు, వాడకందార్లు, వారసులు.

భాషా వ్యవహారంలో జాతీయాలు నిరంతరం సృష్టించబడుతూనే ఉంటాయి. ఈ జాతీయాలు ఎప్పుడు, ఎక్కడ పుట్టాయో చెప్పలేకపోయినా నిత్యజీవితంలో ఈ జాతీయాలను సందర్భానుసారంగా వాడడం పరిపాటియైనది.

డాక్టర్ బూదరాజు రాధాకృష్ణ రచించిన **'తెలుగు జాతీయాలు'** అనే పుస్తకం ఆధారంగా చేసుకొని ఈ పాఠంలో కొన్ని జాతీయాల ప్రయోగాలను తెలుసుకొందాం.

## జాతీయాలు – వాటి వివరణలు:

### తథాస్తు దేవతలు :

మానవుల కష్టసుఖాలను గమనించటానికి దేవతలు ఆకాశమార్గాన తిరుగుతుంటారనేది నమ్మకం. సాధారణంగా సాయంకాలాల్లో, సంధ్యా సమయంలో అలా విహరిస్తుంటారనేది మరో విశ్వాసం. ఆ సమయంలో ఎవరేమని అనుకుంటారో అది అలాగే జరగాలని దీవిస్తుంటారట. 'తథా అస్తు' అనే రెండు మాటలకు క్రమంగా 'అలాగే, అగుగాక' అని అర్థం. మంచి కావాలనుకుంటుంటే మంచి, చెడు కోరితే చెడు ఆ దేవతల ఆశీర్వాద ఫలితంగా జరిగి తీరుతాయని ఆ దేవతలకు తథాస్తు దేవతలని పేరుపెట్టి సంజె వేళల్లో ఒకరినొకరు తిట్టుకుంటే ప్రమాదమని భయపెడ్తూంటారు. ఆ దేవతలున్నా లేకపోయినా, వాళ్ళు భూమి మీద మనం అనుకొంటున్న మాటలు విని అలాగే జరగాలని దీవించి అమలు జరిపినా జరపకపోయినా, ఈ భయానికయినా చెడ్డమాటలు మానాలని పెద్దల కోరిక.

### అంకురార్పణం :

అంకురమంటే మొలక. అర్పణమంటే ఈ సందర్భంలో నాటడమని అర్థం. విత్తనం నాటడానికి అంకురార్పణమనేది సంస్కృత పర్యాయం. విత్తునాటిన తరువాత మొలిచి పెరిగి చెట్టు మానయినట్లు ఏ పనయినా మొదలు పెట్టిన తరువాతే అది నెరవేరడం జరుగుతుంది. కాబట్టి అంకురార్పణ అనే మాటకు మొదలు పెట్టడమనే అర్థం వచ్చింది. ఈ పదానికి చేయి అనే క్రియారూపం చేర్చినప్పుడు మొత్తం క్రియాపదం అవుతుంది. ఈ మాట ప్రకారం చెట్టుకన్నా విత్తే ముందని భావించాలి. తగాదా, పోట్లాటలయినా అధిక ప్రసంగం చేసినా ఇద్దరి మధ్య స్పర్థలు పుట్టించే పనిచేసినా అంకురార్పణమయిందని, అంకురార్పణ చేశాడని అనడం పరిపాటి.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

## కుక్కతోక :

'కుక్కతోక వంకర' అని చిన్న తరగతుల్లో బోధిస్తారు. ఆ పాటి పిల్లలు గమనించలేదని! అసలు ఏ తోక అయినాసరే చిన్నపిల్లలకు ఆకర్షకంగానే ఉంటుంది. 'అతడి బుద్ధి వక్రం' అనడానికి 'కుక్కతోక లాంటి బుద్ధి' అనటం మామూలు. ప్రయత్నపూర్వకంగా సరిచేసినాసరే మళ్లీ మొదటిరూపానికి వచ్చే కుక్కతోకను వక్రతకు చిహ్నంగా గ్రహిస్తాం. ఈ తోక శాస్త్రజ్ఞులను మరో కారణంగా ఆకర్షించింది. అందువల్ల 'చిన్నపుచ్ఛేతు శ్వత్వ వ్యవహారతత్' అనే పరిభాషను ఏర్పాటు చేసుకున్నారు. వ్యాకరణంలో 'తోకతెగిన కుక్క కుక్కేనన్నట్లు' అనేది ఆ మాటల కర్థం. ప్రపంచంలో అన్ని జంతువులకూ తోకలుండగా కుక్కతోకే ఎందుకు ప్రస్తావనకు వచ్చిందో తెలీదు. 'కుక్కతోక బట్టి గోదావరి ఈదడం' అనే నానుడి కూడా ఉంది. తెలుగులో పనికిరాని వస్తువును సాధనంగా వాడటం నిష్ప్రయోజనకరమనే అర్థంలో కొందరు 'గేదెతోక బట్టి' అనే పాఠాంతరం చెప్పుంటారుగాని వేమన పుణ్యమా అని కుక్కతోకకే వాడుక ఎక్కువ.

## బెల్లం కొట్టిన రాయి :

రాతితో దేన్ని కొట్టినా అంతో ఇంతో చప్పుడవుతుంది. బెల్లపచ్చును కొడితే చప్పుడు తక్కువ. కొట్టిన తరువాత బెల్లం అతుక్కుంటుంది. కాబట్టి తరువాత మరే వస్తువును ఆ రాతితో కొట్టినా చప్పుడురాదు. ఖంగుమని మోగదు. నిప్పురవ్వలు రావు. పైగా రాయి నునుపుదేరుతుంది – కడిగేదాకా. తెలివితక్కువ వాళ్ళనూ, మందకొడి మనుషులనూ (బండ) రాత్తో పోల్చడం పరిపాటి. అలాంటి వాళ్ళు కూడా ఎప్పుడో ఒకప్పుడు ఏదో మాటకు చలిస్తారు. తిరగబడతారు. ఎంతో కొంత కదలిక వాళ్ళకు వస్తుంది. రాయిలాంటి సదరు వ్యక్తులు బెల్లంకొట్టిన రాయిలాంటి వాళ్ళయితే కదిలే పని లేదు. మాటకు మాట బదులు చెప్పరు. మరింత బండబారటమే గాక మరింత మెత్తపడతారు. అందుకని ఏదన్నా ఏంచేసినా పట్టించుకోని, మారుపలకని, ఎదురు తిరగని వాళ్ళను బెల్లంకొట్టిన రాయిలా పడివున్నారంటారు. మిగిలిన రాళ్ళను కదిలిస్తే దొర్లిస్తే కొంత చప్పుడవుతుంది. బెల్లం కొట్టిన రాయి ఒక పట్టాన దొర్లదు. జిగట వల్ల దొర్లలేదు. దొర్లినా చప్పుడు చేయదు. శుద్ధబుద్ధావతరంలాంటి వ్యక్తిని బెల్లంకొట్టిన రాయి అంటారు.

## నలభీమపాకం :

వ్యాసుడు రాసిన భారతంలో ఒక చక్రవర్తి కథ వుంది. షట్చక్రవర్తులలో లెక్కప్రకారం నలుడు రెండో చక్రవర్తి. ఆ భారతంలోనే ఒక మహాబలవంతుడి కథ ఉంది. అతడే భీముడు. భారత కథ మొత్తం తెలియని గిరిజన భాషల్లో కూడా భీముడి సంగతి తెలియనివారు లేరు. ఆయా ప్రాంతాల్లో ఉన్న పొడుగాటి చెట్టును పీకి భీముడు పళ్ళు తోముకొనేవాడని జానపద గిరిజన కథల్లో, పాటల్లో వినిపిస్తుంది. తెలుగు భీముడు తాటిచెట్టుతో దంతధావనం చేసుకుంటే అస్సామీ భీముడు దేవదారు వృక్షంతో అదే పని చేస్తాడు. శరీర బలానికి యావద్భారతంలోనూ భీముడు ప్రతీక. అంత చక్రవర్తీ, అంత మహావీరుడూ కాలకర్మవశాన వంటలు చేయవలసి వచ్చింది. నలుడు వంటలవాడుగా ఉన్నప్పుడు బాహుకుడనే పేరు పెట్టుకుంటే భీముడు వలలు డనిపించుకున్నాడు. వంట చేసిన పెద్ద మొగాళ్ళు వీరిద్దరే కాబట్టి, ఈ యిద్దరూ గొప్ప వంటవాళ్ళు కాకపోతే ఆ ఉద్యోగమైనా కష్టకాలంలో వాళ్లకు దొరికి ఉండేది. కాదన్న నమ్మకంతో మంచి వంటను రుచికరమైన వంటను 'నలభీమపాక'మని వర్ణించటం అలవాటయింది. బహుశా మరెవ్వరూ వాళ్లతో వంటలో పోటీకి రానందువల్లనేమో ఆ మాట నిలిచిపోయింది.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

## గతజల సేతుబంధనం :

జలం (నీళ్ళు) గతమయిన తరువాత (పోయిన మీదట) సేతువుని (ఆనకట్టను) బంధించడం (కట్టడం) గతజలసేతుబంధనం. నీళ్ళున్నప్పుడు అవి నిలవడానికీ, పొర్లి పోకుండటానికీ అవసరమైన అడ్డుకట్టను వేయాలి. అవి లేనప్పుడు ఆనకట్ట కట్టడం వృథా శ్రమ. జరిగిపోయిన విషయాన్ని గురించి తరువాతి కాలంలో బాధపడి చేసిన తప్పును సవరించుకొన్నందు వల్ల సాధించేదేమీ ఉండదు. సకాలంలో చేయవలసిన పనిని దరిమిలా చేసినా ప్రయోజనం ఉండదు. కొందరు ప్రస్తుత కర్తవ్యం ఆలోచించరుగాని జరిగిన అపకారాలనూ అపచారాలనూ తలచుకొని కుమిలిపోతుంటారు. అందువల్ల మనస్తాపమేగాని కర్తవ్య సాధన ఉండదు. అలాంటి సందర్భాల్లో గతజలసేతుబంధనమెందుకని హెచ్చరిస్తూ ఓదారుస్తూ ఈ మాటలు వాడుతారు.

## కీలుబొమ్మ :

తోలుబొమ్మలను రంగురంగులుగానో, రంగుల్లేకుండానో ముక్కలు ముక్కలుగా చేస్తారు. అంచుల్లో రంధ్రాలు చేసి అతుకుతారు. తరువాత శరీర ప్రమాణాలను బట్టి ముక్కలుగా నరికిన కొయ్యలకు తాపడం చేసి కీళ్ళ దగ్గర జారుముడి వేస్తారు. బొమ్మల శరీర భాగాలు సులభంగా కదలడానికి వీలుగా, కీళ్ళ దగ్గరి దారాలకు మరికొన్ని పొడవాటి దారాలు కట్టి వాటిని వేళ్ళతో పట్టిన కళాకారులు తెరవెనుక నిలబడి ఆడిస్తారు. అతడి శక్తిని బట్టి ఆయా బొమ్మల భాగాలు ఎలా కావాలంటే అలా కదులుతాయి. ఎగురుతాయి, దూకుతాయి, ఆడతాయి. ఆడించేవాడి నేర్పు మీద ఆధారపడి బొమ్మలాడుతుంటాయి. బొమ్మలకు వ్యక్తిత్వం లేదు. స్వాతంత్ర్యం లేదు. అంతా ఆడించేవాడి దయ, ఇష్టం, సరదా, అవసరం. ఈ లక్షణాలను పురస్కరించుకొని ఇతరుల అభిప్రాయాలకనుగుణంగా, స్వబుద్ధి ప్రయత్నాలు లేకుండా వ్యవహరించేవారిని కీలుబొమ్మలని ఎద్దేవా చేయడం అలవాటయింది.

## కత్తిమీద సాము :

నేల మీద సాము చేయాలంటేనే ఆరోగ్యం, బలం, నేర్పు కావాలి. కత్తి అంచున నిలిచి సాముచేయటం మాటలతో పనికాదు. అలా చేసిన వాళ్లున్నారో లేదో తెలీదు. తాళ్ల మీద, తీగల మీద నడిచే వాళ్లున్నారు. కత్తుల్లాంటి మేకులున్న బల్లమీద పడుకొని బరువు లెత్తించుకొని బతికిన వాళ్లున్నారు. కానీ విచ్చుకత్తి మొనమీద నిలిచి సాము చేసిన వాళ్లు ఉన్నట్లు దాఖలా లేదు. అయినా, అదో మహత్తర విద్య. అదెంత భయంకరమో మన ఊహకే అందుతుంది. కళ్ళారా చూస్తేగాని నమ్మవలసిన విషయం కాదది. అత్యంత ప్రమాదకరమూ అసాధ్యమూ అని చెప్పడానికి ఫలానా పని కత్తిమీది సామంటారు.

## పయోముఖ విషకుంభం :

విషం నింపిన కుండ (కుంభం) విషకుంభం, దాని ముఖంలో (పై భాగాన) పయస్సు (పాలు) పోసి ఉంచితే అది పయోముఖమవుతుంది. మనస్సులో విషం పెట్టుకొని పైకి తియ్యని మాటలు మాట్లాడే వాళ్ళను పయోముఖ విషకుంభమంటారు. విషం మీద పాలుపోస్తే అవి ఎందుకు విరిగిపోవో తెలీదు. పాలల్లో విషం కలిపినా పాలు విరిగిపోవాలి. కానీ అలాంటి మార్పులేనట్లు ఇది పాలేనన్న భ్రమ గలిగించగలిగి విషం తాగించగల నేర్పరిని మాత్రమే ఈ మాటలో వర్ణించవచ్చు.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.com

## అభ్యాస వేదిక

### అర్థాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| స్పర్థ | = | గొడవ | ఆశీర్వాదం | = | దీవెన |
| గతం | = | జరిగిపోయిన కాలం | ప్రమాణం | = | కొలత |
| దంతధావనం | = | పళ్ళు తోమడం | సాము | = | నేర్పు |
| వక్రం | = | వంకర | ఎద్దేవా | = | ఎగతాళి |
| పాకం | = | వంట | జిగట | = | జిగురు |
| స్వబుద్ధి | = | సొంత బుద్ధి | దాఖలా | = | సాక్ష్యం, రుజువు |
| అంకురార్పణ | = | మొదలుపెట్టడం | మాండలికం | = | ప్రాంతీయ భాష |
| సంజెవేళ | = | సాయంకాలం | ఉద్యోగం | = | ప్రయత్నం |
| వ్యక్తిత్వం | = | నడవడిక | వినూత్నంగా | = | కొత్తగా |
| జర్నలిస్టు | = | విలేఖరి | | | |

### ప్రశ్నలు

1. డాక్టర్ బూదరాజు రాధాకృష్ణగారి గురించి రాయండి.
2. జాతీయాలు అనగానేమి? వాటి స్వరూపాలను వివరించండి?
3. 'జాతీయాలు – ప్రయోగాలు' పాఠ్యభాగం ఏ గ్రంథంలోనిది?
4. 'బెల్లంకొట్టిన రాయి' అన్న జాతీయాన్ని ఎలాంటి వారిని ఉద్దేశించి వాడుతారు?
5. 'కుక్క తోక వంకర' అని వాడటానికి గల కారణం తెలపండి?
6. 'కీలు బొమ్మ' అన్న జాతీయ ప్రయోగాన్ని గురించి రాయండి.
7. మీ పాఠంలోని జాతీయాల ప్రయోగాలను మీ మాటల్లో వివరించండి.
8. 'పయోముఖ విషకుంభం' ఎలాంటి వారిని ఉద్దేశించి వాడబడే జాతీయం?
9. 'గతజల సేతబంధనం' అన్న జాతీయాన్ని గురించి రాయండి.
10. 'కత్తి మీద సాము' జాతీయాన్ని వివరించండి.

### ఉపాధ్యాయులకు సూచన

1. మరికొన్ని జాతీయాలను విద్యార్థులకు పరిచయం చెయ్యండి.

### విద్యార్థులకు సూచన

1. మరికొన్ని జాతీయాలను తెలుసుకొని నిత్య జీవితంలో ప్రయోగించుటకు ప్రయత్నించండి.

www.Padasalai.Net



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

XII Std Tamil Chap_08.indd 134 11-05-2019 16:56:44

8 ఉపవాచకం

# 8.3. మనునీతి చోళుడు

– డా॥ చల్లా రాధాకృష్ణశర్మ

## రచయిత పరిచయం

ప్రసిద్ధమైన తమిళ సాహిత్య కథలను ము.అరుణాచలం రచించారు. వీరు రచించిన తమిళసాహిత్య కథలను డా॥చల్లారాధాకృష్ణశర్మ తెలుగులోకి అనువదించారు. డా॥చల్లా రాధాకృష్ణశర్మ 1929 జనవరి 6న లో కృష్ణా జిల్లా, సోమవరప్పాడులో జన్మించారు. తండ్రి చల్లా లక్ష్మీనారాయణశాస్త్రి, తల్లి అన్నపూర్ణమ్మ (యశోదమ్మ). వీరు మద్రాసు విశ్వవిద్యాలయంలో ఎం.ఏ. తెలుగు పూర్తి చేశారు. నిడదవోలు వెంకటరావు పర్యవేక్షణలో "Tamil Element In Telugu Literature" అనే అంశంపై పరిశోధన చేసి ఎం.లిట్ పొందారు. పర్యవేక్షణ లేకుండానే స్వయంగా The Ramayanas in Telugu and Tamil a Comparative Study అనే అంశంపై పరిశోధన చేసి Ph.D పట్టా పొందారు. 1957 సం॥లో కేంద్ర సాహిత్య అకాడమీ మద్రాసులో ప్రాంతీయ కార్యదర్శిగా పనిచేశారు. మదురై కామరాజ్ విశ్వవిద్యాలయంలో తెలుగుశాఖాధిపతిగా పనిచేశారు. 1999లో మరణించారు.

తమిళసాహిత్య కథల నుండి గ్రహింపబడిన మనునీతిచోళుడు కథలో రాజుకైనా, జంతువుకైనా ధర్మం ఒక్కటే అని చాటి చెప్పే విధంగా ధర్మపరిపాలనలో మనునీతి చోళుడు ఏ విధంగా ధర్మాన్ని పాటించాడో ఈ పాఠంలో చెప్పబడింది.

చోళ దేశంలో ప్రసిద్ధి చెందిన ప్రాచీన నగరం తిరువారూరు. ఆ నగరాన్ని రాజధానిగా చేసుకొని పూర్వం మనుచోళుడనే రాజు పరిపాలిస్తూ వచ్చాడు. అతను గొప్ప శివభక్తుడు, ధర్మమార్గం తప్పనివాడు. ప్రజల్ని తన ప్రాణంలా భావించి కాపాడినవాడు. అతనికి వీధివిటంకుడు అనే కొడుకు ఉండేవాడు. అతను బాల్యంలో చక్కగా విద్యాభ్యాసం చేశాడు. యుద్ధ విద్యలోను మంచి శిక్షణ పొందాడు. తండ్రి, ప్రజల ప్రశంసలను పొందిన భాగ్యశాలి.

మనుచోళుడు తన అంతఃపురంలో ఒక పెద్ద గంట కట్టివుంచాడు. దానికి పరిశోధనా గంట అని పేరు. ప్రజలలో ఎవరికైనా ఏదైనా కొరత యేర్పడి ఆ విషయమై రాజుకి విన్నవించదలిస్తే, వాళ్ళు ఆ గంటను కొట్టవచ్చు. ఘంటానాదం వినిపించగానే రాజు గంట కొట్టిన వారిని పిలిపించి, వాళ్ళ దురవస్థను విని న్యాయం చేకూర్చేవాడు. ఆ మహారాజు పరిపాలనా కాలంలో ఎవ్వరికీ ఏ విధమైన కొరత యేర్పడలేదు. కనుక ఆ గంటను కొట్టినవాళ్ళూ లేరు; దాని నాదాన్ని విన్న వాళ్ళూ లేరు.

ఒకనాడు రాకుమారుడు రాజవీథిలో రథం నడుపుతూ ఊరేగింపుగా వచ్చాడు. అతని వెంట మిత్రులూ వీరయోధులూ ఉన్నారు. వాద్యాలు మోగాయి. అప్పుడు ఒక ఆవు దూడ వీథిలోకి పరుగెత్తుకుంటూ వచ్చింది. తేరు సవ్వడి విని గంతులు వేసుకుంటూ రావడంలో అది రథచక్రం కింద పడింది. రథం దూడమీదుగా పోవడంతో



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com



దూడ మరణించింది. ఇదంతా కనురెప్పపాటులో జరిగింది. దూడ వెనుక వచ్చిన ఆవు పరిగెత్తుకుంటూ వచ్చి చూసింది. మరణించిన దూడని చూసి బావురు మన్నది. వణికిపోతూ కింద పడింది. దూడకి దెబ్బ తగలడంతోనే, రాకుమారుడు రథం ఆపి, కిందికి దూకి పరుగెత్తుకుని వచ్చాడు. దూడ మరణించి వుండడం చూశాడు. ఎంతో ఆందోళన చెందాడు. మరణించిన దూడ విషయంలో ఏం చేయడమా అని ఆలోచించాడు. తల్లి ఆవు దురవస్థను చూసి అతను మరీ బాధపడ్డాడు. దూడ ఆ విధంగా మరణించినందుకు ఏమి పరిహారం చేస్తే ఉచితమో బ్రాహ్మణుల్ని సంప్రదించాడు.

ఇంతలో దుఃఖాన్ని భరించలేని తల్లి ఆవు బావురుమంటూ అంతఃపురం వైపు పరుగెత్తింది; అక్కడ కట్టివున్న గంటను తన కొమ్ములతో కొట్టింది. ఘంటానాదం అందరికీ వినిపించింది. విన్నవారు భయభ్రాంతులయ్యారు. "ఏం విపరీతం జరిగిందో, గంట ఎన్నడూ మోగలేదు, ఇవాళ ఏం జరిదిందో మరి!" అని ఆశ్చర్యపోయారు.

ఘంటానాదం విన్న రాజు తన ఆసనం నుంచి లేచి ద్వారం వద్దకు వచ్చాడు. ఆవునీ, అది గంట కొట్టడాన్నీ చూశాడు. 'దీని బాధ యేమిటి?' అని విచారించాడు. అప్పుడు మంత్రి ఒకాయన, "ప్రభూ, మన యువరాజు గారు వీధిలో ఊరేగింపుగా వెళ్ళినప్పుడు, ఈ ఆవు యొక్క దూడ పరుగెత్తుకుంటూ వచ్చి రథచక్రం కింద పడింది. ఆవిషయమై ఈ ఆవు యిక్కడికి వచ్చి గంట కొట్టింది" అని భయపడుతూ చెప్పాడు. అది వినగానే రాజు వణికిపోయాడు. 'ఒక ఆవు దూడ నా కుమారుని వల్ల మరణించిందంటే, నా పరిపాలన ఎలా ఉందో తెలుస్తోంది' అని తన్ను తాను నిందించుకున్నాడు. చాలా బాధపడ్డాడు.

ఒక వృద్ధ మంత్రి రాజును ఓదార్చాడు. "రాజా, మీ దుఃఖం వల్ల ఆవుకి పరిహారం లభిస్తుందా? ఇలాంటి విపత్తుకి శాస్త్రాలలో విధించబడిన పరిహార మేమిటో పరిశీలించి, ఆ విధంగా చెయ్యడమే ధర్మమవుతుంది" అన్నాడు.

అది విన్న రాజు నవ్వాడు. " మీరంటున్న పరిహారం వల్ల, మరణించిన ఆవు దూడ మళ్ళీ బ్రతుకుతుందా? పోనీ తల్లి ఆవు దుఃఖాన్ని తొలగిస్తుందా? అన్ని ప్రాణులకూ ఏ బాధ వాటిల్లకుండ చూడడం రాజు ధర్మం కదా! అలా కనక నేను కాపాడకపోతే, ధర్మం నశిస్తుంది. ఒకడు మరొకని ప్రాణం తీస్తే, అందుకు శిక్షగా అతని ప్రాణాన్ని మనం తీస్తున్నాం. నా కొడుకు అలా చేశాడు. అందుకుగాను పరిహారమంటూ మనం పరిశీలించవచ్చునా? ఇది ధర్మ మనిపించుకోదు" అని అన్నాడు.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com



రాజు మాటలలోని ఆంతర్యమేమిటో గ్రహించి మంత్రి భయవిహ్వలుడయ్యాడు. "రాజా, ఇది సాంప్రదాయం, తెలియకుండ జరిగిన హానికి ప్రాణాలు బలిగొనడం ధర్మం కాదు. వేద మతానుసారం తగిన పరిహారం చెయ్యడం ధర్మమార్గమవుతుంది" అని మళ్ళీ అన్నాడు.

"మీరంటున్నది నా మనస్సుకి మంచిదనిపించడం లేదు. లోకంలో ఎక్కడైనా తనకు జరిగిన హానిని తెలియజేసేందుకు ఆవు గంట కొట్టిందా? తిరువారూరు పరమపవిత్రమైన క్షేత్రం. ఈ క్షేత్రంలో పుట్టిన ఒక ప్రాణిని నా కొడుకు చంపివేశాడు. ప్రాణానికి బదులుగా ప్రాణం తీసుకోవడమే పద్ధతి. దూడను పోగొట్టుకొని తల్లి ఆవు బాధపడుతున్నట్టుగా, నేనూ బాధపడాలి" అన్నాడు రాజు. తర్వాత ఒక మంత్రి నుద్దేశించి యిలా ఆజ్ఞాపించాడు : ఆవు "దూడ మరణించిన ఆ వీధిలోనే నా కొడుకు మీదుగా రథ చక్రం పొయ్యేటట్లుగా రథం నడుపు".

ఆ మంత్రి, ఆమాత్య సంప్రదాయాలు బాగా తెలిసినవాడు. చోళ వంశీయులపట్ల భక్తి విశ్వాసాలు గలవాడు. కాగా, రాకుమారుణ్ణి చంపడానికి మనస్కరించక, అవతలికి వెళ్ళి తన్ను తాను చంపుకున్నాడు.

ఈ విషయం రాజు తెలుసుకున్నాడు. వెంటనే తానే ఆ పని చెయ్యడానికి ఉద్యుక్తుడయ్యాడు. తన వంశం గురించిగాని, తనకు ఒకే కొడుకు వున్నాడనిగాని, తన తదనంతరం తన వంశం నిర్మూలనమవుతుందనిగాని రాజు బాధపడలేదు. ధర్మసంస్థాపన ఒక్కటే తన ధర్మమని భావించాడు. కొడుకుని వెంటబెట్టుకొని దూడ మరణించిన వీధికి వెళ్ళాడు. కొడుకుని పడుకోమని చెప్పి అతని ఛాతి మీదగా రథం పోనిచ్చాడు. అది చూసిన ప్రజలు భయభ్రాంతులయ్యారు. కాని దేవతలు పుష్పవృష్టి కురిపించారు. భక్తవత్సలుడైన పరమశివుడు ఆకాశంలో ప్రత్యక్షమై మనుచోళునికి దర్శనమిచ్చాడు. ఆ సమయంలో మరణించిన ఆవు దూడ, రాకుమారుడు, ప్రాణ త్యాగం చేసిన మంత్రి ఒక్కసారిగా సజీవులై పైకి లేచారు. తర్వాత అందరూ గుడికి వెళ్ళి భగవంతుణ్ణి ప్రార్థించారు. మనువంశంలో పుట్టిన చోళరాజు ఈ విధంగా ధర్మసంరక్షణ చేసిన అద్భుత చర్యవల్ల అతనికి మనునీతి చోళుడనే పేరు కలిగింది.

## అభ్యాస వేదిక

### ప్రశ్నలు

1. మనునీతి చోళుడు కట్టించిన గంట గురించి రాయండి.
2. రాజకుమారుడి ఊరేగింపులో జరిగిన విషాదమేమి?
3. మనునీతి చోళుడి కథలో ఆవు ఎందుకు గంటను మ్రోగించింది?
4. మనునీతి చోళుడు ఇచ్చిన తీర్పు ఏమి?
5. మనునీతి చోళుడు శిక్షను ఏవిధంగా అమలుపరిచాడు?
6. మనునీతి చోళుని కథ తెలుపండి.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

వ్యాకరణం

# వచనాలు

**"ఉచ్చతే ఇతి వచనమ్"**

చెప్పబడునది వచనం అని అర్థం. తెలుగులో వచనాలు రెండు విధాలు.

1. ఏకవచనం
2. బహువచనం

**1. ఏకవచనం** :- ఒక సంఖ్యను లేదా ఒక వస్తువును గురించి తెలియజేసేది ఏకవచనం.

ఉదా॥ పుస్తకం, బల్ల, రాముడు, సీత, రాజు, రాణి మొ॥

**2. బహువచనం** :- రెండు లేక అంతకంటే ఎక్కువ సంఖ్యలను లేదా వస్తువులను గురించి తెలియజేసేది బహువచనం.

ఉదా॥ పుస్తకాలు, చెట్లు, సోదరులు, ముగ్గురు మొ॥

అలాగే ఏకవచనంలో నిత్యైకవచనం, బహువచనంలో నిత్య బహువచనం అని మరో రెండు రకాలు కలవు.

**1.1. నిత్యైకవచనం** :- స్వభావాన్ని బట్టి కొన్ని శబ్దాలు ఎల్లప్పుడూ ఏకవచనంగానే ఉంటాయి. అలాంటి శబ్దాలను నిత్యైకవచనాలు అంటారు.

ఉదా॥ బియ్యం, పాలు, జీలకర్ర మొ॥

**2.1. నిత్య బహువచనాలు** :- కొన్ని పదాలుగాని, శబ్దాలుగాని వాటి స్వభావాన్ని బట్టి ఎప్పుడూ బహువచనంగానే ఉంటాయి. అలాంటి వాటిని నిత్యబహువచనం అంటారు.

ఉదా॥ అక్షతలు, వడ్లు, చోళ్ళు మొ॥



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

వ్యాకరణం

# వాచకాలు

వాచకాలు మూడు రకాలు

అవి:

1. మహద్వాచకం (పుంలింగం)
2. మహతీవాచకం (స్త్రీ లింగం)
3. అమహద్వాచకం (నపుంసకలింగం)

**1. మహద్వాచకం (పుంలింగం):** పురుషులను గురించి తెలుపు పదాలను మహద్వాచకం లేదా పుంలింగం అంటారు.

ఉదా: **రాముడు, చంద్రుడు, గోపాలుడు, భూపాలుడు** మొదలగునవి.

**రాముడు** అయోధ్యను పరిపాలించెను.

పై వాక్యంలో 'రాముడు' అనే పదం మహద్వాచకాన్ని సూచిస్తుంది.

**2. మహతీవాచకం (స్త్రీ లింగం) :** స్త్రీలను గురించి తెలిపే పదాలను మహతీవాచకం లేదా స్త్రీలింగం అంటారు.

ఉదా: **సీత, వనజ, దేవత, అమ్మ, భూదేవి**

**సీత** ముఖము చంద్రబింబము వలె ప్రకాశిస్తున్నది.

పై వాక్యంలో 'సీత' అను పదం స్త్రీవాచకాన్ని సూచిస్తుంది కనుక ఇది మహతీవాచకమవుతుంది.

**3. అమహద్వాచకం (నపుంసకలింగం) :** పశువులు, పక్షులు, ప్రాణంలేని వస్తువులు మొదలగు వానిని గురించి తెలుపునది.

ఉదా॥ **పక్షులు, బల్ల, కలము**

**పక్షులు** ఆకాశంలో ఎగురుతాయి.

పై వాక్యంలో పక్షులు అనేవి అమహద్వాచకం.

www.Padasalai.Net



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.com

వ్యాకరణం

# పురుషాలు

పురుషాలు మూడు రకాలు

అవి:

1. ఉత్తమ పురుష
2. మధ్యమ పురుష
3. ప్రథమ పురుష

**1. ఉత్తమ పురుష:** తనను గురించి తాను తెలిపేది ఉత్తమ పురుష.

ఉదా: **నేను, మేము, మనము.**

1. మేము గ్రంథాలయానికి వెళ్ళాం.
2. మనము అందరూ ఐకమత్యంగా జీవిద్దాం.

పై వాక్యాల్లో మేము, మనము అనే పదాలు తనను గురించి తాను తెలిపేవి కనుక అవి ఉత్తమ పురుష అవుతాయి.

**2. మధ్యమ పురుష:** ఎదుటి వారిని గురించి తెలిపేది మధ్యమ పురుష.

ఉదా: **నీవు, మీరు**

నీవు ఎక్కడికి వెళుతున్నావు?

మీరు బహు పరాక్రమవంతులు.

పై వాక్యల్లో నీవు, మీరు అనే పదాలు ఎదుటివారిని సూచిస్తున్నాయి కనుక ఇవి మధ్యమ పురుష అవుతాయి.

**3. ప్రథమ పురుష:** ఎచ్చటనో ఉన్నవారిని గురించి తెలుపునది ప్రథమ పురుష

ఉదా: **అతడు, ఆమె, వాడు, వారు, అది**

ఆమె బాగా వీణ వాయిస్తుంది.

వారు క్రీడా మైదానంలో ఆడుకుంటున్నారు.

పై వాక్యాల్లో ఆమె, వారు అనే పదాలు ఎక్కడనో ఉన్నవారి గురించి సూచిస్తున్నాయి. కనుక ఇవి ప్రథమ పురుషాలు.

**"తానుత్తమ, ఎదుటమధ్యమ, ఎచ్చటనో ప్రథమ"**



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

XII Std Grammmer 1.indd 140 13-05-2019 18:18:37

వ్యాకరణం

# కర్తరి కర్మణి వాక్యాలు

సాధారణంగా తెలుగులో వాక్యం – కర్త, కర్మ, క్రియను కలిగి ఉంటుంది. వీటినే వాక్యాంగాలని అంటారు.

**కర్త** – పనిని చేయువారు

**ఉదా:** **విద్యార్థులు** పద్యాలను అప్పజెప్పారు.

పై వాక్యంలో **విద్యార్థులు** కర్త.

**కర్మ** – క్రియా ఫలితాన్ని అనుభవించునది.

**ఉదా:** విద్యార్థులు **పద్యాలను** అప్పజెప్పారు.

పై వాక్యంలో **పద్యాలు** కర్మ

**క్రియ** – పనిని తెలుపునది.

**ఉదా:** విద్యార్థులు పద్యాలను అప్పజెప్పారు.

పై వాక్యంలో అప్పజెప్పడం – క్రియ

**కర్తరి వాక్యం** – కర్త ప్రధానంగా గల వాక్యాలను కర్తరి వాక్యాలంటారు.

కర్తరి వాక్యంలో కర్త ప్రథమావిభక్తిని, కర్మ ద్వితీయా విభక్తి కలిగి ఉంటుంది.

ఉదా: రాముడు పాఠాన్ని చదివాడు.

**కర్మణి వాక్యం** – కర్మ ప్రధానంగా గల వాక్యాలను కర్మణి వాక్యాలంటారు.

కర్మణి వాక్యాలలో కర్త తృతీయా విభక్తిని, కర్మ ప్రథమావిభక్తిని, క్రియ "బడు" ధాతువును కలిగి ఉంటుంది.

ఉదా: రామునిచే పాఠము చదువబడెను.

## కర్తరి వాక్యాలను కర్మణి వాక్యాలుగా మార్చుట

1. సంఘ సంస్కర్తలు దురాచారాలను నిర్మూలించారు. (కర్తరి వాక్యం)
   దురాచారాలు సంఘ సంస్కర్తలచేత నిర్మూలించబడ్డాయి. (కర్మణి వాక్యం)

2. అమ్మ వంట చేసింది. (కర్తరి వాక్యం)
   వంట అమ్మ చేత చేయబడింది. (కర్మణి వాక్యం)

3. జిడ్డు కృష్ణమూర్తిగారు ఎన్నో మంచి విషయాలు చెప్పారు. (కర్తరి వాక్యం)
   జిడ్డు కృష్ణమూర్తిగారిచే ఎన్నో మంచి విషయాలు చెప్పబడ్డాయి. (కర్మణి వాక్యం)



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

XII Std Grammmer 1.indd 141 13-05-2019 18:18:37

## కర్మణి వాక్యాలను కర్తరి వాక్యాలుగా మార్చుట

1. సీతాకోక చిలుక కుర్రవానిచేత పట్టుకోబడింది. (కర్మణి వాక్యం)
   కుర్రవాడు సీతాకోకచిలుకను పట్టుకొన్నాడు. (కర్తరి వాక్యం)

2. వివిధ కవులచే సుభాషితాలు రచింపబడ్డాయి. (కర్మణి వాక్యం)
   వివిధ కవులు సుభాషితాలు రచించారు. (కర్తరి వాక్యం)

3. పోతన చేత భాగవతం రచింపబడింది.(కర్మణి వాక్యం)
   భాగవతాన్ని పోతన రచించాడు. (కర్తరి వాక్యం)

www.Padasalai.Net



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

వ్యాకరణం

# సంధులు

## సంధి నిర్వచనం

పూర్వపరస్వరంబులకు పరస్వరంబు ఏకాదేశంబగుట సంధి అనబడును.

ఉదా:- రాముడు + అతడు = రాముడతడు

సంధిలో మొదటి పదమును **'పూర్వపదమని'**, రెండవ పదమును **'ఉత్తరపదమని'** (పరపదమని) అంటారు. ఈ రెండుపదముల కలయికను సంధి అంటారు.

**సంధులు రకాలు**

తెలుగు భాషలోని పదముల కలయికను బట్టి సంధులను సంస్కృత సంధులు, తెలుగు సంధులుగా వర్గీకరణ చేశారు.

**సంధులు**

**సంస్కృత సంధులు**

- సవర్ణదీర్ఘ సంధి
- గుణ సంధి
- వృద్ధి సంధి
- యణాదేశ సంధి
- శ్చుత్వ సంధి
- జశ్త్వ సంధి
- అనునాసిక సంధి
- విసర్గ సంధి

**తెలుగు సంధులు**

- అత్వ సంధి
- ఇత్వ సంధి
- ఉత్వ సంధి
- త్రిక సంధి
- ప్రాతాది సంధి
- ఆమ్రేడిత సంధి
- టుగాగమ సంధి
- రుగాగమ సంధి
- ద్విరుక్తటకార సంధి
- సరళాదేశ సంధి
- గసడదవాదేశ సంధి
- యడాగమ సంధి



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com



www.Padasalai.Net

# సంస్కృత సంధులు

## సవర్ణదీర్ఘ సంధి

సూత్రము:– అ,ఇ,ఉ,ఋ లకు సవర్ణములు పరమగునప్పుడు వాటి దీర్ఘము ఏకాదేశమగును. ఏకాదేశమనగా రెండు అక్షరముల స్థానంలో ఒకే అక్షరం వచ్చుట అని అర్థము.

ఉదా:–

| | | | | |
|---|---|---|---|---|
| రామ | + | ఆలయం | = | రామాలయం |
| కవి | + | ఇంద్రుడు | = | కవీంద్రుడు |
| భాను | + | ఉదయం | = | భానూదయం |
| వచన | + | అంతరం | = | వచనాంతరం |
| పితృ | + | ఋణము | = | పితౄణము |

అ–ఆ
ఇ–ఈ
ఉ–ఊ
ఋ–ౠ
సవర్ణములు అంటారు.

## గుణసంధి

సూత్రము:– 'అ' కారమునకు ఇ,ఉ,ఋ,లు పరమగునపుడు క్రమముగా ఏ,ఓ,అర్‌లు ఆదేశమగును.
ఏ,ఓ,అర్ లను గుణములని అంటారు.

ఉదా:–

| | | | | |
|---|---|---|---|---|
| అమర | + | ఇంద్రుడు | = | అమరేంద్రుడు |
| మహా | + | ఉన్నత | = | మహోన్నత |
| దేవ | + | ఋషి | = | దేవర్షి |
| రాజ | + | ఋషి | = | రాజర్షి |

## వృద్ధి సంధి

సూత్రము:– 'అ' కారమునకు ఏ,ఐలు పరంబగునపుడు 'ఐ' కారంబును, ఓ,ఔలు పరంబగునపుడు 'ఔ' కారంబును ఆదేశంబగు.

ఉదా:–

| | | | | |
|---|---|---|---|---|
| భోగ | + | ఏకము | = | భోగైకము |
| దేశ | + | ఐక్యత | = | దేశైక్యత |
| దివ | + | ఓకసులు | = | దివౌకసులు |
| మహా | + | ఔన్నత్యము | = | మహౌన్నత్యము |

## యణాదేశ సంధి

సూత్రము:– ఇ,ఉ,ఋ,లకు అసవర్ణములైన అచ్చులు పరమగునప్పుడు క్రమముగా య,వ,ర,లు ఆదేశముగా వచ్చును.

**య,వ,ర,లను** 'యణ్ణులు' అని అంటారు.

ఉదా:–

| | | | | |
|---|---|---|---|---|
| గిరి | + | అగ్రము | = | గిర్యగ్రము |
| ప్రతి | + | అక్షము | = | ప్రత్యక్షము |
| గురు | + | అర్థము | = | గుర్వర్థము |
| పితృ | + | ఆజ్ఞ | = | పిత్రాజ్ఞ |



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

## శ్చుత్వసంధి:

సూత్రము:- సకార త వర్గాలకు, శకార చ వర్గాల, పరమైనపుడు శకార చ వర్గాలు వచ్చును.

ఉదా:- మనస్ + శాంతి = మనశ్శాంతి

తపస్ + శక్తి = తపశ్శక్తి

సత్ + చరితము = సచ్చరితము

జగత్ + జననము = జగజ్జననము

## జశ్త్వసంధి:

సూత్రము:- వర్గ ప్రథమాక్షరములకు వర్గ తృతీయ చతుర్థాక్షరములు హ, య, వ, ర – లు గాని, అచ్చులు గాని పరమగునప్పుడు క్రమముగా గ, జ, డ, ద,బ – లు ఆదేశముగా వచ్చును.

| | | | | |
|---|---|---|---|---|
| ఉదా:- దిక్ | + | అంతము | = | దిగంతము |
| అచ్ | + | అంతము | = | అజంతము |
| విరాట్ | + | రూపము | = | విరాడ్రూపము |
| సత్ | + | విషయము | = | సద్విషయము |
| కకుప్ | + | అంతము | = | కకుబంతము |

## అనునాసిక సంధి:

సూత్రము:- క–చ–ట–త–ప లకు అనునాసికములు పరమగునప్పుడు తద్వర్గానునాసికములే ఆదేశంగా వచ్చును.

| | | | | |
|---|---|---|---|---|
| ఉదా:- దిక్ | + | మండలము | = | దిఙ్మండలము |
| రాట్ | + | మహిమ | = | రాణ్మహిమ |
| సత్ | + | మార్గము | = | సన్మార్గము |
| అప్ | + | మయము | = | అమ్మయము |

## విసర్గసంధి

సూత్రము:- (i) విసర్గకు శ–ష–స–లు పరమగునప్పుడు క్రమముగా శ–ష–స–లు ఆదేశముగా వచ్చును.

ఉదా:- తపః + సాధనము = తపస్సాధనము

పయః + షాడబము = పయష్షాడబము

చతుః + శతాబ్దములు = చతుశ్శతాబ్దములు

(ii) విసర్గకు క–ఖ–ప–ఫ– లు పరమగునప్పుడు విసర్గ లోపించదు.

ఉదా:- మనః + కమలము = మనఃకమలము

ప్రాతః + కాలము = ప్రాతఃకాలము

తపః + ఫలము = తపఃఫలము



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

(iii) హ్రస్వ 'అ' కారము మీది విసర్గకు హ-య-వ-ర-లు గాని, అచ్చులుగాని, వర్గ తృతీయ, చతుర్థ, పంచమాక్షరములు గాని పరమగునప్పుడు హ్రస్వ 'అ' కారము'ఓ' కారముగా మారును.

| | | | | | |
|---|---|---|---|---|---|
| ఉదా:- | వయః | + | వృద్ధులు | = | వయోవృద్ధులు |
| | తపః | + | వనము | = | తపోవనము |
| | నమః | + | నారాయణాయ | = | నమోనారాయణాయ |
| | శిరః | + | రత్నము | = | శిరోరత్నము |
| | రజః | + | అభిషిక్తుడు | = | రజోభిషిక్తుడు |

(iv) విసర్గకు చ-ఛ-లు పరమగునప్పుడు 'శ' వర్ణముగాను, ట-ఠ-లు పరమగునప్పుడు 'ష' వర్ణముగాను, త-థ-లు పరమగునప్పుడు 'స' వర్ణముగాను మారును.

| | | | | | |
|---|---|---|---|---|---|
| ఉదా:- | తపః | + | చర్య | = | తపశ్చర్య |
| | ధనుః | + | టంకారము | = | ధనుష్టంకారము |
| | మనః | + | తత్వము | = | మనస్తత్వము |

(v) విసర్గకు కొన్ని తావులందు రేఫాదేశమగును.

| | | | | | |
|---|---|---|---|---|---|
| ఉదా:- | ధనుః | + | బాణము | = | ధనుర్బాణము |
| | అంతః | + | ఆత్మ | = | అంతరాత్మ |
| | ధనుః | + | విద్య | = | ధనుర్విద్య |

# తెలుగు సంధులు

తెలుగు పదాలను తత్సమాలు, తద్భవాలు, దేశ్యాలు, గ్రామ్యాలు అని విభజిస్తారు. ఇందులో తద్భవాలు, దేశ్యాలు, గ్రామ్యాలు అచ్చ తెలుగు భాషగా చెప్పబడినది. కావున ఈ పదాలలో జరిగే సంధులు తెలుగు సంధులు.

## అకారసంధి (అత్వసంధి)

**సూత్రము:-** **అత్తునకు సంధి బహుళముగానగు.**

అత్తు అంటే హ్రస్వ (పొట్టి) అకారము (అ). ఈ అకారసంధి బహుళముగా వస్తుంది.

ఒక పదంలో సంధిరావడం, రాకపోవడం కూడా ఉంటుంది. ఒక్కోసారి అన్యకార్యాలు వస్తాయి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| ఉదా:- | మేన | + | అల్లుడు | = | మేనల్లుడు/మేనయల్లుడు |
| | పుట్టిన | + | ఇల్లు | = | పుట్టినిల్లు/పుట్టినయిల్లు |
| | చూడక | + | ఉండెను | = | చూడకుండెను/చూడకయుండెను |



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

## ఇకారసంధి (ఇత్త్వసంధి)

సూత్రము:- **ఏమ్యాదుల యిత్తునకు సంధి వైకల్పికముగానగు.**

| | | | | |
|---|---|---|---|---|
| ఏమి | + | అంటివి | = | ఏమియంటివి / ఏమియంటివి |
| మఱి | + | ఏమి | = | మఱేమి / మఱియేమి |
| హరికిన్ | + | ఇచ్చె | = | హరికిచ్చె / హరికినిచ్చె |

**క్రియాపదంబుల యిత్తునకు సంధి వైకల్పికముగానగు**

| | | | | |
|---|---|---|---|---|
| వచ్చిరి | + | అప్పుడు | = | వచ్చిరప్పుడు / వచ్చిరియప్పుడు |
| వచ్చితిమి | + | ఇప్పుడు | = | వచ్చితిమిప్పుడు / వచ్చితిమియిప్పుడు |

**మధ్యమ పురుష క్రియలయందిత్తునకు సంధియగును**

| | | | | |
|---|---|---|---|---|
| ఏలితివి | + | అపుడు | = | ఏలితివపుడు |
| ఏలితి | + | ఇపుడు | = | ఏలితిపుడు |
| ఏలితిరి | + | ఇపుడు | = | ఏలితిరిపుడు |

**క్త్వార్థంబైన యిత్తునకు సంధిలేదు**

| | | | | |
|---|---|---|---|---|
| వచ్చి | + | ఇచ్చెను | = | వచ్చియిచ్చెను |
| ఏగి | + | ఏగి | = | ఏగియేగి |

## ఉకారసంధి (ఉత్త్వసంధి)

సూత్రము:- ఉత్తునకచ్చు పరంబగునపుడు సంధియగు.

(ఉత్తు అంటే హ్రస్వ ఉకారం.)

ఉదా:-

| | | | | |
|---|---|---|---|---|
| రాముడు | + | అతడు | = | రాముడతడు |
| మనము | + | ఉంటిమి | = | మనముంటిమి |
| అతడు | + | ఒక్కడు | = | అతడొక్కడు |

## త్రిక సంధి

సూత్రము:- 1. ఆ,ఈ,ఏ అను సర్వనామంబులు త్రికంబు నాబడు.

2. త్రికంబు మీది అసంయుక్త హల్లునకు ద్విత్త్వంబు బహుళంబుగానగు.

3. ద్విరుక్తంబగు హల్లు పరంబగునపుడు ఆచ్చికంబగు దీర్ఘంబునకు హ్రస్వంబగు.

ఉదా:-

| | | | | |
|---|---|---|---|---|
| ఆ | + | కన్య | = | అక్కన్య |
| ఈ | + | విధం | = | ఇవ్విధం |
| ఏ | + | చోట | = | ఎచ్చోట |



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

## ప్రాతాదులసంధి

సూత్రము:- సమాసంబునం బ్రాతాదుల తొలియచ్చు మీది వర్ణంబులకెల్ల లోపంబు బహుళంబుగానగు.

ఉదా:- ప్రాత + ఇల్లు = ప్రాయిల్లు / ప్రాతఇల్లు

పూవు + రెమ్మ = పూరెమ్మ / పూవురెమ్మ

లుప్తశేషంబునకు పరుషములు పరంబగునపుడు నుగాగమంబగు.

ఉదా:- ప్రాత + చదువు = ప్రాచదువు

ప్రా + చదువు = ప్రాన్చదువు

ప్రాన్ + చదువు = ప్రాజదువు / ప్రాంజదువు

## ఆమ్రేడిత సంధి

సూత్రము:- అచ్చున కామ్రేడితంబు పరంబగునపుడు సంధి తఱచుగానగు.

ఉదా:- ఔర + ఔర = ఔరౌర

ఎట్టూ + ఎట్టూ = ఎట్టెట్టూ

ఏమి + ఏమి = ఏమేమి / ఏమియేమి

## టుగాగమ సంధి

సూత్రము:- కర్మధారయంబులందుత్తునకచ్చు పరంబగునపుడు టుగాగమంబగు.

ఉదా:- కఱకు + అమ్మ = కఱకుటమ్మ

నిగ్గు + అద్దము = నిగ్గుటద్దము

సరసపు + అలుక = సరసపుటలుక

కర్మధారయంబులందు పేర్వాది శబ్దములకచ్చుపరంబగునపుడు టుగాగంబు విభాషనగు.

ఉదా:- పేరు + ఉరము = పేరుటురము / పేరురము

చిగురు + ఆకు = చిగురుటాకు / చిగురాకు

పొదరు + ఇల్లు = పొదరుటిల్లు / పొదరిల్లు

## రుగాగమ సంధి:

సూత్రము:- కర్మధారయంబునందు పేదాది శబ్దంబుల కాలు శబ్దము పరంబగునపుడు రుగాగమంబగు.

ఉదా:- పేద + ఆలు = పేదరాలు

బీద + ఆలు = బీదరాలు

కర్మధారయంబునం దత్సమంబుల కాలు శబ్దము పరంబగునపుడు అత్వంబున కుత్వంబును రుగాగమంబునగు.

ఉదా:- ధీర + ఆలు = ధీరురాలు

గుణవంత + ఆలు = గుణవంతురాలు



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

XII Std Grammmer 2.indd 148 14-05-2019 12:24:24

## ద్విరుక్తటకార సంధి

సూత్రము:– కుఱు, చిఱు, కడు, నడు, నిడు శబ్దముల ఱ, డ లకచ్చుపరంబగునపుడు ద్విరుక్తటకారంబగు.

ఉదా:– కుఱు + ఉసురు – కుట్టుసురు
చిరు + ఎలుక – చిట్టెలుక
కడు + ఎదురు – కట్టెదురు
నిడు + ఊర్పు – నిట్టూర్పు
నడు + ఇల్లు – నట్టిల్లు

## సరళాదేశ సంధి:

సూత్రము:– ద్రుతప్రకృతికము మీది పరుషములకు సరళములగు

ఉదా:– పూచెను + కలువలు = పూచెనుగలువలు
చేసెను + టక్కులు = చేసెనుడక్కులు

ఆదేశ సరళములకు ముందున్న ద్రుతమునకు బిందు సంశ్లేషములు విభాషనగు.

ఉదా:– పూచెను + గలువలు = పూచెంగలువలు
పూచెఁగలువలు
పూచెన్గలువలు
చేసెను + టక్కులు = చేసెండక్కులు
చేసెఁడక్కులు
చేసెఁన్డక్కులు

## గసడదవాదేశ సంధి

సూత్రము:– ప్రథమమీది పరుషములకు గ, స, డ, ద, వ లు బహుళముగానగు.

ఉదా:– వాడు + కొట్టె = వాడుగొట్టె / వాడుకొట్టె
నీవు + టక్కరివి = నీవుడక్కరివి / నీవుటక్కరివి
వారు + పోరు = వారువోరు / వారుపోరు
రారు + కదా = రారుగదా / రారుకదా

తెనుగులమీది సాంస్కృతిక పరుషములకు గ, స, డ, ద, వలు రావు.

ఉదా:– వాడు + కంసారి = వాడుకంసారి
వీడు + చక్రపాణి = వీడుచక్రపాణి
ఇది + పద్యము = ఇదిపద్యము

ద్వంద్వంబునం బదంబుపయి పరుషములకు గ, స, డ, ద, వలగు.

ఉదా:– కూర + కాయ = కూరగాయలు
కాలు + చేయి = కాలుసేతులు
తల్లి + తండ్రి = తల్లిదండ్రులు



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

## యడాగమ సంధి

**సూత్రము:–** సంధిలేనిచోట స్వరంబుకంటె పరంబైన స్వరంబునకు యడాగమంబగు.

(ఆగమం బనఁగా వర్ణాధిక్యంబు)

| | | | | | |
|---|---|---|---|---|---|
| **ఉదా:–** | మా | + | అమ్మ | = | మాయమ్మ |
| | మీ | + | ఇల్లు | = | మీయిల్లు |
| | మా | + | ఊరు | = | మాయూరు |

www.Padasalai.Net



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

XII Std Grammmer 2.indd 150 14-05-2019 12:24:24

వ్యాకరణం

# సమాసాలు

**"సమర్థంబులగు పదంబులేకపదంబగుట సమాసంబు".**

## సమాసాలు

అర్థవంతమైన అనేక పదాలు ఏకపదంగా కలిసిపోవడం సమాసం.

### సమాసం- భాగాలు

సమాసంలో ముఖ్యంగా రెండు భాగాలుంటాయి. వాటిని పూర్వపదం, ఉత్తరపదం అంటారు. ఈ రెండు పదాల మధ్య పదాల ప్రత్యయాలు లోపించడంతో సమాసం ఏర్పడుతుంది.

## విగ్రహ వాక్యం

సమాసంలోని పదాలకు విభక్తులను చేర్చి వివరంగా చెప్పడాన్ని విగ్రహవాక్యం అంటారు.

**ఉదా॥** రాజభటుడు- రాజు యొక్క భటుడు

పూర్వపదం - రాజు

పరపదం - భటుడు

విగ్రహవాక్యం - రాజు యొక్క భటుడు

## 1. సాంస్కృతిక సమాసం

సంస్కృత పదములతో సమాసం ఏర్పడినచో దానిని సాంస్కృతిక సమాసం అందురు. సాంస్కృతిక సమాసం మరల రెండు విధాలుగా పేర్కొనబడింది.

- సిద్ధ సమాసం
- సాధ్య సమాసం

www.Padasalai.Net



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

XII Std Grammmer 2.indd 151 14-05-2019 12:24:25

**సమాసాలు**

- సమాసాలు శబ్దాన్నిబట్టి, మూడు విధాలు
  - సాంస్కృతిక సమాసం
  - ఆచ్ఛిక సమాసం
  - మిశ్రమ సమాసం
- సమాసంలోని అర్థాన్ని బట్టి ఆరు రకాలు
  - తత్పురుష సమాసం
  - కర్మధారయ సమాసం
  - ద్విగు సమాసం
  - ద్వంద్వ సమాసం
  - బహువ్రీహి సమాసం
  - అవ్యయీభావ సమాసం

www.Padasalai.Net

## సిద్ధ సమాసం

సంస్కృతంలోని వ్యాకరణ నియమాలను అనుసరించి ఏర్పడు సమాసాన్ని సిద్ధ సమాసం అంటారు.

**ఉదా॥** లక్ష్మీవల్లభుడు

## సాధ్య సమాసం

సంస్కృత పదం తెలుగు వ్యాకరణ నియమం ప్రకారం తత్సమమై సమాసంగా ఏర్పడినచో సాధ్య సమాసం అవుతుంది.

**ఉదా॥** రాముని బాణం

## 2. ఆచ్ఛిక సమాసం

అచ్చ తెలుగు పదాలతో ఏర్పడిన సమాసాన్ని ఆచ్ఛిక సమాసం అంటారు.

**ఉదా॥** చెఱువు నీరు



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

## 3. మిశ్రమ సమాసం

తత్సమ, తెలుగు పదాలు కలిసి ఏర్పడిన సమాసాన్ని మిశ్రమ సమాసం అని అంటారు.

**ఉదా॥** సిరి వల్లభుడు

## సమాసం – రకములు

అర్థమును బట్టి సమాసములు ఆరు విధములు

1. తత్పురుష సమాసం
2. కర్మధారయ సమాసం
3. ద్విగు సమాసం
4. ద్వంద్వ సమాసం
5. బహువ్రీహి సమాసం
6. అవ్యయీభావ సమాసం

www.Padasalai.Net

## 1. తత్పురుష సమాసం

ఉత్తర పదార్థ ప్రధానం తత్పురుషం.

తత్పురుష సమాసంలో రెండవ పదం యొక్క అర్థం ప్రధానంగా ఉంటుంది. మొదటి మాట చివరనున్న విభక్తి ప్రత్యయం సమాసమైనపుడు లోపిస్తుంది. పూర్వపదం చివర నుండే విభక్తిని బట్టి తత్పురుష సమాసాలు 8 విధాలు.

i. ప్రథమా తత్పురుష సమాసం : దీనిలో మొదటి పదము ప్రథమా విభక్తిలో ఉంటుంది. సమాసం చేసినపుడు లోపిస్తుంది. (డు, ము, వు, లు –ప్రథమ)

**ఉదా:–** అర్థరాజ్యము – రాజ్యము యొక్క అర్థభాగము
పూర్వకాయం – కాయము పూర్వభాగం

ii. ద్వితీయా తత్పురుష సమాసం: ఇందు మొదటి పదము చివర "నిన్– నున్ – లన్ – కూర్చి – గురించి" అను ప్రత్యయాలలో ఒకటి యుండి సమాసం చేసినపుడు లోపించును.

**ఉదా:–** జలధరము – జలమును ధరించినది
జటాధారి – జడలను ధరించినవాడు



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

iii. తృతీయా తత్పురుష సమాసం: ఇందు మొదటి పదము చివర "చేతన్ – చేన్ – తోడన్ – తోన్" అను ప్రత్యయాలలో ఒకటి యుండి సమాసము చేసినప్పుడు లోపించును.

ఉదా:– కత్తియుద్ధము – కత్తితో యుద్ధము
వంటకట్టెలు – వంట కొరకు కట్టెలు

iv. చతుర్థీ తత్పురుష సమాసం: ఇందు మొదటి పదము చివర "కొరకు – కై" అను ప్రత్యయాలలో ఒకటి యుండి సమాసం చేసినపుడు లోపించును.

ఉదా:– దేవపూజ – దేవుని కొరకు పూజ
శివపూజ – శివుని కొరకు పూజ

v. పంచమీ తత్పురుష సమాసం: ఇందు మొదట పదము చివర "వలన – కంటే – పట్టి" అను ప్రత్యయాలలో ఒకటి యుండి సమాసం చేసినపుడు లోపించును.

ఉదా:– ప్రాణాధికుడు – ప్రాణము కంటె అధికుడు
అగ్నిభయము – అగ్ని వలన భయము

vi. షష్ఠీతత్పురుష సమాసం : ఇందు మొదటి పదము చివర కిన్ – కున్ – యొక్క– లోన్ లోపలన్ అను ప్రత్యయాలలో ఒకటి యుండి సమాసం చేసినపుడు లోపించును.

ఉదా:– దేశాభివృద్ధి – దేశము యొక్క అభివృద్ధి
భుజబలము – భుజముల యొక్క బలము

vii. సప్తమీ తత్పురుష సమాసం: ఇందు మొదటి పదము చివర "అందు – న" అను ప్రత్యయాలలో ఒకటి యుండి సమాసం చేసినపుడు లోపించును.

ఉదా:– వీధిఅరుగు – వీధి యందు అరుగు
ధనాశ – ధనము నందు ఆశ

viii. నఞ్ తత్పురుష సమాసం: అకార నకారములు పూర్వమందుండి వ్యతిరేకార్థమును తెలుపు సమాసము. ఈ నకారము హల్లు పరమయినచో "అకారముగను" అచ్చు పరమైనచో 'అన్' గాను మారును.

ఉదా:– అమృతము – మృతము లేనిది
అభాగ్యము – భాగ్యము కానిది

తత్పురుష సమాసాన్నే వ్యధికరణ సమాసం అని కూడా అంటారు. అంటే ఈ సమాసంలోని రెండు మాటలు వేరు వేరు అధికరణాలు ఉంటాయి. మొదటి మాటల్లో ఉన్న విభక్తిని బట్టి సమాసం నిర్ణయించబడుతుంది.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

## 2. కర్మధారయ సమాసం

విశేషణానికి విశేష్యంతోనూ, ఉపమానానికి ఉపమేయంతోనూ ఏర్పడిన సమాసాలను కర్మధారయ సమాసాలు అంటారు. కర్మధారయ సమాసాన్నే 'సమానాధికరణ సమాసం' అని కూడా అంటారు. అనగా సమానమైన ఆధారం కలది అని అర్థం.

కర్మధారయ సమాసం ఏడు భేదాలను పొందింది. అవి:

### i. విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం

విశేషణం పూర్వ పదంగాను, విశేష్యం (నామవాచకం) ఉత్తర పదంగాను ఉన్న సమాసం.

**ఉదా॥** మహారవము – గొప్పదైన ధ్వని

దివ్యమార్గాలు – దివ్యమైన మార్గాలు

ప్రియశిష్యుడు – ప్రియమైన శిష్యుడు

దివ్య బాణం – దివ్యమైన బాణం

ఉత్తమప్రాణులు – ఉత్తమమైన ప్రాణులు

సత్కర్మ – మంచిదైన కర్మ

నవ్యకవిత్వాలు – నవ్యమైన కవిత్వాలు

మేటికాపులు – మేటియైన కాపులు

పచ్చని చేలు – పచ్చనైన చేలు

### ii. విశేషణ ఉత్తర పద కర్మధారయ సమాసం

విశేష్యం(నామవాచకం) పూర్వ పదంగాను విశేషణం ఉత్తర పదంగాను గల సమాసం.

**ఉదా॥** కపోతవృద్ధం – వృద్ధమైన కపోతం

నరాధముడు – అధముడైన నరుడు

### iii. విశేషణ ఉభయపద కర్మధారయ సమాసం

ఉభయ(రెండు) పదాలు విశేషణాలుగా ఉన్న సమాసం.

**ఉదా॥** మృదుమధురం – మృదువైనది, మధురమైనది

సరసగంభీరము – సరసమైనది, గంభీరమైనది



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

XII Std Grammmer 2.indd 155 14-05-2019 12:24:25

www.Padasalai.Net

iv. ఉపమాన పూర్వపద కర్మధారయ సమాసం

ఉపమానం పూర్వపదంగా గల సమాసం

**ఉదా॥** చిగురుకేలు – చిగురు వంటి కేలు

కలువకన్నులు – కలువ వంటి కన్నులు

v. ఉపమాన ఉత్తరపద కర్మధారయ సమాసం

ఉపమానం ఉత్తరపదముగా గల సమాసం

**ఉదా॥** పాదకమలం – కమలము వంటి పాదములు

గోరత్నం – రత్నము వంటి గోవు

vi. సంభావనా పూర్వపద కర్మధారయ సమాసం

సంజ్ఞా నామవాచకం మొదటి పదంగాను, జాతి నామవాచకం రెండవ పదంగాను ఉండు సమాసం. సంజ్ఞ అనగా పేరు. ఆ పేరును తెలుపు పదం పూర్వంగానున్న సమాసాలను సంభావనా పూర్వపద కర్మధారయ సమాసం అంటారు.

**ఉదా॥** దుష్యంత మహారాజు – దుష్యంతుడు అను పేరుగల మహారాజు

కాశీనగరం – కాశీ అను పేరుగల నగరం

vii. అవధారణ పూర్వపద కర్మధారయ సమాసం (రూపక సమాసం)

అవధారణ పూర్వమందు గల సమాసాన్ని రూపక సమాసమంటారు.

ఉపమాన ధర్మమును ఉపమేయమునందు ఆరోపించుట రూపకము.

**ఉదా॥** అజ్ఞాన తిమిరం – అజ్ఞానమనెడి తిమిరం

వహ్నిపుట్ట – వహ్ని అనెడి పుట్ట

పశుధనం – పశువులనెడి ధనం

జాతిధనం – జాతియనెడి ధనం

క్రోధరసము – క్రోధమనెడి రసము

## 3. ద్విగు సమాసం

సంఖ్యావాచకం పూర్వపదంగా కలిగిన సమాసం ద్విగు సమాసం.

**ఉదా॥** సప్తద్వీపం – ఏడు సంఖ్య గల దీవులు

త్రికూటము – మూడు శిఖరములు



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

XII Std Grammmer 2.indd 156 14-05-2019 12:24:25

## 4. ద్వంద్వ సమాసం

ఉభయపదార్థ ప్రధానం ద్వంద్వ సమాసం. సమాసంలోని ఉభయపదాల యొక్క అర్థం సమ ప్రాధాన్యాన్ని కలిగియుండును. రెండు కంటే ఎక్కువ పదాలుంటే అది బహుపదద్వంద్వము.

**ఉదా॥** అస్త్రశస్త్రాలు – అస్త్రమును, శస్త్రమును

నకులసహదేవులు – నకులుడును సహదేవుడును

కరచరణములు – కరమును,చరణమును

కరికేసరులు – కరియును, కేసరియును

సీతారామలక్ష్మణులు – సీతయును, రాముడును, లక్ష్మణుడును (బహుపదద్వంద్వము)

## 5. అవ్యయీభావ సమాసం

పూర్వపదం అవ్యయంగా గల సమాసం. పూర్వపదం యొక్క అర్థమే ముఖ్యంగా గలది అవ్యయీభావ సమాసమని అర్థం. ఇందు మొదటి పదం అవ్యయంగాను, రెండవది నామవాచకంగాను ఉండును. లింగ వచన విభక్తి రహితమైనది అవ్యయం.

**ఉదా॥** ప్రతిపర్వతము – పర్వతము, పర్వతము

అనుదినము – దినము, దినము

## 6. బహువ్రీహి సమాసం

"అన్యపదార్థప్రధానం బహువ్రీహి", అన్యపదం యొక్క అర్థం ప్రధానంగా గల సమాసం.

సమాసమందలి రెండుపదాల అర్థంకాక వేరొక పదం యొక్క అర్థం ప్రధానంగా కలది. విగ్రహవాక్యం చివర కలది, కలవాడు అనే పదాలు వస్తాయి.

**ఉదా॥** నిశ్చితాత్ముడు – నిశ్చితమైన ఆత్మకలవాడు (అర్జునుడు)

రాజీవాక్షుడు – రాజీవము వంటి కళ్ళు కలవాడు (కృష్ణుడు)

ధరాధరము – ధరను ధరించినది (కొండ)

పారావారం – అపారమైన తీరం గలది (సముద్రం)

www.Padasalai.Net



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

వ్యాకరణం

# ఛందస్సు


పద్య, గేయాల లక్షణాలను తెలుపునది ఛందస్సు. గురు లఘువులతో, నియమిత పాదములు కలిగి, నియమానుసారమైన యతి, ప్రాసల కూర్పుతో సహృదయములను అలరింపజేసేది పద్యము.

అక్షరాలతో గణాలు, గణాలతో పాదాలు, పాదాలతో పద్యాలు ఏర్పడతాయి.

పద్య నిర్మాణాన్ని వివరించే శాస్త్రము ఛందస్సు. గణాల మూలంగా రూపకల్పన చేయబడినది ఛందస్సు.

## పద్యభేదాలు

పద్యములు మూడు రకాలు.




## గణములు

**గణము:** గురులఘువుల సమూహమును గణము అందురు.

**లఘువు:** ఒక మాత్ర కాలములో ఉచ్చరింపబడే అక్షరాలను 'లఘువులు' అంటారు. 'మాత్ర' అంటే క్షణంలో నాల్గవ భాగము లఘువును 'ల' అని సంభోదిస్తారు. లఘువు గుర్తు: I ఉదా:- అ, ఇ, క, చి

**గురువులు:** రెండు మాత్రల కాలములో ఉచ్చరింపబడే అక్షరాలను 'గురువులు' అంటారు. గురువును 'గ' అని ఉచ్చరిస్తారు. గురువు గుర్తు U, ఉదా:- ఆ, ఈ, కా, చీ

www.Padasalai.Net



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

# గురు లఘువుల నిర్ణయము

## లఘువుల లక్షణాలు

హ్రస్వాచ్చులు అన్నీ లఘువులు

ఉదా:- అ,ఇ,ఉ,ఋ,ఎ,ఒ

హ్రస్వాచ్చులతో కూడిన హల్లులు లఘువులు

ఉదా:- క,చ,మి,రు,పొ,పె

వక్రసుడి గల హ్రస్వాక్షరాలు లఘువులు

ఉదా:- కృ, తృ, చృ, పృ

గురువులు కాని అక్షరాలన్నీ లఘువులు

## గురువుల లక్షణాలు

దీర్ఘాచ్చులు అన్నీ గురువులు: ఆ,ఈ,ఊ,ౠ

దీర్ఘాచ్చులతో కూడిన హల్లులు అన్నీ గురువులు: కా,గీ,చూ

విసర్గముతో కూడిన అక్షరాలు గురువులు దుఃఖము

నిండు సున్నతో కూడిన అక్షరాలు గురువులు. పంట, అందము

సంయుక్తాక్షరాలకు ముందు ద్విత్వాలకు, ముందున్న అక్షరాలు గురువులు

పుస్తకము, 'స్త' అనేది సంయుక్తాక్షరము.దానికి ముందున్న 'పు' గురువు

అద్దం - 'ద్ద' ద్విత్వం, దాని ముందున్న 'అ' గురువు.

ఉదా:- క్కృ, త్ర, క్ష మొదలగునవి

ఐ,ఔ లు వాటితో కూడిన హల్లులు గురువులు.

ఉదా॥ రై, దౌ

పొల్లు హల్లుతో కూడిన అక్షరాలు గురువులు.

ఉదా॥ కన్, రిన్, లన్

## అక్షర గణములు

| | |
|---|---|
| ఏకాక్షర గణములు | (ఒక అక్షర గణము) |
| ద్వయాక్షర గణములు | (రెండు అక్షరముల గణములు) |
| త్రయాక్షర గణములు | (మూడు అక్షరముల గణములు) |
| చతురక్షర గణములు | (నాలుగు అక్షరముల గణములు) |

www.Padasalai.Net



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

XII Std Grammmer 2.indd 159 14-05-2019 12:24:25

## ఏకాక్షర గణములు

లఘువు : I ఉదా:- క, గ, ట, ద

గురువు: U ఉదా:- కా, గా, టా, దా

ద్వయాక్షర గణములు (రెండు అక్షరముల గణములు)

ల ల ము : I I ర మ

గ గ ము : U U రా మా

ల గ ము (వగణము) : I U ర మా

గ ల ము (హగణము) : U I వంట

## త్రయాక్షర గణములు (మూడక్షర గణములు)

| వ.సంఖ్య | గణము పేరు | గణములు | గుర్తులు | ఉదాహరణములు |
|---|---|---|---|---|
| 1. | 'య' గణము | ఆది లఘువు | I U U | మురారీ |
| 2. | 'ర' గణము | మధ్య లఘువు | U I U | రాఘవా |
| 3. | 'త' గణము | అంత్య లఘువు | U U I | గోవింద |
| 4. | 'భ' గణము | ఆది గురువు | U I I | రాముడు |
| 5. | 'జ.' గణము | మధ్య గురువు | I U I | ఉపేంద్ర |
| 6. | 'స' గణము | అంత్యగురువు | I I U | సుమతీ |
| 7. | 'మ' గణము | మూడు గురువులు | U U U | రాజాజీ |
| 8. | 'న' గణము | మూడు లఘువులు | I I I | మమత |

## మూడక్షరాల గణములను గుర్తించు సులభ మార్గము

I U U U I U I I I U

య మా తా రా జ భా న స ల గం

## చతురక్షర గణములు (నాలుగు అక్షరముల గణములు)

| గణముపేరు | గణములు | గుర్తులు | ఉదాహరణము |
|---|---|---|---|
| నలము | న గణముపై లఘువు | I I I I | సమరము |
| నగము | న గణముపై గురువు | I I I U | సరసిజం |
| సలము | స గణముపై లఘువు | I I U I | గజరాజు |



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

## ఉపగణములు

- సూర్యగణములు
- ఇంద్ర గణములు

## సూర్యగణములు

సూర్యగణములు – 2

| గణము పేరు | గుర్తులు | ఉదాహరణములు |
|---|---|---|
| గలము (హగణము) | U I | రామ, సీత, గీత, చందు |
| నగణము | I I I | సుహన, కుసుమ, మమత |

## ఇంద్రగణములు

ఇంద్రగణములు – 6

| గణముపేరు | గుర్తులు | ఉదాహరణములు |
|---|---|---|
| నలము | I I I I | అసురులు |
| నగము | I I I U | సరసిజం |
| సలము | I I U I | వనజాక్షి |
| భగణము | U I I | రాముడు, చందన |
| రగణము | U I U | ఆముదం |
| తగణము | U U I | శ్రీరామ |

www.Padasalai.Net

## యతి ప్రాసలు

**యతి:** పద్యపాదము లోని మొదటి అక్షరాన్ని 'యతి' అంటారు. యతిని వళి, విరతి, విశ్రాంతి, విరామం, విశ్రామం అని కూడా పిలుస్తారు.

**ప్రాస:** పద్యపాదములోని రెండవ అక్షరాన్ని ప్రాస అంటారు. ప్రాసాక్షరానికి హల్లు ప్రాధాన్యం.

**ప్రాసయతి:** యతిమైత్రి బదులు ప్రాసమైత్రి వాడితే దానిని ప్రాసయతి అంటారు.

**గమనిక:–** ఛందస్సులో అరసున్న, నిండుసున్న, విసర్గము, పొల్లుహల్లు ప్రత్యేకమైన అక్షరములుగా గ్రహింపబడవు.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

XII Std Grammmer 2.indd 161 14-05-2019 12:24:25

## పరస్పరయతిమైత్రి గల హల్లులు

క – ఖ – గ – ఘ
చ – ఛ – జ – ఝ
ట – ఠ – డ – ఢ
త – థ – ద – ధ
ప – ఫ – బ – భ – వ
న – ణ – జ – ఞ
ల – డ – ళ

## వృత్తములు – లక్షణములు – యతిమైత్రి సమన్వయము

| వృత్తము | అక్షరములు | గణములు | యతిమైత్రి స్థానము | ప్రాస ప్రాస నియమం |
|---|---|---|---|---|
| ఉత్పలమాల | 20 | భ,ర,న,భ,భ,ర,వ | 10 | ఉంది |
| చంపకమాల | 21 | న,జ,భ,జ,జ,జ,ర | 11 | ఉంది |
| శార్దూలము | 19 | మ,స,జ,స,త,త,గ | 13 | ఉంది |
| మత్తేభము | 20 | స,భ,ర,న,మ,య,వ | 14 | ఉంది |

## పద్యలక్షణములు

### వృత్తములు:

వృత్తములోని అక్షరగణ ప్రధానములు. ఇవి అక్షర సంఖ్యా నియమములు కలిగియుండును.

అచ్చుల ప్రాధాన్యత గలిగిన 'యతి' నియమములను హల్లుల ప్రాధాన్యత కలిగిన " ప్రాస" నియమములను ఉండును.

వృత్తములలో ముఖ్యమైనవి. ఉత్పలమాల, చంపకమాల, శార్దూలము, మత్తేభము.

## ఉత్పలమాల పద్యలక్షణములు

### ఉత్పలమాల

- ఉత్పలమాల పద్యములో నాలుగు పాదములు ఉండును
- ప్రతి పాదమునందు 20 అక్షరములు ఉండును
- ప్రతిపాదమునందు భ,ర,న,భ,భ,ర,వ అను గణములు వరుసగా ఉండును.
- ప్రతి పాదమునందు 1 – 10 వ అక్షరములకు యతిమైత్రి చెల్లును.
- ప్రాసనియమము కలదు.

| | U I I | U I U | I I I | U I I | U I I | U I U | I U |
|---|---|---|---|---|---|---|---|
| ఉదా:– | వాసవ/ | నందనుం/ | డుగుడు/ | వంగుడ/ | వంబటు/ | మారుతా/ | హితిం |
| | భ | ర | న | భ | భ | ర | వ |



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

# చంపకమాల – పద్యలక్షణములు

## చంపకమాల

- చంపకమాల పద్యములో నాలుగు పాదములు ఉండును.
- ప్రతిపాదములనందు 21 అక్షరములు ఉండును.
- ప్రతిపాదమునందు న,జ,భ,జ,జ,జ,ర అను గణములు వరుసగా ఉండును.
- ప్రతిపాదమునందు 1 – 11 వ అక్షరమునకు యతిమైత్రి చెల్లును.
- ప్రాసనియమము కలదు.

I I I   I U I   U I I   IUI   I U I   I U I   U I U
ఉదా:– పెటపె / టచబండ్ల / గీచటుచు / నుభీక / రుచడైక / నుచగ్రేవ / నిష్పుకల్
న   జ   భ   జ   జ   జ   ర

# శార్దూలము – పద్యలక్షణము

## శార్దూలము

- శార్దూలములో నాలుగు పాదములుండును.
- ప్రతిపాదమునందు 19 అక్షరములు ఉండును.
- ప్రతిపాదమునందు మ,స,జ,స,త,త,గ అను గణములు వరుసగా ఉండను.
- ప్రతిపాదమునందు 1 – 13 వ అక్షరమునకు యతిమైత్రి చెల్లును.
- ప్రాసనియమము గలదు.

UUU   IIU   IU I   I I U   U U I   U U I   U
ఉదా:– సప్తద్వీ / పవిశా / లభూభ / రముదోః / స్తంభంబు / నంబూని / సం
మ   స   జ   స   ఇ త   త   గ

# మత్తేభము – పద్యలక్షణములు

## మత్తేభము వృత్తపద్యము

- మత్తేభ పద్యములో నాలుగు పాదములు ఉండును.
- ప్రతిపాదమునందు 20 అక్షరములు ఉండును.
- ప్రతిపాదమునందు స,భ,ర,న,మ,య,వ అను గణములు వరుసగా ఉండును.
- ప్రతిపాదమునందు 1 –14 వ అక్షరమునకు యతిమైత్రి చెల్లును.
- ప్రాసనియమము కలదు.

I I U   U I I   U I U   I I I   U U U   I U U   I U
ఉదా:– భువిదూ / అన్భువి / దూఅన / భ్రిచజౌర / నబ్బుల్సొ / చ్చునుద్వే / గిరియై
స   భ   ర   న   మ   య   వ



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

# జాతులు

## కందం:

ఈ పద్యంలో నాలుగు పాదాలుంటాయి. ఒకటి మూడు పాదాలకు మూడేసి గణాలు, రెండు నాలుగు పాదాలకు అయిదేసి గణాలు చొప్పున ఉంటాయి. మొదటి రెండు పాదాలను ఒక భాగంగాను, చివరి రెండు పాదాలను ఒక భాగంగాను చెప్తారు. నల, గగ, భ,జ,స అనే చతుర్మాత్రా గణాలు మాత్రమే ఉపయోగించాలి. బేసి గణం (1,3,5,7) మాత్రం 'జ' గణం ఉండకూడదు. ఆరవ గణం 'నల' లేదా 'జ' గణం ఉండాలి. రెండు, నాలుగు పాదాలలో చివరి అక్షరం విధిగా గురువై ఉండాలి. రెండు, నాలుగు పాదాల్లో 1-4 గణాల మొదటి అక్షరానికి యతిమైత్రి కల్గిఉంటుంది. ప్రాస నియమం ఉంటుంది.

IIU UII UII
ఉదా:- శతప / త్రంబుల / మిత్రుని
స భ భ

IIU IIU IUI UII UU
సుతుజం / పినవా / నిబావ / సూనుని / మామన్
స స జ భ గగ

**యతిమైత్రి:** 2వ పాదములోని 1-4వ గణాల మొదటి అక్షరాలైన **సు - సూ** లకు యతిమైత్రి చెల్లును.

## ద్విపద

ద్విపద పద్యమునకు రెండు పాదములు మాత్రమే యుండును.

ప్రతి పాదమునందు మొదట 3 ఇంద్రగణములు, చివర 1 సూర్య గణముండును.

ప్రాసనియమము గలదు.

**యతి:-** పాదము మొదటి అక్షరమునకు 3వ గణము మొదటి అక్షరమునకు యతిచెల్లును.

IIII UIU UII UI
ఉదా:- అవిరళ / నవ్యపు / ష్పాంజలు / లిచ్చి
నల ర భ హ

IIII UIU UII UI
ప్రవిమల / ధూపదూ / పంబులొ / నర్చి
నల ర భ హ



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

XII Std Grammmer 2.indd 164 14-05-2019 12:24:25

# ఉపజాతులు

## ఆటవెలది

ఈ పద్యంలో నాలుగు పాదాలుంటాయి. 1,3 పాదాలలో వరుసగా 3 సూర్యగణాలు, 2 ఇంద్రగణాలు, 2,4 పాదాలలో వరుసగా 5 సూర్యగణాలు ఉంటాయి. ప్రతి పాదంలోను 1 – 4 గణాల మొదటి అక్షరాలకు యతిమైత్రి ఉంటుంది. ప్రాస యతిని పాటింపవచ్చును. ప్రాస నియమం ఉండదు.

UI III UI I I IU I IU I
ఉదా:– పార / విదులు / సిద్ధ / పతులునె / వ్వనిమాయ
హ న హ నగ సల

I I I UI UI UI I I I
నెదుఁగ / లేము / దాన / నింత / పడుదు
న హ హ హ న

**యతిమైత్రి:** 1–4 గణాల మొదటి అక్షరాలైన **పా – ప, నె – నిం** యతిమైత్రి.

## తేటగీతి

ఈ పద్యంలో నాలుగు పాదాలుంటాయి. ప్రతి పాదానికి వరుసగా ఒక సూర్యగణం, రెండు ఇంద్రగణాలు, మరల రెండు సూర్య గణాలుంటాయి. ప్రతి పాదంలోను 1–4 గణాల మొదటి అక్షరానికి యతిమైత్రి ఉంటుంది. ప్రాస యతిని పాటించవచ్చు. ప్రాస నియమం ఉండదు.

UI UUI UIU I II UI
ఉదా:– పర్వ / తశ్రేష్ఠ / పుత్రికా / పతివి / రోధి
హ త ర న హ

**యతిమైత్రి:** 1–4 గణాల మొదటి అక్షరాలైన **ప–ప** లకు యతిమైత్రి

## సీసం

ఈ పద్యంలో నాలుగు పెద్ద పాదాలుంటాయి. ప్రతి పాదానికి వరుసగా ఆరు ఇంద్రగణాలు, రెండు సూర్యగణాలుంటాయి. పఠన సౌలభ్యం కోసం 8 అర్ధపాదాలుగా విభజించారు. ప్రతి అర్ధ పాదంలోనూ 1–3, 5–7 గణాల మొదటి అక్షరాలకు యతిమైత్రి చెల్లుతుంది. ప్రాస నియమం ఉండదు. కాని ప్రాస యతి ఉంటుంది. అనుబంధంగా ఆటవెలదిగాని, తేటగీతిగాని ఉంటుంది.

UII UIU IIUI IIUI
ఉదా:– వ్యాసపు / రస్కృతా / వనిదేవ / నివహంబు
భ ర సల సల

IIUI IIIU UI III
గృపశల్య / శకునిగాం/ గేయ/ విదుర
సల నగ హ న

**యతిమైత్రి:** 1–3, 5–7 గణాలలోని మొదటి అక్షరములకు **వ్యా–వ, గృ– గే** యతిమైత్రి.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

XII Std Grammmer 2.indd 165 14-05-2019 12:24:25

వ్యాకరణం

# అలంకారాలు

భాషకు సొగసును కలిగించునది అలంకారము. ఛందస్సు పద్యం నడకను ఆశ్రయిస్తే అలంకారం భావాన్ని ఆశ్రయిస్తుంది.

**'కావ్యకన్యకకు శోభను కూర్చినది అలంకారము'.**

## అలంకారాలు– రకాలు

అలంకారాలు శబ్దభేదం, అర్థభేదం అనే భేదాలతో రెండు రకాలు

1. శబ్దాలంకారాలు
2. అర్థాలంకారాలు

## శబ్దాలంకారాలు

శబ్దం ప్రధానంగా కలిగినవి శబ్దాలంకారాలు శబ్దసౌందర్యములో పాఠకునికి చమత్కారాన్ని అందించేవి శబ్దాలంకారాలు.

అర్థమును అపేక్షించక, కేవలము శబ్దమును మాత్రమే ఆశ్రయించునవి శబ్దాలంకారాలు.

అని అంటారు. అవి:

1. వృత్త్యనుప్రాసం
2. ఛేకానుప్రాసం
3. లాటానుప్రాసం
4. యమకం
5. ముక్తపదగ్రస్తం
6. అంత్యాను ప్రాసం

## అర్థాలంకారాలు

అర్థాన్ని ఆశ్రయించుకొని చమత్కారం కలిగించేవి అర్థాలంకారాలు.

అర్థం ప్రధానంగా కవితకు అందాన్ని కలిగించే అలంకారాలు అర్థాలంకారాలు.

శబ్దాన్ని అపేక్షింపక కేవలం అర్థాన్ని మాత్రమే ఆశ్రయించునవి అర్థాలంకారములు.

1. ఉపమాలంకారం
2. రూపకాలంకారం
3. ఉత్ప్రేక్షాలంకారం
4. అతిశయోక్తి అలంకారం
5. శ్లేషాలంకారం
6. అర్థాంతరన్యాసాలంకారం
7. దృష్టాంతాలంకారం
8. స్వభావోక్తి అలంకారం



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

XII Std Grammmer 2.indd 166 14-05-2019 12:24:25

## I. శబ్దాలంకారాలు

నిర్వచనము: శబ్ద సౌందర్యంతో పాఠకునికి చమత్కారాన్ని అందించేది శబ్దాలంకారాలు.

### 1. వృత్త్యనుప్రాసాలంకారం:

ఒకే వర్ణము అనేక పర్యాయములు ఆవృత్తి అయినచో అది వృత్త్యనుప్రాసం.

ఒక అక్షరం మరల, మరల రావడం వృత్త్యనుప్రాస అలంకారమగను.

ఉదా॥:– క్షమ గలిగిన సిరిగలుగును

క్షమ గలిగిన వాణి కలుగు సౌఖ్యము లెల్లన్.

ఇందులో 'గ, ల' అనే వర్ణములు అనేక పర్యాయములు ఆవృత్తిగా వచ్చింది. కాబట్టి ఇది వృత్త్యనుప్రాసం.

### 2. ఛేకానుప్రాసాలంకారం

రెండు హల్లుల జంట అర్థభేదంతో వెంటవెంటనే రావడం ఛేకానుప్రాసం. అవ్యవధానంగా హల్లుల సముదాయాన్ని అర్థభేదం ఉండేటట్లు ప్రయోగిస్తే 'ఛేకానుప్రాసం' అవుతుంది.

ఉదా:– సుంద<u>దర</u> <u>దర</u>హాస రుచులు

### సమన్వయం

ఇందులో 'దర' అనే రెండు హల్లులు అవ్యవధానంగా ఆవృత్తిగా వచ్చాయి. మొదటి 'దర' అనేది సుందర శబ్దములో భాగము. రెండవ 'దర' అనేది దరహాసం అనగా చిఱునవ్వు అనే అర్థములోనిది. ఈ విధంగా అర్థభేదంతో హల్లుల సముదాయం అవ్యవధానంగా వచ్చింది. కాబట్టి ఇది ఛేకానుప్రాసం.

### 3. లాటానుప్రాసాలంకారం

అర్థభేదం లేకుండా, తాత్పర్యభేదం ఉండేటట్లు, శబ్దాలను అవ్యవధానంగా ప్రయోగిస్తే అది లాటానుప్రాసము.

ఒకే అర్థమున్న పదాలు తాత్పర్యభేదంతో ఎడంలేకుండా రావడం లాటానుప్రాసాలంకారమగును.

ఉదా:– కమలాక్షునర్చించు <u>కరములు</u> <u>కరములు</u>

శ్రీనాథు వర్ణించు <u>జిహ్వ</u> <u>జిహ్వ</u>

మొదటి 'కరములు' అనే పదానికి సామాన్యమైన 'చేతులు' అని, రెండవ 'కరములు' అనే శబ్దానికి 'శ్రేష్ఠమైన చేతులు' అనే భావం తెలియజేయబడింది. అట్లే మొదటి జిహ్వకు 'నాలుక' అని, రెండవ జిహ్వకు సార్థకమైన 'జిహ్వ' అని అర్థము.

### 4. యమకం

అక్షర సముదాయాన్ని, అర్థభేదం, తాత్పర్యభేదం ఉండేటట్లు ఆవృత్తి చేసినచో అది యమకం అవుతుంది.

సమాన వర్ణాలు అర్థభేదంతో జంటలుగా గాని అంతకంటే ఎక్కువగాని మళ్లీ మళ్లీ రావడం యమకాలంకారమగును.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

ఉదా:– లేమా! దనుజుల గెలువగ

లేమా! నీవెల కడగి లేచితి విటురా

లే మాను మానవేనిన్

లేమా విల్లందికొనుము లీలంగేలన్

ఇందులో మొదటి లేమా! స్త్రీ సంబోధన వాచకము. రెండవ 'లేమా' గెలవలేకపోతామా! అనే అర్థాన్నిచ్చే క్రియలో భాగం. 'లేమా' అనే శబ్దము అర్థభేదముతో నాలుగుసార్లు ప్రయోగింపబడింది.

### 5. ముక్తపదగ్రస్తాలంకారం

మొదటిపాదం చివర నున్న పదాన్ని రెండవ పాదంలో గ్రహించుట (ముక్తపదాన్ని గ్రహించడం).

విడిచిన పదాన్ని తిరిగి గ్రహించి చెప్పుటను 'ముక్తపదగ్రస్తం' అంటారు.

ఉదా:– సుదతీ నూతన మదనా

మదనాగ తురంగ పూర్ణమణిమయ సదనా

సదనా మయ గజ రదనా

రదనాగేంద్రనిభకీర్తి రస నరసింహా!

### సమన్వయం

ఇందులో మొదటి పాదం చివర 'మదనా' అనే పదం రెండవ పాదంలో తిరిగి మొదట వాడబడింది. రెండవపాదంచివర గల 'సదనా' పదం, మూడవ పాదంలో తిరిగి మొదట వాడబడింది. మూడవ పాదం చివర గల 'రదనా' పదం, తిరిగి నాల్గవ పాదం మొదట వాడబడింది. ఇలా విడిచిన పదములు తిరిగివాడబడినవి కాబట్టి ముక్తపదగ్రస్తం.

### 6. అంత్యానుప్రాసాలంకారం

ప్రతిపాదం చివర ఒకే అక్షరం కానీ, అక్షర సముదాయం కానీ ఉండేటట్లు రచన చేయడాన్ని 'అంత్యానుప్రాసం' అంటారు.

ఉదా:– లోకాలు

భవభూతి శ్లోకాలు

పరమేష్టి జూకాలు

నా మహోద్రేకాలు

### సమన్వయం

పై నాలుగు పాదాలలో చివర 'కాలు' అనే శబ్దము ఉంది. కాబట్టి ఇది అంత్యానుప్రాస.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

XII Std Grammmer 2.indd 168 14-05-2019 12:24:25

## II. అర్థాలంకారాలు

అర్థాన్ని ఆశ్రయించుకొని చమత్కారం కలిగించేవి అర్థాలంకారాలు.

వీటిలో ప్రసిద్ధమైనవి.

1. ఉపమాలంకారం
2. రూపకాలంకారం
3. ఉత్ప్రేక్షాలంకారము
4. అతిశయోక్తి అలంకారం
5. శ్లేషాలంకారం
6. అర్థాంతరన్యాసాలంకారం
7. దృష్టాంతాలంకారం
8. స్వభావోక్తి అలంకారం

### 1. ఉపమాలంకారం

ఉపమాన, ఉపమేయములకు రమ్యమైన సాదృశ్యము చెప్పడం ఉపమాలంకారం.

ఉపమేయాన్ని ఉపమానంతో మనోహరంగా పోల్చిచెప్పడం. ఉపమాలంకారంలో నాలుగు అంశములు గలవు.

1. ఉపమేయము (వర్ణనీయ వస్తువు)
2. ఉపమానము (పోలిక)
3. సమాన ధర్మం
4. ఉపమావాచకం

ఉదా:– సత్యభామ ముఖము పద్మమువలె మనోహరంగా ఉన్నది.

ఉపమేయం – సత్యభామ ముఖము

ఉపమానం – పద్మము

సమానధర్మం – మనోహరత్వము

ఉపవాచకము – వలె

### 2. రూపకాలంకారం

ఉపమాన ఉపమేయాలకు భేదం ఉన్నను లేనట్లుగా చెప్పడం రూపకము.

ఉపమేయమునందు ఉపమానము యొక్క ధర్మమును ఆరోపించబడినచో రూపకాలంకారం అవుతుంది.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

ఉదా:– రుక్మిణిముఖము పూర్ణసుధాకర బింబము

**సమన్వయము**

ఉపమానము : పూర్ణసుధాకర బింబము

ఉపమేయము : రుక్మిణి ముఖము

పూర్ణసుధాకర బింబము (ఉపమానము) రుక్మిణిముఖమునందు (ఉపమేయము) ఆరోపించబడినది. అందుచేత ఇది రూపకాలంకారం.

పూర్ణసుధాకరబింబము వేరు, రుక్మిణి ముఖము వేరు ఈ విధంగా వేర్వేరుగా ఉన్న ఉపమాన, ఉపమేయములకు భేదము లేనట్లు చెప్పబడింది. కాబట్టి ఇది రూపకాలంకారం.

### 3. అతిశయోక్తిలంకారం

గోరంత విషయమును కొండంతగా వర్ణించి చెప్పడం అతిశయోక్తి అలంకారం.

ఉదా:– 1. "ద్వారకానగరం నందలి సౌధములు, గగనతలమును అంటుచున్నవి."

**సమన్వయము**

ఇందులో ద్వారకానగరములోని సౌధములు ఎత్తుగా ఉన్నాయని చెప్పుటకు బదులుగా ఆకాశమును అంటుచున్నవని చెప్పడం వలన ఇది అతిశయోక్తి అలంకారం.

### 4. ఉత్ప్రేక్షాలంకారం

ఉత్ప్రేక్ష అనగా ఊహ.

ధర్మసామ్యాన్ని బట్టి ఉపమేయాన్ని ఉపమానంగా ఊహించడం ఉత్ప్రేక్షాలంకారం.

ఉదా:– ప్రణయ కోపనయనగు సత్యభామ నేత్రములు చెంగలువ దళములో యనునట్లున్నది.

**సమన్వయము**

ఇందులో సత్యభామ నేత్రములు అనే ఉపమేయము చెంగలువ దళములు అనే ఉపమానంగా ఊహించబడింది. కాబట్టి ఇది ఉత్ప్రేక్షాలంకారం.

### 5. శ్లేషాలంకారం

ఒక మాటకు అనేక అనేక అర్థాలు రావడం శ్లేషాలంకారం అగును.

ఉదా:– రాజు కువలయానందకరుడు.

రాజు అంటే చంద్రుడు, ప్రజలను పాలించేవాడు అనీ, కువలయం అంటే కలువపువ్వు, భూమి అని రెండు అర్థాలు కలవు.

ఇందులో రాజు ప్రజారంజకుడని ఒక అర్థం, చంద్రుడు కలువలకు ఆనందము కలిగించేవాడని రెండు అర్థాలు కలవు.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

### 6. అర్థాంతరన్యాసాలంకారం

సామాన్య వాక్యాన్ని విశేషవాక్యంతోనూ, విశేషవాక్యాన్ని సామాన్యవాక్యంతోను సమర్థించడం అర్థాంతరన్యాసాలంకారం అగును.

ఉదా:- హనుమంతుడు సముద్రాన్ని దాటెను.

మహాత్ములకు సాధ్యం కానిదేమున్నది.

ఇచట హనుమంతుడు సముద్రమును దాటడము - విశేషము

మహాత్ములకు సాధ్యముకాని పని గలదా! - సామాన్యము

కాని హనుమంతుడు సామాన్యమైన కోతికాడు, మహాత్ముడు కావున సముద్రాన్ని దాటెను అని విశేషమును సామాన్యముచే సమర్థించి చెప్పుటచే ఇది - అర్థాంతరన్యాసము.

### 7. దృష్టాంతాలంకారం

ఉపమాన ఉపమేయములందున్న భిన్న ధర్మములను బింబ ప్రతిబింబ భావమున చెప్పినచో అది దృష్టాంతాలంకారం అగును.

ఉదా:- ఓ రాజా! నీవే కీర్తిమంతుడవు, చంద్రుడే కాంతిమంతుడు.

#### సమన్వయం

రాజు:- ఉపమేయము, చంద్రుడు; ఉపమానము రాజు యొక్క ధర్మము కీర్తి, చంద్రుని యొక్క ధర్మం కాంతి ఈ రెండును భిన్న ధర్మములు. దిక్కులన్నింటికి వ్యాపించుట రెండింటిలో ఉన్న సమాన ధర్మం. ఈ రెండును బింబ, ప్రతిబింబ భావముచే చెప్పబడినది. కనుక ఇది దృష్టాంతము.

### 8. స్వభావోక్తి అలంకారం

వస్తువు యొక్క లక్షణాలను ఉన్నది ఉన్నట్లుగా వర్ణించడం స్వభావోక్తి అలంకారం.

జాతి క్రియాదుల స్వభావముడు సహృదయ హృదయంగమంగా వర్ణించుట స్వభావోక్తి అలంకారమగును.

ఉదా:- కురంగములు నిక్కించిన చెవులతో

బెదరు చూపులతో సగము కొరికిన

దర్భలు నోటి నుండి వ్రేలాడుచుండగా

తలలు వెనుకకు త్రిప్పి నిలుచున్నది

#### సమన్వయం

కురంగములు, స్వభావ రమ్యములుగా హృదయంగమములుగా వర్ణింపబడినది. కావున ఇందున్న అలంకారం 'స్వభావోక్తి'.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

# వాక్యాలను పూరించండి

1) అంత్య నిష్ఠూరం కన్నా ________

జ: ఆది నిష్ఠూరం మేలు

2) అగ్నిలో ________ పోసినట్లు

జ: ఆజ్యం

3) అడుసు తొక్కనేల ________

జ: కాలు కడగనేల

4) అనువుగాని చోట ________

జ: అధికులమనరాదు

5) అప్పు చేసి ________

జ: పప్పు కూడు

6) ఆడింది ఆట ________

జ: పాడింది పాట

7) ఉట్టికెక్క లేనమ్మ ________

జ: స్వర్గానికెక్కుతుందా

8) ఇంటి దొంగను ________ పట్టలేడు

జ: ఈశ్వరుడైనా

9) ఇల్లు కట్టి చూడు ________

జ: పెళ్ళి చేసి చూడు

10) ఏరు దాటి ________

జ: తెప్ప తగలేసినట్లు

11) కడుపే కైలాసం ________

జ: ఇల్లే వైకుంఠం

12) కాచిన చెట్టుకే ________

జ: కర్ర దెబ్బలు

13) కర్ర వంకర ________

జ: పొయ్యి తీరుస్తుంది

14) కొత్త బిచ్చగాడు ________

జ: పొద్దెరగడు

15) ఎంత ప్రాప్తమో ________

జ: అంతే ఫలము

16) ఒక దెబ్బకు ________

జ: రెండు పిట్టలు

17) ఏ పాటు తప్పినా ________

జ: సాపాటు తప్పదు

18) కథ కంచికి ________

జ: మనం ఇంటికి

19) కలిమి లేములు ________

జ: కావడి కుండలు

20) కాకి పిల్ల ________

జ: కాకికి ముద్దు

21) కూటి కోసం ________

జ: కోటి విద్యలు

22) కొప్పు ఉన్నామె ________

జ: ఎటు తిప్పినా అందమే

23) పెద్దల మాట ________

జ:చద్దిమూట

24) పేరు గొప్ప ________

జ: ఊరు దిబ్బ

www.Padasalai.Net



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

**25)** పోరు నష్టం ________

**జ:** పొందు లాభం

**26)** బాలవాక్కు ________

జ: బ్రహ్మ వాక్కు

**27)** యదార్థ వాది ________

**జ:** లోక విరోధి

**28)** యథా రాజా ________

**జ:** తథా ప్రజా

**29)** రాజు లేని ఊళ్ళు ________

**జ:** పూజ లేని గుళ్ళు

**30)** విగ్రహ పుష్టి ________

**జ:** నైవేద్య నష్టి

**31)** విత్తం కొద్దీ విభవం ________

**జ:** విద్య కొద్దీ వినయం

**32)** శంఖంలో పోస్తే గాని ________

**జ:** తీర్థం కాదు

**33)** సత్రం భోజనం ________

**జ:** మఠం నిద్ర

**34)** సొమ్మొకడిది ________

**జ:** సోకొకడిది

**35)** లంఖణం ________

**జ:** పరమౌషధం

**36)** నేల విడిచి ________

**జ:** సాము చేసినట్లు

**37)** నరం లేని నాలుక ________

**జ:** నాలుగు విధాలు

**38)** పేదవాడి కోపం ________

**జ:** పెదవికి చేటు

**39)** పుర్రెకో బుద్ధి ________

**జ:** జిహ్వకో రుచి

**40)** మతి లేని మాట ________

**జ:** శృతి లేని పాట

**41)** మొక్కై వంగనిది ________

**జ:** మానై వంగునా?

**42)** పొట్టి వాడికి ________

**జ:** పుట్టెడు బుద్ధులు

**43)** పిచ్చుక మీద ________

**జ:** బ్రహ్మాస్త్రం

**44)** గుడ్డి కన్నా ________

**జ:** మెల్ల మేలు

**45)** చంద్రుడికో ________

**జ:** నూలు పోగు

**46)** జయాపజయాలు ________

**జ:** దైవాధీనాలు

**47)** తనకు మాలిన ధర్మం ________

**జ:** మొదలు చెడ్డ బేరం

**48)** తినబోతూ ________

**జ:** రుచి అడిగినట్లు

**49)** దొరికితే దొంగ ________

**జ:** దొరక్క పోతే దొర

**50)** నిండు కుండ ________

**జ:** తొణకదు

www.Padasalai.Net



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

# వాక్యాలను క్రమ పద్ధతిలో రాయండి

**1)** దైవము తల్లిని లేదు మించిన

**జ:** తల్లిని మించిన దైవము లేదు

**2)** విద్య అభ్యాసం కూసు

**జ:** అభ్యాసం కూసు విద్య

**3)** నిచ్చెన ఆకాశానికి వేసినట్లు

**జ:** ఆకాశానికి నిచ్చెన వేసినట్లు

**4)** సేవయే మానవ సేవ మాధవ

**జ:** మానవ సేవయే మాధవ సేవ

**5)** వలన విద్య సమకూరుతుంది సర్వం

**జ:** విద్య వలన సర్వం సమకూరుతుంది

**6)** తెచ్చును అహంకారం ఆపదలను

**జ:** అహంకారం ఆపదలను తెచ్చును

**7)** యుక్తి గొప్పది కంటే శక్తి

**జ:** శక్తి కంటే యుక్తి గొప్పది

**8)** ప్రగతి సేవలో దేశ సాధిద్దాం

**జ:** దేశసేవలో ప్రగతి సాధిద్దాం

**9)** పట్టేవారు చాలా మంది తప్పులు ఉంటారు

**జ:** తప్పులు పట్టేవారు చాలామంది ఉంటారు

**10)** మధురమైనది వలె లేదు తెలుగు

**జ:** తెలుగు వలె మధురమైనది లేదు

**11)** నేర్పగలడు నేర్చుకున్నవాడె ఇతరులకు

**జ:** నేర్చుకున్నవాడె ఇతరులకు నేర్పగలడు

**12)** సేవించే చేతులు పెదవుల కన్నా ప్రార్థించే మిన్న

**జ:** ప్రార్థించే పెదవుల కన్నా సేవించే సేవలు మిన్న

**13)** తెలుగు దేశ లెస్స భాషలందు

**జ:** దేశ భాషలందు తెలుగు లెస్స

**14)** పండగ్గైందా అలుకగానే ఇల్లు

**జ:** ఇల్లు అలుకగానే పండగ్గైందా

**15)** వనంలో తులసి మొక్కలాగా గంజాయి

**జ:** గంజాయి వనంలో తులసి మొక్కలాగా

**16)** కుందేటికి మూడుకాళ్ళు తానుపట్టిన

**జ:** తాను పట్టిన కుందేటికి మూడేకాళ్ళు

**17)** లెక్కపెట్టినట్లు ఇంటి వాసాలు తిన్న

**జ:** తిన్న ఇంటి వాసాలు లెక్కపెట్టినట్లు

**18)** ఉండాలి దూరంగా దుష్టుడికి

**జ:** దుష్టుడికి దూరంగా ఉండాలి

**19)** రాజు కంటే బలవంతుడు మొండివాడు

**జ:** మొండివాడు రాజుకంటే బలవంతుడు

**20)** కాకైనా చెయ్యదు ప్రయాణం కనుమనాడు

**జ:** కనుమనాడు కాకైనా ప్రయాణం చెయ్యదు



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

**21)** అద్దమందు ఉండదా కొంచమై కొండ

**జ:** కొండ అద్దమందు కొంచమై ఉండదా

**22)** ఉన్నమతి పోయినట్లు చదివేస్తే

**జ:** చదివేస్తే ఉన్నమతి పోయినట్లు

**23)** రుచి పుర్రెకో జిహ్వకో బుద్ధి

**జ:** జిహ్వకో రుచి, పుర్రెకో బుద్ధి

**24)** సుఖమెరుగదు ఆకలి నిద్ర రుచెరుగదు

**జ:** నిద్ర సుఖమెరుగదు, ఆకలి రుచెరుగదు

**25)** మందుకు చెట్టు పనికి రానట్లు పెరటి

**జ:** పెరటి చెట్టు మందుకు పనికిరానట్లు

**26)** మంచిదవుతుంది నోరు ఊరు మంచిదైతే

**జ:** నోరు మంచిదైతే ఊరు మంచిదవుతుంది.

**27)** తవ్వి పట్టినట్లు ఎలుకను కొండను

**జ:** కొండను తవ్వి ఎలుకను పట్టినట్లు

**28)** పనులు ధరలోన సమకూరు సాధనమున

**జ:** సాధనమున పనులు సమకూరు ధరలోన

**29)** అవుతుందా హంస కాకి గంగలో మునిగినా

**జ:** గంగలో మునిగినా కాకి హంస అవుతుందా

**30)** కురిసినట్లు వాన దున్నపోతుపై

**జ:** దున్నపోతుపై వాన కురిసినట్లు

www.Padasalai.Net



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

# ఆంగ్ల సూక్తులకు తెలుగు అనువాదాలు

Distance lands enchantment the view
దూరపు కొండలు నునుపు

Do not rob Peter to Pay Paul
కాకులను కొట్టి గ్రద్దలకు వేసినట్లు

Art is long and life is short
అంతము లేనిది కళ, అందు మన జీవితమొక
యణువు వంటిది.

Birds of the same feather flock toghether
ఏ గూటి పక్షి ఆ గూటికే చేరుతుంది

Bare words buy no barley
వట్టి చేతితో మూర వేసినట్లు

Do in Rome as Romans do
పలువురు పోయెడి త్రోవలో పొమ్ము

As is the king so are the subjects
యథారాజా తథా ప్రజా. రాజెట్లో ప్రజలట్లే.

Empty vessels make much notice
కంచుమ్రోగునట్లు కనకంబు మ్రోగదు.

Haste makes waste
నిధానమే ప్రధానము

Health is Wealth
ఆరోగ్యమే మహాభాగ్యము

The face is the index of the mind
ముఖమే ఆంతరంగిక భావ సూచన

Knowledge is Power
బుద్ధి బలమే బలము

All that glitters is not gold
మెరిసేదంతా బంగారం కాదు.

Too much of anything is good for nothing
మితము తప్పిన అమృతమైన విషమగును

Every tide has its ebb
పెరుగుట విరుగుట కొరకే.

Money makes many things
ధనము పలుకార్యములు చేయును.

Famuilarity breeds contempt
క్రొత్త యొకవింత, పాత యొక రోత

Man propose God disposes
తానొకటి తలచిన దైవమొకటి తలచును

Honour the old teach the young
పెద్దల్ని గౌరవించు, పిల్లలకి బోధించు

A little learning is a dangerous thing
మిడిమిడి జ్ఞానం ఎప్పుడూ ప్రమాదం

Justifying a fault  doubles it
తప్పుని సమర్థించుకోవడం మరో తప్పు

There is no smoke without fine
నిప్పులేనిదే పొగరాదు

Where there is a will there is a way
మనసుంటే మార్గముంటుంది

Time and tide wait for no man
కాలం కాని, కెరటం కాని ఎవరికోసమూ ఆగవు



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

Work is worship
కర్తవ్య నిర్వహణే భగవదారాధన

Who will bell thacet?
పిల్లి మెడలో గంట కట్టేదెవరు?

Gratitude is a sign of noble souls
కృతజ్ఞత ఆత్మ యొక్క ఔన్నత్యానికి గుర్తు

Barking dogs seldom bite
మొరిగే కుక్కలు కరవవు

Make hay while the sun shines
దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కబెట్టుకో

Language is the dress of thought
భాష ఆలోచనకు ఆభరణం వంటిది

Hope is life and life is hope
ఆశే జీవితం, జీవితమే ఆశ

Precaution is better than cure
చికిత్స కన్నా నివారణ మేలు

A good reputation sits sill a bad one runs about
కీర్తి ఒకచోట కుదురుగా కూర్చుంటుంది, అపకీర్తి లోకమంతా పాకుతుంది.

A near friend is better than a for dwelling relation
దూరంగా ఉన్న బంధువు కంటే దగ్గరగా ఉన్న మిత్రుడు మేలు

Do not look a gift cow in the mouth
దానమిచ్చిన ఆవు పండ్లను పట్టి చూచినట్లు

Necessity knows no law
ఆపద పాపమెరుగదు

Better buy than borrow
అరువు తెచ్చుకోవడం కంటె కొనుక్కోవడం మేలు

Brain power is better tham muscle power
భుజబలం కన్నా, బుద్ధిబలం మిన్న



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

# ఆంగ్ల పదాలకు తెలుగు అనువాదాలు

| | |
|---|---|
| Internet | అంతర్జాలము |
| Facebook | ముఖ పుస్తకము |
| Mobile, Cellphone | చరవాణి |
| Post office | తపాలా కార్యాలయము |
| Airport | విమానాశ్రయము |
| Police | రక్షకభటుడు |
| Library | గ్రంథాలయము |
| Gold | బంగారం |
| Bronze | కాంస్యము |
| Silver | వెండి |
| Primeminister | ప్రధానమంత్రి |
| Chiefminister | ముఖ్యమంత్రి |
| Government | ప్రభుత్వం |
| Vessel | పాత్ర |
| Sword | కత్తి |
| Gratitude | కృతజ్ఞత |
| Swim | ఈత |
| Treasury | ఖజానా |
| Treasurer | కోశాధికారి |
| Secretary | కార్యదర్శి |
| Address | చిరునామా |
| Secretariat | సచివాలయం |
| Chief secretary | ప్రధాన కార్యదర్శి |
| President | రాష్ట్రపతి |
| Anniversary | వార్షికోత్సవం |
| Discovery | ఆవిష్కరణ, కనుగొనుట |
| Search | శోధన |
| Competition | పోటీ |
| Prize | బహుమతి |

| | |
|---|---|
| Flag | జెండా |
| Installment | విడత, వాయిదా పద్ధతి |
| Computer | సంగణకము |
| Terminology | పదజాలం |
| Astronaut | వ్యోమగామి |
| Cold war | ప్రచ్ఛన్న యుద్ధం |
| Space Ship | రోదసీ నౌక |
| High Command | అధిష్ఠాన వర్గం |
| Dictionary | నిఘంటువు |
| Language | భాష |
| Literature | సాహిత్యం |
| Doctor | వైద్యుడు |
| Chemistry | రసాయనశాస్త్రము |
| Progress | పురోగతి |
| Essay | వ్యాసం |
| Editor | సంపాదకుడు |
| Editorial | సంపాదకీయం |
| Medium | మాధ్యమం |
| Group | సమూహం |
| Update | నవీకరణ |
| Message | సందేశం |
| Translation | అనువాదం |
| Stove | కుంపటి |
| Verb | క్రియ |
| Cinema | చలనచిత్రం |
| Economics | ఆర్థికశాస్త్రం |
| Hospital | వైద్యశాల |
| Student | విద్యార్థి |
| Hospitality | ఆతిథ్యం |
| Prosody | చదువు |



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

| | |
|---|---|
| Election | ఛందస్సు |
| Encyclopedia | ఎన్నికలు |
| Wikipedia | విజ్ఞాన సర్వస్వం |
| Counsel | ఆలోచన, బుద్ధి, యోచన |
| News | వార్తలు |
| Newspaper | వార్తాపత్రిక |
| Road | రహదారి, కాలిబాట |
| Technology | సాంకేతికత |
| Submarine | జలాంతర్గామి |
| Ship | నౌక, ఓడ |
| Victory | విజయం |
| Motivation | ప్రేరణ |
| Option | ఎంపిక |
| Principle | సూత్రం |
| Goal | లక్ష్యం |
| Postal stamp | తపాలా బిళ్ళ |
| Factory | కర్మాగారం |
| Valley | లోయ |
| Cave | గుహ |
| Necessity | అవసరం |

| | |
|---|---|
| Way | మార్గము |
| Wealth | భాగ్యం, సంపద |
| Strength | బలం |
| Honour | గౌరవించడం |
| Knowledge | జ్ఞానము |
| Research | పరిశోధన |
| Lab | ప్రయోగశాల |
| Adjective | విశేషణం |
| Adverb | సహాయక్రియ |
| Vacancy | ఖాళీ |
| Court | న్యాయస్థానం |
| Judge | న్యాయనిర్ణేత |
| Scooter | ద్విచక్రవాహనం |
| Vehicle | వాహనం |
| Chariot | రథము |
| Zeal | ఉత్సాహం |
| Proverb | సామెత |
| Riddles | పొడుపు కథ |
| Legends | ఐతిహ్యాలు |
| Director | సంచాలకులు |

www.Padasalai.Net



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.com

# XII Standard
## Telugu Reader


### Academic Advisor
**Dr. P. Kumar,**
Joint Director (Syllabus)
SCERT, Chennai-6

### Reviewer
**Dr. M.Sampath Kumar,**
Prof. & Head, Dept. of Telugu,
Director, O.R.I., University of Madras, Chennai –5.

### Authors
**Dr. M.Murali,**
Asst. Prof. Dept. of Telugu,
Presidency College, Chennai –5.

**Dr. M.Munirathnam,**
Asst. Prof. & H.O.D. Dept. of Telugu,
Sri Theayagaraya College, Old Washermenpet, Chennai.

**Dr. G.Vasundara,** P.G.Asst.Telugu,
S.K.P.D.Boys' Higher Secondary School, Chennai –1.

**A.Munirathnam,** P.G.Asst.Telugu,
Ladywellingdon Govt. Girls' Higher Secondary School,
Triplicane, Chennai-5.

**Dr. A.Manoharan,** P.G.Asst.Telugu,
Dr. R.K. Govt.Boys' Higher Secondary School, Tiruttani –631209.

**Dr. P.Bhavani,** P.G.Asst.Telugu,
K.T.C.T.Girls' Higher Secondary School, Chennai –1.

**Dr. P.S.Harishanthi,** P.G.Asst.Telugu
Chennai Girls' Higher Secondary School,
M.H.Road, Perambur, Chennai.

### Art and Design Team
**Layout**
Kumaran Offset, Ammayarakuppam

**QC**
Kamatchi Balan A
Yesu Rathinam M
Rajesh Thangappan
Jerald wilson

**Wrapper Design**
Kathir Arumugam

**Co-ordination**
Ramesh Munisamy


This book has been printed on 80 GSM Elegant Maplitho paper.
Printed by offset at

www.Padasalai.Net



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.com

# Notes

www.Padasalai.Net



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

XII Std Grammmer 2.indd 181 14-05-2019 12:24:26

# Notes

www.Padasalai.Net



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com